# మోషే సుదీర్ఘోపవాస ధ్యాన దీపిక

"యెహోవా మహిమ ఆ కొండ శిఖరముమీద దహించు అగ్నివలె
ఇశ్రాయేలీయుల కన్నులకు కనబడెను. అప్పుడు మోషే ఆ మేఘములో
ప్రవేశించి కొండమీదికి ఎక్కెను. మోషే ఆ కొండమీద రేయింబవళ్లు
నలుబది దినములుండెను" నిర్గమ. 24:17-18

గ్రంథకర్త

## యం. దేవదాసు అయ్యగారు


గుంటూరు - 2009 వెల : రూ. 30.00

Bible Mission HQ Guntur

# మోషే సుఖోపవాసములలోని మొదటి దినము - 1

## నిర్గమకాండములోని భాగములు

### నిర్గమ 24:7.



ప్రారంభ ప్రార్థన:- దేవా! మాకు కలిగే శ్రమలు మా మేలు నిమిత్తమై ఉపయోగించుము. ఇశ్రాయేలీయులకు ఐగుప్తులో కలిగిన శ్రమలద్వారా వారిని రాజ్యమునకు ప్రత్యేక జనముగా యుండుటకు సిద్ధపర్చిన రీతిగా మమ్ములనుకూడ సిద్ధపర్చుము. దేవా! వెనుకనున్న శత్రువులవల్లగాని, ఎదుట ఉన్న నీళ్ళవల్లగాని హానికలుగకుండ అద్భుతమైన రీతిగా నీ జనులను కాపాడిన విధముగా మమ్ములనుకూడ సైతాను, లోకము, శరీరము అను శత్రువులనుండి కాపాడి, ఆటంకములనుండి విడిపించుమని వేడుకొనుచున్నాము. దేవా! నలుబది ఏండ్లు ఇశ్రాయేలీయులకు ఆహారమిచ్చిన పోషకుడవుగాను, ఆజ్ఞలు బోధించు బోధకుడవుగాను, అరణ్యములో నడిపించిన మార్గదర్శకుడవుగాను ఉన్న విధముగా, మమ్ములనుకూడా ఈ లోకారణ్యములో పోషించుచు, నీ బోధ చూపించుచు, అన్ని అంధకారముల నుండి క్షేమముగా నడిపించుమని వేడుకొనుచున్నాము. ఇశ్రాయేలీయులకు ప్రార్థన సమయమందు జయము కలిగినట్లు, విసుగుదలలేని ప్రార్థనాశక్తి మాకును అనుగ్రహించుము. మా ప్రార్థనా చేతులు వాలకుండునట్లు మమ్మును బలపర్చుము. ఎప్పుడైనను, ఎక్కడైనను, కొంచెమైనను సైతాను శోధనలోపడే అజ్ఞానము కలుగనీయకుము. నీవే జయమును ప్రకటించుమని వేడుకొనుచున్నాము. అనంతుడవైన దేవా! చేదు నీళ్లను మంచినీళ్లగాను, సామాన్య జలమును ద్రాక్షారసముగాను, మార్చిన నీవు మాకన్నీళ్లను ఆనంద-భాష్పములుగా మార్చుమని వేడుకొనుచున్నాము. నీ కృప మాకు తోడైయుండునుగాక. విడుదల అయిన తర్వాత ఓ విమోచనకర్తా ఇశ్రాయేలీయులకు స్తుతి కీర్తన నేర్పినావు. పరలోకమునకు వినబడే స్తుతి కీర్తన రాగము మాకు ఇక్కడే నేర్పుమని వేడుకొనుచున్నాము. నీ జనాంగమునకు అరణ్యములో ఆరాధన స్థలమును నియమించిన దేవా! నీ దానములు పొందేపనికంటెను, శత్రువులతో పోరాడే పనికంటెను, నీ సన్నిధిని కూర్చుండి నిన్ను ఆరాధించేపని మహాశ్రేష్టమైనదని మాకు బోధించుము. నిన్ను ఆత్మతోను, సత్యముతోను ఆరాధించే హృదయములను అనుగ్రహించుము. ఆమేన్.

నిర్గమకాండములోని భాగములు :

1. **బానిసత్వము: 1&2 అధ్యాయములు.**

(ఎ) విమోచింపబడిన జనులయొక్క బానిసత్వము.

Bible Mission HQ Guntur

(బి) మోషే పుట్టుక, మోషే పెంపకము, మోషే ద్వేషింపబడుట, మోషే పారిపోవుట, మోషే వివాహము. (సి) శ్రమలు ఇశ్రాయేలీయులకు విశ్రాంతి లేకుండాచేసెను. శ్రమలు ఇశ్రాయేలీయులను పరిశుద్ధపరచెను. శ్రమలు ఇశ్రాయేలీయులను ఐక్యపరచెను. శ్రమలు ఇశ్రాయేలీయులను మొర్రపెట్టునట్లు చేసెను.

**2. విమోచన: 3-15 అధ్యా॥లు.**

(ఎ) దేవుడు దిగివచ్చుట, రక్తముద్వారా ఇశ్రాయేలీయులను విమోచించుట.

(బి) మోషే పిలువబడుట, ఐగుప్తుకు వచ్చుట, ఫరోఎదుట అద్భుతములు చేయుట, ఇశ్రాయేలీయులు బయలుదేరుట.

*(సి) మోషే జీవితము :*

1) మొదటి 40సం॥లు తాను రాజకుమారుడననుకొనుట,

2) తర్వాత 40సం॥లు తాను వట్టివాడననుకొనుట,

3) చివరి 40 సం॥లు దేవుడు తన పనిని జరిగించుకొనుట.

**3. ఇశ్రాయేలీయులు విద్యను అభ్యసించుట: 15:22-19వ అధ్యాయము వరకు.**

(ఎ) ఇశ్రాయేలీయులు విద్యనభ్యసించి పూర్తిగా దేవునిమీద ఆధారపడుట నేర్చుకొనవలెను. (బి) ఇశ్రాయేలీయులు తమ ప్రయాణములో 'మారా' అను స్థలమునకు చేరుట. తరువాత ఏలీము, ఆ తర్వాత సీను అరణ్యము, తర్వాత రెఫీదీముకు చేరుకొనుట: ఇవి వారి ప్రయాణములలోని ముఖ్యస్థలములు. మారా అనగా చేదు; చేదుని దేవుడు తీసివేయడుగాని తీపిగా మార్చగలడు. ఏలీములోని సమృద్ధిని కలిగించగలడు.

**4. సమర్పించుకొనుట: 20 - 23 అధ్యాయములు.**

(ఎ) విమోచింపబడినవారు ప్రభువుయొక్క చిత్తమును నెరవేర్చవలెను. ఆయన సేవకు ప్రతిష్ఠించుకొనవలెను. వారి ప్రవర్తన విషయములో దైవచిత్తమునే అనుసరించవలెను.

(బి) నీతి సంబంధమైన చట్టములను దేవుడు వారికిచ్చుట (పదియాజ్ఞలు).


(సి) మన తండ్రి, తన చట్టములన్నిటిని మన మనస్సులో ముద్రించి, తన ఆత్మనిచ్చి ఆ చట్టముల ప్రకారము నడిపించేవాడైయున్నాడు.

**5. విమోచింపబడిన వారు ఆయనను ఆరాధించుట. 24 - 40 అధ్యాయములు.**

*(ఎ) విమోచింపబడినవారు తమ ఇష్టప్రకారము కాకుండా తండ్రి ఇష్టప్రకారము* ఆరాధన చేయవలెను. (బి) ఆచార సంబంధమైన కట్టడలు ఇవ్వబడుట. (సి) ప్రత్యక్షపు గుడారముయొక్క ఏర్పాటు: అందులోని ప్రతి చిన్న వస్తువునకు విలువ అనుగ్రహింపబడెను.

(యాజకులకు ఉన్న దుస్తులు, వారు చేయు ప్రతిపనికి ప్రత్యేకమైన అర్థము కలదు. పొదుర్లు గౌనులు వేసికొనుట అవసరము. ఎందుకనగా, నాయకుడు నాయకుడే, గొర్రెలు గొర్రెలే.)

నిర్గమకాండములో దేవుడు ఇశ్రాయేలీయులమధ్యకు 1) దిగినాడు, 2) వారితో కలిసి నివసించినాడు. ఇశ్రాయేలీయులు దాసత్వములోనికి వెళ్ళిపోవుట వలన దేవుడు దిగి వచ్చెను. ఆదికాండములో దేవుని ప్రజలు పాపములో పడిరి. నిర్గమకాండములో పాపఫలితములోనికి వెళ్ళిరి. గనుక ఆదికాండములో పాపమునుండి, నిర్గమకాండములో పాప ఫలితమునుండి విడిపించుటకు తండ్రి వచ్చియున్నాడు.




**1-10 అధ్యా॥** - *1) దాసత్వము* - ఐగుప్తీయులకు బుద్ధిచెప్పుటకు.

**10-20 అధ్యా॥** - *2) విడుదల* - తండ్రి గనుక వచ్చి విడిపించెను.

**20-30 అధ్యా॥** - *3) అరణ్యము (విద్యశాల)* - ఇక్కడే ఆయన వారికి అన్నీ నేర్పించెను. అనగా వారు చేయవలసినవి, చేయకూడనివి నేర్పించెను.

**30-40 అధ్యా॥** - *4) సమర్పణ* - గుడారము కట్టించి సమర్పణ చేయించెను. (అన్నీ వారిచే చేయించి చూపించెను). అరణ్యములో నేర్చుకొన్నది యావత్తు అమలులో పెట్టించెను.

**షరా:-** దాసత్వమునుండి వారిని విడిపించిన తరువాత, అన్ని సంగతులు బోధించిన తరువాత, వారు తాము నేర్చుకొన్న వాటిని అమలులోపెట్టకపోతే ఏమి ప్రయోజనము! అట్లే మన విషయమును. ఇన్నీ విని, వాటి ప్రకారము నడువకపోతే లాభమేమి? నష్టమే! తండ్రి, (1) వారి దాసత్వములోనికి వెళ్ళి తాళం విప్పి, (2) పాఠము నేర్పి, (3) ఆరాధన చేయించి, (4) వారితో గుడారములోనికి దిగియున్నాడు. అన్ని పనులు వారి నిమిత్తము చేసియున్నాడు. మన నిమిత్తమును చేసియున్నాడు. అంటే పాపము చేసినప్పుడు ఆది కాండములో వెళ్ళిపోయిన దేవుడు, నిర్గమకాండములో మరలా దిగివచ్చి, దాసత్వమునుండి వారిని విడిపించి, నేర్పించి, నడిపించి, గుడారములో ప్రవేశించెను.

నిర్గమకాండములో – దేవునిగూర్చి రెండు కథలు ఉన్నవి.

మొదటి కథ – దేవుడు దిగివచ్చుట. రెండవ కథ – దేవుడు నివసించుట. అనగా నిర్గమకాండములో యేసుప్రభువు చరిత్ర దిగి వచ్చుటలోను, నివసించుటలోను ఉన్నది. అనగా మనుష్యులతో నివసించెను.

***మోషే కథ:–*** మోషే, దేవుని ముఖముచూచి, దేవుని స్వరమువిని, దేవుని ప్రకాశతతో, కాంతిలో, మహిమలోఈ 40 దినములు గడిపెను. ఆయన ఉరుములకు, మెరుపులకు, ధ్వనులకు జడిసాడా? లేదు. ఆయన బ్రతుకు ఇంకా పెరిగిపోయింది. 40 దినముల ఉపవాసము ఆయనను కృశింపచేయలేదు. గనుక ఒకరోజు ఉపవాసానికే చిక్కిపోతామేమిటి మనము? ***మోషే కొండెక్కితే, మోషే బ్రతుకుకూడా కొండెక్కింది.*** ఇది బైబిలుమిషనుయొక్క పనివారు, సంఘము అంతా మాత్రమేగాక, ప్రతి ఒక్కరు ఆచరించవల్సిన క్రమమై ఉన్నది. బైబిలుమిషనువారు ఏ మంచి కార్యము చేసిననూ దేవుడు సఫలపరచును. బైబిలుమిషనులోని ప్రతివారును మోషే అంత పవిత్రముగా ఉండవలెను.

**దీవెన :–** *అట్టి స్థితి పెండ్లికుమారుడైన క్రీస్తు ప్రభువు నేటి దినధ్యానము ద్వారా మీకు దయచేయునుగాక. ఆమేన్.*

Bible Mission HQ Guntur

# మోషే సుఖోపవాసములలోని రెండవ దినము - 2

## నిర్గమకాండ ఉపోద్ఘాతము

### నిర్గమ. 2:1-22.



ప్రార్థన:- తండ్రీ! నీ ఎన్నిక జనులను నీవు ఏలాగు ప్రేమించినావో, ఏలాగు సంరక్షించినావో, ఏలాగు బలపర్చినావో, ఏలాగు నడిపించినావో, ఏలాగు స్థిరపర్చినావో ఆలాగు మమ్ములను కూడ మహిమ మేఘమెక్కు పర్యంతము విడువక సిద్ధపర్చుచుండుము. నేటి దిన నీ వర్తమానము మాకు దయచేయుమని యేసునామమున వందించుచున్నాము. ఆమేన్.

**చరిత్ర:-** ఆదికాండము చివరనున్న కొద్దిపాటి యాకోబు కుటుంబము నిర్గమకాండములో గొప్ప జనాంగమై ఇశ్రాయేలీయులు అనుపేరు పొందెను. దేవుడు తన జనమును ఐగుప్తులో 400 ఏండ్లు బానిసలుగాను, ఖైదీలుగాను ఉండునట్లు చేసెను. మోషేను పంపి బలవంతముగా తన జనములను ఎఱ్ఱ సముద్రము గుండా నడిపించుకొని వచ్చి, సీనాయి కొండమీద ఆజ్ఞలను బోధించి, అరణ్యములో డేరాలతో గుడి కట్టించి వారికి ఆరాధన నేర్పించుచు ప్రత్యక్షమాయెను. ఈ గ్రంథములో పాపమునుండి పాప ఫలితమునుండి దేవుడు తప్పించువాడని ఋజువగుచున్నది.

దేవుడు అరణ్యములో ఉంచి వారికి పాఠము నేర్పించెను. బలులు, ఆచారములు మొదలైనవి 40 సం॥లు వారికి నేర్పించి, వారిని శుద్ధిచేసి, బహుమానము ఏర్పరచెను. సమర్పణ నేర్పించెను. ఇది వారిచే చేయించెను గాని, వారు చేయలేక మోషేమీద, అహరోనుమీద, తండ్రిమీద సణిగిరి. నడువలేకపోయిరి. తండ్రిని ఘనపర్చలేదు. ఐగుప్తు స్థితిని మెచ్చుకొనిరి. చిన్నచిన్న పనులు చేయించి చివరకు గుడారము కట్టించెను. అందులోనికి తండ్రి వచ్చి నివాసము చేసెను.

నిర్గమకాండము పాపఫలితముతో ఆరంభమైనది. ఇందులో ముఖ్య అంశములు రెండు. 1. దేవుడు దిగివచ్చుట 2. నివాసము చేయుట. ఆదికాండములో ప్రభువు వాగ్దాన చరిత్రయున్నది. నోవహు ఓడ కట్టినట్లు, యేసుప్రభువు సంఘమనే ఓడకట్టెను. అబ్రాహాము ఇస్సాకును బలి ఇచ్చినట్లు యేసుప్రభువు తండ్రిచేత బలిగా ఇయ్యబడెను.. యోసేపువలె యేసు శోధన సహించి జయించెను. నిర్గమకాండములో ప్రభువు చరిత్ర మోషే జీవితములో కనబడుచున్నది. ఈ గ్రంథములో మోషేనుగురించి ఎక్కువగా

వ్రాయబడియున్నది. ఇశ్రాయేలీయుల విమోచకుడు మోషే, అయితే యేసు అందరియొక్క విమోచకుడు. మోషే అన్యురాలును పెండ్లిచేసికొనెను. కారణము ఏమనగా, అన్యులలోనుండి, యూదులలోనుండి వచ్చు పెండ్లికుమార్తె సంఘమును క్రీస్తు ప్రభువు రేపు మధ్యాకాశములో వివాహము చేసికొనును.

**మోషే పని:-** మోషే పని విడుదలచేయుట, అంతేగాక మోషేకు గొప్ప ఉపాధ్యాయుడు అనే బిరుదుకూడా ఉన్నది. ఈయన గొప్ప టీచరు. అన్ని చీవాట్లు, అన్ని నిందలు ఈయనకే. ఆలాగే యేసుప్రభువునకును, మోషేకు రెండు వరములు. మోషే ఐగుప్తుదేశములో రాజకుమార్తె ద్వారా సమస్త విద్యలు నేర్చుకొన్నాడు. అటుతరువాత మోషేతో కొండమీదను, గుడారములోను దేవుడు మాట్లాడెను. చెప్పవలసినవన్ని తండ్రి చెప్పెను. గనుకనే ఈయన మహాగొప్ప పండితుడు. **ఇట్లే మనతోను తండ్రి మాటలాడును.** తండ్రి దాచిపెట్టినవారు ఇతరులకు కనబడరు. మోషే సమాధి దేవదూతలు చేసిరి. నేటివరకు ఆయన సమాధి కనబడలేదు. మోషేతో ముఖాముఖిగా మాట్లాడిన తండ్రి ఇప్పుడు రాకడవరకు మనతో మాట్లాడును. ఈ గ్రంథముయొక్క సారాంశము విమోచన. ఆదికాండములో వెళ్లగొట్టే దూతలున్నారు. నిర్గమకాండములో శత్రువులను వెళ్ళగొట్టే దూతలున్నారు. అది రక్తమువల్ల జరిగిన విమోచన వలననే సాధ్యపడినది.

**నీతి:-** ఇశ్రాయేలీయులు పాప దాసత్వమునుండి, ఐగుప్తునుండి ఎప్పటికప్పుడే బైలుదేరినట్లు మనముకూడా పాపమునుండి, లోకమునుండి ఎప్పటికప్పుడే బయటకు రావలసి ఉన్నది. ఇశ్రాయేలీయులు సీనాయికి వెళ్ళినట్లు, మనముకూడా ఆయన సన్నిధికి వెళ్ళి ఆరాధించవలెను అనేది నిర్గమకాండ ఉపదేశమైయున్నది.

**అక్షర వివరము:-**

1. **ని:-** అనగా నియమింపబడిన జనాంగము; నివసించవలసిన స్థలమునకు వచ్చువరకు, దేవుడు వారియొద్ద నిలచియుండుట.
2. **ర్గ:-** అనగా దేవుడు చెప్పిన మార్గముగుండా ఇశ్రాయేలీయులు ప్రయాణించుట; నిలబడవలసిన మార్గములో వారు నిలచియుండుట.
3. **మ:-** అనగా దేవుడు తన ప్రజల మధ్య నివసించుటకు, పరిశుద్ధ స్థలమును నియమించుమని చెప్పి మందిరము కట్టించి వారి మధ్య నివసించెను.
4. **కా:-** అనగా దేవుడు తన ప్రజలకు కావలసిన వ్యక్తిని నియమించి, వారికి కావలసినవన్ని సఫలము చేయించెను.

5. **ం:-** అనగా పూర్ణము. అనగా దేవుడు తన ప్రజలను పరిపూర్ణముగా విడిపించి పరిపూర్ణ ఆహార ప్రయాణ సదుపాయములు కావించి నడిపించెను. ఆహారము తినుటలోగాని, బండలోనుండి నీరుగాని సమృద్ధిగా రప్పించెను.

6. **డ:-** అనగా దేవుడు అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులకు చేసిన నిబంధననుబట్టి వారియెడల దయచూపించియున్నాడు (II రాజులు 13:23). దేవుడు వారియందు జాలిపడి, దయచూపి వారియందు లక్ష్యముంచి వారిని నాశనము చేయక తన సముఖములోనుండి త్రోసివేయలేదు.

7. **ము:-** అనగా దేవుడు వారికి ఎన్ని సదుపాయములు చేసినా వారు మూల్గుట మానలేదు. మురుస్తు ఉండవలసినవారు మూలుగుతూ ఉన్నారు. అనగా సణుగుతు, గొణుగుతు ఉన్నారు. గనుక సణుగుల పుస్తకము గొణుగుల పుస్తకమని దీనికి పేరు.

**క్రీస్తు చరిత్ర:-** పాపదాసత్వములోనుండి మనలను రక్షించుటకై క్రీస్తుప్రభువు విమోచకుడుగా వచ్చి, కొండమీద కూర్చుని ప్రసంగించి, తానే గొప్ప దేవాలయమై యుండెను. ఈ దేవాలయమును పడగొట్టి మూడు దినములలో కట్టుదునని చెప్పెను.

**దీవెన:-** *ఆలాగున ఈ 40 దినముల ధ్యానాంతమున మీరును దేవాలయమైన గొర్రెపిల్లవలె, నూతన యెరూషలేము మందిరముగా తయారగుదురుగాక! ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని మూడవ దినము - 3


## నిర్గమకాండ పరిచయము

### నిర్గమ. 1:11-22.



ప్రార్థన:- తండ్రీ, నీ పిల్లలు ఎంతకఠిన శ్రమలోనున్నను, నీవు వారితో ఉన్నావు గనుక వారు నశించిపోలేదు. నీ ఉద్దేశములను కడవరకు నీవు నెరవేర్చుకొనువాడవై ఉన్నావు గనుక నీకు వందనములు. మాకు ఎంత శ్రమ ఉన్ననూ, మా విషయములో నీ చిత్తమును సంపూర్ణముగా జరిగించి, మమ్ము్మను ఆనందింపజేయగలవు గనుక నమస్కారములు. నీ బిడ్డల చరిత్రలోనుండి మాకు కావలసిన వర్తమానము దయచేయుమని యేసునామమున వందించుచున్నాము. ఆమేన్.

**నిర్గమకాండము:-** నిర్గమకాండములో దేవుడు ఇశ్రాయేలీయుల మధ్యకు 1) దిగినాడు, 2) వారితో కలిసి నివసించినాడు. గనుక ఇది విమోచన గ్రంథము. ఆదికాండములో, ఆదిమానవులు పాపములోపడిరి. నిర్గమకాండములో దాని పాప ఫలితమైయున్న, దాసత్వములోనికి ఇశ్రాయేలీయులు వెళ్ళిపోవుట ఉన్నది. గనుక ఆదికాండములో నున్న, నిర్గమకాండములోనున్న పాపఫలితమునుండి విడిపించుటకు ఆ తండ్రియే దిగివచ్చెను. ఆ పాప ఫలితము ఎంతవరకు వెళ్ళినదో, ఈ క్రింది పట్టిలో ఉన్నది.




దేవుడు ఎప్పటికైననూ తన ప్రజలను వారి కష్టములనుండి విడిపించునని తెలుసుకొనుటకు ఈ గ్రంథము వ్రాయబడెను. 'ఇశ్రాయేలీయులు విస్తరించినారు, ప్రబలినారు, దేశమంతయు అలుముకొన్నారు గనుక శత్రువులు మనదేశంపై దండెత్తితే వారును శత్రువులతో కలసిపోవుదురని' ఆ రాజును, పెద్దలును ఆలోచించుకొని ఇశ్రాయేలీయులకు ఎక్కువ పని పెట్టవలెనని తలంచి, పీతోము, రామెసేసు అను పట్టణములను వారిచే కట్టించిరి. అవి కట్టుటకు ఇటుకలు, అడుసు వారే స్వయముగా చేసుకొనవలెను. (1) రాజు చేసిన మొదటి చెడు ఆలోచన; పని ఎక్కువ చేయుట (2)

Bible Mission HQ Guntur

ఇశ్రాయేలీయుల మగపిల్లలను పుట్టగానే చంపాలని ఐగుప్తు మంత్రసానులకు ఆజ్ఞ ఇచ్చుట వారు చేయకుండుట. అందుకనే దేవుడు వారిని దీవించుట.

**ఈ దినము ప్రసంగము:-** మగపిల్లలను నైలునదిలో పడవేయుమని రాజు ఆజ్ఞ ఇచ్చుట. రాజు ఇశ్రాయేలీయుల సంఖ్యను తగ్గించవలెనని ఎంత ప్రయత్నించినను, వారి సంఖ్య వృద్ధిఆయెను. శ్రమలు విస్తరించిన కొలది సంఖ్య వృద్ధి అగుచుండెను. దేవుడు పైనుండి సహాయము చేయుచున్నను, భూమిమీద మనుష్యులద్వారాకూడా సహాయము చేయించుచుండెను. కఠిన శ్రమలలో దేవుని సహాయమువలన కలిగిన మేళ్ళు: 1) పిశాచి ప్రోగ్రాం కఠిన సేవ; అందువలన వారు బలిష్టులై సుఖంగా ప్రసవించుట అనేది దేవుని ప్రోగ్రాం 2) పిశాచి ప్రోగ్రాం మగపిల్లలను చంపుట. దేవుని ప్రోగ్రాం మంత్రసానులను భక్తిగలవారిగా చేయుట. దేవుడు చేసిన పనులు: 1) పిశాచి ప్రోగ్రాం చెంతనే తన ప్రోగ్రాం యుంచినారు. 2) తన జనమునకు హాని కలుగకుండా కాపాడెను. 3) అది మాత్రమే కాదు, వారిసంఖ్యను వృద్ధిచేసినారు. ఇది విశ్వాసులకు గొప్ప ఆదరణ. నిర్గమకాండముయొక్క చాలా భావము మొదటి అధ్యాయంలో కనబడుచున్నది. **ఉదా:-** ఒక బాటసారిని, దొంగలు వెంబడించుటవలన, ఎవరో వెనుకనుండి గుర్రముమీద వచ్చినట్లు కనిపించుటవలన ధైర్యము కలిగెను. అలాగే భయపడుచున్న హెబ్రీ స్త్రీలకు దేవుడు మంత్రసానులను తోడుగా పంపెను. మంత్రసానులు రాజు సొమ్ము తినుచు, రాజాజ్ఞకు లోబడలేదు. మరియు వారు అబద్ధమాడిరి. ఇందుచే దేవుడు వారిని దీవించలేదు గాని దేవునికి భయపడినందున మరియు వారికి అబద్ధము ఆడుట పాపము అని తెలియదు గనుకను, దేవుడు చూసి చూడనట్లు ఊరకుండెను.

మోషే తల్లిపేరు యోకెబెదు. ఈమె విశ్వాసురాలు. దేవుడు ఆ అబ్బాయి ద్వారా ఏదోపని చేయించునని ఆ అబ్బాయిని 3 నెలలు కాపాడెను. తరువాత నదిలో జమ్ముపెట్టెలో పెట్టి కాపాడినది (హెబ్రీ 11:23). 1) తాను కాపాడినది మూడు నెలలు గనుకను, 2) దేవుడు కాపాడునని నదిలో ఉంచుటవలనను, 3) రాజాజ్ఞకు భయపడలేదు గనుకను; (ఈ మూడును కలసి గొప్ప విశ్వాసము ఆయెను). ఈ కథలో ఒక చిన్న పోలికగలదు. యేసుప్రభువును కూడా పశువుల తొట్టిలో పరుండబెట్టిరి (లోక రక్షకుడు). మోషేనుకూడా తొట్టెలో పరుండబెట్టినారు (ఇశ్రాయేలీయుల రక్షకుడు). యేసుప్రభువు పుట్టినప్పుడు కూడా చిన్నపిల్లలను చంపవలెనను ఆజ్ఞయుండెను. మోషే పుట్టినపుడుకూడా అదే ఆజ్ఞ అమలులో ఉండెను. యేసుప్రభువు తల్లి విశ్వాసురాలు. మోషే తల్లికూడా విశ్వాసురాలు.

యేసుప్రభువును చంపచూసినపుడు ఆయనను ఐగుప్తుకు తీసుకువెళ్ళిరి. మోషేకూడా ఐగుప్తులో దాచబడెను. మోషే పుట్టినపుడు ఇశ్రాయేలీయులు కన్నీటితో నిండియుండిరి. అలాగే ప్రభువు పుట్టినపుడు జరిగిన వధనుబట్టి గొప్ప అంగలార్పు జరిగెను. **ఉదా:-** కనాను స్త్రీకి ఇంటివద్ద ఏ అభిప్రాయముండెను? దేవుడు సాయంచేస్తాడనే అభిప్రాయమే చివరివరకు ఆమెకుండెను. ఎన్ని ఆటంకములు వచ్చినాసరే, ఆమె తన అభిప్రాయము విడువలేదు. ఆమెకు వచ్చిన ఆటంకములు (1) నిశ్శబ్దకాలము అనగా ప్రభువు ఏ జవాబు చెప్పక మౌనముగా ఉన్న సమయము, (2) ఇతరులవలన అడ్డు అనగా శిష్యులవలన; (3) యూదులకేగాని నీకుకాదు, పూర్వీకులకేగాని నీకు కాదు అని ప్రభువు అనుట, (4) కుక్క పిల్లలు అనే నిరసన భావము. అయినను సహాయము పొందేవరకు ఆమె విశ్వాసము సడలలేదు.

**దీవెన:** *ఈలాగు ఎన్ని ఆటంకములు కలిగినను, ఎన్ని అవాంతరములు ఎదురైనను ఆయనకు మాత్రమే భయపడి, ఆయన సహాయ ఆశీర్వాదములు పొందు స్థిరవిశ్వాసము పెండ్లికుమారుడు మీకు దయచేయునుగాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని నాలుగవ దినము - 4

## దేవుని గట్టిగా పట్టుకొనుట

### హెబ్రీ. 4:14.



ప్రార్థన:- తండ్రీ! మేము నీ బిడ్డలమై ఉన్నాము. నీవు మా తండ్రివై ఉన్నావు. మమ్ము్మను నీలో ఐక్యపరచుకొనుటకు మీరేలాగు రక్షణ దీక్షను కలిగి ఉన్నారో, ఆలాగు మీలో నిలచి ఉంచుటకు కావలసిన పట్టుదలను, ప్రార్థనా దీక్షను కలిగించుము. నీ చిత్తమును మా విషయములో సంపూర్ణముగా నెరవేర్చుమని యేసునామమున వందించుచున్నాము. ఆమేన్.

మోషే చరిత్ర అంతటిలో మనకు కనబడే ముఖ్య అంశము **'గట్టిగా పట్టుకొనుట'.** హెబ్రీ 4:14 మనము ఒప్పుకొనిన దానిని గట్టిగా చేపట్టుదము. హెబ్రీ 10:23 మనము ఒప్పుకొన్నది నిశ్చలముగా పట్టుకొందము. విశ్వాసమును గట్టిగా పట్టుకొనవలెను. 1తిమోతి 3:9 విశ్వాస మర్మము గైకొనుట అనగా పట్టుకొనుట; దేవుని వాక్యమును గట్టిగా పట్టుకొనుడి. ఎదురాడేవారిని ఖండించుటకు శక్తికావలెను, అందుకు బోధన గట్టిగా యుండవలెను, హితవాక్య ప్రమాణమును గైకొనుము. తీతు. 2:7 సత్క్రియలయందు నిలచియుండుము. హెబ్రీ 3:6 ప్రకారము ధైర్యమును, సంతోషమును చేపట్టుకొనవలెను. ధైర్యము విడిచిపెట్టవద్దు. 1థెస్స. 5:15 ఎడతెగక ప్రార్థన చేయుడి అనగా ప్రార్థన అలవాటు మానవద్దు. 1థెస్స. 5:22 కీడుకు దూరముగా యుండుడి. ఏది తప్పో అది మానినారు గనుక తుదవరకు అలాగే ఉండనియ్యుడి. సామె. 4:16 కొందరు కీడుచెయ్యనిదే నిద్రించరు. నీవు అలాగు చేయవద్దు. ఒక్క పట్టుమీదనేయుండుము. ప్రక. 2:25 నేను వచ్చువరకు మీకు కలిగియున్న దానిని గట్టిగా పట్టుకొనుడి. ప్రకటన 2:13 నానామమును గట్టిగా చేపట్టి నాయందలి విశ్వాసమును విసర్జింపలేదని నేనెరుగుదును.

*క్రైస్తవులనగా ఎట్టివారు?*

1) దేవుని బిడ్డలు (పరలోక బంధుత్వమునుబట్టి) 2) శిష్యులు (జ్ఞానమునుబట్టి అనగా బైబిలులోని సంగతులు బాగా తెలుసుకొనుటనుబట్టి). 3) ఉప్పుసారము కలిగియుండువారు అనగా ఈ సంగతులన్ని సారముగలవని సంతోషించువారు. 4) **యాత్రికులు అనగా లోకములో కలిగిన వృద్ధినిబట్టి లోకాశవైపు చూడనివారు.** 5) వెలుగు సంబంధులు అనగా క్రీస్తు వెలుగును వ్యాపింపచేయువారు. గనుక మీకు తెలిసినది మీలో దాచుకొనకూడదు అందరికి తెలియజేయవలెను, వెల్లడిచేయవలెను. 6) శూరులు: అనగా పోరాడువారు గనుక మీకు వచ్చే కష్టాలలో విసుగుకొనకూడదు.

Bible Mission HQ Guntur

**ప్రార్థనా తీరులు అనగా ప్రార్థించు విధానములు :-**

1) మోకరించుట (ఎలియాజరు)

2) మోకాళ్ళసందున తలపెట్టి ప్రార్థించుట (ఏలీయా)

3) నేలమీద బోర్లపడి ప్రార్థించుట (గెత్సేమనే తోటయందు ప్రభువు)

4) నిలువబడి తలవంచుకొని ప్రార్థించుట (సుంకరి)

5) నిలువబడి ఆకాశముతట్టు కనులెత్తి ప్రార్థించుట (దావీదు)

6) ఒంటికాలుమీద ప్రార్థించుట (సుందర్‌సింగ్ గారు)

7) శిరస్సుమీద శరీరమంతా ఆనుకొని చేయుట (దేవదాసు అయ్యగారు)

8) రెండుకాళ్ళు, రెండు చేతులు ఎత్తి ప్రార్థించుట (పౌలు)

9) మోకాళ్ళపై నిలువబడుట (యాకోబు)

***మూడు ఆశ్చర్యములు :*** (1) మనము దేవునియొక్క బిడ్డలమైయుండవలెను (ఇది దేవుని కోరిక) పాపాత్ములమైన మనము, ఎదిరించే మనము తన బిడ్డలమై యుండవలెనని దేవుడనుకొనుట ఆశ్చర్యమే. (2) మనము ఇప్పుడు దేవుని బిడ్డలమైయున్నాము. ఇది విశ్వాసులు ఒప్పుకొనే ఒప్పుదల. క్రీస్తు ద్వారా ఇది మనకు కలిగియున్నది. కనుక దేవునియొక్క పోలిక క్రీస్తుయందలి విశ్వాసములో నెరవేరుచున్నది. ఇదికూడా ఆశ్చర్యమే. (3) రాకడలో క్రీస్తు స్వరూపమే కల్గియుండు బిడ్డలమైయుంటాము. అది అన్నిటికంటె గొప్ప ఆశ్చర్యమై ఉన్నది. (ఫిలిప్పీ 3:20-21). షరా: ఈ మూడు సంగతులనుబట్టి, విశ్వాసులు ఎంత ధన్యులు. ఎంత ఆశ్చర్యము. 1యోహాను 1:3.

**మోషే కథ:-** ఈ అబ్బాయి వల్ల వారికి గొప్ప మేలున్నది. ఏ రాజు అయితే పిల్లలను చంపుటకు ఆజ్ఞ ఇచ్చెనో, ఆ రాజుగారే 40 సం॥లు మోషేను కాపాడెను. తల్లికి జీతము ఇచ్చుచు సంరక్షించెను. మరియు మనుష్యులకు హానిచేయు మొసళ్ళు ఆ జమ్ముపెట్టెను హానికరులనుండి కాపాడుచుండెను. 1) ఫరో కుమార్తెకు మోషే సుందరుడైయుండుట కనబడెను. శరీరరీతిని ఇది మోషేలోని సహజకళయై ఉన్నది. 2) మోషే దివ్య సుందరుడై యుండెను. ఇది మహిమ కళ. ఇది తల్లికి కనిపించెను. అపో. 7:20. శత్రువు మేడలో- (1) పోషణ, (2) సకల విద్యలు, (3) మాట నేర్పరితనము, (4) క్రియా నేర్పరి తనము: ఇవి అన్ని మోషేకు జరిగెను.

**మిర్యాము కథ:-** ఈమె మోషేను కాపాడినది. సొంత తల్లినే పిలుచుకొని వచ్చెను. ***పిల్ల చిన్నదేగాని చేసిన పని గొప్పది.*** (1) శత్రువుల ఎదుట భోజనపు బల్ల ఏర్పరచి, విద్య చెప్పించిన దేవుడు మన కన్నీళ్ళను ఆనంద భాష్పాలుగా మార్చగలడు. హెబ్రీయుల

అబ్బాయని రాజకుమార్తె గ్రహించెను. రాజుగారుకూడా ఆ అబ్బాయినిచూచి ఆ రాజ కుమార్తెను కోపపడలేదు. ఎందుకంటే వెనుక దేవుడున్నాడు గనుక శత్రువుల మధ్యదేవుడు మోషేను కాపాడినాడు. బైబిలులో ఏ కథ చెప్పినా యేసుక్రీస్తువారి కథ చెప్పకుండా ముగించకూడదు.

మోషే తల్లి అతనికొరకు పెట్టె సిద్ధముచేసి అతనిని కాపాడెను. దేవుడామెకు వెనుకగానుండి ఇరువురిని కాపాడుచుండెను. పైకి తల్లి కాపాడుచున్నట్లుండెను గాని నిజముగా ఆయనే కాపాడుచుండెను. ఏ రాజుదగ్గరనుండి ఆపదవచ్చునో ఆ రాజు కుమార్తె దగ్గరనే మోషేను ఉంచి దేవుడు కాపాడెను.

ఆయన 1. ఆపద తప్పించగలడు, 2. ఉపకారము చేయగలడు. మోషే దేవుని సంకల్పనలో ఉన్నాడు గనుక దేవుడు ఆయనను ఆపదనుండి తప్పించెను. మోషే 40 సం॥లు ఫరో ఇంట్లో పెరిగెను. మోషే 40 సం॥లు అరణ్యములో 40 సం॥లు గొర్రెలు కాచెను. మోషే పాతనిబంధనకు ముంగుర్తు. ఆపదలు వచ్చునుగాని అవి దేవుని సంకల్పనను ఏమి చేయలేవు. దైవ సంకల్పనలోనున్న మోషేను అవన్ని చంపలేకపోయెను. క్రొత్త నిబంధనకు ముంగుర్తు యేసుక్రీస్తు ప్రభువు. అరణ్యములో కొందరు నశించిరి. కొంతమంది పాలస్తీనాకు వెళ్ళిరి. అలాగే క్రీస్తు ప్రభువునకు కొందరు రక్షింపబడుదురు. వారిలో కొందరు నూతన యెరూషలేమునకు వెళ్ళుదురు. మోషే జమ్ము పెట్టెలో పెట్టబడెను. క్రీస్తుప్రభువు పశువుల తొట్టెలో పెట్టబడెను. ***దైవసంకల్పన, విశ్వాసము రెండు కలసినప్పుడే దేవుని చిత్తము జరుగును.*** రెంటిలో ఒకటి ఉండి, ఒకటి లేకపోయినను నెరవేరదు. అయితే, పిశాచి సంకల్పనలు ఎన్ని ఉన్నను, దేవుని సంకల్పన నెరవేరును. ***సంకల్పన వచ్చేసరికి విశ్వాసముకూడ సిద్ధముగా ఉంటే వెంటనే నెరవేరును.*** మోషేను తల్లిదండ్రులు పెట్టెలో పెట్టిదాచుటకు కారణము, వారికి బలమైన విశ్వాసముండుట వలన.

ఆయన ఇశ్రాయేలీయులను ఎర్రసముద్రము దాటించి, కాపాడి, వారి పగవారిని నాశనముచేసెను. ఆపదలోనున్నప్పుడు దేవుడు వారిని కాపాడెను. అలాగే మనలను నూతన యెరూషలేము వెళ్లువరకు కాపాడును. ఆపత్కాలమందు మన విశ్వాసమునకు పరీక్ష వచ్చును. ఐగుప్తీయులను కొంతసేపు రానియ్యడము మరలా వారిని ఆపడము; ఈలాగు శత్రువులను పట్టుకొనువరకు రానిచ్చి, తన ప్రజలను విశ్వాసమునందు స్థిరపర్చెను. మన విశ్వాసము_సంపూర్తియైన తరువాత ఆయన మనలను విమోచించును.

**దీవెన :** *ఈ 40 దినముల ధ్యానములలో ఆయన ప్రతిదినము, మనలను ఈలాగు విమోచించుచు, మన విశ్వాసమును స్థిరపర్చుచుండునుగాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని ఐదవ దినము - 5

## ఇశ్రాయేలీయుల సిద్ధపాటు

### నిర్గమ 2: 23-25.



ప్రార్థన:- తండ్రీ! నీ ఏర్పాటు పిల్లల విషయమైన నీ అనంత ఉద్దేశములకు అనంత స్తోత్రములు. మమ్మును నీ మార్గములలో వర్ధిల్లజేయుటకు, నీవు అన్ని స్థితిగతులను మాచే అనుభవింపజేసి, అన్నిటిలోను నిన్ను మహిమపరచువారిగా నిలువబెట్టుదువు. గనుక నీవు మాకు ఏర్పరచిన సిద్ధపాటును అందుకొనుటకు నీవాక్య వర్తమానమిమ్మని వేడుకొనుచున్నాము. ఆమేన్.

ఒక దొరగారు ఒక పాత పల్లకీని రెండు తాటి గుంజలకు కట్టుకొని, అందులో పరుండి, తెల్లవారిలేచి, సువార్త ప్రకటించెను. అప్పుడు కలెక్టరుగారు వారిని తన బంగ్లాకు తీసికొని వెళ్ళి మీరు చావడానికి వచ్చారా? బ్రతకడానికి వచ్చారా? అని ఆ దొరగారిని అడిగిరి. ఆ ప్రాంతములోని పరిస్థితులు అంత కఠినమైనవి మరి. పొదలో మోషేతో దేవుడు 'పద' అన్నాడు. అప్పుడు మోషేకు వధ జ్ఞాపకము వచ్చెను. తాను చంపిన ఐగుప్తీయుని కథ జ్ఞాపకమువచ్చెను. అపుడు 'నేను మీ తండ్రి దేవుడనే' అని దేవుడు మోషేతో తన్ను జ్ఞాపకము చేసికొనెను.

ఐగుప్తులో ఇశ్రాయేలీయులకు 450 సం॥లు ట్రైనింగు (శిక్షణ) కావలెను గనుక వారి గర్వము కరగుటకు అంతకాలము పట్టెను. గనుకనే దేవుడు వారి మొర్ర వెంటనే వినలేదు. తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చించబడును. తన్నుతాను హెచ్చించుకొనువాడు తగ్గించబడును అని ప్రభువు చెప్పెను. గనుక ఇశ్రాయేలీయులు బానిసత్వములో ఈ తగ్గింపు పాఠము నేర్చుకొనుటకు ప్రభువు ఉంచెను. 1) వినయము నేర్చుకొనుటకు, 2) రాజకీయ సంగతులు నేర్చుకొనుట కొరకు. ఎందుకనగా రాబోయే దినములలో వీరు రాజులు కావాలి గనుక. ఇశ్రాయేలీయులకు (1) దేవుని బిడ్డలమని గర్వమున్నది. అది కరగడానికి దేవుడు శిక్షించెను. (2) అంతేకాక, వారు నాగరికత నేర్చుకొనుట కొరకు దేవుడు ఐగుప్తులో తన ప్రజలనుంచెను. యోసేపును ఐగుప్తులో ఖైదులో పెట్టెను గనుక 450సం॥లు దేవుడు వారిని ఖైదులోపెట్టెను గాని ఈ 450 సం॥లు భక్తితో చనిపోయినవారికి మోక్షమున్నది. యూదులకు రాజు అని ఆయన సిలువమీద వ్రాయబడియున్నది. గాని యేసుక్రీస్తు లోకమునకు రాజాయెను. గోషెనుదేశము సారవంతమైనది. శిక్షించినను దేవుడు వారికి తిండి తక్కువ చేయలేదు. అరణ్యములో

కూడా వారికి ఏది తక్కువ కాకుండా పోషించెను. ఐగుప్తీయులవల్ల దెబ్బలుతినుట, కష్టమైన పనిచేయుట, ఇశ్రాయేలీయులకు భారమైనది. కాని తిండి తక్కువకాలేదు.

| | |
|---|---|
| అబ్రాహాము – విశ్వాసి<br>ఇస్సాకు – శాంతిపరుడు<br>యాకోబు – శ్రమానుభవశాలి | వీరిపేర్లు మోషే జ్ఞాపకము ఉంచుకొనెను. |

మోషేను ఫరోకుమార్తె నీళ్ళలోనుండి తీసెను. గనుక మోషే అని పేరు వచ్చెను. మోషేను దేవుడు అడవిలోనుండి తీసి ఐగుప్తుకు పంపెను. 'నేనెన్నటికి ఐగుప్తు వెళ్లను, ఫరో నన్ను చంపును' అని అనుకొన్న మోషేను దేవుడు నీవు వెళ్ళవలెను. నేను నిన్ను ఏర్పర్చినాననెను.

యోసేపు ఉన్నంతవరకు ఇశ్రాయేలీయులు ఐగుప్తులో క్షేమమనుభవించిరి. ఏలయనిన గోషెను సారవంతమైన పచ్చికగలదేశమైయుండెను. ఈ హేతువుచేతనే ఆ జనులు వారి వాసస్థానమైన ఈ దేశము విడువనభిప్రాయము లేకుండిరి. అయినను ఆదికాండము 15వ అధ్యాయములో ప్రవచింపబడిన నన్నూరు సంవత్సరములు గతించిన వెనుక, వాగ్ధానదేశమునకు బోవుటకై వారిని ప్రేరేపించు కార్యములను దేవుడు సంభవింపజేసెను. మొదటి కార్యమేమనగా తన జనులకును, ఐగుప్తీయులకునుగల స్నేహమును పోగొట్టుట. రెండవదిగా ఐగుప్తు ఇశ్రాయేలీయులకు వెగటుగా చేయబడవలెను. స్నేహించే రాజును తీసివేసి, ద్వేషించే రాజును నిలుపుట ఆయన చిత్తమువలన జరిగెను (దాని. 2:21). అందుచే ఐగుప్తులో క్రొత్తరాజవంశము లేచియుండెను. అంతకుపూర్వమున్న రాజకుటుంబము వారు ఇశ్రాయేలీయుల దేవుడగు యెహోవావలన యోసేపుద్వారా చేయబడిన కార్యముల విషయమై ఆయన కెంత కృతజ్ఞులైయుండిరో, ఈ రాజకుటుంబమున కేమియు తెలియలేదు.

వాగ్ధానము చేయబడిన ఆశీర్వాదము నెరవేరుట అనగా ఆ జనము మిగుల అద్భుతరీతిగా వృద్ధినొందుటవలన తన సింహాసనమునకు విపత్తు కలుగునని క్రొత్త రాజునకు తోచెను. కావున ఇట్లు ఆ జనము వృద్ధినొందకుండ జేయవలెనని కోరి ఇండ్లుకట్టుట, భూమి దున్నుట, మొదలగు భారమైన పనులను వారికి నియమించెను. అచ్చట భూమియంతయు కాలువల సహాయమున సేద్యపరుపబడవలసియుండెను. అయినను, రాజుయొక్క ఉద్దేశము విఫలమయ్యెను. అప్పుడాయన మగపిల్లలందరిని చంపవలెనని హెబ్రీయుల మంత్రసానులకు ఆజ్ఞాపించెను. కాని వారు ఆ ఆజ్ఞప్రకారము చేయనందున ఇదియు నిష్ఫలమయ్యెను. వారు ఆలాగు చేయకపోవుటను గూర్చి రాజుతో

చెప్పిన మిష వాస్తవముగా అన్ని విషయములయందు నిజమైనదికాదు. సత్యమేమనగా 'చంపము' అని అన్నయెడల తమ ప్రాణములకు భంగముకలుగునని వారు భయపడిరి. అంతేకాకుండా దేవుని చిత్తమును గురించి వారికంతగా తెలియదు. ధర్మశాస్త్రమప్పటికి ఇయ్యబడియుండలేదు.

ఈ కాలమున ఒక క్రైస్తవుడు చేసిన క్షమింపబడని పాపములను దేవుడు ఆ కాలమున చూచి చూడనట్లుండెను. దేవుడు వారి అబద్ధములను గూర్చి వారిని శిక్షింపక ఆయన యెడల వారికి భయమునుగూర్చి వారికి మేలుచేసెను. అప్పుడారాజు కఠినమైన ఆజ్ఞలనియ్య నిశ్చయించెను. ఇదివరకు మంత్రసానులకిచ్చిన ఆజ్ఞ ఇప్పుడు తన ఉద్యోగస్తులందరికిచ్చెను. ఇట్లు ఆ జనుల వృద్ధికి ఆపద కలిగెను. మరియు తాముండినచోట, ఇదివరకు తమకుండిన నెమ్మది ఇంచుకైన లేకుండునట్లు మనము సులభముగా గ్రహింపవచ్చును. 2వ అధ్యాయము 23-25వచనములలో ఆ జనులు వెట్టి పనులవలన నిట్టూర్పు విడిచి మొర్రబెట్టినట్లును, వారి మూలుగు దేవుడు వినినట్లును కనబడుచున్నది. ఇట్లు దేవునియొక్క ప్రధమోద్దేశము నెరవేరెను.

**దీవెన:** *ఈలాగున దేవుని అనంత ఉద్దేశములు మనలో నిండుగా నెరవేరి, ఈ లోకమును దాటి, మహిమరాకడలో ఎగిరివెళ్ళే అనంత జీవులనుగా పెండ్లికుమారుడు మనలను తయారు చేసికొనును గాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని ఆరవ దినము - 6

## అగ్నివంటి శ్రమ - మెరుపు వంటి మహిమ

### నిర్గమ. 3:1-22;



ప్రార్థన:- తండ్రీ! మా విషయమై ఎంతటి ప్రయాసమునకైనను, ఓర్చుకొని, పనిచేయుచున్న తండ్రీ! నీకు వందనములు. నీ ప్రయాసలో నీ ప్రేమను, అంతేగాక 'నిన్ను నీవును' పూర్తిగా వెల్లడిచేసికొన్న సర్వోన్నతుడవైన తండ్రీ, నమస్కారములు. నీవలె మేమును నీతో నిత్యముండుటకు నేటిదిన వర్తమానమిమ్మని **యేసు నామమున వందించుచున్నాము. ఆమేన్.**

మోషే ఐగుప్తులో యున్నప్పుడు, హెబ్రీయునితో ఐగుప్తీయుడు పోట్లాడుచుండగా అతనికి కోపమువచ్చి ఐగుప్తీయుని చంపి మిద్యాను దేశం పారిపోయెను. ఇక్కడ మోషే తాను స్వయముగా చేసిన పని కలదు. రాజునకు భయపడుట, పారిపోవుట ఉన్నది. 3వ అధ్యాయములో అంతా దేవుడు చేసినదే కనబడుచున్నది. 1) దైవ ప్రత్యక్షత, 2) దేవుడు- మోషే, మోషే అని పిలుచుట, 3) ఇది పరిశుద్ధ స్థలము, 4) నేను మీ దేవుడను, 5) మీ మొర విన్నాను, 6) మీ దుఃఖము తెలుసును, 7) మిమ్మును విడిపించుదును, 8) అందుకే దిగివచ్చినాను, 9) హింస చూసినాను, 10) నిన్ను పంపుదును, 11) నీకు తోడైయుందును, 12) నాపేరు ఉన్నవాడు, 13) నా ప్రజలకు సంభవించినది చూచినాను, 14) నా చేయి చాపుచున్నాను, 15) ఐగుప్తీయులకు హెబ్రీయులపై కటాక్షము కలుగజేసెదను- ఇన్ని మాటలు, దేవుడు మోషేతో మాటలాడెను. గనుక ఇవన్నియు మనకు కావలసినవే.

మూడవ అధ్యాయములో దేవుడు మనకొరకు చేసేది అంతాయున్నది. పాత నిబంధనలో ఇది అద్భుతకరమైన అధ్యాయము. ఇది అనేక వాగ్దానములుగల అధ్యాయము. ***దేవుడే స్వయముగా పనిచేసే అధ్యాయము. దేవుడింత కాలమునకు తన పేరును బయలుపరచిన అధ్యాయము.*** ఆదికాండము 50 అధ్యాయములలో తన పేరు ఆయన బయలుపరచలేదు. 'నేను ఉండేవాడను, ఎక్కడబడితే అక్కడయుండేవాడను, ఎప్పుడుబడితే అప్పుడు యుండువాడను, ఎలాగుబడితే అలాగు యుండే దేవుడను, ఏదిబడితే అదిచేసే దేవుడను' అని ఈ అధ్యా॥లో బయలుపరచెను. 3వ అధ్యాయమునకు 'ఉండే దేవుని అధ్యాయము' అని పేరు. 'అన్నిటికి నేనే యున్నాను', 'మీకు నేను ఉన్నాను' అనే గొప్ప

అధ్యాయము. క్రొత్త నిబంధనలోని రోమా 7వ అధ్యా॥ను, పాతనిబంధనలో నిర్గమకాండము 2వ అధ్యాయమును సమానము.

నిర్గమ కాండము 3వ అధ్యాయము రోమా 8వ అధ్యాయమునకు సమానము. రోమా 7వ అధ్యాయములో మనిషి- 'నేను పది ఆజ్ఞల ప్రకారము చేసి మోక్షమునకు వెళ్ళగలను' అని తలంచును. అయితే రోమా 8వ అధ్యాయములో, 'మనిషి ఆ ప్రకారము చేయలేడు గనుక దేవుడే మనిషిని 10 ఆజ్ఞల ప్రకారం నడువజేయును, అంతా దేవుడే చేసిపెట్టును' అని ఉన్నది. గనుక యోహాను 14:14 ప్రకారము నా నామమున ఏది అడిగితే అది చేస్తాను అని వాగ్ధానము చేసావుకదా ప్రభువా! అని మనిషి అనవలసినదే. 1) 'నేను నమ్ముచున్నాను ప్రభువా! 2) ఔను ప్రభువా! నిన్ను స్తుతించుచున్నాను. నా స్వంతముగా అయితే ఏమి చేయలేనుగాని నీ వాగ్ధానం నమ్మి స్తుతిస్తే అన్నీ చేయగలను' అని అనవలెను. అందుకు అవసరమైన విధేయతకూడా యుండవలెను.

పొదలో మంటయున్నది కాని పొద కాలిపోలేదు. అలాగే ఇశ్రాయేలీయులకు శ్రమయున్నది కాని నశించలేదు, వృద్ధి పొందుచున్నారు. దీనికి గుర్తుగా ప్రభువు మోషేకు పొద చూపెను. మంటయుండెను గాని పొద కాలలేదు. మోషేకు 80 సం॥ల వయస్సులో ఇది చూపెను. పొద మధ్య దేవుడు యున్నందున పొదకాలలేదు. అలాగే ఇశ్రాయేలీయుల మధ్య దేవుడు యున్నందున వారు నశించలేదు. మేళ్ళే పొందిరి. ***అలాగే క్రైస్తవులకు శ్రమయుండును గాని నశించరు.*** బాగా ప్రార్థన చేయండి. అందువలన బలము, ధైర్యము, విశ్వాసము కలుగును. లోబడియుండుట నేర్చుకొందురు. క్రొత్త క్రైస్తవులగుదురు. సహింపుశక్తి కలుగును. కష్టాలు తప్పించుకొనుటకు ఉపాయములు కలుగును. పనులు బాగా చేయుట నేర్చుకొందురు. మోషేకు (1) పొద కనిపించెను, (2) అగ్ని కనిపించెను. గాని సమీపమునకు వెళ్ళినపుడు మాత్రం దేవుని స్వరం వినబడెను. ***అలాగే ఇశ్రాయేలీయులమధ్య దేవుడు యున్నాడు గాని పైకి శ్రమలు మాత్రమే కనబడుచుండెను.*** గాని నిజముగా శ్రమలమధ్య దేవుడు యున్నాడు. అలాగే మనకు శ్రమలు యున్నను, మన ప్రార్థనలు వినబడనట్లు కనబడినను, ఆయన నిజముగా చాటుననుండి మనమొర ఆలకించును. 1) మనచేత ప్రార్థన చేయించుటకును, 2) మనలను తర్ఫీదు చేయుటకును, 3) అన్యులు మనలను చూచి పాఠము నేర్చుకొనుటకును, ఆయన మౌనముగా నుండును. (1) యూదులు పస్కాను ఆచరించునపుడు గొఱ్ఱెపిల్ల రక్తము వాడిరి. ఆ మాంసమునుకూడా

తినిరి. (2) యూదులు పస్కాను ఆచరించునపుడు చేదుకూరలు తినిరి, (3) యూదులు పస్కాను ఆచరించునపుడు ప్రయాణము చేయుచుండిరి.

1. ప్రభు భోజనమపుడు యేసుప్రభువు శరీరము, రక్తము వాడబడును. గనుక
2. ప్రభు భోజనమపుడు పాపములు ఒప్పుకొనుట ఉండవలెను, ప్రయాణము ఉండవలెను అనగా
3. ప్రభు భోజనము తీసికొనుచు మనము రాకడకు సిద్ధపడవలెను.

**పస్కా ఎందుకు ఆచరించబడెను?**

1) ప్రయాణము కొరకు,

2) శరీర బలము కొరకు,

3) కీడు రాకుండుటకు,

4) ఆరు లక్షలమంది ఒకచోట సహవాసం చేయుటకును. అలాగే మనము

(1) రాకడకు వెళ్ళుటకు,

(2) ఆత్మబలమునకు,

(3) కీడు రాకుండుటకు,

(4) ప్రభువుతో సహవాసము కల్గియుండుటకు

(5) పాపక్షమాపణ కొరకు,

(6) చివరగా యేసుప్రభువువలె మనము మారిపోవుటకు ఆయన మనకొరకు ప్రభు భోజనము ఏర్పాటు చేసెను.

**దీవెన :** *ఈలాగు ఏర్పాటు ప్రజలైన ఇశ్రాయేలీయులవలె అగ్నివంటి శ్రమలమధ్య కాలిపోకుండా కాపాడబడే ధన్యత; ఆయన శరీర రక్తముల బలమువలన మహిమమేఘము ఎక్కు అంతస్థు ప్రభువు మీకు దయచేయునుగాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని ఏడవ దినము - 7

## మోషే సుఖోపవాసములలోని ఒప్పుదల క్రమము

ఎజ్రా. 10: 1-9.



ప్రార్థన:- తండ్రీ! నేటి దినమున మా దుస్థితిని నీయెదుట ఒప్పుకొని, మమ్మును సంపూర్ణముగా శుద్ధిచేసికొనుటకు నీయెదుటకు వచ్చియున్నాము. సర్వసంపూర్ణుడవైన నీయెదుట భూలోక వాసులమైన మేము ఏలాగున లోపరహితులమై ఉండగలము! నీ ప్రేమనుబట్టి నీయెదుటకు రాగలుగుచున్నాము. గాని మా యోగ్యతనుబట్టికాదు. గనుక మమ్మును నీచెంతకు చేర్చుకొని, శుద్ధీకరించి, సంపూర్ణులనుగా చేసికొనుటకు నీ వర్తమానమిమ్మని యేసు నామమున వందించుచున్నాము. ఆమేన్.

ప్రార్థనమెట్లలోని రెండవ మెట్టు ఒప్పుదల మెట్టుయై ఉన్నది. ఈ ఒప్పుదల మెట్టులో నాలుగు ఒప్పుదలలున్నవి. అవి: 1. పాపములు ఒప్పుకొనవలెను. అనగా జన్మపాపము, క్రియలు (ఆయుష్కాల సారములోని పాపములు ఒప్పుకొనవలెను). 2. అయోగ్యత ఒప్పుకొనవలెను. 3. నెరవేర్పు లేకపోవుట ఒప్పుకొనవలెను. 4. అవిశ్వాసము ఒప్పుకొనవలెను. ముందుగా త్రియేక దేవుని తలంచుకొని ప్రభువా! ఈవేళ నా నడక, సరిగా నడిచే కృప అనుగ్రహించుము అని ప్రార్థించవలెను.

ఇశ్రాయేలీయులు తమ 1) జన్మపాపము, 2) ఆయుష్కాలసారము, 3) క్రియ, 4) ఆలోచన, 5) దృష్టి, 6) వినుట, 7) మాట, 8) క్రియలు వీటన్నిటిలోని దోషమును ఒప్పుకొన్నారు. ఇవి ఎంత మంచివైనను ఎక్కడో ఒకచోట పాపమైయున్నవి. అలాగే అన్నియును మనము ఒప్పుకొన్నప్పుడు ఆయన క్షమించును. అప్పుడు మనము పరిశుద్ధులము కాగలము.

**1. ఒప్పుకొనుట:-** మనస్సులోని కళంకమంతయు, హృదయములోనున్నవన్నియు ఒప్పుకొనవలెను. మనము పరిశుద్ధులముగా ఉండవలెనంటే కళంకమంతయు ఒప్పుకొనవలయును. పరిశుద్ధులే రక్షితులు. ఒప్పుకొంటే అపరిశుద్ధులు కారు. ***సంపూర్ణముగా ఒప్పుకొన్నవారే సంపూర్ణ పరిశుద్ధులు.*** పది యాజ్ఞలలో తొమ్మిది ఆజ్ఞలకు సంబంధించిన పాపములు ఒప్పుకొని ఆనందింపవచ్చును గాని ఒకటి మిగిలిపోయినది. గనుక రక్షణలేదు. రక్షణ లేనేలేదు. తొమ్మిది ఆజ్ఞలలో శుభ్రపడుట, క్షమించుమని

Bible Mission HQ Guntur

ఒప్పుకొనుట మంచిదే. క్షమాపణ పొందుట మంచిదేగాని ఆ మిగిలిన ఒక్కటి ఒప్పుకొనకపోవుట వలన రక్షణలేదుగాని పాతాళమే.

ఆయన ఇశ్రాయేలీయులకు పది ఆజ్ఞలను ఇచ్చారు గనుక గదులలో ఆ పాపములు ఒప్పుకొనవచ్చును. ఏ ఆజ్ఞకు విరోధమైన పాపములు నాలో ఉన్నవా? అని పరీక్షించి ఒప్పుకొనవచ్చును. దానికి బోధకుడక్కరలేదు. అవే అనగా ఆ పది ఆజ్ఞలే బోధకులు. బైబిలంతా చదివితే ఇంకా ఆజ్ఞలున్నవి. రక్షణ పొందుటకై పాపములు ఒప్పుకొనుట అవసరము.

**షరా:-** ఓ తండ్రీ! పాపములొప్పుకొనుటకు ఒక క్రమమున్నది. అది మేము ఏర్పర్చుకొన్నది. అది మేము చేసినపుడు నీవు సంతోషింతువు. నీవు రక్షింపబడినావా? అని కొందరు అడుగుచున్నారు. అది చేస్తే (ఒప్పుకొంటే) ఔనని చెప్పవచ్చును. నీవు ఆత్మను పొందినావా? అని మరికొందరు అడుగుచున్నారు. అదికూడ పూర్తిగా చేస్తే ఔనని చెప్పవచ్చును. అన్నీ ఒప్పుకొని ఒకటి ఒప్పుకొనకపోతే ఎలాగు? భూలోకములో రక్షణ పొందినాను. రేపు ఆ రక్షణకు కూడా సిద్ధమే. భూలోకములో రక్షణ పూర్తిగా పొందనివారు పై లోకములో ఎట్లు పొందగలరు! లేనిచో ఏమి లాభము? ***భూలోకములో రక్షణ పొంది, కడ వరకు పోగొట్టుకొనకుండా ఉండవలెను.*** పాపములన్నీ ఒప్పుకొని ఒకటి ఒప్పుకొనకపోయినయెడల తాను మోసపోయినట్లే. మనుష్యునితో, దేవునితో అబద్ధమాడినట్లే. అటువంటి దౌర్భాగ్య దుస్థితి ఎవరికి రాకుండునట్లు చూచుకొనవలెను.

1. ఒప్పుకొనవలెను, మరలా చేయకుండా మానవలెను, ***ఒప్పుకొని గంతులు వేయుటకంటే మానివేసి గంతులువేయవలెను.*** సాతాను చెడు తలంపులు కలిగించునపుడును, తన పని చేసినప్పుడును, మనపని మనము చేయవలెను, అనగా దానికి లోబడకుండ ఎదిరించవలెను.

1) అన్నిటిని ఒప్పుకొనవలెను,

2) మనవి చేయవలెను,

3) ఒప్పుకొనేటప్పుడు సరదాగా ఉండక మనోవిచారము కలిగి ఉండవలెను. ఈ మూడు కలిపితే ఒప్పుదలమెట్టు సమాప్తి అయినట్లు.

(1) పాపమును, (2) పాపస్థితిని, (3) అయోగ్యతను, అనగా నీ కృపకు అపాత్రుడను, అనర్హుడను అని ఒప్పుకొనుట. (4) అశక్తిని తలంచుకొనవలెను. అనగా పాపమును మానుటకు శక్తిలేదని ఒప్పుకొనుట. (5) అజ్ఞానము ఒప్పుకొనవలెను.

ఏదితప్పో, ఏదిఒప్పో తెలియదు. దావీదు చేసిన తప్పు నాతాను ప్రవక్త చెప్పేవరకు తెలియదు. ముందు ఒకసారి రక్షణ సంపాదించుకొని, తరువాత దానిని పోగొట్టుకొన్నవారుకూడ ఉంటారు. అట్టి దుస్థితిని ఒప్పుకొనవలెను. పోగొట్టుకొనుట, సంపాదించుకొనుట జరుగుచున్నవి. **పైవన్నీ ఒప్పుకొని, రక్షణ సంపాదించుకొని, రేపు పోగొట్టుకొనుటవలన ఏమిలాభము?** 1) రక్షణ సంపాదించుట, 2) దానిని పోగొట్టుకొనుట. ఈ రెండు ప్రతివానిలో జరుగుచున్నవి. ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యము చేసినయెడల ఏలాగు తప్పించుకొందుము? *పాట: దేవ దేవ రావె నిన్ను - సేవజేయుదు - నను - బావనునిగ జేయవె నే పాపనరుడను ॥వినరమ్మ॥.*

'తండ్రీ, నా యావత్తు శరీరశక్తి, మనోశక్తి, జ్ఞానశక్తి, విశ్వాసము, మనస్సు స్థిరపర్చుకొని ప్రార్థనచేసికొనగల కృప దయచేయుము' అని ప్రార్థింపవలెను.

(1) పాపములనుగూర్చి విచారపడవలెను.

(2) ఏది పాపమో ఏదికాదో! ఎవరికి విరుద్ధముగా ఏమి చేసినామో అని తలంచవలెను.

***(3) ఇంకా నా పాపపుస్థితి తెలిసినా బాగుండును అని కోరుట.***

(4) రక్షణ పోగొట్టుకొని, ఇక లేదని ఎవరనుకొందురో వారు వృధాగా ఆ కాలము వెళ్లబుచ్చుదురు. ప్రతి వారికి విచారముండవలెను. విచారములేనిదే రక్షణలేదు. లూథరు చిన్న ప్రశ్నోత్తరిలో ఎక్కడ పాపక్షమాపణ ఉండునో అక్కడ మోక్షమని వ్రాసెను (జీవము, మోక్షము). ఎవరు విచారపడరో, పాపము ఒప్పుకొనరో వారికి రక్షణలేదు. మనోవిచారముతో నిండిన ఒప్పుదల, తండ్రికి అవసరము. 'అయ్యో! రక్షణ సంపాదించుకొన్నాను గాని పాపము మరలా వచ్చెనని' విచార పడినయెడల పిశాచి పారిపోవును. మహాప్రభో యేసుప్రభువా! అని అనినయెడల అక్కడ పిశాచి నిలువలేదు. పాపము చేయించే సాతాను ఉండలేదు. *పాప జీవిని గనుక ఒప్పుకొంటున్నాను గనుక నన్ను పావనునిగా చేయుము. నీ సేవ చేస్తాను అని తీర్మానము చేయుము.* పరలోక డాక్టరువచ్చి పరీక్షిస్తే ఏమి కళంకముండరాదు. **మూలమూలలో ఉన్న పాపములుకూడా కడిగివేసికొనవలెను.** తలంపు, చూపు, వినికి, ప్రయత్నము, 'క్రియతలంపు'లో ఉన్న పాపములన్నీ లోనికి వచ్చును. గనుక ఒప్పుకొనవలెను. తలస్తే పాపము. పాపము *ఆమడ దూరములో బైలుదేరును. అక్కడ దాని మకాము అక్కడనుండి నా శరీరమంతా వ్యాపించును గనుక అక్కడ అనగా అది బైలుదేరిన దగ్గరే ఒప్పుకొన్న యెడల వ్యాపించదు.*

తలంపు, అనగా జ్ఞప్తి. ఇదిచెడ్డది. ఇదివరకు నీవు చేసినవి, ఇతరులు చేసినవి జ్ఞాపకము వచ్చిన పడిపోవుదువు. జ్ఞాపకము వచ్చినా ఏమి కీడు కలుగును? దానివలన ఆలోచన కలుగును. ఇక దాని ప్రయాణము సాగును. తప్పు ఒప్పుకొనేటప్పుడు జ్ఞాపకము చేసికొనవచ్చునుగాని **ఇతర సమయములలో జ్ఞాపకము చేసికొనరాదు. జ్ఞప్తికి వచ్చిన యెడల పాతాళద్వారము తెరువబడును. మోక్షద్వారము మూయబడును.** అవి హృదయములో జరిగి, బైటికివచ్చును గాన (1) పాపజ్ఞాపకము వద్దు, (2) పాపజ్ఞాపకములో సంతోషము వద్దు. (3) **పాపమునుగూర్చి ఆలోచనలోనికి దిగినయెడల, ఈ మూడు ఉన్నయెడల అదే పాపము.** చూస్తేనే, తలస్తేనే పాపము. పైకి ఒప్పుకొనేటప్పుడు మనోవిచారము లేనిచో వృథా. ***ప్రతి నిమిషము పాపతలంపు వచ్చినప్పుడు ప్రతినిమిషము ఒప్పుకొనవలెను.*** ఎందుకనగా పాపము సాగును, నడుచును.

పాట: దోషములను బైట బెట్టుదమ - కపట వేషభాషల గ్రుంగ - బట్టు దమ ॥యేసు॥ రక్షణ సంపాదించుకొనలేనపుడు అనగా పూర్తిగా పాపములన్నీ ఒప్పుకొనలేనపుడు మోక్షములోనికి ఏలాగు వెళ్ళగలము? మోక్షములో మనకు ఏ అంతస్థులోనికి వెళ్ళుదుమో ఏలాగు తెలుసుకొనగలము! **మోక్షములో అంతస్థులు:** 1) సామాన్యుల అంతస్థు,

2) సేవకుల అంతస్థు,

3) హతసాక్షుల అంతస్థు,

4) పెండ్లికుమార్తె అంతస్థు.

***కన్యకలవలె తయారుకావచ్చును గాని వారు పెండ్లికుమార్తెకాదు.***

**అంచెలు:** 1. ఇక్కడే ఒప్పుదల కుదరవలెను. 2. ఇక్కడే క్షమాపణ పొందవలెను. 3. ఇక్కడనే రక్షణ పొందవలెను. 4. ఇక్కడే పోగొట్టుకొన్న రక్షణ నిలుపుకొనవలెను. 5. ***ఇక్కడే పరలోక రక్షణ పొందవలెను.*** ఉదా:- కంసాలి బంగారమును మరలా మరలా అగ్నిలోవేసి శుద్ధిచేయుచుండును. అప్పుడు బంగారము నికరముగా ఉండును.

**తలంపు:-** తలంపు పాపములే అన్నిటికన్నా ఎక్కువ భయంకరమైనవి. ***అవి లోపలఉండి మనిషిని నాశనముచేయును.*** అందుకే ప్రభువు- 'చూస్తేనే పాపము' అన్నారు. పౌలు- "ప్రభువా! తలంపులకు కావలియుండుము" అని అనెను. తలంపు రైటు అయితే అన్నీ రైటు అగును. షరా:- ప్రభువా! నా హృదయ పాపములొప్పుకొనే కుదురు దయచేసినావు స్తోత్రము. హృదయశుద్ధి ఒకవంతు అయిపోవలెను. అనగా మనము చేయవలసిన వంతు అయిపోవలెను. మనంతట మనమే ఒప్పుకొనే గొప్పపని పూర్తిఆయెను. ఇప్పుడు ఇంకొకరు వచ్చి శుద్ధి చేయవలెను. అనగా ప్రభువేవచ్చి తన రక్తముతో శుద్ధిచేయవలెను. మన

ఒప్పుదలనుబట్టి నీళ్లతో, జ్ఞానసంబంధమైన నీళ్ళతో ఆయన మనలను కడిగివేసెను. 2) పిమ్మట ఆయన రక్తముతో శుద్ధిచేసినపుడు సంపూర్ణశుద్ధి కలుగును.

1. మొదట మనము 2. తర్వాత ప్రభువు: ఈ శుద్ధికార్యము చేయవలెను.

మరలా మనోనిదానము అనగా క్రీస్తుప్రభువు తలంపు కలిగియుండవలెను. బాగుగా ఉన్న బంగారమును కంసాలి, తన కుమారునిమాట వినక కొలిమిలోవేసినట్లు, ఆయన మరలా మన హృదయమును శుద్ధిచేయును. ఇక్కడి మన శుద్ధి. నరలోకమునకు చాలును అనగా సరిపోవును కానీ పరలోకమునకు చాలదు. **ఉదా:-** *బిందె ఎవరు కడిగితేనేమి? నేను మరలా కడుగుతాను అని అనుకొందుముగదా!* అలాగే యేసుప్రభువు మరలా మనలను కడుగవలెను.

**అమూల్య రక్తప్రార్థన:** ప్రభువా! సిలువమీద నీవు ధారపోసిన రక్తధారతో నా హృదయము కడుగుము. అప్పుడు పరిపూర్ణముగా శుద్ధియగును. హృదయము పైన, అడుగున, లోపల అన్నీ భాగములలో శుభ్రముచేయుము. అన్ని ప్రక్కల, మధ్యను శుభ్రముచేయుము. నీవు వచ్చి శుద్ధీకరించుము. ఆ శుద్ధి జరిగినయెడల అదే నాకు జీవము, నాకు మోక్షము. నీవైతే సంపూర్ణముగా శుద్ధిచేయగలవు. వంటగదిలో కుర్రవాడు బాగా కడుగును. గాని ఆమె అనగా యజమానురాలైతే ఇంకా బాగా కడుగును. అట్లే మేము కడుగుకొన్నాము గాని అది చాలదు. నీవే స్వయముగా కడుగుము. నీ సింహాసనమువద్ద అంగీకరించబడునట్లు కడుగుము. ఆమేన్.

**షరా:** శుద్ధి అయినట్లు అనగా  ఆయన పూర్తిగా కడిగినట్లు ఋజువు ఏదనగా, 1. సంతోషము, 2. ధైర్యము 3. నిరీక్షణ  సంపూర్ణముగా కలుగును. అదే గొప్పగుర్తు. ఈ గుర్తు సులువుకాదు. **ఆ పిదప స్తుతిచేయవలెను:-** యేసు రక్తమునకు జయము. సాతాను పనులకు లయము. నేను హృదయము శుద్ధిచేసికొంటిని గనుక సంతుష్టి. ఆయన రక్తముతో శుద్ధిచేసినందుకు మరీ సంతుష్టి. *పాట : పొందబోయెడి ముక్తి ఈ భువియందేగాంతును.* ఆనందమగు ఇంటిలోపల ఊడ్చిన తరువాత, వాకిలి ఊడ్వవలెను. ***హృదయము ఇల్లు; పై అవయవములు వాకిలి గనుక అవికూడా ఊడ్వవలెను.***

**దీవెన:** *ఆలాగు సంపూర్ణముగా మన పాపములు ఒప్పుకొని, ఆయనచేత పరిపూర్ణముగా కడగబడి, ఈ మానవ హృదయములను; ఆయనను ఆనందపరచు దేవ మందిరములుగా మార్చుకొను ధన్యత పెండ్లికుమారుడైన క్రీస్తుప్రభువు నేటిదినమున మీకు  దయచేయునుగాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని ఎనిమిదవ దినము - 8

## మోషేలోని క్రీస్తు పోలిక

**నిర్గమ 3:8.**



ప్రార్థన:- తండ్రీ, బైబిలుమిషనును బయలుపర్చుకొన్న తండ్రీ! నీకు వందనములు. నీవు బయలుపరచుకొన్నావు గనుకనే అన్ని విపత్తులనుండి మమ్ములను సంరక్షించుచున్నావు, స్తోత్రములు. నీ సహవాసము మాతోను, మాలోను ఉంచుటకు నీవు దిగివచ్చినావు, నీ మిషనును దింపినావు గనుక నీ మిషను పిల్లలమైన మాకు నీ రూపము అద్దుటకు నీ వాక్యసందేశము అందించుమని యేసు నామమున వందించుచున్నాము ఆమేన్.

నిర్గమ ముఖ్యోద్దేశము 3:8లో ఉన్నది. దేవుడు తన ప్రజలను నడిపించుటకు పరలోకమునుండి దిగివచ్చెను. ఆ దిగివచ్చుట నేడుకూడ ఉన్నది. అనగా **<u>బైబిలుమిషనును</u> నడిపించుటకు సన్నిధి కూటములలోనికి ఆయన దిగివస్తున్నారు.** ఇశ్రాయేలీయులకు బైబిలుమిషనువారికి చాల సంబంధమున్నది. ఆదికాండములో మనిషి పడిపోవుట, నిర్గమకాండములో ప్రభువు దిగివచ్చి వారిని విడిపించుట (రక్షించుట) ఉన్నది. అనగా పాపఫలితములైన వ్యాధి, కరువు, అవమానము, మరణము, ఆఖరి శత్రువైన నరకము– వీటినుండి విడిపించుట ఉన్నది. ఇందు దాసత్వము కనబడుచున్నది. తరువాత అరణ్యము అనే పాఠశాలలో వారికి విద్య నేర్పబడెను. ఈ పాఠశాలలో వారికి పదియాజ్ఞలను ఇచ్చి, ఏర్పాటు ప్రజలు ఎట్లు తమ ప్రవర్తనను కాపాడుకొనవలెనో, పాలుతేనెలు ప్రవహించు దేశములో ఎట్లు దేవునికి అనుకూలముగా నివసింపవలెనో ఆ తర్ఫీదును ఇచ్చెను.

**మోషే దర్శనము:–** మండుచున్న పొద. పొద అనగా ఇశ్రాయేలీయులు, అగ్నిజ్వాల అనగా ఫరో వారిని పెట్టుచున్న శ్రమలు, అగ్నికి పొదకాలలేదు. అలాగే ఇశ్రాయేలీయులు కూడా ఫరోయొక్క శ్రమలకు నాశనము కాలేదు. దేవుడు ఇశ్రాయేలీయులకు పదియాజ్ఞలే కాకుండా అర్పణలు, యాజకులు, దేవుని గుడారము మొదలగు వాటిని అనుగ్రహించెను. ఇవన్నియు వారు దేవునియొద్దనుండి పొంది, వారు ఎంతో గౌరవముతో 'ఆమెన్' అని జవాబిచ్చుచుండిరి. వారు నడచుట బహుకష్టము గనుక ఒక్కొక్కప్పుడు వారు మోషే అహరోనులమీద, దేవునిమీదకూడ సణుగుకొనుచుండెడివారు. (దేవాలయములో సేవచేయుట, ఆరాధనచేయుట నిర్గమకాండములోనే ప్రారంభమాయెను). ఆజ్ఞలు, అర్పణలు, గుడారములో సేవ ఇవన్నియు దేవునికిని, విశ్వాసికిని ఉన్న సంబంధమును తెలియజేయును. దేవుడు ఏర్పరచిన పద్ధతి ప్రకారము ఆరాధించవలెను గాని వారి స్వంత పద్ధతులు పనికిరావు. **దేవునియొక్క పద్ధతులలో మనిషియొక్క పద్ధతులు పెట్టుట చాలా అపాయకరము.** విమోచింపబడినవారు ప్రతి నిత్యము శుద్ధి అగుచుండవలెను.

యాకోబు ఐగుప్తుకు వెళ్ళినప్పటినుండి శ్రమలు ప్రారంభమైనప్పటికి 115సం॥లు కాలముపట్టెను. ఇప్పటివరకును అబ్రాహాముయొక్క నిబంధన యూదులు కలిగియున్నారు. అయితే ఈ నిర్గమ కాండములో జనాంగమంతటితోను దేవుడు తన నిబంధన ఏర్పరచెను.

**దేవుడే దిగివచ్చుట:-** 1. ఆయన మన పాపదాసత్వమునుండి విడిపించుటకు దిగివచ్చును. 2. ఆయనే మనకు బోధించును. 3. ఆయనే తన కార్యక్రమమును మనచేత చేయించును. 4. ఆయనే మన మధ్యకు వచ్చును. 5. ఆయనే మనలో నివసించును.

ఆదికాండములో యేసుప్రభువు చరిత్ర రక్షణ వాగ్దానముగా నున్నది. యేసుప్రభువు పుట్టుక ఆదికాండములో కలదు. నిర్గమలో ఆయన దిగివచ్చి మనుష్యులతో నివసించే చరిత్ర ఉన్నది. ప్రత్యక్షపు గుడారములో మేఘరూపముగా యేసుప్రభువు నివసించి ఇశ్రాయేలీయులను నడిపించెను. ఆలాగు ఇప్పుడు సంఘమును నడిపించును.

| మోషే | క్రీస్తుప్రభువు |
|---|---|
| 1. ఇశ్రాయేలీయుల విమోచకుడు. | మానవులందరియొక్క విమోచకుడు |
| 2. శిశువులను వధించుట కలదు. | యేసుప్రభువు పుట్టినప్పుడు శిశువధ కలదు. |
| 3. భార్య అన్యురాలు. | పెండ్లికుమార్తె అన్యులందు కలదు. |
| 4. మోషే గొప్ప ఉపాధ్యాయుడు. | యేసుప్రభువు మహామహోపాధ్యాయుడు. |
| 5. పదియాజ్ఞలు, ధర్మశాస్త్రము తెచ్చెను. | కొండ ప్రసంగములో ధర్మశాస్త్రమునకు బదులు కృపాశాస్త్రమును ప్రభువు తెచ్చెను. |

బైబిలులోని ఉపాధ్యాయులందరిలో మోషే గొప్పవాడు. ఈయన గ్రంథములు బైబిలు అంతటికి మూలాధారము. దావీదు తన సైన్యమువలన రాజ్యము సంపాదించెను గాని మోషే బోధకుడైయుండి అన్ని నిందలు సహించి, ప్రజలను నడిపించుకొనివచ్చెను. మోషే దేవునివలన తయారు చేయబడిన బోధకుడు, నాయకుడు, పంతులుగారు, ప్రభువు చెప్పగా నేర్చుకొన్నవాడు, దేవునితో ముఖాముఖిగా మాట్లాడినవాడు. ఇప్పుడుకూడా ఆస్థితి చాలామంది కలిగియుండవలెను. దేవునిచే దాచబడిన మనిషి అనగా బాలుడుగా నున్నప్పుడు దాచబడెను. ఫరోనుండి పారిపోయినప్పుడు దాచబడెను. చనిపోయిన తర్వాత తన శవముకూడ కనబడకుండా దాచబడెను.

1. శిశువుగా ఉన్నప్పుడు ఫరో ఇంటిలోనే దాచబడెను. 2. ఐగుప్తీయుని చంపినప్పుడుకూడా దాచబడెను. 3. ఆయన శవముకూడ దాచబడెను.

**దీవెన:** ఆలాగు మోషేవలె అన్ని స్థితులలో దాచబడి, ప్రాణప్రియుడైన క్రీస్తు-ప్రభువునకు మహిమ తెచ్చు మహామహోపాధ్యాయులుగా పెండ్లికుమారుడు మిమ్ములను స్థిరపరచి, మీచేత బలమైన కార్యములు జరిగించి, తన మహిమ రాకడకు ఆయత్త పర్చుకొనునుగాక. ఆమేన్.

# మోషే సుఖోపవాసములలోని తొమ్మిదవ దినము - 9

## దేవుని కర్ర - మోషే కర్ర

### నిర్గమకాండము 4:1-17.



ప్రార్థన:- ఓ దయగల తండ్రీ! నీ వాక్యము ఎంత విలువైనదో మేము గ్రహించలేము. మేము పరలోకము వచ్చినప్పుడు దాని విలువ తెలిసికొని విచారింతుము. దేవదూతలు చదువవలసిన వాక్యము పాపులమైన మాకు అనుగ్రహించావు గనుక స్తోత్రము. అద్భుతములు కలిగించే నీ వాక్యమును ఎవరు చదువుదురో, అది వారిలో మెదలుచు, కదలుచు, అదరగొట్టుచు, ఆదరించుచునే యుండును. ఇట్టి గొప్ప వాక్యము మాకు అనుగ్రహించిన నీకు స్తోత్రములు. నీ గ్రంథములోని ప్రతి పుటలో నీ ప్రేమ, నీ సర్వ సద్గుణముల వెలుగు కనిపించును. బజారులలో, మేఘములలో ఎక్కడా దొరకని నీ వాక్యము, మా పాపపు చేతులకు అందించినావు. వానచుక్క గొప్పది అనుకొన్నాము. ఎండయే గొప్పది అనుకొన్నాము. వీటిని కలిగించినది నీ వాక్యమే గనుక ఆ నీ వాక్యమే వీటన్నిటికంటె గొప్పది. ఔషధమే గొప్పది అనుకొన్నాము. కానీ ఆ మందును కల్గించినది నీ వాక్యము. గనుక ఆ నీ గొప్ప వాక్యమును మేము కళ్ళను అద్దుకొనవలసినది, చదువవలసినది. లోకములోయున్న అన్నిటికంటె నీ వాక్యము గొప్పది అనే గ్రహింపు మాకు దయచేయుమని ప్రార్థించుచున్నాము. ఆమేన్.

మోషే చేతిలోనిది గొల్ల కర్ర. ప్రభువు మోషేను నీ చేతిలోనిది ఏమిటని అడిగెను. ఎందుకనగా తన చేతిలోనిది ఏమిటో మోషే ఆలోచించుకొనుటకు అడిగెను. అలాగు అడుగుటవలన మోషేయొక్క ఆలోచన దేనిమీదికి వెళ్ళును అనగా 1) కర్ర, 2) గొల్ల కర్ర, 3) ఉద్యోగము (వృత్తి) ఇవన్నీ జ్ఞాపకమునకు వచ్చెను. 'కర్రను నేలను పడవేయమని' దేవుడు చెప్పగా, దేవుడు తనకు ఏదో చెబుతాడు కాబోలు అనుకొనెను. కర్ర క్రింద పారవేయగా పాము అయ్యెను. అప్పుడు మోషే దూరముగా పారిపోయెను. దేవుడు మోషేను పాము తోక పట్టుకొనుమనెను. దేవుడు (1) నీ చేతిలోనిది ఏమిటి అని అడిగెను.

(2) కర్ర క్రింద వేయుమనెను.

(3) తోక పట్టుకొనుమనెను. ఈలాగు దేవుడు మోషేను తన తట్టు త్రిప్పుకొనెను. తన మాటలవైపు త్రిప్పుకొనెను. **దేవుడు తన సేవకులకు మొదట సులభమైన పని చెప్పును. రానురాను కష్టమైన పని చెప్పును.** మోషేకు 40 సం॥లనుండి నెలవైన (అలవాటైన) కర్రయే అది. గాని పాముగా మారగానే భయపడి పారిపోయెను.

మోషేకు ఫరో, మొదట కర్రవలెనే యుండెను. 40 సం॥ల తరువాత పామువంటి వాడాయెను. అందువలన మోషే పారిపోయెను. మరలా ఫరో కర్రవంటి వాడాయెను. అనగా 6లక్షల మందిని సులభంగా తీసికొని పోయెను. తోకపట్టుకొనుమని దేవుడు చెప్పగానే మోషే సందేహించక తోక పట్టుకొనెను. దీనిలో మోషేయొక్క గొప్ప విశ్వాసము కనబడుచున్నది. ఐగుప్తులో జరగవలసిన కథంతా మోషేకు మిద్యానులో కనిపించెను. మోషే పాము తోక పట్టుకొనమనగానే పట్టుకొనెను. కాని ఐగుప్తుకు వెళ్ళమనగా అనేక సాకులు చెప్పెను. అలాగే దేవుని సేవకులు కొన్ని పనులు చెప్పగానే చేయుదురు. కొన్ని చేయరు. ఇది వారి లోపము. ఫరో మిక్కిలి కఠినుడు. చివరకు కర్రవంటి వాడాయెను. ఎర్ర సముద్రము దగ్గర ఎదురైన కష్టము పామువంటిది.  అరణ్యములో నీరు చేదుగానున్నప్పుడు ఆకు వేయగానే రుచిగా నుండెను. మాంసములేదని సణిగినపుడు ఇదియు పామువంటి కష్టము. అన్నియు చేతిలోని కర్రవలె అగును.

మోషేకు ఇకముందుకు రాబోవు కష్టములను కర్రవలె సుళువుగా పోవునని గ్రహించుటకు ముంగుర్తుగా పాము అద్భుతము దేవుడు జరిగించెను. ఎన్ని శ్రమలో అవి అన్ని పాములవంటివి. ఎన్ని పర్యాయములు దేవుడు వాటిని తప్పించెనో అవి అన్ని కర్రలు వంటివి. ***మనము వేటేటికి భయపడుచున్నామో, వాటినన్నిటిని ప్రభువు కర్రవలె చేయును.*** ఈ గొప్ప పాఠము దేవుడు మోషేకు నేర్పెను. మనము మన శ్రమలను లోకువకట్టి వాటిని పట్టుకొంటేనే అవి కర్రగా మారును భయపడేటప్పుడు పాము కర్రగా మారదు. భయపడనపుడే పాము కర్రగా మారెను.

ఇదివరకు ఇశ్రాయేలీయులు ఇటుకలు కట్టుటకు గడ్డి ఇచ్చుచుండిరి. అప్పుడు మోషే ఇశ్రాయేలీయులకు బలి అర్పించుటకు 3 దినములు సెలవు ఇయ్యమనగా అప్పటినుండి ఫరో గడ్డి ఇచ్చుటమాని ఇటుకలు మాత్రం లెక్క ప్రకారం ఇయ్యమనుచుండెను. ఇశ్రాయేలీయుల పెద్దలు వారికష్టములు రాజుతో వివరించగా రాజు వినలేదు కాని పెద్దలకు మాత్రం మోషే అహరోనులమీద కోపము ఎక్కువయ్యెను. అప్పుడు వారేమన్నారంటే 1) దేవుడు మీకు తీర్పుతీర్చునుగాక 2) మమ్మును అసహ్యులుగా చేసితిరి. 3) ఫరోచేతికి కత్తి ఇచ్చితిరి. 4) మమ్మును శ్రమపెట్టు నిమిత్తము ఇవన్నీ చేసారు. మరియు ఇంకా ఏమన్నారంటే వీరికి (1) దేవుడు కనబడలేదు. (2) వీరికి దేవుడు చెప్పమనలేదు. (3) వీరిని దేవుడు పంపలేదు. (4) వీరికి అద్భుతములు లేవు. (5) రోగులను బాగుచేయుట వట్టిదే. ఇది పూర్వపు భాషకాదు. మొదట మోషే మాటలు వినగానే వారికి చాలా సంతోషము ఆయెను. ఇప్పుడు కష్టం రాగానే భాషమారెను. (అనగా అభిప్రాయము మారెను).

పొదలో ప్రభువు చెప్పిన మాటలు: (1) ఇశ్రాయేలీయులు నీ మాట వింటారు. (2) ఫరో వినడు. (3) చివరకు ఫరో నీ మాట వినేటట్లు చేస్తాను. (4) స్త్రీలకు నీయందు కటాక్షం కలుగ చేసి నగలు ఇచ్చేటట్లు చేస్తాను. ఇవన్ని మోషేకు ప్రభువు చెప్పెను. ఇప్పుడు ప్రజలు వలన మోషే, అహరోనులు నిందించబడిరి. ఇప్పుడు వారి మనసు ఎట్లుండెను? మోషేకు ఇప్పుడు తానుచేసిన అద్భుతములను గూర్చి సందేహము పుట్టుటకు వీలున్నది. ***ఈ కథే లోకాంతము వరకు విశ్వాసులకు జరుగును.*** కాని చివరకు జయము విశ్వాసులదే! ఎలాగు అంటే ఇశ్రాయేలీయులకు సెలవు, నగలు మొదలగునవి దొరికినట్లు.

ఇదంతా చూసి మోషే ప్రభువు తట్టు తిరిగి ప్రార్ధన చేసెను. *'ఇదంతా ఏమిటి ప్రభువా! నన్నెందుకు పిలిచితివి. ఈ ప్రజలకు ఎందుకు కీడు చేసితివి'* అని ఈ ప్రకారంగా ప్రార్ధన చేసెను. దానికి దేవుడిచ్చిన జవాబు: 'ఫరోకు నేను ఏమి చేస్తానో నీవు చూస్తావు, బలవంతముగా అతను ప్రజలను పోనిచ్చును. అనగా మనసు మారదు కాని క్రియ మాత్రము జరుగును. బలవంతంగా పోనిచ్చును అనగా తోలివేయును'. త్వరగా వెళ్ళకపోతే తోలివేయుట జరుగును. 'నేను యెహోవాను' అనుపేరు, ఈ క్రొత్తపేరు మోషేకు కష్టము వచ్చిన తరువాత బైలుపడెను. ఫరో దృష్టికి 'మోషే దేవుని వలన పంపబడినవాడు కాదు. ఇశ్రాయేలీయులు దేవుడు ఏర్పాటు చేసిన జనాంగము కాదు' అనివారు అనుకొనిరి. వారికి అలాగు అనిపించినది. కాని అది నిజముకాదు. నిర్గమ. 3:2 యెహోవాదూత వారికి ప్రత్యక్షమయ్యెను. మోషే ఆ తట్టుకు రావడము యెహోవా చూచెను. దేవుడు పొదమధ్యనుండి మోషేను పిలిచెను. యెహోవాదూత అనగా కుమారుడైన యేసుక్రీస్తు ప్రభువు వారు. త్రియేక దేవుని రూపములో ఆయన మోషేకు మొదటగా కనబడిరి.

**దీవెన:** *ఆలాగు పెండ్లికుమారుని దర్శనభాగ్యము పొంది ఆయన చేతిలోని బలమైన సాధనములుగా నేటిదినధ్యానము ద్వారా మీరు సిద్ధపరచబడుదురుగాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని పదియవ దినము - 10

## న్యాయము తీర్చిన దేవుడు

### నిర్గమ. 6:1-13.



ప్రార్థన:- తండ్రీ, నీవు సెలవిచ్చిన మాట నెరవేర్చుకొనే తండ్రీ! నీకు వందనములు. నీ న్యాయార్థమైన పద్ధతుల నిమిత్తమై పనుల విషయమై నీకు వందనములు. నీ పిల్లలకు న్యాయము తీర్చిన నీవే మా అనేక సంగతుల విషయమై, మాకుకూడా న్యాయము తీర్చుదువు వందనములు. ఇక్కడి మాలోటులన్ని పరలోకములో మూటలే. గనుక నీ ఊటలోనుండి వాక్యమును తేటగా అందించుము. ఆమేన్.

దేవుడు మోషేతో చెప్పినది ఏమనగా, 'నీవు వెళ్ళి ఐగుప్తు రాజుతో నా ప్రజలను పంపివేయవలెనని చెప్పుము. అతను నీ మాట వినడు. చివరకు నేను శిక్ష పంపిస్తాను. అప్పుడు నీ మాట వినును'. అలాగే ఇప్పటికాల ప్రజలుకూడా బోధ చెప్పితే వినరు, అద్భుతములు చేసినా వినరు గాని బాధలు వచ్చినప్పుడు లొంగుదురు. అలాగే ఫరోరాజు మొదట లొంగలేదు. కాని ఐగుప్తీయుల తొలిచూలు కుమారులు చనిపోయినపుడు భయపడి ఇశ్రాయేలీయులకు వెళ్ళిపోవలెనని సెలవిచ్చెను. మీరు వెళ్ళిపోవునప్పుడు ఐగుప్తీయుల నగలను అడిగి అలంకరించుకొని వెళ్ళండి అని రాబోవు దేవుడు సంగతులను ముందే చెప్పెను. సాధారణముగా స్త్రీలు నగలు ఇచ్చుటకు ఇష్టపడరు. కాని ఇచ్చే మనసు దేవుడే కలిగించెను. **పుట్టనిచోటే పుట్టించే దేవుడు, రొట్టెలు ఎత్తుకొనిపోవు కాకులచేత ఏలియాకు రొట్టెలు ఇచ్చెను.** రాజుగారు ఇశ్రాయేలీయులు ఈ పని చేసినందుకు సరిగా కూలి ఇవ్వలేదు. ఇదంతా దేవుడు తన లెక్కలలో వ్రాసికొనెను. ఐగుప్తీయుల నగలు ఇశ్రాయేలీయులకిచ్చుటలో దేవుడు ఇశ్రాయేలీయులకు కూలి నష్టం లేకుండా చేసెను. ఇక్కడ రెండు పాఠములున్నవి. అందులో దేవునియొక్క సర్వశక్తి కనబడుచున్నది. 1వ పాఠము: వారు జనమును పంపరుగాని, పంపేటట్లు చేస్తాను. 2వ పాఠము నగలు ఇవ్వరు కాని ఇచ్చేటట్లు చేస్తాను. 1) నేనే యెహోవాను, 2) నేనే సర్వశక్తిగలవాడను, 3) నేనే మీకు దేవుడను; ఈలాగు ఆయన తన ఉనికిని, పనిని మోషేకు పలుమారులు జ్ఞాపకముచేయుచుండెను.

నిర్గమ కాండములోని ఆరవ అధ్యాయము చిత్రమైన అధ్యాయము. ఈ అధ్యాయమంతా దేవుడిచ్చిన జవాబులు నిండుగా ఉన్నవి. ఇశ్రాయేలీయులు

ఎదిరించినారని మోషే ప్రభువుతో మొర్రపెట్టినపుడు, ప్రభువు మోషేతో నేను దేవుడనని గంభీరముగా చెప్పెను. దేవుడు పరిశుద్ధమైన కోపమును మోషేపై చూపెను. దేవుని స్వరంలో (1) గద్దింపు, (2) ఆదరించుట, (3) ఐగుప్తీయులను నేను విమర్శిస్తాను, అను మూడు సంగతులు గలవు. ***ప్రభువు మోషేను అహరోనును బలపరచినట్లు, విశ్వాసులను కూడా బలపరచును. 'నేనే యెహోవాను'*** అని 5 సార్లు దేవుడు చెప్పెను.

నిబంధన:- 'నేను ఇశ్రాయేలీయులను విడిపిస్తానని చెప్పినమాట ఇప్పుడిప్పుడు మీతో చెప్పినదికాదు, మీ పితరులకాలంలోనుండి చెప్పుచున్నది. ఆనాడు చెప్పినాను. ఇప్పుడు నెరవేరవలసియున్నది' అని దేవుడు ఇశ్రాయేలీయులతో నిబంధన చేసెను. (1) 'నేను ఉన్నాను (2) నీకు విరోధంగాయుండు వారికి నేను ప్రాయశ్చిత్తం చేస్తాను (3) నిబంధన జనముగా చేయుదును. అది ఇప్పుడిప్పుడు చేసిన నిబంధనకాదు. మొదటనుండి చేస్తున్నాను' అని ప్రభువు ఇశ్రాయేలీయులతో చెప్పెను. ప్రతి బలి దగ్గర ఒక నిబంధన యుంటుంది. అది రక్త నిబంధన. చివరి బలి యేసుప్రభువు చేసినది. ఆయనకూడా దొంగతో నీవునాతో నేడు పరదైసులో యుందువు. నేను యున్నాను అనునది ఈ అధ్యాయముయొక్క ధ్వని. 6వ అధ్యాయము నిబంధన అధ్యాయము.

**నిబంధనను స్వాధీనము చేసికొనగల నిరీక్షణ ప్రార్థన:-**

ఓ దయగల తండ్రీ! నిరీక్షణగూర్చి తెలుసుకొని సంతోషించుచున్నాను. నీవు మా నిరీక్షణయైయున్నావు. ***అయితే మేము నీ నిరీక్షణయైయుండవలెను.*** 'నీ నిరీక్షణ' అనే వాక్యముమీద బలము, సంతోషము దయచేయుము. మనకు నిరీక్షణ ఉండవలెనని బైబిలులో ఉన్నది. ప్రార్థనచేస్తే అది ఫలించునని నిరీక్షణ ఉండవలెను. అలాగే అన్ని పనులును నెరవేరునని నిరీక్షించవలెను. నేటి పాఠము- మా నిరీక్షణ కాదుగాని మా యెడల నీకున్న నిరీక్షణయై ఉన్నది. ఓ దయగల ప్రభువా! నీవు నిరీక్షిస్తూ ఉన్నావు. మావల్ల పని జరుగునని నిరీక్షిస్తూ ఉన్నావు. గనుక నీకనేక వందనములు. మావల్ల నీకు ఘనత వచ్చే పని జరుగునని నీవు నిరీక్షించుచున్నావు. మా ప్రభువైన యేసూ! నీవు దారినవెళ్ళుచు అంజూరపు పండ్లనుచూచినావు గాని ఏమియు ఫలము దొరకలేదు. అలాగే మమ్మును పుట్టించి, పోషించి, విద్యా, బుద్ధులను అనుగ్రహించి మావల్ల ఫలితము పొందవలెనని నిరీక్షించుచున్నావు. నీవు ఆ చెట్టును పుట్టించి దానికి కావలసిన ఎండ, నీరు, గాలి దయచేసినావు. అయిననూ అందులో ఫలములు లేవు. నీవు నిరీక్షించినావు, కాని ఫలములు లేకపోయెను. అలాగే నీవుమాకు అనేక మేళ్ళు, విద్య, ధనము, పంటలు మొ॥నవి దయచేసినావు. గనుక నీవు వెళ్ళి నిరీక్షించి, ఫలములు వెదక వెళ్ళుదువు. కాని మాలో ఫలములు లేకపోతే ఏమి లాభము?

అలాగే మా సేవలో నీవు వారము వారము గుడి సాగించుచున్నావు. బోధలవల్ల అనేకమైన సంగతులు వినిపించుచున్నావు. నీవు కోరినట్లు ఫలములు రాకపోతే, నీవు నిరీక్షించినది వట్టిదే అగునుకదా! తోటమాలి మొక్కలు వేసి పెంట (ఎరువు) వేసి, చుట్టు కంచెవేసి, వాటినిపెంచి, తుదకు ఒక పండైనను చూడకపోతే లాభమేమి? లోకస్థులు ఇంకా చెప్పుకోవడము మేము అనేక పర్యాయములు వింటున్నాము. 'మేము చాలా కష్టపడితిమి, చాలా డబ్బు ఖర్చుపెట్టినాము. కాని మాకు తగిన ఫలము దొరకలేదు' అని అంటున్నారు. మా ప్రభువా! మా విషయమై నీవుకూడ అలాగే అంటున్నావు. "ఆత్మ జీవన విషయములో మీకు అన్ని ఇచ్చితిని. అయినను మీకు నా తట్టు చూపులేదు, నా తలంపు లేదు. భూమివైపే తలంపు ఉన్నదని" నీవు విచారించెదవు. పెంచే వారికి ఎలాగైనా ఆశ ఉంటుంది కదా! 'కష్టపడేవానికి ఎలాగైన ఆశ ఉంటుందని' నీవేగదా విత్తనముల ఉపమానము చెప్పితివి. విత్తినవాటిలో కొన్నిటిని పక్షులు ఎత్తుకొనిపోయినవి. కొన్ని వట్టినేలను పడినవి. కొన్ని ముండ్ల పొదలో పడినవి. అయితే నాల్గవ స్థలములో పడినవాటి విషయమై నీవు సంతోషించుదువు. అది పెరిగి పైరై నూరంతల ఫలము ఇచ్చును. ఆలాగు నీకు నూరంతల ఫలము ఇచ్చు కృప దయచేయుటకు నేటి దిన ధ్యానమును దీవించుమని యేసు నామమున వందించుచున్నాము. ఆమేన్.

**దీవెన:** కాబట్టి న్యాయకర్తయైన క్రీస్తుప్రభువు ఈలోకపు కీడులు, శోధనలన్నిటి నుండి మిమ్ములను తప్పించి, తన అంతరంగ సంస్కార బలముచే, మహిమ శరీరులనుగా మార్చి, మరణ బలమునుండి తప్పించి, మహిమ రాకడకు ఆయత్తపర్చుకొనునుగాక. ఆమేన్.

# మోషే సుఖోపవాసములలోని పదకొండవ దినము - 11

## ఫరో కఠినత్వము - దేవుని కృప

### నిర్గమ. 7:1-24.



ప్రార్థన:- తండ్రీ! నోటిమాంద్యము కలిగిన మోషేను, మాటనేర్పరిగా చేసినావు, వందనములు. ప్రాణభీతితో ఎవరి ఎదుటినుండి మోషే పారిపోయినాడో ఆ ఫరోకే ఆయనను దేవునిగా నియమించినావు. ఇక్కడ చేరిన అయోగ్యులమైన మా విషయములోను నీ ఏర్పాటులు అంత గంభీరమైయున్నవి గనుక నీ శక్తిని మా జీవితములో కనుపర్చుటకు వర్తమానమిమ్మని యేసునామమున వందించుచున్నాము. ఆమేన్.

ఐగుప్తు దేశములో ఇశ్రాయేలీయులకు హెబ్రీయులని పేరు. ఈ పేరుతో అన్యులు ఇశ్రాయేలీయులను పిలిచిరి. మోషే అహరోనులు వెళ్ళి ఫరోతో ఇశ్రాయేలీయులను పంపివేయవలెనని చెప్పవలెను. దేవుడు మోషేతో చెప్పినది. నిన్ను నేను ఫరోకు దేవుడుగా నియమించియున్నాను. నీ అన్నను నీకు ప్రవక్తగా నియమించియున్నాను. నేను చెప్పవలసినది అంతయు నీవు ఫరోతో చెప్పవలెను. ఇంక ఏమి చెప్పెననగా,

(1) నేను నా చేయి చాపుదును,

(2) ఫరోను కఠినపరుస్తాను,

(3) సూచక క్రియలను, మహత్కార్యములను విస్తరింపచేస్తాను.

(4) నేను దేవుడనని ఐగుప్తీయులు తెలిసికొందురు.

1) కర్ర పాముగా మారుట, 2) నీళ్ళు రక్తముగా మారుట. ఈ అద్భుతములు మోషే అహరోనులు చేసిరి. ఐగప్తు మంత్రగాళ్ళుకూడా 'నేనే దేవుడైయున్నానని ఫరో తెలిసికొనవలెను, ఐగుప్తీయులు తెలిసికొనవలెను, ఇశ్రాయేలీయులు తెలిసికొనవలెను' అనునది దేవుని ఉద్దేశమై ఉన్నది. ఇదివరకు ఐగుప్తీయులును, ఫరోయు; 'హెబ్రీయుల దేవుడు' అనేమాట వాడుచువచ్చిరి. కనుకనే ఆయన ఇక్కడ "నేను హెబ్రీయుల దేవుడనేకాదు, నేనే అందరికి దేవుడైయున్నానని" బైలుపరచుకొనెను. ఆ ప్రకారమే మోషేతో చెప్పెను. ఇదివరకు ఐగుప్తీయులు మా ఫరోవంటి బలవంతుడు లేడనుకొనుచుండిరి. దేవుడు సర్వశక్తిగలవాడని అన్యులు, ఇశ్రాయేలీయులు తెలిసికొనునట్లు ఇప్పుడు సర్వజనులును తెలిసికొనవలెను.

1. ఫరోకు దేవతలు మొదలైనవి ఉన్నవి, వాటి సంగతులే తెలుసును గనుక దేవునియొక్క సంగతులు మోషే ఫరోకు తెలియచెప్పెను. కనుక మోషే ఫరోకు దేవునివలెయున్నాడు. మనము అన్యులకు దేవునివాక్యం బోధించునపుడు వారికి మనము ఒకవిధముగా దేవుళ్ళుగా కనిపించుదుము.

2. మొదటి రెండు అద్భుతములను చూచి ఫరో నమ్మలేదు, అంగీకరించలేదు కనుక దేవుడు అతని హృదయమును కఠినపరచెను. అతని హృదయమును కొంచెము కఠినము చేసికొన్నాడు. గనుక దేవుడు అతని హృదయమును కఠినపరచెను. మన హృదయము కొంచెం మెత్తగాయుంటే దేవుడు ఇంకా మెత్తగాచేయును. మనం కొంచెము ఫలిస్తే దేవుడు ఇంకా ఫలింపచేయును. ఫరో దేవుని అద్భుతములు చూచేకొలది కఠినమాయెను. **ఉదా:- రేగడిమట్టిమీద నీళ్ళు పోసిన కొలది బిగుసుకుపోవును.** శిక్షను ఒక కృపవలె, దేవుడు ఫరోకు చూపెను. *10 అద్భుతములు సంపూర్ణమైన కృప గనుక 11వ అద్భుతము అవసరములేదు.* **ఉదా:** ప్రభువు యూదాతో నీవు ఏమిచేయదలచు-కొన్నావో త్వరగా చేయుమనెను. ఫరోను కఠినపరచుట. యూదాతో ఈ మాట చెప్పుట ఈ రెండును ఒకలాగేయున్నవి. ఎందుకనగా యూదా ప్లాన్ అంతా ప్రభువుకు తెలుసును. *పాతనిబంధనలో మధ్యవర్తి మోషే. క్రొత్తనిబంధనలో మధ్యవర్తి క్రీస్తు.* మోషే చేతిలో ధర్మశాస్త్రం కలదు. క్రీస్తువారి చేతిలో కృపాశాస్త్రము ఉన్నది. మోషే (లా) అంతా అనగా ధర్మశాస్త్రము అంతా కఠినము. మోషే నీళ్ళు రక్తముగా చేసెను, కఠినము; క్రీస్తువారు నీళ్ళను ద్రాక్షారసముగా చేసెను.

కృప రమ్యమైనది, ధర్మశాస్త్రము కఠినమైనది. కృప ద్రాక్షారసమువలె రుచికలిగినది. ధర్మశాస్త్రము రక్తమువలె భయంకరమైనది, చూచుటకు అసహ్యంగా నుండును. కృప విస్తరించినది. మనము పాపమునందు నిలచియుండరాదని పౌలు చెప్పుచున్నాడు. మోషేది బోధనా ప్రమాణం అనగా న్యాయశాస్త్రం. క్రీస్తువారిది కృపాప్రమాణం అనగా కృపాశాస్త్రము. దేవుడు మోషేతో దేవుడు తాను చెప్పినది యావత్తూ ఐగుప్తీయులకు, ఫరోకు చెప్పుమనెను. ***కనుక మనమును ఇతరులకు దైవకార్యములు పూర్తిగా చెప్పవలెను. మొదటినుండి చివరివరకు చెప్పవలెను.***

1) దేవుడు ఏమిచేస్తాడా అని ఆ పని సైతాను చేయును

2) దేవుని సేవకులు ఏ పని చేస్తారో అదేపని సైతాను సేవకులు చేస్తారు. దేవుని పని ఎటువంటిదైయుండునో అట్టిదే సైతాను పనికూడా చేయుటకు ప్రయత్నించును.

నీళ్ళు, రక్తము, కర్ర మొదలైనవి. కర్రపడవేయుట దేవుని సేవకుల పని. పాముగా మార్చుట దేవుని పని. అలాగే మంత్రగాళ్ళు కర్రను పడవేయుట, కర్రపాముగా అగుట సైతానువలన జరుగును. దేవుడే సృష్టికర్త అని ఇంతవరకు మనము నేర్చుకొన్నాము. ఇప్పుడు ఈ అద్భుతములనుబట్టి చూడగా సైతానుకూడా సృష్టికర్త అని తెలుస్తుంది. పాపమునకు సృష్టికర్త ఎవరు సైతాను. దేవుడు సృజించినపుడు పాపములేదు. సైతాను ఉద్దేశ్యం ఏమంటే దేవుడు చేసిన పనిని నిరసింపజేయుట, ప్రజలను తన తట్టు తిప్పుకొనుట. సైతానుకూడా సృష్టించేవాడని ప్రకటనలోయున్నది. వాడు దేనికి సృష్టికర్త? పాపమునకు పాపఫలితమునకు అనగా జబ్బు, మరణం, నరకం మొ॥వి ఇదంతా చెడుగు. అక్కడ ఐగుప్తు మంత్రజ్ఞులు పామును చేయుట చెడుగుకాదు కాని వారి ఉద్దేశ్యం చెడుగు అగును. దేవుని ఉద్దేశ్యం తెలుసును గనుక మోషే పాము ఆ పాములను మ్రింగివేసెను. **వస్తువులో తప్పులేదుగాని ఉద్దేశ్యములో తప్పుకలదు.** అలాగే రాళ్ళను రొట్టెలు చేసికొమ్మని సైతాను ప్రభువుతో చెప్పినమాటలలో చెడ్డ ఉద్దేశం కలదు. వస్తువులలోకాదు. క్రీస్తు మతము ఒక్కటే ప్రకటన మతము. యూదా, హిందూ మతములు అట్లుకావు. గాని హిందూ మతములో బ్రహ్మ సమాజము, మరికొన్ని సమాజములు ఇప్పుడు ప్రకటన మతములుగా యుంటున్నవి. కాని భక్తిలో తేడాకలదు. దైవశక్తి గొప్పది. ఈ 7వ అధ్యాయములో అదే చూస్తున్నాము. ఈ 7వ అధ్యాయము తాత్పర్యము కనపరచే అధ్యాయము. దేవుని ప్రణాళిక ఏదనగా, మనుష్యులను రక్షించుట, సాతానును నాశనం చేయుట; వాడు చేసేది దేవుని పని నిరసింపజేయుటకును, సాతాను పనిని గొప్పదిగా కనపరచుటకును. పిశాచి దేవుని పనిని ఇమిటేట్ చేయును *(అనగా అనుకరించును) గాని దాని పనికి గొప్ప తీర్పు వచ్చును. గనుక మన కనుదృష్టి ఎల్లపుడు దేవునివైపే ఉండవలెను.*

**దీవెన:** *ఆలాగు దేవుని ఉద్దేశ్యములను గ్రహించి, దైవకార్యక్రమములో పాలుపొందు ధన్యత పెండ్లికుమారుడు మీకు దయచేయునుగాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని పన్నెండవ దినము - 12

## ఐగుప్తులో దైవప్రణాళిక : వేర్పాటు- ఏర్పాటు

### నిర్గమ. 9:1-35.



ప్రార్థన:- తండ్రీ! నీ పిల్లలకు నీవు ఇచ్చిన ఆధిక్యతలు మేము గ్రహించలేము. లోకములో వారు తృణీకరించబడినప్పటికినీ, తక్కువగా ఎంచబడినప్పటికినీ, నిన్నుబట్టి వారు అధికులే, మేమును ఘనులమే, నీ మహిమ సాధనములమే. ఆలాగు అన్ని స్థితులలోని వారిని, అందరిని నీ సాధనములుగా వాడుకొనగలవు. గనుక నీ ఉపకారాత్మను మాకు దయచేసి, మాతో మాట్లాడుమని యేసు నామమున వందించుచున్నాము. ఆమేన్.

ఇశ్రాయేలీయులు తమ దేశమును విడచి, ఐగుప్తుదేశములోనికి ప్రవేశించిరి. ఆలాగు ప్రవేశించిన ఇశ్రాయేలీయులను ఐగుప్తీయులైనవారు హెబ్రీయులని పిలిచెడివారు. వారు ఏ మాట అన్నారో, ఇప్పుడు దేవుడును ఇశ్రాయేలీయులైన వారిని అదేమాట అనుచున్నారు. ఐగుప్తుదేశము గొప్ప దేశము. వారు ధనవంతులు, విద్యావంతులు, నాగరికత కలిగినవారు. అందువల్లవారు తమ్మునుగూర్చి హెచ్చుగా తలంచెడివారు. ఇతరులను తృణీకరించెడివారు. అలాగే ఇశ్రాయేలీయులనుకూడ తృణీకరించిరి. గాని ఇశ్రాయేలీయులు దేవునివలన ఏర్పాటు చేయబడిన జనాంగమని వారు గ్రహించలేదు, గుర్తించలేదు. వారికి వారి దేశమునుబట్టి, వారి ఆచారములనుబట్టి, వారి దేవతలనుబట్టి వారికి అతిశయమున్నది. అందువల్ల హెబ్రీయుల దేవుడైన యెహోవానుకూడ విసర్జించిరి.

ఈ కాలమందుకూడ అలాగే కనబడుచున్నది. లోకములోని వారందరును రెండు గుంపులుగా ఏర్పరచబడిరి. 1) విశ్వాసుల గుంపు 2) అవిశ్వాసుల గుంపు. అవిశ్వాసులైన వారికి ఈ లోకములో ఘనత, ధనము, పలుకుబడి మొదలగునవన్నీ యున్నవి. దేవుడు స్వయముగా, హెబ్రీయుల దేవుడు ఇలాగు చెప్పుచున్నాడని ఫరోతో చెప్పుమని' మోషేతో చెప్పెను. నా జనమును ఐగుప్తీయులనుండి వేరుచేస్తానని నిర్గమ 8వ అధ్యాయములో యెహోవా దేవుడు చెప్పెను. అనగా ఇశ్రాయేలు జనాంగమును విడదీయుట. అలాగే 9వ అధ్యాయములో జనమేకాదు గాని ఆ జనముయొక్క పశువులనుకూడ విడదీస్తానని దేవుడు చెప్పెను. అలాగే దేవుడు విశ్వాసులను, అవిశ్వాసులను వేరుచేయుట మాత్రమేకాక విశ్వాసులకు కలిగిన ఆస్థినికూడ వేరుచేయును. విశ్వాసులయొద్దనుండి అవిశ్వాసులకు ఏమియు చెందకుండా దేవుడు వేరుచేయును. హెబ్రీయులు నివసించు గోషెను దేశములోని

జంతువులకు జబ్బులు రాలేదు. గాని ఐగుప్తు దేశములో నివసించు మనుష్యులకు, వారి జంతువులకు జబ్బులు కలిగెను. హెబ్రీయులకు జబ్బులు లేకపోవుట వారి దేవుని కృప. ఐగుప్తులోనుండు పశువులకు, మనుష్యులకు చావువచ్చెను. దేవుడు తరుణముపై తరుణమిచ్చెను. గాని ఐగుప్తీయులు మనస్సు మార్చుకొనలేదు. ఇందులో కూడ దేవుని కృప మనకు కనబడుచున్నది. దేవుడు అవిశ్వాసులకుకూడ తన కృప చూపెను.

అదివరకు మంత్రజ్ఞులు మోషే చేసిన అద్భుతములలో కొన్ని చేయగలిగినారు. అన్ని చేయలేకపోయినారు. వారు దేవుని శక్తినిచూసి భయపడినారు. అలాగే ఇప్పుడును లోకములోని అవిశ్వాసులు దైవశక్తి లేకపోయినా, తమ పనులలో నెగ్గుకుంటూ వస్తున్నారు. గాని అవిశ్వాసులైనవారు రానైయున్న యేడేండ్ల మహాశ్రమలు తప్పించుకొనలేరు. సహించలేరు. తాళలేరు. ఐగుప్తులో జరిగినటువంటి శ్రమలకన్నా ఈ శ్రమలు అధికముగా ఉండును. మనిషిలో దేవుడు పెట్టినవి రెండు కలవు. 1) జ్ఞానము, 2) హృదయము. ఐగుప్తులో కలిగిన శ్రమలు వారి జ్ఞానమునకు అర్థమైనవిగాని మనస్సులో నొచ్చుకోదగినంత కలుగలేదు. గాని ఏడేండ్ల శ్రమకాలములో జరిగే మహాశ్రమలకు మనస్సు నొచ్చుకొనును. ఐగుప్తులోనున్న తెగుళ్ళకు ఫరో హృదయము నొచ్చుకొనెనుగాని మారుమనస్సు పొందలేదు. అలాగే ఇప్పుడును మనము మారుమనస్సు నొందవలెనని దేవుడు శ్రమలను పంపెను గాని జనులు మారుమనస్సు పొందరు.

**ఫరోలో నున్న దుర్గుణములు :**

1. దేవుని జనులను తృణీకరించుట
2. హెబ్రీయుల దేవుని తృణీకరించుట
3. కలిగిన శ్రమలనుబట్టి మనస్సును కఠినపరచుకొనుట.

శ్రమలు వచ్చినపుడు దేవుడెందుకు ఊరుకొనవలెనని విశ్వాసులను, అవిశ్వాసులు ప్రశ్నవేయుదురు. 1) దేవుడు తన బలమును చూపించుటకును, 2) దేవుని బలము లోకములోని వారందరు తెలిసికొనుటకును, 3) యెహోవాయే దేవుడని తెలిసికొనుటకు, 4) దేవుని నామము భూలోకమంతా ప్రచురింపబడుటకు దేవుడు ఊరుకొనును. ఇప్పుడు రాకడకాలము. ఈ రాకడ కాలమందు భూలోకమంతట రాకడనుగూర్చిన సువార్త సంపూర్ణముగా ప్రకటింపవలెను. వెయ్యేండ్ల పరిపాలనా కాలములో సంపూర్ణ సువార్త అన్ని భాషలలో, అన్ని ప్రాంతములలో ముందుగనే సువార్త ప్రకటింపబడవలెను. రాకడ వార్త ప్రకటించే విశ్వాసులు అన్ని భాషలలోను మాట్లాడుదురు. ***ఈ కాలమందు సంపూర్ణ***

Bible Mission HQ Guntur

**రాకడవార్త సర్వజనాంగమునకు విశ్వాసులు బోధింతురు.** ఋషులైనవారు తమతమ గుహలను విడిచిపెట్టి బయటకు వత్తురు. ఇది బైబిలులో లేదుగాని సంఘచరిత్రనుబట్టి మనము తెలిసికొనగలుగుచున్నాము.

1. యూదులను ఏర్పరచుట – ప్రభువు ఈలోకములో జన్మించుటకొరకు,
2. విశ్వాసులను ఏర్పరచుట – రాకడవార్త అంతట ప్రకటించుటకు,
3. అబ్రాహాము ” – అట్టి విశ్వాసము అందరూ కలిగియుండుటకు,
4. మోషే ” – దేవుని హృదయములోనిది బయలుపరచుటకు,
5. యెహోషువ ” – దేవుని బిడ్డలకు దేశమును స్థిరపరచుటకు,
6. పేతురు ” – యూదులను దేవుని సంఘములో చేర్చుటకు,
7. పౌలు ” – అన్యులను దేవుని సంఘములో చేర్చుటకు,
8. యోహాను ” – ప్రకటన వ్రాయుటకు,
9. ఫరో ” – దేవుని బలమును చూపుటకును, లోకమంతటా దేవుని నామము ప్రకటించుట కొరకు దేవుడు ఏర్పాటు చేసెను.

దేవుడు చివరివరకు ఊరుకొనడుగాని కొంతకాలము మట్టుకే ఊరుకొనును. నిర్గమాకాండము 9వ అధ్యాయములో ఐగుప్తీయులైనవారు దేవుని అద్భుతములను చూచి భయపడిరి. అలాగే ఇప్పుడును అన్యులు దేవునికి భయపడుచున్నారు. కొందరు రాకడకు సిద్ధపడుచున్నారు. గనుక ఆయన మనలను ఏ పనికొరకు సిద్ధపరచెనో, పని మనము చేయవలెను. రాకడకు సిద్ధపడుచూ, ఇతరులను సిద్ధపరచేపని మన అందరిముందు ఉన్నది. అనగా ఆ పనియే. ఆయన మనందరి కొరకు సిద్ధపరచినదైయున్నది.

***దీవెన:*** *గనుక ఆ పనిని అందుకొని ఆయనను, ఆయన రాకడను ఈ లోకమునకు కనపర్చు సూచనలుగా నేటి దిన ధ్యానమునుబట్టి పరిశుద్ధాత్ముడు మిమ్ములను సిద్ధపర్చును గాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని పదమూడవ దినము - 13

## ఐగుప్తు శ్రమలు - దేవుని కృపాసాధనములు

### నిర్గమ. 10:1-20.



ప్రార్థన:- తండ్రీ! ఈ మానవ చరిత్రలో నీవుచేయు ప్రతి పనిలోను, రాబోవు తరములకు కావల్సిన సందేశములను, పాఠములను ఇమిడ్చినావు గనుక నీకు స్తోత్రములు. నిన్నెరుగని అన్యులకు ఏవైతే శ్రమకరములో, అవి నీ పిల్లలకు నీవు సదుపాయములుగా మార్చినావు. ఇట్టి గొప్ప కృప నిమిత్తమై నీకు ఆనందవందనములు, తరుగని స్తోత్రములు. రానున్న మహాశ్రమలనుండి మమ్ము్మను తప్పించుటకు నీ వాక్య వర్తమానమందించుమని యేసునామమున వందించుచున్నాము. ఆమేన్.

యెహోవా ఆజ్ఞ మోషేకు అభయమిచ్చినది. ప్రభువుకు వ్యతిరేకముగా నడిచినా, ఎదురు తిరిగినా, ఆయన మాట తిరస్కరించినా; ఐగుప్తీయులకు కలిగిన పెద్ద శ్రమలు నేడును వచ్చునని ఈ చరిత్ర ఋజువు పర్చుచున్నది. చీడపురుగులు- నానారకములైన పురుగులు, తెగుళ్ళు; అన్నిటికి ప్రభువు ఆజ్ఞ ఇచ్చారు.

ఈ అన్ని కార్యములు మోషే కర్ర చాపుటవలన జరిగినవి. వడగండ్లు ఐగుప్తు దేశముమీదిపడు విషయములో మోషే తన చెయ్యిచాపాడు. మోషేలో శక్తి ఉన్నదని నిరూపించుటకు చెయ్యి చాపాడు. తల మొదలుకొని అరికాలు వరకు మోషే దేవునియొక్క శక్తితో నింపబడ్డాడు దేవుడు మీ పక్షమందున్నప్పుడు మీరు వస్తువులతో చేసినా, చేతితో చేసినా ఆ పని జరుగుతుంది. వడగండ్లు అడ్డములేని స్థలములో గుడ్డిగా పడతాయి. అవి ముక్తి కొరకైన ఒప్పుదల మీలో ఉండాలి. ఐక్యత, ఒప్పందము ఉండాలి. పచ్చనిస్థితి అనగా జీవితమునకు, ఆత్మ పెంపుదలకు గుర్తు. పైరు- జీవముగల శక్తికి, ఎదుగుదల శక్తికి గుర్తు.. ఇక్కడ మరలా మోషే కర్రచూపాడు. ఎందుకు? నాయొక్క ప్రభావము కర్రలోనికి పంపిస్తున్నానని ప్రభువు సెలవిచ్చారు. ప్రభువు ఆజ్ఞను మోషే గైకొన్నాడు. గనుక దేవునిశక్తి ఆయనలోనికి వచ్చి, ఆయన కర్రలోనుండి వెల్లడిచేయబడినది. అయినను, ఫరో, అతని సేవకుల హృదయములు దేవునియెడల సరళము కానందువలన ఆయన మరియొక తెగులును అనగా మిడతలను పంపించెను. ఇది గొప్పమర్మము.

తూర్పునుండి అనగా దేవునియొద్దనుండి దేవుని సింహాసనము దగ్గరనుండి ఆజ్ఞ ఇవ్వగా ఆ మిడతలు వచ్చినవి. ఐగుప్తు దేశమంతటిని అవి కప్పివేసెను. పాతనిబంధనలో

తన వారు అనిపించుకొన్న వారిని ఆయన రక్షించుకొనెను. 'సైన్యముల కధిపతియగు యెహోవా' అని తెలియజేసుకొన్న ఆయన అనేక పర్యాయాలు యుద్ధము చేసెను. ప్రభువు అపవాదితో యుద్ధము చేసారు. ప్రభువు తన జనుల పక్షముగా యుద్ధము చేశారు. తూర్పు- సూర్యుని దిక్కునకు గుర్తు. సూర్యునికంటె నీతిసూర్యుడు గొప్పవాడు. ఐగుప్తీయుల పచ్చని పంటలన్నిటిని మిడతలు పాడుచేసెను. నీతిసూర్యుని ఎవరు తిరస్కరించకూడదు. ఎంతైనా ఆయన నమ్మదగినవాడు ఆయనను తిరస్కరిస్తే శ్రమల పాలవుతారు. అన్నిరకములైన అపాయములకు ఆయన సెలవిస్తారు. ఆయన శ్రమలకు మాత్రము సెలవిస్తారు గాని ప్రాణముమీద సెలవు ఇవ్వరు. శ్రమ ప్రభువు చెప్పుచేతులలో యున్నది. ఐగుప్తీయులు, ఇశ్రాయేలీయులు ఒకే దేశములో యున్నారు. ఐగుప్తీయుల పంటలకు నష్టము కలిగినది. ఇశ్రాయేలీయులకు ఏ హానియులేదు. ప్రభువు మాట చొప్పున తూర్పుగాలికి మిడతలు వచ్చినవి. అవి వారిని బాధించుటకు, వారి పొలములోని ప్రతి పచ్చని చెట్టును, కాయను నాశనము చేయుటకే ఆయన ఆజ్ఞ ఇచ్చారు. ప్రాణము తీయుటకు సెలవు ఇవ్వలేదు. ఆకలి బాధతీర్చె మిడతలను ఆయన బాప్తిస్మమిచ్చు యోహానుకిచ్చారు. బాధపెట్టే మిడతలు ఐగుప్తీయులకు ఇచ్చారు.

ప్రభువుకు వ్యతిరేకంగా నడిస్తే; కూర్చోలేరు, నిలువబడలేరు, తినలేరు, త్రాగలేరు ఏ పని చేయలేరు. వడగండ్లు మిడతలు పచ్చనైన పైరులను పాడుచేయగా మిగిలిన వాటిని మిడుతలు తీసివేసెను. ఐగుప్తు బీడు అయినది. ఆ మిడుతల సమూహము సమస్తము తినివేయగా చీకటి కమ్మెను. దేవునికాంతి వారిపైన పూర్తిగా తీసివేయబడినది. ఎక్కడను స్థలములేకుండా, చీకటి ఒక గొడుగువలె వారిదేశాన్ని కప్పివేసినది మీరు సోమరులవలె ఉంటే ఐగుప్తీయులవలె నశించిపోతారు. చీమ, తనకు శ్రమ వచ్చినప్పుడు, అనగా ఆహారం దొరకనపుడు కూర్చొని ఏభయం లేకుండా తింటుంది. ఎందుకనగా ముందుగానే కష్టించి పనిచేసి ఆహారము సమకూర్చుకొన్నది. ఆ చీమ చాలా చిన్నది. ***గనుక మనమును చీమలవలెనే అపాయమునుండి తొలగి ఉపాయముగా దేవుని కృపలోకి వచ్చి నిలబడాలి.*** ఇశ్రాయేలీయులవలె ఆయనకృపలో ప్రవేశించండి. భూమి పంటలు దేవుడు కృపచొప్పున ఇచ్చినవి. భూమిమీదనున్న సమస్తము ఆయన అనుగ్రహించును. అయితే ఈ హస్తమును గ్రహించని ఐగుప్తీయులకు మనశ్శాంతి లేదు. తిరిగివారు దేవుని తట్టు తిరిగినపుడే వారికి మనశ్శాంతి ఉంది. ***శ్రమ ఉంటే దేవునితట్టు; శ్రమలేకపోతే భూలోకం తట్టు మనము తిరుగుతాము.*** గనుక శ్రమలలో మన విశ్వాసాన్ని పెంచుకోవాలి.

వడగండ్లకు పొలాల్లో ఉన్న చెట్లు నాశనమయ్యాయి. అయితే, వారి ధాన్యపు కొట్లలలో కొంతధాన్యము దాచబడియున్నది. అవికూడా ప్రభువు మిడతలద్వారా నాశనము చేసారు. దేవుని తిరస్కారము చేస్తే భుక్తి, శక్తి, భక్తి, ముక్తి యుండవు. అన్ని తెలిసి తప్పులుచేస్తే చివరికి మరణమే కలుగును. నీవు దేవుని పక్షాన మాత్రమే స్థిరంగా ఉండవలెను. ***నీ పొరుగువారిని, నీ యింటివారిని బాధపెడితే అదే పాపము*** అందరిపై అధికారము చెలాయించేది. పాపమే. గనుక ఆ పాపముపై మనము అధికారము చెలాయించాలి. జ్యేష్టులు- ఇది మానవులకు సంబంధించిన మాట. ప్రధమ సంతానము- ఇది పశువులకు, మృగములకు సర్వపురుగులకు చెందినమాట. ప్రభువు జ్యేష్టత్వాన్ని, ప్రధమ సంతానాన్ని హతము చేసారు.

ప్రధమ ఫలములకు బలము ఎక్కువ. వారికి ఉన్న బలము ఆఖరి బిడ్డకు ఉండదు. నీలో ఉన్న అహంకారమును ప్రభువు తీసివేస్తారు. బలాన్ని ముందు కొట్టివేసారు. ఐగుప్తులో ఉన్న బలాన్ని కొట్టివేసారు. సముద్రములో ముంచుట ద్వారా ఐగుప్తు బలాధిక్యతను ఆయన కొట్టివేసారు. పదియవతెగులు బలప్రారంభమును కొట్టివేయుట. ***మొదటిశక్తిని పొంది వచ్చిన మనిషిని, పశువును; ఆయన శక్తి తోడుకొని పోయినది.*** గొర్రె- విశ్వాసికి ముంగుర్తు గనుక గొర్రెలను విశ్వాసులతో పోల్చారు. కాపరి గొర్రెలను నడిపించుకొని పోవునట్లు, ఆయన ఇశ్రాయేలీయులను ఐగుప్తులోనుండి బయటకు నడిపించుకొని పోయెను. ఒక స్నేహితునివలె ఆయన వారిని వెంటబెట్టుకొని వెళ్ళాడు. ఒకడు తన మందను సురక్షితముగా దారి తప్పకుండా నడిపిస్తూ, తప్పిపోయినదాన్ని తన మందలో కలుపుకొని ఏ అపాయము రాకుండా తీసికొనిపోవును. మీరు ఆయనమీద మాత్రమే ఆధారపడితే, ఆ విశ్వాసములో ఆయన మిమ్మును సురక్షితముగా నడిపిస్తారు, తోడుకొనివెళ్తారు. తన దూతలకు ఆజ్ఞయిచ్చి ఏ అపాయములేకుండా నడిపిస్తారు. నీవు స్థిర విశ్వాసివైయుంటే నీవు తప్పకుండా ఆయన తేజస్సుకు నిలువబడగలవు.

**దీవెన:** ఆలాగు ఆయన తేజస్సుకు నిలువబడి, లోకమనే ఐగుప్తుకు అడ్డబడి, నూతన యెరూషలేము అనే కనానుకు పెండ్లికుమారుడు మిమ్ములను చేర్చునుగాక. ఆమేన్.

# మోషే సుఖోపవాసములలోని పదునాలుగవ దినము - 14

## అంతరంగ ఆభరణములు

### నిర్గమ 11:1-3.



ప్రార్థన:- తండ్రీ! మమ్ము్మను లోకములోనుండి, పాపమునుండి, సైతాను నుండి తప్పించుచున్న తండ్రీ! నీకు వందనములు. పిశాచి శోధననే మాకు అనుభవ అంతస్థుగా మార్చిన పరమజనకా! నీకు నమస్కారములు. మాకు ఈలోకములో కలిగే ప్రతి శ్రమను మా అంతరంగములకు అనుభవ-హారముగా వేయుటకు నేటిదినము మాతో మాట్లాడుమని యేసు నామమున వందించుచున్నాము. ఆమేన్.

*ఐగుప్తీయుల - 1. వెండినగలు, 2. బంగారు ఆభరణములు;*

*ఇశ్రాయేలీయులు - 1. అడుగుట 2. తీసికొనుట చేసిరి. అందుకు*

*దేవుడు - 1. కటాక్షము, 2. ఘనత కలిగించెను.*

వెండి, బంగారము, వస్త్రములు, ఇంకను తమకు కావలసినవి అన్నియు ఇశ్రాయేలీయులు, ఐగుప్తీయులనుండి దోపుడుగా తీసికొనిరి.

దేవుడు ఇశ్రాయేలీయులతో చెప్పినది ఏమనగా, ఐగుప్తీయులను వెండి, బంగారు నగలను అడిగి తీసికొనుడి. గాని ఇశ్రాయేలీయులు ఆ రెండుగాక వస్త్రములు, ఇతర వస్తువులనుకూడ అడిగిరి. అది వారి గడుసుతనము. అంతకు పూర్వము ఇశ్రాయేలీయులు గొప్ప మొర్రపెట్టిరి. అందువలన వారికి విడుదల, అంతకుపూర్వము హింసలు కలిగినవి. ఐగుప్తీయులకు, ఇశ్రాయేలీయులయెడల కటాక్షము ఎప్పుడు కలిగినది? 1) శోధన 2) బానిసత్వము 3) కష్టాలు అనుభవించిన తరువాత. ప్రతిరోజు మనకు కలిగే శోధనలలో సుళువుగా పాపములో పడిపోవుట ఉన్నది. గనుక 'పిశాచి నన్ను శోధించుట, నేను పడుట ఇదేమి బాగాలేదు. ప్రభువా! మమ్ము్మను త్వరగా నూతన యెరూషలేమునకు తీసికొని వెళ్ళుము. మా బ్రతుకంతా పిశాచికి బానిసత్వమువలెనున్నది. గనుక త్వరగా రమ్ము ప్రభువా!' అని ప్రార్థన చేయవలెను. (మనకిష్టములేని పాపము చేయుటను గూర్చి పై విధముగా ప్రార్థించవలెను). 3) మా కష్టములనుండి తప్పించు ప్రభువా! త్వరగా రమ్ము. ***బానిసత్వమునుండి మనము విడుదల పొందుటకు ఇపుడు ప్రభువు రావలెను.*** స్త్రీలను సాధారణముగా నగలు అడుగరు, వారు ఇయ్యరు. ఏవి ఇయ్యరో అవే దేవుడు వారికిప్పించెను. 'ఇశ్రాయేలీయులు మరలా రారు' అని తెలిసియుండియు, ఐగుప్తీయులు వారిమీదగల ప్రేమచేత నగలు ఇచ్చిరి. పెండ్లికుమార్తె ఇక్కడుండగానే ఆత్మీయ నగలు ధరించుకొనవలెను. ఇక్కడే సిద్ధపడవలెను. ఇశ్రాయేలీయులు నిజముగా వారిని దోచివేయలేదు గాని ప్రజలే ఇచ్చివేసిరి. ఇది ఒకరకమైన దోపిడి.

1) నిజముగా మనము పెండ్లికుమార్తె వరుసలో వెళ్ళవలెనంటే మనకి అక్కడకు వెళ్ళుటకు అవసరమైనవన్నియు ఈలోకములోనే అవసరమైనవన్నియు ప్రభువు అనుగ్రహించును. ఆలోకమునకు తగినవి ఇక్కడే ఇచ్చును. ఇశ్రాయేలీయులు తమతో తెచ్చుకొనిన వెండి బంగారు నగలు, వారు అరణ్యములో డేరా వేసినపుడు ఆ దేవాలయములో అవసరమైన పాత్రలకు; ప్రధాన యాజకుడు తాను ధరించుకొనిన పతకమునకు; దేవాలయమునందలి సామానులకు వాడుకొనిరి. 2) దావీదు యుద్ధములు చేసి, అన్యరాజులను ఓడించి, వెండి బంగారములను తెచ్చి ఆ బంగారమును పరిశుద్ధ దేవాలయమును కట్టుటకు దానిలోని సామానులకు ఉపయోగించెను. సొలొమోను ఆ పనిని పూర్తిచేసెను. 3) సౌలు, అన్యుడు. దేవుని సంఘమును పాడుచేయువాడు. అయినను దేవుడు అతనిని పట్టుకొని, దేవుని సంఘమును బాగుచేయుటకు వాడుకొనెను. 4) దేవాలయములోని ప్రతివారిలోను పాపములున్నవి. అనగా పిశాచికి సంబంధించినవి మనకు కలవు గనుక ఈ స్థితిలో మనము నూతన యెరూషలేమునకు తగము. **అయినను ప్రభువు మనలను ఇట్టి వాటినుండి విడిపించి, నూతన యెరూషలేమునకు తీసికొని వెళ్ళగలడు.** వారు తమ నగలు ఇచ్చినప్పుడే దేవుడు వారిని వాడుకొన్నాడు. ఆలాగే మన హృదయములను దేవుని కిచ్చినప్పుడే మనలను వాడుకొనగలడు. *"తండ్రీ! అన్యజనుల బంగారమును, నీవు వాడుకొన్నావు. నీ సంఘమును హింసించినవానిని నీవు వాడుకొన్నావు. గనుక లోపములు గల నన్నుకూడా నీవు శుద్ధిచేసి వాడుకొనుము"* అని ప్రార్థించవలెను. ***1) శోధనలు మూడు రకములు. దాని విరుగుడు దైవసన్నిధియే. (1) శరీరము, (2) లోకము, (3) సాతాను. వీటన్నిటికంటె శరీర శోధనయే గొప్పది.*** ఈ మూడు రకములైన శోధనలు మనకు వచ్చినపుడు వాటికి వ్యతిరేకమైనవి మనము చేయవలెను. సిరాపడితే నీళ్ళుపోసి కడుగవలెను. చెత్త ఉంటే చీపురుతో తుడవవలెను. చిల్లి ఉంటే మాటువేయవలెను. ***శరీర శోధనకు శరీరమే కావలెను. ప్రభు శరీరము కావలెను. ప్రభు భోజన సంస్కారము పుచ్చుకొననివారు, శరీర శోధనలను జయించలేరు.*** గనుక తరచుగా మనము దీనిని ఆచరించవలెను. 2) లోకములో నున్నాము. లోకమువల్ల *శోధన వచ్చినప్పుడు, పరలోక పరిశుద్ధుల సహవాసము మనకు అవసరము. వారితో* సహవాసము చేయవలెను. 3) సాతానువలన కలిగే శోధనను జయించుటకు పరిశుద్ధాత్మను పొందవలెను. 4) శ్రమలు, వీటిని సహించుకొనుటవల్ల జయము కలుగును. మన శ్రమలన్నిటిని ప్రభువు సిలువపై వేయవలెను. యాకోబు 1:12. *శోధనలను, శ్రమలను ,సహించువారెవరో వారు నూతన యెరూషలేములో ఒక ఆభరణముగానుందురు.*

**దీవెన:** *ఆలాగు పెండ్లికుమారునికి విలువైన ఆభరణములుగా ఉండు ధన్యత నేటిదిన ధ్యానము ద్వారా ప్రభువు మీకు దయచేయునుగాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని పదిహేనవ దినము - 15

## ఐగుప్తు శక్తి పూజలు - విశ్వాసి భక్తి పునాదులు

### నిర్గమ. 12:12; ద్వితీ. 18:9-13.



ప్రార్ధన:- తండ్రీ! మేము నీ రాకడ సమీపకాలములో ఉన్నాము. దయ్యము తన పనులను ఉద్రేక పూరితముగా జరిగించజూచుచున్న దినములలో ఉన్నాము. అయినను దిగులుపడవల్సినపనిలేదు. ఎందుకంటే నిన్నుబట్టి మాకు ఎల్లపుడు జయమే, సంతోషమే గనుక ఆనంద వందనములు. నడుపల్లి ప్రాంతములో నీ బిడ్డలు తిరిగిపోకుండా కాపాడుము. పాతనిబంధనలో చంపవలెనని యున్నది. అయితే ఆ పని మాకు ఇవ్వలేదు. మమ్ముమ్మను ప్రార్థించమన్నావు. మేమింకా నేర్చుకొనవలసినవి ఈ దినమందు మరలా నేర్పించుము, దీవించుము. ఆమేన్.

మనము ఈ వేళ మహాముఖ్యమైన అంశములు చదువుకొన్నాము.

1. అబద్ధ ప్రవక్తలు ప్రవచిస్తారు. క్రైస్తవులును వారినిచూచి మోసపోవుదురు.

2. అబద్ధప్రవక్తలు చెప్పిన మాటలు నెరవేరును. అయినప్పటికిని మీరు వాటిని గైకొనరాదు. వారు అద్భుతములు చేయుదురు. అయినప్పటికిని మీరు వాటిని గైకొనరాదు.

3. ఆ అబద్ధ ప్రవక్తలవలన జబ్బులు పోవును, సంతానము కలుగును, చిక్కులు విడిపోవును. అయినను మీరు అవి పాటించరాదు.

***4. సాతానువలన మేలు ఎందుకు కలుగుననగా నిత్యనాశనము పొందుటకే.***

5. మీరు బాగా తినుటకు మీ విరోధి ఒకడు మీకు మంచి రుచిగల విందు చేయిస్తే అందులో మందుయున్నదని మీకు తెలియదు. తినిన వెంటనే హానిగదా! అట్లే అబద్ధప్రవక్తలును మీకు చేయు మేళ్లవలన హాని కలుగును.

6. మెస్మరిజము, సోదెచెప్పుట, శకునము చూచుట. పద్మము వేయుట, చేతబడిచేయుట, కట్టుబోతుతనము పెట్టుట, విగ్రహముల ఎదుట ధూపము వేయుట, పిల్లలను బలివేయుట, పశ్వాదులను బలివేయుట; ఇవన్నియు పిశాచి కార్యములు గనుక వీటితో పాలుమీకుగూడదు.

7. భక్తులను మోసము చేయుటకు శక్తిపూజగలవారు అద్భుత క్రియలు చేయుదురు. 'అయినను వారిని అనుసరింపరాదు' అని ప్రభువు చెప్పినారు. ఐగుప్తు మాంత్రికులు సర్పములను చేయలేదా? అంతమాత్రమున మనమును అట్టివారము కావలెనా? ఇతర మతస్థులు అద్భుతములు చేయవచ్చు గాని వారు క్రీస్తు లేకుండా చేయుదురు. గనుక

***అవి మంచివైనయెడల బాగా యున్నవని అనవచ్చునుగాని క్రీస్తు లేనందువలన వారి మతమును అవలంభించకూడదు.*** లోకములో అనేకమైన మంచి సంగతులున్నప్పటికిని, వాటిని క్రీస్తులేని లోపమున్నది అని సాధు సుందర్ సింగు కనిపెట్టినారు. శక్తిపూజలవలన అద్భుతములు జరుగునుగాని వాటివలన రక్షణయుండదు. ఎందుకనగా వాటిలో క్రీస్తులేనందున వాటివలన రక్షణలేదు.

మొదటి దేవదూతకు (లూసిఫర్‌కు) దేవుడు అన్ని సద్గుణములు, సమస్త హక్కులు, శక్తులు ఇచ్చినాడు. గనుక ఆ దేవదూత సైతానుగా మారిపోయినపుడు వాటిని ఆ దూతనుండి ఆయన తీసివేయలేదు. అందుచేత అతడు తన భక్తులకు ఈ లక్షణములను ఇచ్చినాడు. కాని వాటిలో రక్షణలేదు. ఉదా: ఒక అబ్బాయి బి.ఎ. చదువుకున్నాడు. కాని పాపములో పడ్డాడు. జైలులోవేసారు. అంతమాత్రమున అతని బి.ఎ. చదువు పోయినదా? పోదు. అలాగే దేవదూత దయ్యమైనపుడు అతనిలోని శక్తులు పోవునా? పోవు. గనుకనే అతడు ఇట్టి అద్భుతములు చేయుచున్నాడు. ఇక్కడ బి.ఎ. చదివిన ఉద్యోగి చెడినాడు *గనుక తన చదువును చెడుగుగా వాడుకుంటాడు. ఏలాగంటే చెడ్డ ఉత్తరములు వ్రాయును. గవర్నమెంటును తిరస్కరించి ఇంగ్లీషులో ఉత్తరములు వ్రాయును. అది తనకు చెడుగని తెలిసినను చెడ్డకాదని వాదించును.*

సైతాను శక్తిపూజలను ఎదుర్కొని వాటిని జయించుటకు మనము ప్రియులైన పిల్లలవలె దేవుని పోలి నడుచుకొనవలెను (ఎఫెసీ. 5:1); మన 1) స్వరూపము, 2) స్వరము, 3) స్వభావము ఈ మూడును దేవుని పోలినవై ఉండవలెను. తండ్రి, 'తనకంటె తన బిడ్డలు గొప్ప విద్య సంపాదించవలెను, గొప్పస్థితిలో ఉండలెనని' కోరును. మనము క్రీస్తుకంటె గొప్పవారముగా ఉండలేము. అయినను ఆలాగు గొప్ప వారముగా కావలెననునది క్రీస్తుప్రభువు ఆశయై ఉన్నది. ***ఉదా:- మంటిలోనే పురుగుండును. పక్షి ఆకాశములో సంతోషముగానే ఎగురుచుండును. ఆలాగే మనము ఇహలోకములో పుట్టిన వారమైననూ మన తలంపులు, క్రియలు, పరసంబంధమైనవై యుండవలెను.*** మనము లోకముతో కలసి మెలసి యున్నను, మన మనస్సు ప్రభువు తట్టుండవలెను. మనము ఒక స్థలమునకు త్వరగా వెళ్లవలెనంటే నడక, అంతకంటే వేగముగా వెళ్ళవలెనంటే బండి, ట్రైన్, విమానము ఎక్కుదుము. ***విశ్వాసి తన తలంపులో విమానముకంటె వేగముగా వెళ్ళునుగాని పని చేయవలసి వచ్చినప్పుడు కొంచెముగా చేయును.*** అలాగే మన బ్రతుకులోను క్రమ క్రమముగా, నెమ్మదిగా నుందుము. అయితే మనము స్థిరముగా

ముందుకు వెళ్ళవల్సిన వారమైయున్నాము. యోసేపు మొదట శ్రమలు అనుభవించి, చివరకు రాజయ్యెను.

ఈ క్రమములో, విశ్వాసము మొదటి మెట్టు, రెండవ మెట్టు ప్రార్థన; ఇక్కడ 'నా ఇష్టప్రకారము చేయుమని' మనము దేవుని బలవంతము పెడదామని'అనుకొనకూడదు. దేవుని ఆజ్ఞలను నెరవేర్చుటయే దేవుని ప్రేమించుట, అపుడు మన మనవి త్వరగా అంగీకరింపబడును.

1) విశ్వాసి – అబ్రాహాము
2) ప్రార్థనాపరుడు – మోషే
3) ప్రేమచూపినవాడు – యోహాను.

} వీరిలోని లక్షణములు మనమును స్థిరముగా కలిగియుండవలెను.


ప్రార్థన:– దయగలతండ్రీ! మేము ఈ దినము సంభాషణ పూర్వకముగా మాట్లాకొన్న విషయములు దీవించుము. మేము పెట్టబోవు బైబిలుక్లాసులను దీవించుము. వెంటనే ఆ క్లాసు విద్యార్థులు సమకూడు కృప దయచేయుము. ఆమేన్.

**దీవెన:** *ఆలాగు విశ్వసించి, బలమైన ప్రార్థనలు జరిగించి, సాతాను శక్తులపై జయము పొందు గొప్ప భాగ్యము సమస్తమును జయించిన ప్రభువు నేడు మీకు దయచేయునుగాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని పదహారవ దినము - 16

## జలము - బలము - ఫలము - 1

### నిర్గమ. 17: 8-16.



**ప్రార్థన:- దేవా! అపోస్తలుల దేవా! అపోస్తలుల కాలమందున్న ప్రవక్తల దేవా! సంఘముయొక్క పెద్దల దేవా! హతసాక్షులదేవా! మిషనెరీల దేవా! సువార్తికుల అందరియొక్క దేవా! క్రైస్తవ సంఘముయొక్క దేవా! నీకు స్తోత్రము. సమస్తము నీవే జరుపుకొనుము ఆమేన్.**

నిర్గమ 17వ అధ్యా॥లో రెండు పాఠములు, మూడు పాఠములు, నాలుగు పాఠములు, ఐదు పాఠములు, ఆరు పాఠములున్నవి. ఈ కథలోనే బైబిలు అంతా ఇమిడి ఉంది. సంఘచరిత్ర మాత్రమేగాక, పెండ్లికుమార్తె సంఘచరిత్ర మాత్రమేగాక, నీ చరిత్రకూడా ఉన్నది. అంతేగాక నా చరిత్రకూడ ఉన్నది.

ఈ భాగములో

1. యుద్ధమును గురించి ఉన్నది
2. ప్రార్థనను గురించి ఉన్నది. ఈ అధ్యా॥లో ఇవి రెండు కలిసేయున్నవి.

ఇశ్రాయేలీయులు బాగా త్రాగారు. అనగా సారా, కల్లు కాదుగాని కావలసిన మంచినీళ్ళు బాగా త్రాగారు. గనుక యుద్ధము అవసరం. త్రాగినందుకు బలము వచ్చింది. గనుక ఆ బలము ఎప్పుడు వాడాలి? యుద్ధములో వాడాలి. అక్కడ అద్భుతకరమైన రీతిలో బండలోనుండి వచ్చిన నీరు త్రాగారు. కొండమీద మోషే, అహరోను, హూరు ముగ్గురున్నారు. ఆ నీళ్ళ కథ వేరు. ఇక్కడ కొండమీద ఉన్నా ఈ ముగ్గురి కథ వేరే. కొండక్రింద యెహోషువ ఉన్నాడు. ఆయన పటాలము ఉన్నది. కొండపై ముగ్గురు, క్రింద యెహోషువ, ఆయన సైన్యము ఉన్నారు. అమాలేకీయుల శత్రుపటాలము వారికి ఎదురుగా ఉన్నది. ఈ రెండు గుంపులకు ఇపుడు యుద్ధము.

లోకములో ఎవరికి జయము? ఎటువంటివారికి జయము? బాగాత్రాగినవారికి జయము. ఆ పటాలమువారు చెరువు నీళ్లు, మామూలు నీరు త్రాగారు. ఇశ్రాయేలీయులు అద్భుతకరమైన బండ నీరు త్రాగారు. అదే అద్భుతనీరు అనగా దేవుడు బండనుండి తీసి ఇచ్చిన నీరు త్రాగారు. **ఉదా:-** ఈ రాత్రిగాని సంస్కార భోజనం పుచ్చుకొంటే, బజారులోని ద్రాక్షారసం, రొట్టె తింటాముగాని, పరలోకములో నూతన యెరూషలేములో జరిగే పెండ్లి విందపుడు అద్భుతకరమైన ద్రాక్షారసం త్రాగుదుము. అది అన్నిటికంటె

Bible Mission HQ Guntur

బలము గలది. అట్లే ఇశ్రాయేలీయులు త్రాగినది అద్భుతకరమైన నీరు గాన, ఇశ్రాయేలీయులు ఎక్కువ బలము గలవారు.

సైతాను ఏర్పాటు : యుద్ధము ఎప్పుడు చేయాలి? దేవుని జనం. ఐగుప్తులోనుండి బయలుదేరి, వెళ్ళే మార్గములో జరిగించాలి. అపుడు ఏర్పాటు జనము వాగ్దానదేశము వెళ్లకుండ, చేరకుండా చేయాలి. ఇది సైతానుయొక్క ఏర్పాటు.

ఇశ్రాయేలీయులు ఏమి విడిచివచ్చిరి? ఐగుప్తు విడిచిపెట్టి, బైటకు వచ్చిరి. క్రైస్తవులు ఏమి విడిచిపెట్టి సంఘములోనికి వచ్చిరి? లోకమును విడిచి సంఘములోనికి వారు ఎక్కడకు ప్రయాణము? వాగ్దానదేశం. క్రైస్తవుల ప్రయాణం ఎక్కడికి? మోక్షానికి ప్రయాణం. అలాగే వారికి యుద్ధము జరిగింది. మనకును యుద్ధము జరగాలి. ఇశ్రాయేలీయులకు ఎందుకు జయము వచ్చినది? ప్రార్థించుటవలన, మార్గములో వారు అమాలేకీయులతో యుద్ధము చేసినప్పుడు దేవుని బండలోని నీరు త్రాగినందున లోకస్థులైన వారిని జయించిరి.

లోకము ఒకప్రక్క; సంఘము- పరలోకం మరొక ప్రక్క ఉన్నాయి. ఇప్పుడు సంఘము తాను విడిచిపెట్టి వచ్చిన లోకముతో యుద్ధము చేయాలి. (సంఘమునకు, లోకమునకు యుద్ధము) వారైతే బండనీరువల్ల జయించారు. మనమైతే సంఘమైతే అనగా వాక్యోదకమువల్ల జయము పొందగలము. ఇప్పుడు మనము మూడు దినములు వాక్యజలంతో నింపబడ్డాము గనుక ఇంటికి వెళ్ళి మనము వాక్యబలముతో లోకమును జయించాలి. రెఫీదీములో యుద్ధము జరిగినపుడు ముగ్గురు కొండెక్కిరి. వారెక్కింది ప్రార్థనాకొండ. చివరికి ఆ ప్రార్థనే కొండెక్కింది.

- వారు ముగ్గురును క్రిందినుండి పైకి కొండ పైకెక్కినట్లు వారి
- ప్రార్థనలు పైకొండకు అనగా దేవుని పర్వతంనకు ఎక్కినవి.
- మన ప్రార్థనలుకూడా దేవుని సింహాసనము వరకు ఎక్కవలెను.

కొందరి ప్రార్థనలు మేఘము వరకే ఎక్కును గాని మన ప్రార్థనలు అన్నీ పరలోక సింహాసనము వరకు ఎక్కవలెను. 1. కొండపైన ప్రార్థన, 2. కొండ క్రింద యుద్ధము.

మోషే చేయి ఎత్తినప్పుడు జయము, చేయిదించినపుడు అపజయము. ఇశ్రాయేలీ- యులకు ఆయుధములు లేవు. అమాలేకీయులకు ఆయుధములు కలవు. ఇశ్రాయేలీయులది విశ్వాసమైతే, అమాలేకీయులది అవిశ్వాసము. ఊరకే నిలువబడి ప్రార్థించుట ఏమి కష్టము కాదు, **పోరాడుట ఆయనే పోరాడును.** ఇశ్రాయేలీయులకు పొరపాట్లు ఉన్నను నాయకులు చెప్పినట్లు చేసి దేవునివైపు చూచిరి. అందువలన వారికి అంతా జయము.

ఆయన ఆలోచన కర్త గనుక వారికి ఆలోచన చెప్పును. ఇక్కడ సంగతులు దేవునితో చెప్పుట, ప్రార్థించుట. దేవుని సంగతులు ఇతరులకు చెప్పుట ప్రకటించుట. ఈ రెండు పనులు ప్రవక్తల పనులు.

**షరా:** అమాలేకీయులు ఎవరితో యుద్ధము చేసిరి? దేవుని సింహాసనమునకు విరుద్ధముగా యుద్ధము చేసిరి. దేవునితోనే యుద్ధము. మన ప్రార్థనలు వెళ్ళవలసినది మేఘము వరకుకాదు. అలాగైన క్రిందకుపడిపోవును. దేవుని సింహాసనము వరకు వెళ్ళాలి. (1) అమాలేకీయులు దేవుని సింహాసనమునకు విరుద్ధముగా వారి హస్తములు ఎత్తిరి గనుక. (2) ఈ ముగ్గురును దేవుని పక్షముగా చేతులు ఎత్తిరి, గాని దేవునికి విరోధముగా కాదు. చేతులు ఎత్తినపుడు మాత్రమే జయము కలిగింది. అట్లే మనమును మన చేతులు ఎత్తి ప్రార్థించినపుడే మనకు జయము. శత్రువులకు అపజయము. ఇశ్రాయేలీయులు బండనీరు త్రాగక ముందు నీరు త్రాగలేదా? త్రాగిరి. అయితే, ఇప్పుడు క్రొత్తనీరు త్రాగిరి. అలాగే మనమును ఇపుడు దేవుని వాక్యము ధ్యానించునపుడెల్ల క్రొత్త నీరు వచ్చును. మధుర జలము, అద్భుతకర జలము, దేవుని సెలవుమీద వచ్చిన జలము, దేవుడు చెప్పగా వచ్చిన జలము మనకు అందును. ఇక్కడ రెండు కథలు కలవు.

షరా: కొండమీద మోషే చేతులెత్తి ప్రార్థించినపుడు, క్రిందనున్న యెహోషువ, ఇశ్రాయేలీయులు కత్తిచేత శత్రువులను హతము చేసిరి. మనము (ఎఫెసీ 6:17) దేవుని వాక్యమునకుపెట్టు ఒక పేరు పరిశుద్ధాత్మ ఇచ్చే ఖడ్గము.


ఇశ్రాయేలీయులచేతిలో ఖడ్గము, కొండక్రింద ఉన్న సైన్యముయొక్క చేతిలో ఒక ఖడ్గమున్నది. అది దేవుని వాక్య ఖడ్గము. ఒకసారి దేవుని వాక్యము వచ్చింది; నీవు వెళ్ళి యుద్ధము చేయుమని. రెండవసారి ఆయన వాక్యము వచ్చి శత్రువులను హతం చేసింది. అంటే అది వాక్యకత్తి యెహోషువచేతిలో ఉన్న మామూలు కత్తికి శక్తి ఇచ్చింది. ఆ వాక్యకత్తి గనుక ఈ మూడు దినములు మనము వాక్యము విన్నాము. ఆ విన్న వాక్యమే మన చేతిలోని కత్తి.

**దీవెన:** *ఆయన వాక్యఖడ్గము నుండి వాక్కుపొంది, ఆ వాక్య ఖడ్గముతోనే శత్రువును సంహరించుటకు కావల్సిన తెగింపును, నేర్పును పెండ్లికుమారుడు నేడు మనకు దయచేయునుగాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని పదిహేడవ దినము - 17

## జలము - బలము - ఫలము -2

## నిర్గమ. 17:1-16.



ప్రార్థన:- తండ్రీ! నీకు స్తోత్రములు. మరొకమారు నీవాక్య ధ్యానములోనికి వచ్చినాము. ఎన్నిమార్లు తరచినను, నీవాక్యములోనుండి నూతన ప్రవాహములు, మమ్మును ఆనందింపజేసే నూతన సంగతులు రాక మానవు. అది నీ అద్భుతకరమైన కృప. **మాకు కలుగుచున్న హింసలను సహింపుతో జయించుటకు ఇప్పుడు నీవాక్య జలము మాకు త్రాగించి, మమ్మును బలపరచుమని యేసు నామమున వందించు చున్నాము. ఆమేన్.**

వాక్యం అనగా దాహం తీర్చే జలము. ఆ జలమే ఇక్కడ కత్తి అయింది, ఇక్కడ యుద్ధంలో శత్రువులను హతం చేసింది. అదే హెబ్రీ పత్రికలో 4:12. రెండంచుల కత్తి అయింది. గనుక ఇశ్రాయేలీయులయొక్క ధైర్యమేమి? దైవ ఆజ్ఞ చొప్పున యుద్ధముగాని, తమ సరదానుబట్టి కాదు. ఎఫెసీ పత్రిక 6వ అధ్యాయములో అంతా యుద్ధమనే యున్నది. అలాగే నిర్గమ 17వ అధ్యాయములో యుద్ధమనే యున్నది. మోషే చేతులు పైకెత్తినపుడు ఇశ్రాయేలీయులకు జయము. మోషేచేతులు లాగినపుడు వారికి అపజయము కలిగినది. అట్లే మన సంఘములో ఆదివారం ప్రార్థన చేస్తున్నారా లేదా? **మోషే ప్రార్థన చేసేటపుడు, ఎత్తబడిన చేతులు క్రిందకువాలకుండ చేసెను.** ఈ గదిలో ఉన్న మీరు ఇక్కడి సంగతులు మీ ఊరిలో చెప్పితే, వారు బలంగా ప్రార్థనలు చేయగలరు. అయితే, వారు అప్పుడప్పుడు ప్రార్థనలు చేసినచో, శత్రువుల మాట విని అలసిపోదురు. మీరు హూరులాగా, అహరోను లాగా చేతులు పట్టుకొంటే మోషేవలె వారు బలముగా ప్రార్థించగలరు. అప్పుడు ఆ ప్రార్థన తిన్నగా పరలోకము ఎక్కి వెళ్ళును. శత్రువుకు అపజయము కలిగించును. యుద్ధము ఆరంభించక పూర్వము కొండ క్రింద ఏమున్నది? శత్రుసైన్యము ఉన్నది. వారిని చూడగా ఇశ్రాయేలీయులకు భయము కాదా? అట్లే కానూరు, మద్రాసు, సికింద్రాబాద్, హైదరాబాద్, ఉత్తర ఇండియాలో జరుగుచున్న హింసలను గురించి, మీ సంఘముకు చెప్పితే అధైర్యపడుదురు. మనకెందుకులే ఈ మతము అనిపించెదరు.

నిడదవోలులోను, నైజాములోని వరంగల్లులోను 150మంది క్రైస్తవులు హిందూమతము స్వీకరించుటకు బలవంతము చేయబడ్డారు. గనుక ఈ యుద్ధము మనకెప్పుడును ఉండును. గాని చివరకు మనకే జయము ఉండును. ఈ ఉదయం 6గంllకు మోకాళ్లమీదుండి, మరుసటి 6గంllలు సంఘమంతటినీ మోకాళ్ళమీద పెట్టించి ప్రార్థించాలని అయ్యగారికి ఉన్నది. అయ్యగారే చేయాలని ఉంది. **అయితే, అయ్యగారికి**

***సంఘం లేదుకదా. ఎవరికి సంఘములేదు! లోకమంతటి సంఘము నాదే.*** 1) అందరికొరకు ప్రార్థించండి 2) అందరికి సువార్త చెప్పండి. మోషే చేతులు ఎత్తిపట్టుకొనుటవలన జయము. ఎంతసేపు పట్టుకొన్నారు? ప్రొద్దుగ్రుంకువరకు. మనకైతే వెయ్యేండ్ల పాలన చివర ఈ లోకస్థితి అంతరించును. అపుడుగాని ఈ లోకానికి ప్రొద్దుగ్రుంకిపోవును. ఆ లోకాంతము అనే ప్రొద్దు గ్రుంకేవరకు సంఘమునకు జయము, శత్రువులకు అపజయము కలుగుతూ ఉంటుంది.

కొండ, బండ: బండనుండి వచ్చిన జలము, ఆ జలము త్రాగి యుద్ధము చేయవలెను. ఈలోకములో యుద్ధము ఇప్పుడు జరుగుచున్నది. ఇంకా ముగియలేదు. ఎందుకంటే బైబిలులో ఎప్పటికప్పుడే ముగింపుగాని అంతటికి ముగింపుకాదు. లోకాంతమందు ముగింపు యుద్ధము జరుగును. అపుడు అంతటికి ముగింపు అగును. ఇది బైబిలు కథలో ఉన్నది. గాని మాటలో లేదు. నిర్గమకాండములో, సమూయేలు గ్రంథములో, సౌలు కాలములో, అమాలేకీయులు పడిపోయిరి అని ఉన్నది. మరలా దావీదు కాలంలో అమాలేకీయులను దావీదు గెలిచినారు అని ఉన్నది.

గిద్యోను కాలములో అమాలేకీయులు గెలిచిరి.

1. మోషే
2. గిద్యోను
3. సౌలు
4. దావీదు

} ఈ నలుగురు వరుసగా ఎప్పటికప్పుడే జయము పొందిరి. ఇది లోకములో క్రైస్తవులకు, లోకమునకు ఎప్పటికప్పుడే జరుగుచున్న యుద్ధమునకు పోలిక. మీరు ప్రార్థన మానండి అపుడు మీకు అపజయము.

మీరు ప్రార్థన చేయండి అపుడు మీకు జయము. ఇశ్రాయేలీయుల కొరకు మోషే, ముగ్గురు ప్రార్థించిరి. అపుడు జయము కలిగినది. ప్రార్థన మానగా వారికి అపజయము, శత్రువులకు జయము కలిగెను. వారాయుద్ధమునకు ముందు నీరు త్రాగిరి. గనుక బలము వచ్చింది. ***ప్రార్థన చేయకముందు వాక్యం అను జీవజలము బాగా త్రాగండి, అపుడు మీకు జయము వచ్చును.***

'ఈ నుయ్యి లోతుగా ఉంది. నీ దగ్గర త్రాడులేదు, బకెట్టు లేదు. నీకు నీరు ఏలాగు వస్తుంది' అని సమరయ స్త్రీ ప్రభువుతో అనినది. ఈ సంభాషణ ముదరగా ముదరగా, 'మాకు' మెస్సియా రావాలి అపుడు మాకు ఇవన్ని చెప్పుతారని ఆమె అన్నపుడు ఆయన ఒక్కమాట అన్నారు. 'నేనే! ఆ మెస్సీయ్యా' అన్నారు. ఆ మాటే వాక్యము. ప్రభువు మాటవల్ల ఈ మాటవల్ల, వాక్య జలము బయటకు వచ్చినది. ఈ మాట విన్నాక, అనగా ఈ జీవజలం త్రాగాక ఆమె ఈ నూతిని మరచింది, చేద మరచింది, కుండ మరచింది, త్రాడు మరిచింది, కొంత నీరు అంతకుముందే తోడి ఉంది, అదికూడ మరచిపోయింది.

ప్రభువు ఆమెను నీళ్ళు అడిగారుగాని ఆమె ఆయనవైపు చూడలేదు, పెడగా చూసింది. ఎందుకంటే యూదుడు గనుక, సంబంధము లేదు గనుక. అయితే, ఆయన గురువు గనుక (గౌను వేసికొన్నారు గనుక) యేసుక్రీస్తుప్రభువు నీళ్ళు అడిగినపుడు, మీకు మాకు సంబంధము ఏమి? అని అడిగినది. యేసుక్రీస్తు ప్రభువు జీవజలము ఎత్తిన తరువాత ఆమెకు దాహం తీరింది. అప్పుడు 'మెస్సీయా వచ్చాడు అని ఆయన్ను తన గ్రామానికి తీసికొని వెళ్ళినది. దేవుడేగాక చెప్పకపోతే, మోషే ఏమి చేయును! హూరు ఏమి చేయును! అహరోను, యెహోషువా, సైన్యము ఏమి చేయును? వారు ఏమి చేసినా, ఏమి లాభము? దేవుని వాక్యము మనకెక్కడ ఉన్నది? బైబిలులో ఉన్నది. బైబిలులోని కథలు బాగా తరిస్తే అనగా బాగా చదివితేనేగాని ఆ కథలోని జలము బయటకురాదు. అలాగే వాక్యమును తరిస్తేనేగాని అర్థము తెలియదు. బైబిలు బహు లోతైనది. యాకోబు బావివలె బహులోతైనది. ఆ బావిలో ఎక్కడో అడుగున నీరున్నది. బావిలో ఉన్న నీరు తోడుటకు కష్టపడవలెను. పొడుగైన త్రాడు, బక్కెట్‌వేసి, బలంగా లాగాలి. ***లోతుగా ఉండే దాని నీరు తోడుటకు కష్టపడినట్లు వాక్యములోని కథలు లోతుగా తరిస్తేనేగాని హృదయమనే కుండలోకి నీరు రాదు. బండ నీరు అవసరమే, వాక్య ఉదకము అవసరమే.***

1) ఏటి నీరు స్నానము చేస్తే నీరు చెడిపోవును, 2) చెరువు నీరు మురికి నీరు. 3) మన గంగాళాలు, అన్ని చెంబులు, చేతులుముంచే నీరు అశుభ్రమైనదే. ***అయితే బండనుండి వచ్చే నీరు, దేవుని నీరు, మహాపవిత్ర నీరు, శ్రేష్టనీరు.*** 6 బానలలోని ద్రాక్షారసము, ఎంత పవిత్రమైనదో ఈ బండ నీరుకూడా అంత పవిత్రమైనది. అయితే బైబిలులోని వాక్యబండలో నుండి వచ్చే జీవజలము, బండనుండి వచ్చిన నీరుకంటె మహాపవిత్రమైన జీవజలము.

సమరయ స్త్రీకి ఎవరు కావలెను? (యేసు కావలెను) అనగా మెస్సీయ కావలెను. చివరకు ఆయనను చూచింది. ఆయన నోటినుండి వచ్చిన వాక్య నీరు త్రాగింది. తన ఊరు వెళ్ళింది, జనాన్ని లాక్కు వచ్చింది. ఆదికాండము మొదలుకొని, చివరి పుస్తకమైన ప్రకటన గ్రంథము వరకు ఒకే స్వరూపమున్నది, ఒకేగీత ఉన్నది, అది క్రీస్తే. 66 పుస్తకములలోను ఏదోఒక వచనములోను ఆయన రూపమున్నది. 1కొరిం. 10:4; మత్తయి 7:24; ఆ బండ క్రీస్తే. ***ఆ బండమీద ఎవరైనా ఇల్లు కట్టినారా?*** కట్టిరి. ఆ ఇల్లు ఏది? సంఘమే ఆ ఇల్లు. ఈ బండకు సూచనగా మోషే ఆ కొండమీద నిలువబడినాడు. బండనీళ్ళు త్రాగుటవల్ల దాహశాంతి గనుక జయము. వాక్యము అను జీవజలం త్రాగుటవల్ల ఆత్మ దాహం తీరింది.

**దీవెన:** ఆలాగు ఆయన వాక్యములోని జీవజలము త్రాగి మహిమ రాకడకు ఆయత్తపడు ధన్యత ప్రభువు నేడు మీకు దయచేయునుగాక. ఆమేన్.

# మోషే సుఖోపవాసములలోని పదునెనిమిదవ దినము-18

## జలము - బలము - ఫలము - 3

### నిర్గమ. 17వ అధ్యాయము.



ప్రార్థన:- సమస్త దివ్య లక్షణములుగల ఓ దేవా! లోకములోని విశ్వాసుల యొక్క, మాలోని అభిమానులయొక్క దేవా! పరలోకములోని పరిశుద్ధుల యొక్క దేవా! వారికంటే పైగా ఉన్న పరిశుద్ధ దేవదూతలయొక్క దేవా! నీకు స్తోత్రము. సమస్తము నీవే జరుపుము. ఆమేన్.

ఉదయమున నేను మిమ్మును నీటి కొండయొద్దకునూ, ప్రార్థనాకొండ యొద్దకునూ తీసికెళ్ళితిని. అక్కడనుండి మిమ్మును వెనుకకు తీసికొని రావడము చాలాకష్టము. మీలో, మనలో, అందరిలో, ఎవరినైన ముగ్గురిని మోషేకు బదులు ఒకరు: ఈలాగు అహరోనుకు బదులుగా ఒకరు, హూరుకు బదులుగా ఒకరు. ఈలాగు ఆ ముగ్గురికి బదులుగా ముగ్గురిని ఇక్కడ అనుదిన ప్రార్థన కూటముగా పెడితే కొన్నాళ్ళైన తరువాత, 'ఇక్కడనుండి బెజవాడ రండి, రాజమండ్రి రండి' అని అంటే రారు. ఎందుకు అంటే ఇక్కడ ప్రార్థన కొండ (దైవసన్నిధి కొండ) మీదకు ఎక్కితిరి గనుక దిగరు, ఇష్టముండదు. ఏలాగంటే ఉదయమున ఒక కొండమీదనుండి మరొక కొండకు వెళ్ళినట్లు, అనగా నీటి కొండనుండి ప్రార్థన కొండమీదికి ఎక్కుట ఎంత కష్టమో, అక్కడనుండి దిగడము అంత కష్టము. కొండెక్కిన తర్వాత దిగరు. కొండమీది కోతైన దిగుతుందిగాని ప్రార్థనపరులు కొండనుండి దిగరు. అలాగే ముగ్గురు ఇంకా ఎక్కలేదు గనుక ఎక్కితే దిగరు.

**1. శత్రు పటాలము :**

ప్రార్థనాపరులు పై కొండమీద ఉన్నారు. శత్రుపటాలమువారు కొండ క్రింద ఉన్నారు. గనుక ఎవరు ఎవరికి లోకువ? పై వారికి క్రిందివారే లోకువ. ఉదా: 1880లో రంపపతూరి జరిగింది అనగా బ్రిటీష్ సైన్యము వారు రంపచోడవరంలో సైనిక కవాతు చేసారు. అప్పుడు రాజమండ్రిలోని అన్ని వీధులలోను తుపాకులతో పటాలం తిరిగారు. అపుడు రంప చోడవరంకెల్లడానికి ఇంటిలోనుండి ఎవరన్నా బైటకు వచ్చారుగాదు, వస్తే వారిని తీసికొనిపోతారు. స్టీమరువచ్చి అందరిని తీసికొని వెళ్ళినది. చనిపోయినవారి శవాలను అక్కడిపాతిరి. ఆ రంపపతూరిలో కోయవారికిని, ఇంగ్లీషువారికిని యుద్ధము. కోయవాళ్ళు కొండలచాటున దాగి ఉండేవారు. వారిలోని 100మంది ఇంగ్లీషు పటాలముపై బండలు విసిరి కొట్టారు గాన బ్రిటీష్ సైనికులు చనిపోయిరి. గనుక

పైనుండేవారికి క్రింద ఉన్నవారే లోకువ. గనుక మనము ప్రార్ధన కొండగాని ఎక్కితే అందరు మనకు లోకువ. ఎందుకనగా మన శత్రువులు క్రింద ఉందురు. మనము పైన ఉందుము. పడిపోయేవారు క్రింద ఉందురు. గనుక పైనున్నవారే ఎక్కువ. భక్తిపరులు అనగా ప్రార్ధనాపరులు పైనున్న వారే గనుక వారికే జయము.

**2. దేవుని సంఘము రెండు విభాగములు :**

మొదటి భాగము ఎవరు? 1) మోషేవలె కొందరు కేవలము ప్రార్ధనలో ఉందురు. అయితే మరికొందరు 2) యెహోషువవలె సేవలో ఉండువారు. వారు శత్రువులతో పోట్లాడవలెను, శత్రువులను నాశనము చేయవలెను. పైన ప్రార్ధనాకూటము; క్రింద ప్రకటన అనగా సువార్త ప్రకటన. *క్రిందనున్నవారికి ఉన్న బలము ఏమిటి? 'పైవారు మాకై ప్రార్థించుచున్నారు.'* అదే వారి బలము. పైనుండే వారు క్రిందనున్న వారికి బలము; క్రిందనున్నవారు పై వారియొక్క ఫలము.

**3.** రెఫీదీము కథలో పెండ్లికుమార్తెను జ్ఞాపకముచేయు కథ ఉన్నది. మోషే యెహోషువతో ఏమి చెప్పెను? 17:9 క్రింద 8 లక్షలున్నారు. వారిలోనుండి మనకొరకు మనుష్యులను ఏర్పర్చుము. అలాగే ఇప్పుడున్న అన్ని మిషనులలోనుండి పెండ్లికుమార్తె పటాలమును ఏర్పరచవలెను.

**4. మూడు పనులు :**

| | |
|---|---|
| (1) ప్రార్ధన చేయుట,<br>(2) వాక్యపఠనము చేయుట.<br>(3) సేవచేయుట అనగా యుద్ధము చేయుట. | } ఈ మూడు పనులకు మిమ్ములను మీరు ఏర్పరచుకొనవలెను. |

యుద్ధము ఎవరితో అనగా మన శరీరమునకును మన శరీరేచ్ఛలకును జరుగు యుద్ధమునకు గురుతు. శరీరముతో శరీరేచ్ఛలను నాశనము చేయుటే యుద్ధముయొక్క ఫలితము గనుక 1. కొందరు ప్రార్ధనలో ఉండవలెను. 2. కొందరు సేవచేయు పనిమీద ఉండవలెను. మోషే ఒక్కడే సరిపోతే, యెహోషువ ఎందుకు? ఒక్కడే చాలడు. గాన మోషే అవసరము. యెహోషువ అవసరము, **ఇద్దరును కావలెను.**

**5.** నీటిలోనుండి ఫరో కుమార్తెచేత తీయబడిన మోషే, 80 సం॥లకు బండలో నుండి వచ్చిననీరు తీసి, 27లక్షల ప్రజల దాహమును తీర్చెను. యెహోషువ అనగా రక్షకుడు. ఇశ్రాయేలీయులను శత్రు బాధలలోనుండి రక్షించేవాడు, యుద్ధవీరుడు. యేసు అను పేరుకు రక్షకుడనే అర్ధము ఏలాగుండెనో ఆలాగు యెహోషువ వారిని రక్షించెను. యెహోషువ మొదటసారిగా పాలెస్తీనా దేశము వెళ్లినపుడు తనకెదురుగా ఒకదూత నిలిచి

కనబడెను. అప్పుడు యెహోషువ, ఆ కనబడిన దూతను 'నీవు మిత్రమండల పక్షపువాడవా? లేక శత్రు పక్షపువాడవా?' అని అడిగెను. 'యెహోవా పక్షమున, సైన్యాధిపతిగా నున్నాను' అని అతడు అనగా అపుడు యెహోషువ మోకరించెను. అందుచేతనే అమాలేకీయులను గెలిచెను. ***ఇపుడు యెహోషువావంటి వారు లేవాలి.*** పూర్ణ సమర్పణ చేయువారు లేచినట్లే లేవాలి. నీకు మోషే పనికావలెనా? లేక యెహోషువ పని కావలెనా? ***పూర్ణ సమర్పణ చేయువారు ఈ రెంటిలో ఏదైనా చేయగలరు.*** ప్రభువును అడగండి. ప్రభువా! నేను పూర్ణ సమర్పణ చేసికొంటాను. మోషే తరగతిలోనా యెహోషువ తరగతిలోనా? ఏ తరగతిలోకి నన్ను రమ్మంటావు? అని అడగండి. యెహోషువ తరగతి అంటే మనుష్యులలోని దుర్గుణమును చంపు తరగతి మోషే దగ్గరకు మనము రాలేదు. ఇది ఏడవ అంతస్తు.

పెండ్లి కుమార్తె 1) ప్రార్థన మానలేదు,

2) సేవ మానలేదు గాని మనము ఆ మార్కు దగ్గరకు రాలేదు. మనకు ప్రార్థన ఉన్నది సేవ ఉన్నది. గనుక ఈ రెండిటిని మనము పూర్ణ సమర్పణతో జరిగించవలెను.

**6**. మోషే ఉన్నాడు, మోషే చేతిలో కర్ర ఉంది. దానివల్ల అద్భుతము చేసాడు. మోషే చేతిలో అద్భుతాలు చేసిన కర్ర, అదే మోషే కర్ర. దేవుని చేతిలో మోషే ఉన్నాడు. అది దేవుని కర్ర. ఈ కూటములో ఉన్న మీరందరు మోషేవలె దేవుని కర్రలే. అపుడే మీరు అద్భుతములు చేయగలరు.

**దీవెన:** *ఆలాగు మీరును, మోషేవలె ఆయన చేతిలోని కర్రలుగామారి, గొప్ప అద్భుతములు చేయు ధన్యత ఈ 40దినముల ధ్యానములలో పెండ్లికుమారుడు మీకు దయచేయునుగాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని పంతొనిమిదవ దినము - 19

## సీనాయి పర్వత శిఖరానుభవము

### నిర్గమ. 19:3-25.



ప్రార్థన:- తండ్రీ! నీ ప్రభావ మహిమలతో సీనాయి కొండమీదకు దిగివచ్చిన తండ్రీ, నీకు స్తోత్రములు. నీ మహిమను, ప్రభావమును ఈ భూలోకమే తట్టుకోలేనప్పుడు, మానవ మాత్రులమైన మేము ఏలాగు **సహించగలము! అయినను, నీ ప్రేమనుబట్టి, నీ పిలుపునుబట్టి, నీ ఏర్పాటునుబట్టి మమ్ములను కరుణించుచున్నావు గనుక వందనములు. మోషేవలెనే మేమును నీ ప్రభావ మహిమను అనుభవించుటకు నీవు మాతో మాట్లాడుమని యేసునామమున వందించుచున్నాము. ఆమేన్.**

సీనాయిపర్వత శిఖరముమీద జరిగిన చరిత్ర ఈ దినము ధ్యానించుకొందాము. రక్షణాపేక్షగల విశ్వాసులారా! ఈ కథలో సీనాయి కొండ ఉన్నది. కొండచుట్టు సరిహద్దున్నది. కొండకు శిఖరమున్నది. కొండ దగ్గర ఆరు లక్షలమంది డేరాలు వేసికొన్నారు. మనుష్యులు, జంతువులు ఎవరూ కొండ దగ్గరకు రాకూడదు. మోషే మాత్రము వెళ్ళవలెను. దేవుడు ఆయనతో మాటలాడును. ఏ పనిమీద మోషే కొండ ఎక్కినాడో గ్రంథములో ఉన్నది. మోషే దేవుని ఎదుర్కొనుటకు వెళ్ళినాడు. సంఘమును విడచి వెళ్ళినాడు. అక్కడకు యెహోవా దిగెను. 1) దేవుడు అగ్నిలో దిగినాడు, 2) మోషే మేఘములోనికి ఎక్కెను. రధములుగాని మరిదేనిలోగాని దేవుడు దిగలేదుగాని అగ్నిలో దిగెను. అపుడు కొండంతయు కంపించెను. (1) అగ్ని, (2) పొగ, (3) భూకంపము, (4) ఉరుములు, (5) మెరుపులు, (6) బూరలు మ్రోగుచుండెను. ఇశ్రాయేలీయులు చూచుచున్నారు. మోషే కాలిపోలేదు. అగ్ని ఉంటే కాలిపోవాలిగాని మోషే కాలలేదు. ఇన్ని ఉన్నప్పటికిని మోషే దిగిరాలేదు. భూమి వణికినను కొండమీద మోషే, కొండక్రింద ప్రజలున్నారు. అగ్నిలో దేవుడున్నాడు. దూరములోనున్న వారికి భయము గాని దేవుని సన్నిధిలోనున్న మోషేకు భయములేదు. పై ఐదు విషయములలో మోషేకు భయములేదు. గాని దూరములోనున్న ప్రజలు భయపడిరి.

ఇవన్నియు దేవుని సన్నిధియొక్క గురుతులైయున్నవి (పై ఐదు విషయములు). మోషేతో దేవుడు కంఠస్వరముతో మాటలాడెను. మోషేకు పూర్వము ఎవరితోను దేవుడు ఇట్లు మాట్లాడలేదు. మోషేకుముందు దేవునికి సంఘములేదు. గాని మోషే కాలములో సంఘమున్నది. అంతకుముందు ఒక్కొక్కరున్నారు. హేబెలు, ఏనోషు; నోవహు; ఈలాగు

ఒక్కొక్కరున్నారు. అయితే మోషే వచ్చిన తరువాత సంఘమునకు వినిపింపవలసినవి మోషేకు చెప్పెను. వస్త్రములు, మొదలైన సమస్తము సిద్ధము చేసికొనండి, స్నానము చేయండి అని మోషేకు తెలియజేసెను. మోషే వారికి తెలియజేసెను. వారు సిద్ధముగా ఉన్నారు. మోషే వచ్చెను. దేవునియొద్దకు వెళ్లెను. అప్పుడు దేవుడు 10 ఆజ్ఞలు ఇచ్చెను. ఇపుడు ఇంకా ఎక్కువ ఇచ్చెను.

1. అప్పుడున్న సంఘమునకు వారు ఆచరించే శాస్త్రము అనగా ధర్మశాస్త్రమును,

2. తరువాత రానైయున్న సంఘమునకును కావలసిన శాస్త్రములు బోధించెను. ***(1) ఆచార శాస్త్రము యూదులకు; (2) నీతి శాస్త్రము తరువాత సంఘమునకు.*** సీనాయి కొండ, నెబోకొండమీద ఇంకా అనేక ప్రదేశములలో మోషే దేవుని కట్టడలను వ్రాసెను. (1) మోషే సీనాయి కొండమీద దేవునిని ఎదుర్కొనెను. (2) నెబో కొండమీద దేవునితో వెళ్ళెను. మోషే సీనాయి కొండమీద ఉన్నాడు. యెహోషువా క్రింద ఉండెను. మోషే భూమిమీద ఉన్నప్పుడు, రాజ గృహములో; మిద్యానులో; ఫరోవద్ద ప్రజలతో శ్రమపడినపుడు, భూమిమీద ఉన్నాడు. ఇప్పుడు దేవుని సన్నిధికి వెళ్ళెను. ఇన్ని శ్రమలుపడెను. ఆలాగు సిద్ధపడెను గనుక దేవుని సన్నిధికి వెళ్ళెను. మిద్యానులో ఉన్నపుడు వెళ్ళమంటే వెళ్ళలేదు. ఎందుకంటే సిద్ధపడలేదు. గనుక మనము దేవుని సన్నిధికి వెళ్ళుటకు సిద్ధపడవలెను.

ఇంత కథ ఏమిటనగా: 1) కొండ దిగువనున్న సంఘము; 2) కొండమీదనున్న మోషే; 3) దిగివచ్చిన దేవుడు. ఇది పాలస్తీనా దేశములోనున్నవారికి, ఐగుప్తు దేశములోనున్న వారికి తెలియదు. ***సిద్ధపడేవారికి తెలియునుగాని, లోకస్థులైన అవిశ్వాసులకు తెలియదు.*** మోషే కొండమీద ఉండగా, దేవుని మనస్సులోనున్న ఆజ్ఞలు చెప్పెను. ఇవి అపుడే ఉన్నందువలన మనకు పాత నిబంధన కావలెను. అంతకుముందు కొన్ని నెలలక్రిందట మోషేకు దేవుడు కనబడెను. పొద కాలలేదు, కొండమీద అగ్ని ఉన్నది. ఇదే ఆ మహిమ. పొదలోనుండి, అగ్నిలోనుండి దేవుడు పిలిచెను, అగ్నినుండి మాటలాడెను. ఇట్లు దేవుడు, మోషేను సిద్ధము చేసియున్నాడు. కొండమీద మోషే దేవుని అగ్నిచూచి, ఆయన స్వరము విన్నాడు. గనుక ఇప్పుడు గొప్పస్థితిలోకి వెళ్ళినాడు. అట్లే విశ్వాసులకును ఉండును. మోషే ***పొదలోనుండి అరణ్యమునకు; అరణ్యమునుండి, సీనాయికొండ శిఖరమునకు ఎక్కినట్లు మోషే భక్తి శిఖరమెక్కెను.*** విశ్వాసులైన వారుకూడ తమ భక్తిలో అట్లే శిఖరమెక్కవలెను. షద్రకు, మేషాకు, అబెద్నెగోలు అగ్నిలోనున్నను వారు చావలేదు. అగ్నివెలుపలున్న వారు చనిపోయిరి. ఆలాగే ఇక్కడ కొండ

అంటుకొనేవారు చనిపోతారు. గాని కొండమీదనున్న ఆయన చావడు. ఈ అగ్నికి ఆ అగ్నికి తేడాయున్నది. లోకాగ్ని నాశనముచేసేది. దేవుని అగ్ని కాపాడేది గాని పాపమున్నవారు చనిపోదురు. మోషేమీదనున్న అగ్ని, దానియేలు వ్రాసిన అగ్నికి ముంగుర్తు. స్నానము చేసినా, సిద్ధపడినా ఇశ్రాయేలీయులు కొండ ముట్టుకొంటే చనిపోవుదురు. మోషే సిద్ధపడ్డాడు. వారు, సిద్ధపడ్డారు గాని ఇరువురి అంతస్థులో తేడాయున్నది. మోషే సిద్ధబాటుకు, ప్రజల సిద్ధబాటుకు తేడా ఉన్నది. ప్రజలు అక్కడ ఉండగలిగినంత సిద్ధపడ్డారు. మోషే కొండ ఎక్క గలిగినంత సిద్ధపడ్డాడు. మత్తయి సువార్త 25వ అధ్యా॥లో యేసు ప్రభువు చెప్పిన దృష్టాంతములోని కన్యకల గుంపులో మొదటి గుంపు వెళ్ళెను. రెండవ గుంపు వెళ్ళలేకపోయిరి. అందుకు కారణమేమనగా

1) విశ్వాసములో, 2) భక్తిలో, 3) దేవుని వాక్య జ్ఞానములో తేడాయున్నది.

4) అంతస్థులలో మరియు 5) అనుభవములో తేడాయున్నది.

అందరు సిద్ధపడుచున్నారుగాని తేడాయున్నది. మోషే సరిహద్దు దాటిన తరువాత దురాలోచన ప్రవేశిస్తే చనిపోవును. ఇట్లు మాటలాడి తిరిగివచ్చు సమయములో ఎప్పుడు చెడ్డ తలంపు వచ్చినా మోషే నశించిపోవును. ***మనోనిదానము చాలాకష్టమైనది. తన కండ్లు తన చెవులు దేవునివైపే ఉండుట చాలా కష్టము.***

మోషేకు దేవుని సన్నిధిలోనున్నప్పుడు చెడు తలంపువస్తే దూది కాలునట్లు కాలిపోవును. ఆ ముగ్గురు బాలురు అగ్నిలో ఎందుకు కాలలేదు? ఆ ముగ్గురు దేవుని సన్నిధిలో ఉన్నారు గనుక వారు ఆ పనికి సిద్ధపడ్డారు గనుక చనిపోలేదు. మోషే గుడారము వేసినప్పుడు అతిపరిశుద్ధ స్థలములో మోషే, దేవుడు ఉండవలెను. అతిపరిశుద్ధ స్థలములో మోషేయొద్దకు మేఘమువచ్చేది. ఆ మేఘమును అంటుకొనకూడదు. ఇప్పుడు భయముపోయింది. ఆ ప్రభువు చనిపోయినప్పుడు తెర చినిగిపోయెను. ఇప్పుడు అందరు దేవుని సన్నిధికి వెళ్ళుచున్నారు. మోషే నాశనము కాలేదంటే సన్నిధిలో నున్నపుడు చెడు తలంపు రాలేదు గనుక మనోనిదానము పోలేదు గనుక సన్నిధిలోనికి వెళ్ళువారు ఇట్టి వారైయుండవలెను. **చెవులు, కండ్లు అన్ని మూసివేసి మనోనేత్రములు తెరువవలెను.** 1) ఏ చెడ్డ తలంపులులేకుండా చేసికొన్నావా? 2) దేవుని చూచితివా? 3) మోషేవలె ఏక మనస్సు కలిగియున్నావా? ఈ మూడు విధములుగా మనము ప్రశ్నించుకొని ఆ ప్రకారముగా నుండవలెను. మనో నిదానముగలవారు మొదటి గుంపులోని కన్యకలు. నిదానము లేనివారు రెండవ గుంపులోని కన్యకలు. ***మనో నిదానముతో ఒక గంటైన ఉండలేరా!*** దేవుని సన్నిధిలో మనో నిదానము కలిగి 40 దినములు మోషే యుండెను.

మనముకూడ మనోనిదానము కలిగియుండవలెను. మోషే సువార్తల వృత్తాంతములోనికిని వచ్చెను. మత్త 17వ అధ్యాయము. మోషే, ఏలియాలు ఇరువురు 40 దినములు దేవుని సన్నిధిలో నున్నారు గనుక వారిరువురు జత. వారు కొన్ని గంటలు ప్రభువుతో మాటలాడివెళ్ళిరి. ***మనము దినమునకు ఒక గంటైన దేవుని సన్నిధిలోనుంటే కుటుంబమునకు దీవెన కలుగును.*** ఒకరు ఒక దినమంత ఉపవాసముండి దేవుని సన్నిధిలో నుండిన బలముండునా? శరీరబలము అధికముగా ఉండును.

దేవుని సన్నిధినుండి మోషే దిగగా ఆయన ముఖములో ప్రకాశత ఉన్నది. ఇశ్రాయేలీయుల దగ్గరకురాగా ఆ కాంతి తగ్గినదిగాని శరీర బలహీనతలేదు. 1) మోషే 2) ఏలీయా 3) యేసుప్రభువు 40 దినములు ఉపవాసమున్నారు. వీరు ముగ్గురు బలహీనులు కాలేదు. సాధుసుందర్‌సింగ్‌గారికి బలహీనత కలిగెను. మీరునూ ఇప్పుడే అట్లుచేసి, బలహీనులు కాకుండునట్లు ప్రయత్నించండి. అభ్యాసమువల్ల ఇట్లు ఉండవచ్చును. **ఉదా:-** ఒకామె అన్నము, నీళ్ళు లేకుండా ఆరు దినములు దేవుని వాక్యము చదివి బైటికిరాగా ఏమితగ్గలేదు. మోషేను దేవుడు పిలిచాడు గనుక 40 దినములు ఉండ గలిగెను. సొంత ఉద్దేశ ప్రకారము ఉంటే బలహీనత వచ్చును. ఇది బైబిలులో వ్రాయబడినది గనుక. అధిక భక్తి కొరకు ఈ క్రమము ఏర్పాటు చేయబడినది. ఇట్లు అందరు ఉండలేరు. ఎవరో ఒకరు ఉండగలరు. మీరు ఉండండి అని చెప్పను. ప్రభువు వద్దనిన, నేను వెళ్ళుమని చెప్పను.

సీనాయి కొండ పవిత్రమైన కొండ. ఇపుడు సీనాయి కొండమీద క్రైస్తవ బైరాగులున్నారు (మిలటరీకి వెళ్ళినవారు చూచిరి). ఇక్కడ ఉండగానే, ఇవన్నీ నేర్చుకొని సిద్ధపడి, పరలోక శిఖరమునకు వెళ్ళవలెను. ఉపవాసము బహిరంగముగా ఉండకూడదు. శరీర బలహీనత ఉండకూడదు. మత్తయి 6:1లో ప్రభువు చెప్పినట్లు మన నీతి కార్యములు ఆయనకే కనబడవలెను. మనము మహిమకు సిద్ధపడునట్లు ఆత్మ సహాయమున మనము ఆ మనస్సు గలిగి సిద్ధపడవలెను.

***దీవెన:*** *ఆలాగు ఆయన మహిమను, ప్రభావమును అనుభవించుటకు ఇక్కడనే అభ్యాసము చేసికొను కృపను, ధన్యతను ఈ 40 దినములలో పెండ్లికుమారుడు మీకు అనుగ్రహించి మోషేవలె శిఖరానుభవములో స్థిరపరచునుగాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని ఇరువదియవ దినము - 20

## నిర్గమకాండములోని సన్నిధి

### నిర్గమ 25:22.



ప్రార్థన:- తండ్రీ! నీ సన్నిధికాంతి మామీద ప్రకాశింపజేయుచున్న తండ్రీ! వందనములు. నీ సన్నిధిలేని స్థలములేదు. నీ సన్నిధికాంతి ప్రసరింపని చోటులేదు. పొదలోని సన్నిధిని యెదలోనికి దించివేసినావు. నీ ఆశ్చర్యమర్మమెట్లు గ్రహింపగలము! సర్వ సంపూర్ణత నీ సన్నిధిలోనే ఉన్నది. సర్వము నీ సన్నిధిలోనే ఉన్నవి గనుక మాలో నీ సన్నిధి పరిపూర్ణముగా నివసింపజేయుటకు నీ వాక్య సన్నిధిని మాలో ఉంచి, ఈ వాక్య భాగమును వెలిగించుము. యేసునామమున అడుగుచున్నాము. ఆమేన్.

**నిర్గమకాండములో ఒక కథ:-**

ఒక పొద ఉన్నది. ఆ పొదలో అగ్ని నాలుకలు వస్తున్నవి. అందులో ప్రభువున్నాడు. అక్కడ మోషే ఉన్నాడు. దేవుడు మోషేతో మాటలాడినాడు. మోషే దేవునితో మాటలాడినాడు. నేను నీకు చూపించేదేశము వెళ్ళుమని అబ్రాహాముతో అనగా వెంటనే దేవునిమాట ప్రకారము వెళ్ళెను.

ఇక్కడ దేవుడు మోషే ఐగుప్తుకు వెళ్లుమంటే నీవెవరినైనా పంపుకొనుము నేను వెళ్ళలేను, నేను నత్తివాడను అని సాకులు చెప్పగా దేవుడు బలవంతముగా పంపెను.

ప్రభువు అక్కడ ఒక మాట చెప్పాడు. ఈ పొద స్థలము పరిశుద్ధస్థలము గను నీ చెప్పులు తీసివేయుము అని అన్నాడు. మోషే దేవుని యెదుట ఎదిరించి ఏమన్నను బాగేగాని పొద దగ్గర దేవునిచూచెను. దేవుని సన్నిధినిచూచెను. దేవుని మాటలు విన్నాడు ఎంత ధన్యత! ఎంత ధన్యత! దేవుని ఎదిరించే ఈ మురాభి మనిషికి ఎంత ధన్యత వచ్చింది! దేవుని సన్నిధివల్లనే ధన్యత వచ్చింది. సన్నిధివల్లనే చివరకు దేవునిమాట విన్నాడు.

***ఈ మురాభి మనిషికి ఎంత ధన్యత వచ్చింది?*** ఈ మోషే దేవుని సన్నిధికి వెళ్లలేదు. గొర్రెలు కాయుటకు వెళ్లితే దేవుని సన్నిధి వచ్చింది. ఒకదానికిపోతే మరొకటి వచ్చింది. అలాగే ఇప్పుడుకూడా ఏలాటి దుర్మార్గుడైనసరే దేవుని సన్నిధికి వెళ్లారా? దొరికేదే దొరుకును.

1. గద్దింపులు 2. వర్తమానము 3. అద్భుతములు 4. ధైర్యము 5. సేవ 6. ఆదరణ. ఈ మొదలైనవి దొరుకును. నేడుకూడా దొరుకును. నేడును మీ గ్రామములో సన్నిధి కూటముపెట్టుకొండి. అప్పుడు ఇవన్నియు దొరుకును.

మోషే పొద దగ్గరనుండి ఐగుప్తుకువెళ్ళి, ఐగుప్తునుండి ఎఱ్ఱసముద్రముదాటి అడవిలో ఉన్న సీనాయి పర్వతము ఎక్కినాడు. మంచి ఉన్నతమైన కొండ. ఉన్నతమైన స్థితిలోకి వెళ్లినాడు. అక్కడ దేవునితో ముఖాముఖిగా దేవునితో మాటలాడే ధన్యత దొరికింది. మనవలె ఒకగంటకాదు. 40 రోజులు తిండి, తిప్పలులేవు. గొప్ప సన్నిధి. మనలో ఎవరైనా 40 దినములు దైవసన్నిధిలో ఉంటే చచ్చిపోతారు. అన్నంలేక, నీళ్ళులేక చస్తారు. ఈ మోషే మాత్రము చావలేదు. మన బైబిలులో దా॥కీర్తనలో 16:11లో జీవమార్గము. కొండమీద మోషే జీవమార్గము అనగా జీవముతో ఉన్నాడు. నీ కుడిచేతిలో నిత్య సుఖములు కలవు. ఇక్కడ మోషే సుఖముగా ఉన్నాడు.

సీనాయి కొండపై సన్నిధిలోనున్న మోషే {
1. జీవముతో ఉన్నాడు.
2. సంతోషముగా ఉన్నాడు.
3. సుఖముగా ఉన్నాడు.

ఈ మోషేవలెనే మన దేశములో ఒక భక్తుడు లెక్కవేసి 40 దినములు సన్నిధిలో ఉండాలని వెళ్లారుగాని కృషించి పోయారు. ఆయన దైవభక్తుడే సంపూర్ణ సమర్పణగలవాడే. ప్రత్యక్షతగలవాడే. ఎందుచేతనోగాని 40 దినములు ఉపవాస సన్నిధి భాగ్యము కలుగలేదు. కృషించిపోయారు. మనకు తెలియదు. ఆయనకు తెలియదు గాని మోషేమాత్రము 40 దినములున్నను తిండి, నీరు లేకపోయినను శరీర బలము తగ్గలేదు. ఆశ్చర్యము.

మన తెలుగు జిల్లాలో ఒక విశ్వాసి దేవుని ఆజ్ఞ ప్రకారము 90 దినములు దేవుని సన్నిధిలో ఆహారము నీరు లేకుండా ఉంది, గాని అప్పుడప్పుడు కొద్దికొద్దిగా నీళ్ల త్రాగి 90 దినములు ఉండిపోయింది.

అక్కడనుండి రాగా మోషే దగ్గరనుండి పెద్ద గీత. దావీదు రాజు వరకును. ఈ దావీదుకు తీరికలేదు, ఎప్పుడును యుద్ధములే దావీదు గురించి బైబిలులో ఒకమాట ఉన్నది. మనిషి మనిషితో మాటలాడిన విధముగా దేవుడు నాతో మాటలాడినాడని దావీదు సాక్ష్యము ఇస్తున్నాడు. సీనాయి కొండమీద మోషేకు దేవుడు వ్రాసి చూపించాడు. అట్లే దావీదుకు గాలిలో వ్రాసి చూపించినాడు గనుక మనమందరము సన్నిధిలో ఉండవలెను.

**దీవెన:** *ఆలాగు ఆయన సన్నిధిలోని సంపూర్ణ సంతోషము, జీవభాగ్యము ప్రభువు మీకు దయచేయునుగాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని ఇరువది ఒకటవ దినము - 21

## సన్నిధి అనుభవములు

### నిర్గమ. 24: 1-11.



ప్రార్థన:- తండ్రీ, నీ ఏర్పాటు ప్రజలకు పరిచయముచేసి, అందించిన నీ దివ్య సన్నిధిని; ఆశకల్గిన అందరకు పరిచయము చేయుచు, అందించుచున్న తండ్రీ నీకు ఆనంద వందనములు. నీ సన్నిధిలో మేమున్నపుడు, మమ్మును ఎట్టి మహిమ రూపమునకు మార్చుదువో, ఎట్టి కళలతో అలంకరించుదువో, మేము ఊహించలేము, గ్రహించలేము. అట్టి నీ మహిమ సన్నిధినుండి మాకు వర్తమానమిమ్మని యేసు నామమున వందించుచున్నాము. ఆమేన్.

1. మోషేపుట్టి పెద్దవాడై ఫరో ఇంటిలో పెరుగు అన్నము తిని పెరిగి, 2. తాను ఐదవ ఆజ్ఞ వ్రాయకముందే, 5వ ఆజ్ఞ పాపముచేసి పారిపోయెను. 3. అరణ్యములో గొర్రెలను మేపి, 4. దేవుని ప్రత్యక్షత కలిగి, 5. అపోస్తలునివలె పంపబడి, 6. ఏ ఇంటిలో పెరిగెనో ఆ తాతగారిని ఎదిరించి, 7. ఇశ్రాయేలీయులను చెరనుండి విడిపించి, 8. దారిలోని ఇసుకలో విసుగుకొని ఇశ్రాయేలీయులను నడిపించెను. 9. అరణ్యములో ప్రత్యక్ష గుడారము వేయుమని మోషేకు దేవుడు సెలవీయగా వేసెను. దానిలో 1) ఆవరణము 2) పరిశుద్ధ స్థలము 3) అతిపరిశుద్ధ స్థలము ఏర్పర్చెను. ఆవరణములో- బలి అర్పించబడును. పరిశుద్ధ స్థలము యాజకులు (భక్తులు) ఉండునది. మూడవదైన అతిపరిశుద్ధ స్థలము దేవుడు, మోషే మాత్రముండేది. మోషే 40సం॥లో ఫరో ఇంటిలో సర్వవిద్యలు నేర్చెను. రెండవ 40సం॥లు గొర్రెలను మేపెను. మూడవ 40సం॥లు ఇశ్రాయేలీయులను నడిపించెను. చివరి 40సం॥లు సహవాసముకొరకు ప్రత్యక్ష గుడారము వేసెను. అలాగే మనము రాకడ చివరికాలములో ఉన్నాము గాన సన్నిధి అవసరము.

మోషేవలె, 1. ఒక్కరైనా, ఇద్దరైనా, ముగ్గురైనా ఉండవచ్చును. పరవాలేదు. 2. బరంపురములో ఉన్నవారు ఐదుగురు. 3. దేవదాసు అయ్యగారి ఉపదేశము ప్రకారము ఏడుగురు సన్నిధిలో ఉండవచ్చును. 4. 12మంది ఉండవచ్చును. శిష్యులు పన్నిద్దరుగాన 12మంది ఉండవచ్చును. 5. గోత్రములు 12. గాన 12మంది శిష్యులను ప్రభువు ఏర్పాటుచేసికొనెను. 6. విజయవాడలో సన్నిధి కూటమునకు ఏడుగురిని ఏర్పర్చిరి. 7. నర్సాయపాలెంలో నలుగురు. 8. ఆదిసంఘములో 120మంది ఉండిరి.

9. 12మందికి '0' కలిపితే 120 మంది. 10. ఆది సంఘములో సహవాసములోనున్నవారు అనేకులు. 11. ఊరునకు ఒక్కరైనా సన్నిధిలో ఉండవలెను. 12. **సన్నిధిలో లేకపోతే రాకడకు సిద్ధపడలేము.**

బరంపురములోనున్న సన్నిధి కూటములలోనున్నవారు ఐదుగురు. అందులో ఒకరు పరంజ్యోతమ్మగారు. ఈమె రాజమండ్రిలోని యోసేపు పాదిరిగారి కుమార్తె. గొప్ప ప్రత్యక్షతగల ఆమె. వారికి 4గురు మగబిడ్డలు, 4గురు ఆడబిడ్డలు. బిడ్డలందరు గొప్ప ప్రత్యక్షతగలవారే. ఆలీసమ్మగారు ఒకరు, మేరిమ్మగారు ఒకరు. వీరికి గొప్ప ప్రత్యక్షతలు గలవు. వీరును ఐదుగురిలోనివారు. వీరిలో ఒకరికి నలుగురు పిల్లలు. ఒకరికి 14గురు పిల్లలు. వీరు ఏదైనా తెలిసికొనవలెనంటే తండ్రిని అడిగి వస్తామని సన్నిధి గదికి వెళ్ళి అప్పుడే సన్నిధికి వెళ్ళి వచ్చి తండ్రి ఇట్లు చెప్పియున్నారని చెప్పి చెప్పేవారు.

యోసేపు పాదిరిగారు ఉదయం 5గం॥లు కాగానే నీళ్ళుపోసి తీసేవారు. లేవగా ప్రార్ధనచేసి, పిల్లలను తిరిగి పండుకొనేమనేవారు. ఎక్కడివారిని అక్కడే ఉంచి ప్రార్ధనచేసేవారు. పిల్లలు బడికివెళ్ళేటప్పుడు ప్రార్ధన చేసేవారు. సమయము లేకపోతే అందరుకలసి పరలోకప్రార్ధన చేసేవారు. ఎక్కడ పనివారిని అక్కడేనుంచి, పిల్లలను అక్కడే ఉంచి ప్రార్ధనచేసేవారు. 3. యం. దేవదాసు అయ్యగారు లూథర్‌గిరిలో ఉన్నప్పుడు పిల్లలు మధ్యాహ్నము అన్నముతిని, పాటపాడిన వెంటనే అయ్యగారు నెమ్మదిగా ప్రార్ధన హాలులోనికి వెళ్ళి, ఒకమాట ప్రార్ధనచేసేవారు. ***'ప్రభువా! నీవు త్వరగా వచ్చుచున్నావు. మమ్మును త్వరగా సిద్ధపర్చుము'*** అని చిన్న ప్రార్ధన చేసేవారు. పిల్లలు కొందరు వచ్చేటప్పటికి ప్రార్ధన అయిపోయేది. గాన ప్రార్ధన సమయములో ఎక్కడివారు అక్కడే ఉండవలెను. అంటే మోషే కాలములో మేఘము ప్రత్యక్షపు గుడారముమీదికి రాగానే, ఎక్కడ నున్న ఇశ్రాయేలీయులు అక్కడే ఎవరి డేరాలముందు వారు చేతులు జోడించి ఉండేవారో, అట్లే మీరును ఎక్కడివారు అక్కడే చేతులు జోడించండి.

ఒక విశ్వాసి చనిపోయేటప్పుడు అయ్యగారు అక్కడనున్నారు. ఆమెతో అయ్యగారు- అమ్మా! నీవు పరలోకమునకు వెళ్ళుచున్నావు. అక్కడనున్న మనవారందరిని అడిగినానని చెప్పుమనగా ఆమె చెప్పుదుననెను.

ఒక పట్టణములో 6గం॥లకు గుడి గంట కొట్టేవారు. సంఘస్తులు వచ్చేవారు. కీర్తనపాడి, వాక్యము చదువుట, ప్రార్థించుట, వెళ్ళిపోవుట చేసేవారు. ***ప్రతిదినము ఆయన ఒక క్రొత్త తలంపైనా ఇయ్యవలెను*** యిర్మీయా 12:1. దేవా! నీవు కృపాసత్యములు

గలవాడవేగాని లోకములో దుష్టులు ఉన్నారెందుకు అను ప్రశ్నలు కలిగినవారికి ఒక్క తలంపైనా ఇయ్యవలెను. ఆర్.సి.యం.వారు గంట కొట్టగానే ఎక్కడివారక్కడ ప్రతిదినము జపము చేయుదురు. మతగురువుతో ఎవరైనా మాట్లాడుచున్నను గంట వినబడగానే లేక టైము కాగానే సంభాషణ మాని, జపముచేసి, మరలా పని ప్రారంభించును. వారికి ఈ గొప్ప అలవాటున్నది. మొదట పరంజ్యోతమ్మగారికి ప్రత్యక్షత కలుగగా, సహోదరీలు వారికిలేదని కష్టము పెట్టుకొనిరి. గానీ ఆమె– 'ప్రభువు మీకును ఇస్తారు. ప్రతివారికి సమయమున్నదనిరి'. పరంజ్యోతమ్మగారి ప్రత్యక్షత– ఎ.సి. పాత్రోగారి ప్రత్యక్షత, రెండు టాలీ చేసికొనేవారు అనగా సరిపోల్చి చూసుకొనేవారు.

వెయ్యి సం॥ల పాలనలో ప్రభువునకు కిరీటము పెట్టేవారు స్త్రీలే. ఎందుకంటే పాపము వారివలన వచ్చినందున వారు ఎక్కువ పని చేయుదురు. పరలోకమునకు వెళ్ళిన తరువాత విశ్వాసులకు ఇంకా పని ఎక్కువ ఉన్నది. 1) కీర్తనలు పాడుట, 2) ప్రభువు ముఖబింబము చూచుచుండుట, 3) స్తుతించుట, 4) పరిశుద్ధులతో, దూతలతో సంభాషించుట. స్తుతించుట అనగా ***'ప్రభువా! ఇక్కడకు తీసికొని వచ్చితివి స్తోత్రములు'*** అని చెప్పుట. ఈ స్తుతి అన్నిటికంటే గొప్పదై యుండును. ఇక్కడకు అనగా పాపలోకము నుండి పరలోకమునకు అనగా దేవుడుండే స్థలమునకు తెచ్చినావు గనుక వందనములు.

బరంపురములో యోసేపు పాదిరిగారి మనుమరాలు పరంజ్యోతమ్మగారి కుమార్తె చిన్న అమ్మాయేగాని ప్రార్థనా దోరణి చాలా బాగుగానుండేది. డాక్టర్ ఆత్మనమ్మ మిస్సమ్మగారు ఆమె ప్రార్థనకు ఆశ్చర్యపడేవారు. H రత్నమ్మగారు అక్కడికి వెళ్ళేటప్పటికి ఆ అమ్మాయి బి.ఎ. చదువుచున్నది.

అయ్యగారు– పరంజ్యోతమ్మ సహోదరీలతో చెప్పినదేమనగా, '*ఈ స్థితి మీకు కలుగుటకు మీ తండ్రిగారి ప్రార్థన*' అని చెప్పిరి.

**దీవెన:** *ఇట్టి సన్నిధి అనుభవములను మీరును కలిగియుండుటకు, ఆయన సన్నిధిలో కూర్చుండే కుదురును, పట్టుదలను, దీక్షను పెండ్లికుమారుడు మీకు దయచేయును గాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని ఇరువది రెండవ దినము-22

## సాక్ష్యపు మందసము

నిర్గమ. 40:20; సంఖ్యా. 17:10;



ప్రార్థన:- తండ్రీ! మమ్మును సృజించి, మాతో ఉన్న తండ్రీ వందనములు. నీవు మాతోనే ఉన్నావని మానవ చరిత్ర అంతటిలో ఋజువు చేసికొన్న తండ్రీ! నీకు స్తోత్రములు. పాతనిబంధన కాలములో సాక్ష్యపు మందసమును ఆధారముగా చేసికొని, నీ పిల్లలతో ప్రయాణించి, వారితో ముచ్చటించి, వారిని కనాను చేర్చిన తండ్రి! నూతన నిబంధనలో నీ బిడ్డలమైన మాతో ఉండుటకు, మా రూపములో, మా పోలికలో దిగివచ్చివేసిన తండ్రీ నీకు నమస్కారములు. ఏ విధముగానైనను నీ విలువను, నీ ప్రేమను మేము పూర్తిగా గ్రహించలేము. నేడు నీ సన్నిధి మాతో ఉంచి, మాతో మాట్లాడుమని యేసు నామమున వందించుచున్నాము. ఆమేన్.

ఈ రోజు పాటము పేరు సాక్ష్యపు మందసము. ఈ సాక్ష్యార్థపు మందసములో లేక పెట్టెలో పది ఆజ్ఞలుగల రాతి పలకలు, చిగురించిన అహరోను కర్ర ఉంచబడెను. ఆ పెట్టెను కెరూబులు తమ రెండు రెక్కలతో కప్పుచుండెను.

దేవుడు ఈ పెట్టెను ఎందుకు తయారు చేయించెను? నేను మనుష్యులలో కలసి మెలసి ఉంటానని తెలియజేయుట ఈ పెట్టెను చేయించెను. మనము మన వస్తువులను భద్రము చేసికొనుటకు పెట్టె చేయించుకొంటాము. 'నేను నా ప్రజలమధ్య ఉన్నాను. నేను నా ప్రజలను భద్రము చేసికొన్నాను' అని దేవుడు ఈ పెట్టె చేయించెను. మరియు నా ప్రజలు నన్ను ఎక్కడికి తీసికొని వెళ్ళితే అక్కడికి వెళ్తాను అనికూడ దీని అర్థము.

1) పెట్టె మన దగ్గరకు రావడము. 2) మనతో పెట్టె రావడము.

'నేను నా ప్రజల దగ్గరకు వెళ్తాను. వారు ఏ పనిచెప్పితే ఆ పని చేస్తాను. వారిని కాపాడుతాను' ఇది దేవుని తలంపై ఉన్నది. 1) ఈ పెట్టెను కర్రతో చేసినారు. 2) ఇది అడవి కర్రతో చేయబడినది. అనగా ఎండిన భూమిలో మొలచిన మొక్కయొక్క కర్ర. ఆ కర్ర దేవుని వాక్యము అనగా యేసుప్రభువు. మన్నా అనగా యేసుప్రభువు. కరుణాపీఠము అనగా యేసుప్రభువుయొక్క కృప (యోహాను. 1:14). డేరాలో ప్రజలు ఆరాధనలో ఉన్నారు. వారు ఆయన కాంతిలో ఉన్నారు.

(1) ఆరాధన స్థలములో నెమ్మది, సంతోషము, శాంతి కలదు.

(2) ఆరాధన అనగా దేవుడు ఉండే స్థలము.

(3) ఆరాధన అనగా మనిషి ఉండే స్థలము.

(4) ఆరాధన అనగా శాంతి ఉండే స్థలము.

(5) ఆరాధన అనగా నెమ్మది ఉండే స్థలము. **ఆరాధనలో ఉండే మనిషి అన్ని అనుభవించటమే వీటన్నిటికి కారణము.** అనగా వీటన్నిటి యొక్క ఉద్దేశమై ఉన్నది.

**మందసము ఉండుట:-** మందసము అనగా క్రీస్తు ప్రభువు. అన్నిటికి ముందు క్రీస్తుప్రభువు ఉండవలెను. అన్నిటి ఎదుట, మన ఎదుట యేసుప్రభువు ఉండవలెను. ఈలాగు క్రీస్తుప్రభువును ముందుపెట్టుకొని నడుచు వారికి సమస్తమును ఉండును.

కొలస్స 1:18. ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యత కలిగేటట్టు మనము ప్రవర్తించవలెను. ***ఆదివారమున మనము 'ఈ దినము ఎవరిది ప్రసంగము అందుము' గాని ఈ ఆదివారము యేసుప్రభువు ఏమి చెప్పారు? అని అనము.*** పూర్వము ఇశ్రాయేలీయులు- 'ఈ దినము దేవుడు ఏ పాఠము చెప్పెను' అనేవారు. ఆరాధనలో మనము మొదటి కుర్చీ ప్రభువునకు వేయకపోతే ప్రయోజనము లేదు. ఆరాధన స్థలములో నుండి ఇశ్రాయేలీయులు అరణ్యసంచారమునకు వెళ్ళిపోయిరి.

**సంచారము:-** ఇశ్రాయేలీయులు 40సం॥లు అరణ్య సంచారము చేసిరి. అరణ్యము అనగా ముళ్ళు, రాళ్ళు, అడవి జంతువులుండు స్థలము, బజారులులేనిది, సహాయములేనిది. ***అయితే, మందసము వారితోకూడ ఉండుట వలన వారికి కొదువలేకపోయెను.*** గనుక మనమును యేసుప్రభువును మనతో తీసికొని వెళ్ళితే మనకు ఏ కొదువయుండదు. ఇశ్రాయేలీయులు యెరికో చుట్టు తిరిగినపుడు వారి దగ్గర ఏ ఆయుధములు లేవుగాని మందసమున్నది. యెరికో గోడలు బలమైనవి. దాని ద్వారములు ఏనుగులతోనే వేయుచుండిరి. మనము ప్రభువును ఘనపరచితే అపుడంతా సఫలమగును. *ఈలాగుచేస్తే అనగా నిశ్శబ్దముగాను, నిశ్చయముగాను, జయమువల్లను మన గృహములో యేసుప్రభువును ఘనపరచితే అక్కడే మనకు దీవెన ఉండును.* మందసము వలన పట్టణమునకు కాపుదల. యెషయా 42:8లో నాకు రావలసిన ఘనతను ఎవరికిని చెందనియ్యను అని వ్రాయబడినది. అన్నిటిలోను ఘనత ప్రభువునకు వచ్చునట్లు చూడవలెను. ఆ ఘనత మనము తీసికొంటే మనకు హాని.

పాత నిబంధన- క్రొత్తనిబంధన.

దేవుడు పాతనిబంధనలో సెలవిచ్చినవి రెండు భాగములుగా నున్నవి. ఇవి క్రొత్త నిబంధనకు ముంగుర్తులుగానున్నవి. అనగా పాతనిబంధనలోని నీడ, క్రొత్తనిబంధనయొక్క నిజ స్వరూపమునకు ముంగుర్తుగా ఉన్నది. అనగా పాత నిబంధనలోని సంగతులు

క్రొత్త నిబంధనకు ముంగుర్తుగా నున్నవి. ముంగుర్తు అనగా చాయయొక్క నిజ స్వరూపము. అనగా ఆ చాయకు ఆధారమైనది లేక చాయయొక్క అసలు రూపమై ఉన్నది. పాత నిబంధనలో జరిగిన జంతుబలి చాయ. క్రొత్త నిబంధనలో యేసుక్రీస్తు వారు సిలువమీద చేసిన ప్రాయశ్చిత్తము నిజస్వరూపము. పాత నిబంధనలో శరీర సున్నతిగలవాడు యూదుడు. అయితే, క్రొత్త నిబంధనలో హృదయ మార్పుగలవాడే యూదుడు. అలాగే సబ్బాతుకూడాను. పాతనిబంధన మామిడి కాయ అయితే క్రొత్త నిబంధన మామిడిపండు. పండువచ్చి కాయను కొట్టివేసినది. అనగా కాయను నెరవేర్చినది. కొండ ప్రసంగములో యేసుప్రభువు ఛాయా రూపకములగు జంతుబలి, సున్నతి, సబ్బాతు మొదలగు వాటిని గూర్చి చెప్పలేదు. ఎందుకనగా ఇవన్ని ఆయనను బట్టి నెరవేరవలసియున్నవి. పాతనిబంధనలో పది ఆజ్ఞలు, ఛాయలు కలసియున్నవి. నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమించవలెను. ఇది నూతన నిబంధన ఆజ్ఞయై ఉన్నది.

| | | |
|---|---|---|
| శత్రువులను సంహరించవలెను | – | పాత నిబంధన |
| శత్రువులను ప్రేమించవలెను | – | క్రొత్త నిబంధన |
| వ్యభిచారము చేయవద్దు | – | పాతనిబంధన |
| తలంపులోనైన చేయవద్దు | – | క్రొత్తనిబంధన |

బలివేయవలెను ఇది ఛాయ మరియు ఆజ్ఞ. అలాగే సబ్బాతుకూడ ఛాయ మరియు ఆజ్ఞ. ధర్మశాస్త్రములోని ఛాయలను, ఆజ్ఞలను ఎవరు చేస్తారో వారే నీతిమంతులు. 'శాస్త్రుల నీతికంటెను, పరిసయ్యుల నీతికంటెను మీ నీతి అధికము కానియెడల మీరు పరలోక రాజ్యము చేరరు" మనకు ఇవన్నియు, వీటితోపాటు కొంచెము ఎక్కువయును ఉన్నది. అలాగే పాత నిబంధనవారు దశమ భాగమిచ్చిరి. అయితే మనము దశమ భాగమును, దానికి కొంచెము ఎక్కువగాను ఇయ్యవలసియుండును. యూదుల మతము క్రీస్తుమతములోనికి వచ్చినపుడు ఇంకా ఎక్కువ అయినది గనుక పదియవ భాగముకంటె కొంచెము ఎక్కువగా ఇయ్యవలెను (పాత నిబంధనకంటె, క్రొత్త నిబంధన ఇంకా ఎక్కువ గనుక). పాత నిబంధనలో పూజారులు ఉన్నారు. క్రొత్త నిబంధనలో సువార్తికులున్నారు. గనుక వీరికి దశమభాగముకంటె ఎక్కువ రావలెను. బైబిలులో పదియవ భాగము ఇవ్వవలెననిలేదుగాని తీసుకొని రావలెననియున్నది. ప్రజలు తీసికొని వెళ్ళి దేవునికి ఇచ్చిరి. దేవుడు వాటిని పూజారుల తీసికొనవలసినదని ఏర్పాటుచేసెను. **దశమ భాగములు ఇవ్వవద్దని పిశాచి ఊదుచున్నాడు. ఇస్తే సువార్తికులు పని బాగా చేస్తారు. చేస్తే పిశాచి**

**రాజ్యము వర్ధిల్లదు.** ఇవ్వనివారు దొంగలని మలాకీలో వ్రాయబడియున్నది. అనగా ఇవ్వనివారికి దొంగలని పేరు పెట్టబడెను, శాపగ్రస్తుడు అనికూడా ఉన్నది. అప్పుడు వారికి జరిమాన ఉన్నదని సంఖ్య, లేవీయకాండములలో ఉన్నది.

**ఉదా:-** పదియవవంతు క్రమముగా ఒక వర్తకుడు ఇచ్చుచుండెను. చివరకు తనకు పదివేల రూపాయలు లాభము వచ్చెను. ఆ వర్తకుడు పదివేలలో దశమభాగము ఇచ్చుటకు ఇష్టములేక తక్కువ ఇచ్చెను. అప్పుడు లాభము తగ్గిపోయెను. ఓడ మునిగిపోయెను. ఇది దేవుడు వేసిన పందెము: దశమభాగము ఇచ్చి దేవునిని శోధించండి. ఒకనికి వంద రూపాయలు జీతము. అందులో దశమ భాగము 10రూ. మిగతావి 90 రూపాయలు; అలాగే అటువంటి జీతముగల 12గురు సువార్తికునికి ఈ రీతిగా ఇస్తే, సువార్తికునికి 120 వచ్చును. అనగా దేవుని సేవకునికే ఎక్కువ.

దేవుడిచ్చిన స్వాస్థ్యములో 11 గోత్రములవారే ఉన్నారు. ఒక గోత్రమువారు లేరు అనగా లేవీగోత్రము వారులేరు. వారికి దేవుడే స్వాస్థ్యము. యోసేపుకును; మనష్షే, ఎఫ్రాయిాములకు రెండు గోత్రములు అనగా మొత్తం 13 గోత్రములు అందులో ఒక గోత్రము అనగా లేవీ గోత్రమును తీసివేస్తే, మిగిలినవి 12 గోత్రములు.

ఈ గోత్రములో ముగ్గురున్నారు. 1) విశ్వాసులు, 2) సువార్తికులు, 3) దేవుడు ఇవి లూథరన్ మిషనులో చెప్పబడలేదు ఎందుకంటే 1) వారు చదువనందున, 2) యూదులకు మాత్రమేయని అనుకొన్నందున, 3) చెప్పితే ఏమైన అనుకుంటారేమోనని తలంచినందున చెప్పలేదు.

**దీవెన:** *ఈలాగున క్రీస్తు ప్రభువుతో సహవాసముచేసి, ఆయన స్వాస్థ్యముగా ఈ లోకములోనే మారుటకు కావల్సిన సంపూర్ణ సమర్పణ, విధేయతలను పెండ్లికుమారుడు నేటి దిన ధ్యానముద్వారా మీకు దయచేయును గాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని ఇరువది మూడవ దినము -23

## దేవుని గుడారము - ప్రభువుతో సహవాసము

### కీర్తన. 15:1; నిర్గమ. 39:32-43.



ప్రార్థన:- ఓ కనికరముగల తండ్రీ! నీవు మానవ శరీరము ధరించి, మానవ లోకమునకు వచ్చి, మానవులతో సహవాసము చేసితివి. పరమ దేవుండవైన నీవే మాతో సహవాసము చేయగా, మేమెందుకు మీతో సహవాసము చేయకూడదు. నీవు మానవులతో సహవాసము చేయడమునుబట్టి, నీకు మానవులతో సహవాసముచేయుట చాలా ఇష్టమని మాకు తెలియుచున్నది. నీవు మానవులతో సహవాసము చేయుటకు భూలోకమును ఏర్పాటు చేసితివి, పరలోకమును ఏర్పాటు చేసితివి. గనుక నీకు స్తోత్రములు. నేను నీతో సహవాసము చేయవలెనంటే అన్ని కష్టములే. మేము వీటన్నిటిని దాటి, నీ దగ్గరకు వచ్చి నీతో సహవాసము చేసే భాగ్యము అనుగ్రహించుము. మేము నీ సహవాసములో ఉంటే వీటన్నిటిని జయించగలము. పిల్లలకు, తల్లిదండ్రులదగ్గర ఉండుట చాలా ఇష్టము. స్నేహితులకు స్నేహితుల దగ్గర ఉండుట చాలా ఇష్టము. వారు మంచివారైనా, చెడ్డవారైనా వారికి అనుకూలమైన వారైతే సరి. వీటన్నిటిని మించినది నీ సహవాసము. నీ సహవాసమునుగూర్చి వివరించితే సంతోషమేగాని, అది అనుభవించినపుడే మేము దానిని సరిగా గ్రహించగలము, సంతోషించగలము. నీ సహవాసమే మొదటిది. దాని తరువాతది మోక్షము. లోకము మొదట వెదకవలసినది ఇదేగాని ఇప్పుడు దానిని విడిచిపెట్టివేసినది. మేము కనిపెట్టుగంట చదివినాము. దానిలో నీ సన్నిధిలోనుండుటను గూర్చి ఉన్నది. సన్నిధిలో ఉన్నప్పుడే మేము దర్శనములు చూడగలము, మీ మాటలు వినగలము. మా ఓపికను తర్ఫీదు చేయగలము. కష్టములను జయించగలము. సహవాసము అడిగితే మాత్రము చాలదు. అడిగి దానిని పొంది అనుభవించే కృప దయచేయుము. మేము బయటికి వెళ్ళి పొందుట కాదు. ఇప్పుడే ఇక్కడే నీ సహవాస భాగ్యము పొంది అనుభవించే కృప దయచేయుము. ప్రభుయేసుద్వారా ఈ కోరికను నెరవేర్చుమని వేడుకొనుచున్నాము. ఆమేన్.

'యెహోవా నీ గుడారములో అతిథిగా ఉండదగిన వాడెవడు'.దా.కీ. 15:1. పూర్వము ఇశ్రాయేలీయులు 40 సం॥లు అరణ్యములో ఉన్నప్పుడు గొప్ప డేరా (గుడారము) వేసినారు. దానిలోనికి ప్రభువు వచ్చి మాట్లాడినారు. తన ప్రజలతో మాట్లాడినారు. అయితే గుడారములోనికి వెళ్ళుటకు ఎవరు యోగ్యులు? ఆ గుడారములో దేవుడు

మాట్లాడుచున్నాడు. గనుక మనిషి మాట్లాడకూడదు. ఒకవైపు దేవుడు మాట్లాడుచుంటే, మరొకవైపు మనిషికూడా మాట్లాడితే ఆయన మాటలు ఎట్లు వినబడును? దేవుడు కొన్ని మాటలు చెప్పుచుంటే మోషే వ్రాసినాడు. దేవునియొక్క గుడారములో నివసింపదగిన-వాడెవడని ఈ వాక్యములో ఉన్నది. **మోషే తగినవాడు. ఎందుకంటే మోషే దేవునియొక్క స్వరూపమును చూచినవాడు. ఆయనయొక్క స్వరము వినగలిగినవాడు. అంతేగాక వినగలిగినవి, వ్రాయగలిగినవాడు. వ్రాయగలిగి తన ప్రజలకు బోధింపగలవాడు. బోధింపగలిగి, ఇశ్రాయేలీయులను అరణ్యములో నడిపింపగలవాడు.** ఈ కీర్తనలో ఏమున్నదంటే తన నాలుకతో పాపము చేయనివాడు యెహోవా గుడారములో నివసింపదగినవాడని ఉన్నది. ఇంకా ఏమున్నదంటే నాలుకతో చేయు పాపములు రెండు విధములు అని ఉన్నది. 1) అబద్ధములాడుట, 2) పొరుగు వానిమీద కీడు మాట్లాడుట. ఈ రెండునూ నాలుకతో చేయు పాపములు. దేవుడు పలికే మాటలు వినేవాడు, మంచి మాటలు పలికేవాడైయుండవలెను. బయట అబద్ధములాడి, ఇతరులమీద కూడా చెడుగు మాట్లాడినవాడు, దేవుని గుడారములోనికి వచ్చి దేవునితో ఎట్లు మాట్లాడగలడు? దేవుడు పలికేమాటలు ఎట్లు వినగలడు? ఆ గుడారము అరణ్యములో వేసినగుడారము. అది ఆరాధన స్థలము. అది దేవుడును, మనుష్యుడును ఉండే గుడారము. అనగా దేవాలయ గుడారము, గుడి గుడారము. గుడి గుడారమనగా ప్రయాణము చేసే దేవాలయము. మనము ఆదివారము వెళ్ళే గుడి, ప్రయాణము చేయక ఉన్నచోటనే ఉండిపోవును. దేవునికి ఒక గుడారమున్నది. అది భూమిమీద 40సం॥లు ఉన్నది. ప్రకటనలో నరుడు దేవుని గుడారములోనికి వచ్చెను అని ఉన్నది. 7సం॥ల శ్రమలలో రక్షింపబడినవారు పెండ్లికుమార్తె విందులోనికి ముసుగువేసికొని వచ్చి వారితో విందు అనుభవింతురు. అతిథి అనగా ఎవరు? 1) ఇంటిలో లేనివాడు, 2) పరస్థలమునుండి వచ్చినవాడు, 3) వచ్చి కొంతసేపు ఉండి వెళ్ళుపోవువాడు. మంచివారే, సజ్జనులే రేపు 7సం॥ల విందులో పెండ్లికుమార్తెయొక్క సరసన కూర్చుండి, విందు అనుభవించుటకు పిలువబడిన రక్షితులుగా అతిథులైయుందురు. ఈ కీర్తనలో చెప్పబడిన అతిథులెవరంటే దిగువ వచనములలో ఉన్నవారు. అనగా అబద్ధములాడనివారు. అబద్ధికులనగా ఎవరు? ఈ కీర్తనలో అబద్ధికులు దేవుని గుడారములోనికి రారు అని ఉన్నది. క్రీస్తును ఒప్పుకొననివారు, అసలైన గడ్డైన అబద్ధికులు వీరే. 'ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి' అని బైబిలులో ఉన్నది

గదా! (ఫిలిప్పీ 4:4). శ్రమలయందు విసుక్కొంటూ దేవుడు నా ప్రార్థన వినలేదు అని ఎవరైతే అంటారో, అట్టివారు అబద్ధికులు. నేను నా కుమారుని పంపితే అంగీకరింపలేదు. వారిని రక్షించుటకు పంపితే వారు అంగీకరించలేదు. అనగా ఆయనను ఒప్పుకొనలేదు. వీరే అసలైన అబద్ధికులు అని తండ్రి సాక్ష్యమిచ్చును.

భూమిమీద కొన్నివందల ఏండ్లకు దేవుడు ఒక గుడారము వేసినాడు. అది క్రైస్తవ సంఘము. ఆ సంఘము క్రైస్తవులకు దేవాలయము వంటిది. ఆ ఆలయములోనికి దేవుడు వచ్చి మాట్లాడవలయును. ఈ దేవాలయములోకూడా దేవుడు మాట్లాడవలసిందే గాని పాదిరిగారు మాట్లాడుచున్నారు. ఇద్దరూ మాట్లాడితే బాగానే ఉండును. దేవుడు మాట్లాడేస్థితి సంఘములోనుండి పోయినది గనుక క్రైస్తవ సంఘము 850 మిషనులక్రింద చీలిపోయినది. అందుచేత ప్రభువు మాట్లాడుటకు వీలులేదు. నాస్వంత అభిప్రాయమేమనగా (యం. దేవదాసు అయ్యగారు) ***850 మిషనులు స్థాపింపబడినట్లుగా బైబిలుమిషనును స్థాపించకూడదు.*** ఏలాగంటే జీతములు మొదలగున్నవి ఉండవలెనుగదా! అవి ఇందులో ఉండకూడదు. అవి ఉంటే జీతములు పుచ్చుకొని పనిచేయరు. బైబిలుమిషనును పైకెత్తి చూపుమని ప్రభువు చెప్పినారు గనుక బైబిలుమిషనునుగూర్చి అందరికి చెప్పవలెను. అందుచేతనే పత్రికలు వేస్తున్నాను. ఇంకా వేస్తాను. అప్పుడు ఈ సంగతి అందరికి తెలియును. ప్రభువు చెప్పారు గనుక అందరికి తెలియచేయుట నాపనియై యున్నది. అది మీ పనికూడ అయియున్నది.

**దీవెన:** *ఈలాగున ఆయన పెండ్లికుమార్తె కొరకు ఏర్పాటుచేసిన సన్నిధి గుడారములో మీరు స్థిరపరచబడి, ఏడేండ్ల పెండ్లివిందులో పాల్గొనే ధన్యత పెండ్లి కుమారుడు నేడు మీకు దయచేయును గాక. ఆమేన్.*

## మోషే సుఖోపవాసములలోని ఇరువది నాలుగవ దినము -24

## పవర్ హౌస్ - మోషే ప్రార్థనా శక్తి

### దా.కీ. 25:1-4.



విమోచన స్తుతి ప్రార్థన:- ఓ దయగల తండ్రీ! పరలోకమందున్న మా తండ్రీ! నీ ప్రజలైన ఇశ్రాయేలీయులను కాదుగాని భక్తిహీనులైన మమ్మును నీవు విమోచించియున్నావు. వారు అహరోనుమీదను, మోషేమీదను తిరుగబడియున్నారు. విగ్రహారాధనకంటే తిరుగుబాటు చేయుట గొప్ప పాపమైయున్నది. అయినను నీవు వారిని ఎర్ర సముద్రము దాటించినావు. రెండవసారి మరలా తిరుగబడియున్నారు. ఒక ప్రక్కను వారు వాగ్దానము చూస్తున్నారు. ఐగుప్తులోనుండి నీవు వారిని రప్పించిన కృపను చూచినారు. మోషేను చూస్తున్నారు గనుక వారు గంతులు వేయవలసినది. ముందు సముద్రము, రెండు ప్రక్కల కొండలు వెనుక శత్రువులు, ఈ మూడును చూచి వారు భయపడినారు, హడలిపోయినారు, భయపడినారు, ఎదిరించినారు. ఇది బలహీనతయే. ఇన్ని బలహీనతలు ఉన్నప్పటికిని వారి పక్షమున మోషే చేసిన ప్రార్థన ఆలకించినావు. గనుక నీకు స్తోత్రములు. మిమ్మును పాలస్తీనాకు తీసుకువెళ్తాననే ఒక మహిమ వారికి కనబడుచున్నది. వారి ఎదుట మోషే బోధలు ఉన్నవి. ఇదియొక మహిమ. ఎర్ర సముద్రము వరకు రావడము అనే క్రియ ఇంకొక మహిమ; ఈ మూడు మహిమలు చూచినారు. అయినను కొందరు శత్రువులను, సముద్రమును చూచి భయపడినారు. 'ఇంత మహిమను చూచిననూ, వారు నామీద విసుగుకొన్నారు' అని నీవు వారిని దాటించక మానలేదు. న్యాయము చొప్పున దాటించకుండా ఉండవలసినదే. నీవు దాటించకపోతే ఎవరేమంటారు! నీవు వారిని అక్కడ విడిచిపెట్టితే వారు శత్రువుల పాలు కావలసినది. అయినను నీవు వారిని దాటించి అద్భుతము చేసినావు. నీకనేక వందనములు. నిర్గమ కాండము 14వ అధ్యాయములో మేము ఏమి నేర్చుకొన్నామంటే మనుష్యులలో బలహీనతలున్నను వారి ప్రార్థనలు నీవు ఆలకిస్తావని తెలియుచున్నది. ఎందుకనిన వాగ్దానములు, మోషే, జనాంగములు; అందరూ అన్నియు, నీవియై ఉన్నవి. అందువలన వారు విమోచన కీర్తన పాడిరి. అది ఎంతో గొప్ప కీర్తన. ఇంత గొప్ప కీర్తన! అని చెప్పుటకు వీల్లేదు. ఐగుప్తునుండి, శత్రువులనుండి విమోచించినావు. బాప్తిస్మము పొందుటచేత, నీ రక్తముచేత ముద్రింపబడుటవలన మేము నీ జనమైయున్నాము. గనుక మాలో

**లోటుపాటున్నప్పటికి నీవు మా ప్రార్థనలు ఆలకిస్తావని ధైర్యము కలుగుచున్నది. నీవు మా బలహీనతలవైపే చూస్తే మాకు విమోచన ఎలాగు వస్తాది! ధైర్యము ఎలా వస్తుంది! తండ్రీ! నీకు స్తోత్రములు. ఈ మా స్తోత్రములు త్వరగా రానైయున్న నీకుమారుడును, మా ప్రభువైన యేసుక్రీస్తు నామమున అంగీకరించుము. ఆమేన్.**

ఓ దేవా! పర్వతముమీద మోషే ప్రార్థనలో ఉన్నాడు. పర్వతము క్రింద యుద్ధము ఉన్నది. రెండు పటాలములు పోరాడుచున్నవి. ఒక పటాలము దేవుని జనమైన ఇశ్రాయేలీయులు, వారికి నాయకుడు యెహోషువ. రెండవ పటాలములోనివారు శత్రువులైన అమాలేకీయులు. కొండమీద మోషే ప్రార్థన చేసినప్పుడు దేవుని ప్రజలకు జయము. ఆయన ఆగినపుడు అనగా ప్రార్థనలో అలిసిపోయి మానినపుడు శత్రువులకు జయము. మోషే చేతులు పైకెత్తి ప్రార్థన చేసెను. అపుడాయన చేతులు లాగెను. అందుచే చేతులు క్రిందికి దించెను. అపుడు దేవుని ప్రజలకు అపజయము కలిగినది. అప్పుడిద్దరు విశ్వాసులు మోషే చేతులు పైకెత్తిరి. ఒక చేతిక్రింద ఒకరు, మరియొక చేతిక్రింద ఒకరు ఉండి చేతులు పైకెత్తిరి. అప్పుడు దేవుని ప్రజలకు జయము కలిగినది. ***ఆదుకొన్నపుడు చేతులు ఇక క్రిందికి వ్రాలిపోవు.*** ఒకచేతిక్రింద హూరు అనే భక్తుడున్నాడు. మరియొక చేతిక్రింద మోషే అన్న అహరోను ఉన్నాడు. మోషే చేతులు వ్రాలకుండా వారు సాయంకాలము వరకు పట్టుకున్నారు. తుదకు దేవుని ప్రజలకు జయము కలిగినది. అలాగే మన దేశములో ఉండే క్రైస్తవులు– 'శత్రువుల ప్రయత్నములు జరుగకుండ చేయుమని' ప్రార్థిస్తే జయము కలుగును. **ప్రార్థన మానితే శత్రువులకు జయము.** ప్రార్థన మానకుండా ఉంటే మన వారికి జయము. ***ఇండియా అంతట ఇప్పుడు క్రైస్తవులకు విరోధులే లేచారు.***

మనముందున్న ప్రార్థనాంశము ఏదనగా, 'శత్రువుల ప్రయత్నములు సాగనీయకుము. శత్రువుల ప్రయత్నములు లయపర్చుము'. కొండమీద జరిగిన సంగతి: ఆ ఇద్దరికి మోషేగారి చేతులు మోయుట మాత్రమే తెలిసినది. అయినప్పటికి ప్రార్థన నెరవేరినది. భుజములమీద చేతులు పెట్టుకొనుట గొప్ప సహాయము. మోషేగారు చేసిన ప్రార్థన వారు చేయలేదు. చేయకపోయినా సహాయకులైరి. అలాగే **అయ్యగారి మనస్సులో తీవ్రమైన ప్రార్థన ఉన్నది.** కాబట్టి మనము సహాయము చేయవలెను. గనుక బలముగా ప్రార్థన చేయవలయును. ఆ ఇద్దరు ప్రార్థన చేయక సహాయము చేసారు. అయితే మీరు ప్రార్థన చేయవలయును. ఎందుకంటే ప్రార్థన చేయాలని మనకు తెలియును గనుక. ముఖ్యముగా మార్కు 11:24 ప్రకారము చేయవలయును. అయితే శత్రువులయొక్క

ప్రయత్నములు ఆపుచేయుమని చేయాలి. ఆయన ఆపుచేసినట్టు మనకు వెంటనే తెలియదు. వారి పని అట్లేయుండును. అయినను **"అపుడు ఆపుచేయుమని మనము అడిగినాము. కాబట్టి ఆగినదనే దృఢ నమ్మకము"** మన హృదయములో కలుగజేసుకొనవలెను. అట్లుచేసినట్లయితే మనదృఢ విశ్వాసము వలన అక్కడి శత్రువుల పనికూడ ఆగును. గనుక ***ప్రతీ విషయములోను పట్టుదల కలిగియుండవలెను. శ్రమ ఎక్కడో ఉంది, మనకు పరవాలేదు అనుటకంటే, ఇప్పుడే సిద్ధపడుట మంచిది.***

ఉదా: రాజమండ్రికి 3 మైళ్ళ దూరములో ఉన్న కొవ్వూరులో ఇళ్ళు కాలినవి. ఎక్కడో దూరములో ఉన్న వారికికూడ ఆ మంటలు కనబడినవి. చివరికి వారివరకుకూడ మంటలు వ్యాపించినవి. అలాగే మన దేశములో ఎక్కడో ఒకమూల ప్రారంభమైన ఈ హింసలు అన్నీ ప్రక్కలకును వ్యాపించును. ఆలాగే హింసకులైనవారి మనస్సులో ఒకచోటనేకాదు, దేశమంతా వ్యాపింపచేయవలెనని ఉన్నది. అందుకే వారు క్రైస్తవ ఆచారములు మానివేయమందురు. ఇప్పుడు అట్టి విషయములు అక్కడక్కడ జరుగుచున్నవి.

**ఉదా: (Power House)** పవర్ హౌస్ పెద్దదా? మనమున్న గది పెద్దదా? 1) మైనపు వత్తి పెద్దదా? మనమున్న గది పెద్దదా? మనకూటము చిన్నదైనప్పటికిని, మన ప్రార్థనాశక్తి హిందూదేశమంతటా దుష్టప్రచారము చేయుచున్న మన శత్రువుల ప్రయత్నములను లయము చేయును. కొండమీద ఒంటరిగా ఉండి మోషే ప్రార్థన చేసినపుడు క్రిందనున్న పటాలములు పారిపోయినవి. తిరిగి ఎన్నటికిని రాలేదు. గనుక ***మన ప్రార్థనకుకూడా అట్టి శక్తి ఉంటే, ఇప్పుడే అంతటి పని జరుగును.*** మనకు అనేక మీటింగులు జరుగుచూ ఉన్నందున మన ప్రార్థనకు పవరు ఎక్కువగా ఉండవలసినది. అట్లులేనియెడల ప్రయోజనములేదు. కాబట్టి పురి ప్రార్థన చేయవలయును. అనగా ప్రార్థనను పురి ఎక్కించవలయును. **షరా:** ప్రార్థనకుమీరు రావడము చాలా సుళువేగాని ప్రార్థన కుదరదు. ఒకవేళ కుదిరితే మనస్సు ఒప్పుకొనదు. అనేకమైన ఆలోచనలు పుట్టును. అందుచేత మరలా ప్రార్థనా వాలు పడిపోవును. అపుడు దయ్యములు నవ్వును. ఇక్కడ కూడా దయ్యములు ఉన్నవి అని మరువకండి.

**ప్రార్థన:-** దయగల ప్రభువా! ప్రార్థనయొక్క బలముతో పని చేసేటట్లు ప్రార్థనా బలము దయచేయుము. మేము చేయు స్తోత్రము, కీర్తన, బైబిలు పఠన వీటన్నిటిని దీవించుము. ఆమేన్.

**దీవెన:** *ఆలాగు మీ ప్రార్థనలను పురి ఎక్కించి, పవర్ హౌస్‌లోనుండి నూతన శక్తిని నిత్యము పొందు ధన్యత పెండ్లికుమారుడు మీకు దయచేయునుగాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని ఇరువది ఐదవ దినము -25

## శత్రువులపై, హింసలపై జయము

## నిర్గమ 17:8-16.



ప్రార్థన:- మా మేలుకొరకై సర్వ సదుపాయములు కలుగచేసిన తండ్రీ! నీకు వందనములు. అందులో మమ్ము్మను సంతోషపెట్టునవి, బాధపెట్టునవి రెండునూ ఇమిడి ఉన్నవి. అవన్నియు మా మేలు, క్షేమము కొరకే నీవు ఏర్పాటు చేసినావు గనుక నీకు స్తోత్రములు. మోషేచేత ప్రార్థన చేయించుటకే, నీ పిల్లలమీదకు అమాలేకీయులను రానిచ్చినావు. అలాగే మేమును తీవ్రమైన ప్రార్థన చేయుటకే మా విరోధులను, మమ్ము్మను హింసించు వారికి నీవు సెలవిచ్చినావు గనుక మా ద్వారా నీ అంతరంగ ఉద్దేశములు నెరవేర్చుకొనుటకు మాతో మాట్లాడుమని యేసు నామమున వందించుచున్నాము. ఆమేన్.

1. అమోరీయులు, 2. అమాలేకీయులు, 3) కనానీయులు, 4) ఎదోమీయులు, 5) మోయాబీయులు మొదలగువారు ఇశ్రాయేలీయులయొక్క శత్రువులు. ఇంకనూ విరోధులు ఉన్నారుగాని వీరు ముఖ్యులు. ఇంతమంది ఉన్నప్పటికిని వారు ఇశ్రాయేలీయులను ఏమియు చేయలేకపోయిరి. నిస్సీ అనగా ధ్వజము. నిర్గమ 17:16 యెహోవా నిస్సీ అనగా యెహోవా జెండా లేక ధ్వజము. మోషేయొక్క ప్రార్థన కొండశిఖరము ఎక్కింది. ఏదో ఒకటి అయ్యేవరకు ఆ ప్రార్థన క్రిందకు దిగదు. 1) కొండ ఎక్కినది ఎలాగు దిగుతుంది? దిగదు. 2) శిఖరము ఎక్కినది ఇంక ఏలాగు దిగుతుంది? కొండే ఎత్తు. దానికంటె శిఖరము ఇంకా ఎత్తు. మన ప్రార్థనలు కూడా అట్లే ఉండవలెను. **మామూలు ప్రార్థనలు చాలవు. శిఖర ప్రార్థనలు కావలెను.** అది మామూలు యుద్ధముకాదు. అమాలేకీయులు ఇతరులతో యుద్ధము చేస్తే, అది మామూలు యుద్ధము. అయితే అమాలేకీయులు దేవుని జనముమీదికి యుద్ధమునకు వచ్చిరి. గాన అది మామూలు యుద్ధముకాదు. దేవుని జనము మీదికి వారు ఎప్పుడు వచ్చారో, అప్పుడు దేవునిమీదికి వచ్చినట్లే.

క్రైస్తవులమీదికి వచ్చిన శత్రువులు దేవునిమీదకు కూడా వచ్చినట్లే. కాబట్టి ఈ యుద్ధము సామాన్యమైన యుద్ధముకాదు. గనుక మన ప్రార్థనకూడ సామాన్యమైన ప్రార్థన కాదు. **శిఖరము ఎక్కి కూర్చుని దిగను అనే ప్రార్థన కావలయును. 'నాకు జయము వచ్చేవరకు నేను దిగేది లేదు' అనే ప్రార్థన ఇప్పుడు చేయవలయును.** ఇండియాదేశములోని

క్రైస్తవ సంఘము అంతటిమీదికి వచ్చిన యుద్ధము ఇది. సంఘము వారిమీదికి వచ్చినది, యుద్ధము చేయుటకు కాదు. ***వారే యుద్ధము చేయుట, వీరు గెలుచుట.*** అమాలేకీయులు దేవుని జనముమీదికి వచ్చారుగాని దేవుని జనము అమాలేకీయుల మీదకు రాలేదు. అయితే దేవునిజనము జయించుటకు వచ్చారు. కాబట్టి కాపుదల కొరకు ప్రార్థనా యుద్ధము చేయుట తప్పదు. ఆ కాలములో శత్రువులయొక్క ఉద్దేశమేమంటే దేవుని జనమును నాశనము చేయుట. దేవుని జనమును నాశనము చేస్తే ఆ జనములో నుండి లోకరక్షకుడు రాడు. అది పిశాచియొక్క ఉద్దేశము. అందుచేత ఇశ్రాయేలీయులు యుద్ధము చేయవలయుననునది దేవుని ఏర్పాటైయున్నది. ఈ కథలో ఒకదరినుండి ప్రార్థన జరుగుచున్నది (మోషే వలన), ఒక దరినుండి యుద్ధము జరుగుచున్నది (యెహోషువవలన). వీరిద్దరిలో ఎవరు గొప్పవారు? యెహోషువ వలన యుద్ధము, మోషేవలన ప్రార్థన. గనుక ఇద్దరూ గొప్పవారే.

మోషే చేతులెత్తి ప్రార్థించుటకు కారణమేమనగా– 'అన్యులైన వారు జీవములేని దేవునికి చేతులెత్తి నమస్కరించగా, జీవముగల యెహోవాకు మరి ఎక్కువగా చేతులెత్తి ప్రార్థించుట' ఆయనను గౌరవించినట్లే. గనుక చేతులెత్తుట గౌరవమునకు సూచన.

**మోషే బండమీద కూర్చుండెను :** అనగా బండమీద ఆధారపడెను. రాతిమీద పునాది వేయబడిన ఇల్లు పడదు. ఆ రాయి క్రీస్తు ప్రభువే. ఈ నా మాట ప్రకారముగా చేయు ప్రతివాడు 'రాతిమీద పునాదివంటివాడు, అనగా రాతి పునాది వేయబడిన ఇల్లు వంటివాడు' అని ప్రభువు కొండ ప్రసంగములో చెప్పలేదా? ***గనుక మోషే చేతులు వాలిపోవునుగాని ప్రార్థన వాలిపోదు.*** యెహోషువా కత్తి పట్టుకొన్న చేయి, అనగా ఆడిన చేయి ఆడినట్లే యున్నది గాని ఆగలేదు. ఈయన చేయి వాలిపోలేదు. అలాగే మోషే చేతిక్రిందనున్న అహరోను అలసిపోలేదు. అయినప్పటికి యుద్ధము ఆగలేదు.

నేటి క్రైస్తవ సంఘముమీద శత్రువులు దండెత్తినారు. గనుక ఇప్పుడు సంఘము మోషేవలె ప్రార్థనలో ఉండాలి. తక్కినవారు గ్రామములు, పట్టణములు తిరిగి ప్రసంగము చేయాలి. ***క్రైస్తవులారా! మీరు అధైర్యపడకండి.*** దేవుడు మనకు తోడైయున్నాడు. వారికి తెలియక ఇట్లు చేస్తున్నారని ధైర్యముగా చెప్పవలయును. ఈ కథలో ప్రార్థన ఉన్నది. ప్రయత్నమున్నది. ప్రార్థన చేసినంత మాత్రమున ఫలితములేదు. ఆయా శ్రమలయందున్న వారికి ఆదరణ చెప్పవలయును. మరియు హిందూవులయొద్దకు వెళ్ళి ఓ హిందూవులారా!

మీరెందుకు మా క్రైస్తవులను హింసిస్తున్నారు? అని వారిని ప్రశ్నించి, వారి ప్రశ్నలకు సమాధానములు చెప్పి మరియొకసారి అట్టి ప్రసంగములు చేయకుండ చెప్పవలయును.

'మీ మతము మీరు బోధించుకొండి, మా మతము మేము బోధించుకొంటాము' అని చెప్పాలి. అది మాత్రమేగాక వారి ప్రశ్నలన్నిటికి జవాబులు చెప్పవలయును. **ఒక్క ప్రార్థన మాత్రమే గాక ప్రయత్నములుకూడా చేయవలయును.** అట్టి తీరునుబట్టి మనకు జయము తప్పక కలుగును. కాబట్టి ఈ రెండు రకముల పనులు ప్రతిచోట, ప్రతి స్థలములోను విరివిగా, విపరీతముగా చేయవలయును. శత్రువులు మనలను వెళ్ళగొట్టవలెనని వారు లక్షలకొలది సొమ్ము పోగుచేయుచున్నారు.

**క్రైస్తవులకు కలుగు హింసలకు కారణములు :**

1. *క్రైస్తవులలో (అనేకమందికి) పాపవిసర్జన లేదు.*

2. గుడికి శ్రద్ధగా వెళ్ళుటలేదు.

3. సంఘాభివృద్ధికి సరిగా చందావేయుటలేదు.

4. అనుదినము బైబిలు నేర్చుకొనుటలేదు.

5. అనుదినము కుటుంబ ప్రార్థనలేదు.

6. ***తాము నమ్మినది ఇతరులకు సరిగా చెప్పుటలేదు.***

7. మిషనుల భేదములు పెట్టుకొని ఒకరికొకరు విరోధముగా ఉంటున్నారు.

8. ఇతర మతముల గురించియు, మిషనుల గురించియు, బైబిలులోని కఠినమైన వాక్యములగురించియు ప్రశ్నలున్నపుడు ***మనుష్యులను అడుగుచున్నారు గాని దేవునిని అడుగుట లేదు. (ఇది గొప్ప నేరము)***

9. బీదలకు, రోగులకు అవసరముగలవారికి సరియైన సహాయము చేయుటలేదు.

10. సంఘములోని నేరస్తుల విషయములో సరియైన దిద్దుబాటు చేయుటలేదు.

11. కుటుంబములోని కలహములు, పిల్లలయొక్క తిరుగుబాటులను ఆపుచేయుటలేదు.

12. కేవలము పూర్తిగా దేవునిమీద ఆధారపడుటలేదు. ఏలీయా కాకులమీద ఆధారపడలేదుగాని వాటిని పంపిన దేవునిమీద ఆధారపడెను. అలాగే దేవుడు మనకు అనుగ్రహించిన వాటిమీద, వారిమీద ఆనుకొనవచ్చును. ***గాని ముఖ్యాధారము క్రీస్తుప్రభువే అయియుండవలెను.***

13. తరచుగా ఆనంద కీర్తనలు పాడుటలో లోపము కలదు. షరా:- ఇట్టివాటిలో లోపములుంటే, 'శ్రమలు కెరటములవలె, తరచుగా మనమీదికి వచ్చుచుండును'.

14. తిండి మత్తువలన అశ్రద్ధ.

15. ఐహిక విచారమువలన అశ్రద్ధ.

16. సోమరితనమువలన అశ్రద్ధ.

17. శ్రమకాలమందు భయపడుట. మీరు భయయపడుటవలన శత్రువులకు జయమని బైబిలులోనే యున్నది.

18. మీ సంతోషముయొక్క కొలత తగ్గించుటవలన హాని. (సంతోషమువలన మనకు జెండా వచ్చును. ప్రభువు కొండ ప్రసంగములో ఏమి చెప్పినారంటే, మీకు శ్రమలు వచ్చునపుడెక్కువ సంతోషింపవలెను మత్తయి 5:11.

19. ప్రార్థన నెరవేరనపుడు విసుగుకొనుట వల్ల ఆత్మీయ జీవనము తగ్గిపోవును.

ఈ కారణములవలన శ్రమలు సంఘముపైకి వచ్చుచున్నవి. మనము సరిచేసి-కొనవలసినవి సరిచేసికొని, చేయవలసిన ప్రార్థనలు ముగించినపుడు శ్రమపై జయము వచ్చును.

**దీవెన:** *ఆలాగు శ్రమలపై సంపూర్ణ జయముపొంది ఆయన రాకడకు ఆయత్తపడు ధన్యత ప్రభువు మీకు దయచేయునుగాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని ఇరువది ఆరవ దినము -26

## మోషేయొక్క సన్నిధి పట్టు

### నిర్గమ. 24:12-18.



**ప్రార్థన:- తండ్రీ! మోషే గుడారము వేయించి, అందులోనుండి మోషేతో మాట్లాడిన తండ్రీ! వందనములు. మోషేవంటి కుదురు మాకును కల్గించి, మమ్ము్మను నీ సహవాసములో కూర్చుండ బెట్టుకొనుటకు మాతో మాట్లాడుమని, సన్నిధిపట్టు దయచేయుమని వచ్చివేసిన యేసు నామమున వందించుచున్నాము తండ్రి ఆమేన్.**

పూర్వము ఇశ్రాయేలీయులు గుడారముకట్టి పరిశుద్ధ స్థలమును, యజ్ఞవేదికను ఏర్పాటుచేసిరి. మనము ఈ రెండుకాదు. అతి పరిశుద్ధ స్థలములో ఉండాలి. అప్పుడు మోషే ఒక్కడే ఆ అతిపరిశుద్ధ స్థలములోనికి వెళ్ళి ఆయనతో సహవాసమందు గడిపారు. ఇప్పటివరకు ఆలాగు అతిపరిశుద్ధ స్థలములోనికి వెళ్ళి, ప్రభువుతో సహవాసమందు గడిపినవారు ఒక్కరు లేరు. మోషే కొండమీద సన్నిధిలో ఉన్నాడు. అతి పరిశుద్ధ స్థలములో ముఖాముఖిగా ప్రభువును చూస్తూ యున్నాడు. ప్రభువు చెప్పుచుండగా వ్రాసినాడు. కొండమీద భయంకర విషయము; అన్నములేదు, నీళ్ళులేవు. 40 దినములు దేవునియొద్ద ఉన్నాడు. దేవుడు చెప్పింది వ్రాసినాడు. ప్రభువా! మళ్ళీ చెప్పు అంటే 'చెప్పేవారు'. ఆయనే చెయ్యిపట్టి వ్రాయించెడివాడు. ఆ నలుబది దినాలు మోషే ఏలాగు బ్రతికినాడో ఎవరికి తెలియదు. దేవుడంటే ఆ కాలములో అగ్నివంటి మహాభయంకరుడు. అటువంటి ఆయననే మోషేకు ప్రియమైన తండ్రిగా ఉండి వ్రాయించినాడు. ప్రభువా! నీవు ఉన్నావా అని (అయ్యగారు) అడుగగా, త్రియేక దేవుడు ఉన్నామని చెప్పిరి. ఆ భయంకర దేవునియెదుటకు మోషేకు భయముంటే రాడు, ఉండలేడు. క్రింద ఉన్న ఇశ్రాయేలీయులు హడలిపోతున్నారు. కొండతాకితే పశువులు చచ్చిపోతున్నాయి. అట్టి స్థలములో మోషే ఏలాగుండగలడు? జవాబు: నైలునదిలో చనిపోయినాడా, మోషే ఇక్కడ చావడానికి! ఆ గుడారములోనికి అయ్యగారు వెళ్ళి కళ్ళగంతలతో చూచినారు.

ప్రభువు తన్ను ఏర్పాటు చేసికొన్నారని మోషే మనస్సులో ఉన్నది. అయినను నేను నత్తివాడను ప్రభువా! అన్నాడు. అది మోషేయొక్క తగ్గింపు. అయ్యగారి శరీరము ప్రార్థనకు ఒప్పుకోనందున ఆయన నడుముకు పంచె కట్టుకొని సన్నిధిలో ఉన్నారు అది

అయ్యగారి తగ్గింపు. గుడారము, కొండ, సన్నిధి మూడు వేర్వేరుగాని ఒకదానికొకటి సంబంధమున్నది. అనగా అందులోని పని ఒకటిగానే ఉన్నది.

***ఈ దినమే ఎవరైనా ఆయన సన్నిధిలో ఉండుటకు మోషేవలె వస్తే ప్రభువు వాడుకొనును.***

1. సీనాయికొండ అనగా మనుష్యులకు సంబంధములేదు, జంతువులకు సంబంధము లేదుగాని కేవలము మోషేను మాత్రమే సమీపించిన భయంకరుడైన దేవుడు.

2. గుడారము- ఆయన ఎదుట కూర్చొని ప్రభువును మాట్లాడించి, ఆయన చెప్పినవి వ్రాసుకోవడము. మనలో ఈ అనుభవము కొందరికి ఎక్కువ. క్రియలో కొంత తక్కువ, సత్తువలో ఎక్కువ.

3. సన్నిధి- అనగా ఫిర్యాదు చేసికొనుట. ప్రతి ఉదయము 2-5గంIIవరకు చేయవలెను. ఒక దినము ఉండగలముగాని రోజు చేయలేరు. ***స్కూలుకు రోజు ఏలాగు సమయమునకు వెళ్ళుదుమో, అలాగే దీనికి టైము ఉండాలి.*** ఉదయం 8గంIIనుండి 12గంIIల వరకు, మరలా మధ్యాహ్నం 2గంII నుండి సాయంకాలము 5గంIIల వరకు చేయవలెను. ఇది మన ఏర్పాటు సమయము. అయితే, ప్రభువు చెప్పితే ఉదయము మొదలు సాయంత్రమువరకు వంకలు, ఆటంకాలు, పనులు ఏమీ యుండరాదు. మోషే దగ్గరకు సైతాను, దయ్యములు రాలేదు. వచ్చినట్లయితే అవి రావడము, చావడము కూడా అప్పుడే జరిగియుండేది.

పై టైం ప్రకారము కష్టమేగాని దినములో ఒక గంట చొప్పున ఒక్కొక్కరు ఉండుట సుళువు. 8-10 గంIIలు, 2-5 గంIIలు, రాత్రి 8-10గంII వరకు ఒక్కరే ఉండుట చాలా కష్టము. రాత్రి అంతా ఉండుట మరీ కష్టము. ***ఈలాగు సమర్పించుకొనే మనిషి ఏడి?***

***ఈ సన్నిధిపని ఆడవారే చేయగలరు.***

1. ఆడవారివలన పాపము వచ్చెను.

2. ఆడవారివలన రక్షణ వచ్చెను.

3. ఆడవారి పేరుమీదే పెండ్లికుమార్తె సంఘము. గనుక

**4. ఆడవారికే రాకడ దినాలలో పవర్ ఎక్కువగా ఉండును.**

1) మోషే మొదటి 40సంIIలలో లోకవిద్య నేర్చుకొనెను, జ్ఞానాభివృద్ధి వచ్చెను. ఈ విద్యనుబట్టి ముందుకు పుస్తకములు రాయవలసి వచ్చునుగాన సకలవిద్యలు ఐగుప్తులోనే నేర్చుకొనెను. ఐగుప్తులోనే శ్రమలు పొందుటకూడ తర్ఫీదు అయ్యెను.

2) 40సం॥లు గొర్రెలుకాయుటద్వారా వినయవిద్య నేర్చెను. నాకక్కరలేదు నీవెవరినైనా ఇశ్రాయేలీయుల కొరకు పంపుమనెను. ఇది తగ్గింపుతోకూడిన వినయము.

3) 40 సం॥లు నరప్రజలను నడిపించెను. ఇంత చదువు చదివిన మోషేను ప్రజలు ఎదిరించినారు, అయినను మోషే ఓపికతో వారి భారముమోసెను.

మోషే:- అరామియ, కల్దియ భాషలను నేర్చెను. ఐగుప్తీయుల విద్యలన్నీ నేర్చుకొనెను. అవియుగాక, సకలవిద్యలును మోషే నేర్చెను. మోషే యిత్రో అను తన మామ సలహా తీసికొన్నట్లు, మాకు అంతా తెలుసు అనుకొని, ఇతరుల సలహాలు తీసికొనకూడదు. అది మోషే విషయము విచారము. అది కూడ మోషే దేవునియొద్దనే నేర్చుకొనవలెను.

ఉదా:- తన సేవకులచేత చేయింపవలసిన పని ఉన్నా, తన కుమారుడు వచ్చే వరకు చేయమని చెప్పి, తన కుమారుడు రాగానే తండ్రి కుమారుని పిలిచినట్లుండును.

**దీవెన:** *ఆలాగున దేవుని గృహములో నమ్మకమైన పనివారై, ఆయన సహవాసములో పట్టు కలిగి, ఆయన చెప్పు సంగతులు కుదురుగా నేర్చుకొని, ఆయన కొరకు ప్రయాసపడు భాగ్యమును పెండ్లికుమారుడు మీకు దయచేయును గాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని ఇరువది ఏడవ దినము - 27

## మోషే చేసిన ఉపవాసము

### నిర్గమ. 34:27-35.



**ప్రార్థన:- తండ్రీ! మోషే చేసిన ఉపవాసమును తలంచుకొని మేమును నీ సన్నిధిలో కూడుకొనియున్నాము. మోషేవంటి మనోనిదానము మాకు లేకపోయినను, నీవు కరుణించుటనుబట్టి ఈ ఏర్పాటును మేము జరిగించుకొన్నాము. గనుక నీకు వందనములు. నేటి దినమున మోషే ఉపవాసమును మాకు నేర్పించుటకు నీ వాక్యములోనుండి మాతో మాట్లాడుమని యేసునామమున వందించుచున్నాము. ఆమేన్.**

బైబిలులో ఉపవాసము చేసిన వారనేకులున్నారు. వారందరిలో ముగ్గురే గొప్ప ఉపవాసపరులు. వారు 1. మోషే 2. ఏలీయా 3. యేసుప్రభువు.

**1. మోషే:-** మొదటి 40 దినములును దేవుని సన్నిధిలో ఉన్నాడు. మోషే దేవుని వంకే చూస్తున్నాడు. గనుక ఆహారము, నీరు, నిద్ర, అవసరములేకపోయినది. ఎందుచేతనంటే ఆకలి, దాహము, నిద్ర మోషేకు లేవు. ఈ మూడింటికంటే తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు అతని ఎదుటనే ఉండగా వారిని చూస్తున్నాడు గనుక ఆకలి, దాహము, నిద్ర ఎందుకుండును? ***ఇదే గొప్ప మనోనిదానము. మోషేకు ఇది 80 సం॥ల అనుభవము.*** 1) మోషే రాజ కుమార్తె బంగళాలో పెరిగింది 40సం॥లు. 2) మిద్యాను దేశములో యాజకుని ఇంట మందలనుకాచిన కాలం 40సం॥లు. ఇవి రెండు 40సం॥లు కలసి 80సం॥లు. అప్పటికిగాని మోషే నలిగిపోయి, నలిగిపోయి, క్రొత్త మనిషి అయినాడు. *అందుచేతనే దేవుని సన్నిధిలో ఉండగలిగినాడు.*

1. మోషే ఇశ్రాయేలీయుడు. దేవుని ఏర్పాటులో ఉన్నవాడైనప్పటికిని విగ్రహారాధికుడైన ఫరో ఇంటిలో 40 సం॥లు ఉండుట అతనికి చాలా శ్రమగా ఉండెను. ఫరో ఇంటిలో అన్ని సౌఖ్యములున్నవి. అన్నము, పెరుగు, పాలు, వెన్న, నెయ్యి, రాజవస్త్రములున్నవి. ఇవిగాక సర్వవిద్యలు నేర్పించిరి.

2. మిద్యాను దేశములో విగ్రహారాధికుని ఇంటనుండి అతని మందను కాయుట, అతనికి మరింత శ్రమ. గతిలేక ఉండిపోవలసియుండెను. ఇక్కడెందుకు ఉండవలెను? నా స్వజనులమధ్య ఉండకపోతినే అనే శ్రమ. మిద్యాను దేశమునుండి నా స్వజనులయొద్దకు వెళ్ళగలనా? వెళ్ళలేను. వెళ్ళితే నన్ను చంపుదురు. నా స్వజనులతో

నేను యెహోవాను సేవించెదనా? స్వదేశము వెళ్ళగలనా? స్వజనులతో ఉంటానా? ఇక నేను వెళ్ళలేను. తీరా వెళ్లినను చంపుదురు. ఇది మరొక శ్రమ. ***ఈ రెండు రకములైన శ్రమలమధ్యబడి నలిగిపోయినందున గొప్ప పనికి తయారైనాడు.*** అలాగే మోషేకు తాను తయారగుచున్నట్లు తెలియదు. గాని దేవునికి తెలిసినందున కొండమీద పొదలో దేవుడు మోషేకు కనబడి, అతనిచేత అద్భుతములు చేయించెను. పొదలో సూచనగా ఉన్న అద్భుతములు చూపించెను. కర్ర, పాము, నీరు, రక్తము; ఇతనిచేత ఇన్ని చేయించినా ఐగుప్తుకు వెళ్ళమన్నపుడు ఫరో రాజుకు భయపడి ఇంకెవ్వరినైనా పంపమన్నాడు.

షరా:- మోషేకు దేవుడు ఇచ్చిన ఆజ్ఞలు మనకును ఇవ్వనైయున్నాడు. మోషే గడ,గడ వణికెను. మనమును వణికెదము. ఉపవాసము:- మోషే మొదట 40 దినములు కొండమీద ఉపవాసముచేసి కొండనుండి క్రిందకు దిగివచ్చి పాపముచేసినాడు. అనగా కొన్ని చిన్ని తప్పులలో మోషే పడిపోయినాడు.

1) మోషే ప్రజలమీద కోపపడినందుకు దేవుడు మోషేమీద కోపపడవలసింది. 'నీకు ప్రజలమీద కోపము వస్తే, నేను వ్రాసి ఇచ్చిన పలకలను ఎందుకు పగులగొట్టితివి' అని అనవలసినదిగాని అట్లు అనలేదు, కోపపడలేదు. గాని మోషే పలకలు బద్దలు కొట్టి కొండపైకి మరలా ఎక్కి వెళ్లెను. మోషే పాతనిబంధన కాలపు భక్తుడు గనుక కోపపడినాడు. మనమైతే క్రొత్తనిబంధన కాలపు వారము గాన కోపపడవలెనని మనకు లేదు గనుక కోపపడరాదు. క్రొత్త నిబంధనలో శాపములేదు. దేవుడు అన్నది సన్నిధి, ఉన్నది సన్నిధి. గనుక సన్నిధి ఎక్కడబడితే అక్కడే ఉన్నది. అయ్యగారు మంచముమీద ఉన్నప్పుడు, దేవుని సన్నిధి ఆయనతో ఉన్నది. కుర్చీమీద ఉన్నప్పుడు, కూటములలో ఉన్నప్పుడు దేవుని సన్నిధి ఆయనకున్నది.

ప్రభువు అన్నది ఏమనగా 'నా సన్నిధి మీకు తోడైయుండును'. అది బైబిలులో ఉన్నది. ***మనము నమ్మితే మనకుకూడ తోడైయుండును.*** గిద్యోను ఏమన్నాడు? ఇశ్రాయేలీయులేమన్నారు? దేవుని సన్నిధి మాకు తోడైయుంటే మాకు ఈ శ్రమలెందుకు? తెగుళ్లెందుకు? అని విసుక్కొన్నారు. అందుచేత దేవుడు గొర్రెపిల్లను తీసికొని వచ్చి బలివేయమన్నారు. ఆ బలివేయబడిన గొర్రెపిల్లను తిన్నందున వారు ఐగుప్తునుండి దాటిపోయినారు. గనుక సీనాయి కొండమీద దేవుడు మోషేకు 10ఆజ్ఞలు వ్రాసి ఇచ్చినాడు. మోషే కొండ దిగివచ్చుచూ, ఇశ్రాయేలీయుల విగ్రహారాధనను చూచి, వాటిని పగులగొట్టెను. అయితే, ఆజ్ఞలను మొదటగా పగలగొట్టినది ఎవరు?

పదియాజ్ఞలలో మొదటి ఆజ్ఞ ఏది? 'నేనే నీ దేవుడనైన యెహోవాను. నేనే దేవుడను' అని దేవుడు చెప్పితే, కొండక్రింద ఇశ్రాయేలీయులు 'ఈ బంగారపు దూడే మా దేవుడు, మమ్మును ఐగుప్తులోనుండి తీసికొని వచ్చెను' అని అన్నారు. ఆలాగు అనుటద్వారా వీరు ఈ ఆజ్ఞను బద్దలగొట్టినారు. అందుచే వారే దేవుని ఆజ్ఞలను బద్దలగొట్టి మొదటి సారిగా పాపము చేసిరి. అందుచేత వారి పాపము క్షమింపకూడదు గనుక దేవుడు క్షమించనన్నాడు. గాని మోషే ప్రజల పాపము క్షమించితేనేగాని వల్లగాదు అని బ్రతిమలాడి పట్టుబట్టగా మోషేనుబట్టి దేవుడు వారిని క్షమించినాడు.

*మోషే పాపము ఏదంటే రాతి పలకలు పగులగొట్టినాడు. గాని ఆజ్ఞలు పగులగొట్టలేదు.* అందుచేత దేవుడు మోషే పాపమును క్షమించినాడు. మోషే చేసిన ఉపవాస దినములు 80. అట్లే మనము చేయవలెను అని వ్రాయబడలేదు. మోషే చేసినాడని మనముచేస్తే చిక్కిపోదుము, చనిపోవడముకూడ జరుగును. గనుక మోషే చేసినట్లు చేయకండి. అద్భుతము- మోషే రెండుసార్లు 80దినములు చేసినను 1) శరీరమునకు బలము వచ్చినది 2) ఆత్మకుకూడా బలము వచ్చింది.

***1. మోషే:-*** *ఇంటిలోనుండి జమ్ముపెట్టెలోనికి, అక్కడనుండి ఫరో ఇంటిలోకి, అక్కడనుండి మిద్యాను అరణ్యములోనికి, అక్కడనుండి ఐగుప్తుకు, అక్కడనుండి సీనాయి పర్వతమునకు, అక్కడ 80 దినములు ఉపవాసమునకు దేవుడు తయారుచేసెను.*

**2. ఏలీయా:-** మోషే తర్వాత కొన్ని వందల ఏండ్లకు ఏలీయా వచ్చాడు. ఇతడు మరీ అసాధ్యుడు. మోషే ఉపవాసము గడ్డు అని అనుకొంటే ఏలీయా ఉపవాసము అంతకంటే గడ్డయినది. దివారాత్రులు నడిచినాడు. ఆ ఘటము అటువంటిది. ***మోషేవలె మీరు కూడ చేయండి అని వ్రాయబడలేదు. గనుక మనము చేయరాదు.***

**3. యేసుప్రభువు:-** మోషే ఉపవాసముకంటే ఏలీయా ఉపవాసము కంటే మరింత అద్భుతకరమైన ఉపవాసము ప్రభువు చేసారు. అది అయ్యగారికి తెలుసును గాని వివరించుటకు శక్తిలేదు. ***ఉపవాస సమయములో ప్రభువుకు నిమిషనిమిషము శోధనలే.***

**దీవెన:** అయినను, వాటన్నిటిని ఆయన జయించినట్లే, ఈ 40 దినములలో మీరు ప్రభువువంటి మనోనిదానముతో ఉపవాసముచేసి, సమస్తమును జయించగల శక్తి పెండ్లికుమారుడు మీకు దయచేయునుగాక. ఆమేన్.

# మోషే సుఖోపవాసములలోని ఇరువది ఎనిమిదవ దినము -28

## యేసుప్రభువు చేసిన ఉపవాసము -1

### యాకోబు 4:1-10.



ప్రార్థన:- పరలోకపు తండ్రీ! పరవాసము నీచేతిలోనే ఉన్నది. భూవాసము నీచేతిలో ఉన్నది. నిత్యవాసము నీ చేతిలోనే ఉన్నది. ఉపవాసము నీ చేతిలోనే ఉన్నది. పరవాసము నిత్యవాసము. అనగా మేము పరమునకు వచ్చిన తరువాత పరవాసము. మేము భూలోకములోనే ఉండి ఇతర దేశములకు సువార్త పనిమీద వెళ్ళినప్పుడు అది భూలోకవాసము. అనగా ఇక్కడే మేముండి, మా స్వస్థానములోనే నివసించేది. మేము పరలోకమునకు వచ్చిన తరువాత అది నిత్యవాసము. అయితే, ఇక్కడే నీ సన్నిధిలో గడుపునది ఉపవాసము. మేము ఎప్పుడైనా సరే నీతోనే ఉండునట్లు ఇవన్నియు; అనగా భూవాసము, పరవాసము, నిత్యవాసము, ఉపవాసములన్నియు నీ చేతిలోనే ఉన్నవి. గనుక మాకు నిర్విచారము. ఎందుకనగా అన్నిటిలో నీవున్నావు. కాబట్టి అనేక వందనములు. మరలా ఈ సాయంకాలము ఉపవాసమును గురించి కొద్దిగా మాట్లాడుకొనబోవుచున్నాము. నీ సన్నిధి వాసము మాకు తోడైయుండునుగాక. మేము అక్కడకు వచ్చిన తరువాత ఇది మాకు పరవాసమగును. అది మాకు నిత్యవాసమగును. అబ్రాహాముయొక్క చరిత్రలో పరవాసము అని ఉన్నది. అప్పుడది పరమునకు వేరైయున్న భూలోకవాసమే. ఇప్పుడు మేము అబ్రాహాము పరవాసములో ఉన్నట్టు ఈలోకములో పరవాసములో ఉన్నాము. మేము ఉపవాసము చేయునపుడు పరలోక నిత్య నివాసము చేసినట్లే. మేము అక్కడకు వచ్చినప్పుడే నీవు మాకు స్పష్టముగా కనబడుదువు. ఇప్పుడు మేము నీ సన్నిధిలో ఉన్నప్పుడు నీవు ఇక్కడకు వచ్చి కనబడి మాట్లాడుచున్నావు. గనుక ఇక్కడైన నీవే, అక్కడైన నీవేగాన ఓ త్రిత్వదేవా! నీకనేక వందనములు. ఆమేన్.

స్తుతి ప్రార్థన:- 1. తండ్రీ నీకనేకవందనములు, ఎందుకంటే ఇన్నినాళ్లనుండి నీవు మాకు చేసిన మేళ్లన్నిటి నిమిత్తము వందనములు. 2. నీకు నమస్కారములు, ఎందుకంటే నీవు మాకు దివ్య లక్షణములుగల దేవుడవైన తండ్రివైనావు గనుక నమస్కారములు. 3. నీకు స్తోత్రములు, ఎందుకంటే ఇక్కడ, అక్కడ నీ తలంపు కలిగి సజీవుల గుంపులో ఉంటాము గాని మృతుల గుంపులో ఉండము. చనిపోయిన మృతుల గుంపులోనివారముకాము. ఎందుకంటే నీయందు నిద్రించువారు సజీవులే. లోకములో

Bible Mission HQ Guntur

ఎవరైనా మంచముమీద నిద్రపోతూ ఉంటే, సజీవులంటామా? మృతులంటామా? అలాగే నీయందు నిద్రించే భక్తులందరు సజీవులే గాని మృతులుకారు. నీ వాక్యములో వ్రాయబడినది, ఏమని? నీవు సజీవులకు దేవుడవు గాని మృతులకు దేవుడవుకావు అని వ్రాయబడి ఉన్నది. మేము జీవించినా, నీ వారమే. చనిపోయినా, నీ వారమే. ఒక స్వంత మాట కల్పించుకొన్నాము. అది బైబిలులోలేదు. అదేదంటే మేము పాపములో పడిపోయిననూ, నీ వారమే. పాపములోనుండి లేచిననూ, నీ వారమే.

ఉదా:- ఒక తండ్రియొక్క కుమారుడు బురదలోపడినను తండ్రి కుమారుడే. ఆ అబ్బాయి కడుగబడిన తరువాతకూడా తండ్రి కుమారుడే. అట్లే మేము నీ యాజ్ఞలకు విరోధముగా ఉంటే నీవు శిక్షిస్తావు గాని వెంటనే రక్షిస్తావు. **శిక్షయొక్క ఉద్దేశము రక్షణే.** ఇవన్ని తలంచుకొని నీకు స్తోత్రము, స్తోత్రము, జయము, జయం అని స్తుతించుచున్నాము. *ఈ స్తుతులు మా స్వంతముగా చేస్తే వట్టివే గాని నీ కుమారునిద్వారా నీయొద్దకు రవాణా చేస్తున్నాము గనుక అవి దేవదూతల స్తుతులు,* ప్రసిద్ధికెక్కిన గొప్ప స్తుతులుగా ఉండును. అయితే మా స్తుతులవంటి స్తుతులు చేయడం వారికి (దేవదూతలకు) చేతగాదు. ఎందుకంటే వారెన్నడును పాపము చేయలేదు. ఈ స్తుతులు చేయుటకు మేమే తగినవారము. ఈ స్తుతులు మేము చేయగలిగితే, వాటిని పరలోకపు తండ్రి వింటే, 'ఆయన పరమానంద భరితుడగును' అని మాకు తెలియును. దేవదూతల స్తుతి పరలోక గడప కమ్ములు కదలించే బలమైన స్తుతి. 1. (ఎ) మా స్తుతులు కృతజ్ఞతతో నిండుకొనిన స్తుతులు. (బి) మా స్తుతులు నీకృపను తలంచుకొని కృతజ్ఞతతో తలవంచుకొని చేసే స్తుతులు.

2. దేవదూతల స్తుతులు: ఎ) నీ మహిమను తలంచుకొని, నీ గొప్ప తనమును తలంచుకొని చేయు స్తుతులు. గనుక మా స్తుతులు పరలోక వాస్తవ్యులకు, దూతలకు చూపించుము అని వేడుకొంటున్నాము. మా స్తుతులు భూతాలును, సైతానును చూస్తాయి గనుక అవి హడలిపోతాయి. వాటికి పుట్టగతులు లేవుగాని. మొండితనముండును. భయపడునుగాని అప్పుడప్పుడే, గాని పూర్తిగా భయపడవు. ఈ స్తుతులు త్వరగా రానైయున్న యేసు నామమున అంగీకరించుము. ఆమేన్.

1. ఏలీయాయొక్క ఉపవాసము మనశక్తికి మించినది.
2. మోషేయొక్క ఉపవాసము మన ఊహకు మించినది.

1. ఏలీయా అడవిలో నడుస్తు చేసిన ఉపవాసము దేవుని తలంచుకొని చేసెను. 2. మోషే దేవునియొక్క ముఖకాంతి (ముఖము చూస్తు) ఉపవాసము చేసెను. అపుడు మోషేకు వేరొక తలంపు (ద్వైకము గాని) చిన్న తలంపువస్తేనే, భస్మమైపోయియుండును.

దేవదాసయ్యగారు కూడ కండ్లకు గుడ్డ కట్టుకొని మోషే ఉన్నట్లు దేవుని మహిమలో ఉండిరి. కండ్లకు ఎందుకు గుడ్డ కట్టిరి? బాహ్యలోకం చూడకుండా, అనగా లోకము కనబడకుండ గంతులు కట్టుకొనిరి. ఉగ్గపెట్టి కనిపెట్టిరి. గనుక తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలను ఈ ముగ్గురు అక్కడ ఉందురు. అది మోషే గుడారము వంటిదే, అనగా సన్నిధి గుడారము. పూర్వకాలములో మోషే గుడార సన్నిధి ఏర్పరచెను. అది మోషేకు బహు సంతోషము, బహు మహిమ ఆనందము కల్గించినది. గనుక ఇశ్రాయేలీయులు మాకింత ఐశ్వర్యమిచ్చినావు అని గర్వించిరి. ఇది తప్పుగాదు. మోషే ఉపవాసము అయ్యగారుకూడ చేసిరి. కండ్లకు గుడ్డ కట్టుకొని మహిమలోనికి వెళ్లిరి. లేనియెడల కండ్లు పగిలిపోవును. ఉగ్గబెట్టుకొని ఉన్నారు. మోషే ఏలీయాయొక్క ఉపవాసము మన శక్తికి, ఊహకు మించినది. గాన యేసుప్రభువుయొక్క ఉపవాసము మనకు సరిపోయింది. ఎందుకంటే ఆయన మనిషియొక్క వరుసలోనికి వచ్చి నిలబడ్డాడు గనుక. ఎందుకంటే యేసుప్రభువునకు 1) దైవత్వమున్నది. 2) మనుషత్వమున్నది. గనుక మనకు సరిపోయినది. **మనకు సరిపోయేటట్లు సరిపుచ్చుటకు ప్రభువు వచ్చెను** (ఫిలిప్పీ 2లో) ఆయన రిక్తుడై వచ్చెను అనుమాటకు భావమిదే అనగా దైవత్వము అక్కడనే (పరలోకములోనే) ఉంచి (పెట్టి), ఈ మనుష్యత్వములోనికి ఎంత దైవత్వము కావలెనో అంతే ఉంచెను. ఎందుకంటే మన విషయమై చేయవలసిన పనులు మనుష్యత్వము చేయవలెను గాని ఒక దైవత్వముతోనే చేయరాదు. ఒక్క దైవత్వముతోనే గాదు, లేదా ఒక్క మనుష్యత్వముతోనే గాదు. రెండును ఉండి, రెండూ సమానములుగా చేయవలెను. అందుచేత ఆయన ఉపవాసమువలె అనగా ప్రభువు చేసిన ఉపవాసమువలె అన్నము, నీరు లేకుండా చేయవలెను. ఎవ్వరైనా అలా చేయగలరా? ప్రభువు సెలవిస్తే చేయవచ్చును. శేషారత్నమ్మ 90 దినములు ఉపవాసము ఎట్లు చేసెను? అది మనకు గొప్పది ***గాని అది మన సిద్ధాంతమునకు తప్పు.*** ఎందుకనగా ఆమె తన భర్తమీద కోపముచేత అతని మారుమనస్సు కొరకు అన్ని దినములు ఉపవాసము చేసెను. 2) విసికి బ్రతుకు చాలించుకొనుటకు ప్రాణహత్య కొరకు ఉపవాసము చేసినది. 3) భర్త కిటికిగుండ నీళ్ళు ఇస్తే త్రాగి ఉపవాసమున్నది. నోరు తడుపుకొని చేసింది. ఎవరుకూడా ఆమెవలె 90 దినములు ఉపవాసము చేయకూడదు. చిక్కిపోతారు, చచ్చిపోతారు. ప్రభువువలె 40 దినముల ఉపవాసము చేయమని వ్రాయబడలేదు. గనుక ఎవరును చేయరాదు. సాధు సుందర్‌సింగు ఆలాగు 40 దినములు ఉపవాసము చేయ యత్నించినాడు. చివరకు 1) చిక్కినాడు, 2) నడువలేక పోయినారు. 3) ఆ తరువాత నేలను పడిపోయారు. మరలా భోజనముచేసి బలము తెచ్చుకొనెను.

యేసుప్రభువుయొక్క దైవత్వము. ఆదాము హవ్వలలో ఎంతవరకు దైవత్వమున్నదో అంత దైవత్వము రెండవ ఆదామైన క్రీస్తు తనలో ఇముడ్చుకొన్నాడు. అదే 'తగ్గించుకొనెను' అను మాటకు అర్ధము. (ఫిలిప్పీ 2:7).

ఉదా:- రెండు కోపాలు (గ్లాసులు) ఉన్నవనుకొండి. 1) కుడివైపున ఉన్న కోపాలో దైవత్వమున్నదనుకొండి. అందులో క్రీస్తుయొక్క దైత్వమున్నదనుకొండి. ఎడమ ప్రక్కనున్న కోపలో క్రీస్తుయొక్క దైవత్వముతో సమాన కొలత వచ్చే మనుష్యత్వమున్నది. ఇపుడు ఆ రెండు (మనుష్యత్వము మరియు దైవత్వం) సమానమైనవి గనుక **ఆదాము హవ్వలు ఆ సైతానును ఏ రెండిటితో జయించలేకపోయిరో, అదిచూచి ప్రభువు ఆ కొలత ప్రకారము ఆ రెండును ధరించి, సైతానుతో పోరాడి జయించెను.** అనగా పడిపోయిన ఆదాము హవ్వలయొక్కయు, వారి సంతానమైన మనయొక్కయు అపజయమును పరిహారము చేసి; తాను పొందిన జయము మనకొరకే గనుక ఆ జయము మనకిచ్చుటకై ఉపవాసము చేసెను. యేసుప్రభువు ఎందుకు ఉపవాసము చేసెను? ఆదాము, హవ్వలు ఉపవాసము లేకుండా సైతానును జయించవలసింది. గాని వారు ఆలాగు చేయలేనందున, ఇపుడు మనుష్యులందరు ఉపవాసముచేసి బలము పొంది సైతానును జయించవలెను. అందుకని అది మాదిరి చూపించుటకు ప్రభువు ఉపవాసముండి జయించెను.

కథ:- ఏదెను తోటలో మంచి చెట్లున్నవి. దేవుడు దాని పండ్లు తినమన్నాడు. అవి తింటే పరవాలేదు. చెడ్డ చెట్టున్నది. దానికి పండ్లున్నవి. అది తినవద్దన్నాడు. అది తింటే అనగా తినకూడనివికూడ తింటే తిండిబోతుతనము. ***తినవద్దన్నవి తినడము తిండిబోతు తనము.*** వద్దన్నవి తినడము ఉపవాసమా? కాదు. అందుచేత ఆ మొదటి స్థితి రావడానికి దేవుని కుమారుడు ఉపవాసము చేయవలసి వచ్చింది. ఇపుడు ఆ తిండిబోతుతనము మాని మనము ఉపవాసము చేస్తే సాతానును జయించగలము. లేకపోతే జయించలేము. ఉపవాస క్రమ ప్రకారం చేసిన **ఉపవాసము దేనికి సమానమనగా క్రీస్తు పొందిన జయముతో సమానము.** తిండి తింటే ఉపవాసమున్నట్టా? కాదు. తినవద్దన్నవి తిన్నందువల్ల హాని వచ్చింది. ఇపుడు ఉపవాసముతో తినకపోవుటవల్ల మేలు వచ్చింది.

***ప్రభువు మనలను నావలె మీరు 40 దినములు ఉపవాసముండండి*** అని చెప్పలేదుగాని ***'ఉపవాసముండండి'*** అని చెప్పెను. అయితే రోజులు ఎన్నో అది మీ శక్తిని బట్టి నిర్ణయించుకొనుమన్నట్లే ఉన్నది గనుక అది మన ఇష్ట నిర్ణయము.

షరా:- ప్రభువుమాట- **మీరు ఉపవాసముండి దుఃఖముఖులై ఉంటే మీరులోకానికి బడాయికి చేసినట్లు గనుక.**

*1) స్నానముచేసి, 2) తలకు తైలము వ్రాసికొని, 3) అన్నము తినినవారివలెనే ప్రవర్తించవలెను. ప్రభువు చేసినన్ని రోజులు ఉపవాసము చేయండి అని చెప్పలేదు. ఎన్ని దినాలైనా చేయవచ్చును. ఉపవాస పరులు– 1) చిక్కితే అది ఉపవాసముకాదు. 2) విసుగుకొంటే అది ఉపవాసముకాదు. 3) మనోనిదానము తప్పితే అది ఉపవాసముకాదు. మోషే, ఏలీయాలకు అది ప్రత్యేకమైన గిఫ్టు (బహుమానము). అది నేటి వారికి కాదు.* అనేక గొప్ప భక్తులున్నా వారు ఆ పని చేయలేరు. జాగ్రత్త! మీ సన్నిధి నోట్సులు సైతాను ఎత్తుకొని పోవును. లేకకాల్చివేయును. సన్నిధి కూటస్థుల నోట్సులు కాల్చివేయును. మీకు ఆ సంగతి తెలియదు. మీరు మందమతితో ఉందురు. గ్రహించలేరు. గనుక వాటిని జాగ్రత్తగా భద్రపరచి, సమయము వచ్చినపుడు వెల్లడి చేయండి.

ఉదా:– ఎమ్మాయి శిష్యులు దారిలో ప్రభువునుచూచిరి. గాని గుర్తించారా! మాటలాడినారు. గాని గ్రహించినారా! వారు మందమతులై దుఃఖముఖులై ఉన్నందున చూచియు తెలిసికొనలేదు. ప్రభువు మాట వినియు గ్రహించలేకపోయిరి. అట్లే సన్నిధి కూటస్థులకును జరుగును. గనుక జాగ్రత్తగా ఉండండి.

షరా:– మనకు ఉపవాసములున్నవి ఎందుకనగా, మనలను మనము దిద్దుకొనుట కొరకు. *యేసుప్రభువు ఉపవాసము ఆయన దిద్దుబాటు కొరకుకాదు, గాని సైతానును జయించుట కొరకు.* ***మనముకూడా సైతానును జయించుటకు ఉపవాసము చేయవలెను. 40 దినములు చేయాలంటే ప్రభువే చెప్పుతారు.*** మనిషికి పేరు రావడానికి అనగా 'సైతానా నేను నిన్ను జయించినాను' అనే విశ్వాసము కుదరటానికి ఆయన మనతో ఉపవాసము చేయిస్తారు. ఓ సాతానా! నీవు పాపముచేయించిన నీ మనిషి నిన్ను జయించినాడు. ఆది మనిషి ఓడిపోయినాడు, అయితే ఆది మనిషి పక్షముగా ఉన్న వాని సంతతి వారైన 'విశ్వాసులు నిన్ను జయించుచున్నారు' అని ప్రభువు సాతానుతో చెప్పెను. గనుక ఆ మంచిపేరు మనిషికి రావలెను అనునది ప్రభువు ఉద్దేశమై ఉన్నది. జయించిన వారు క్రీస్తు జయించాడని అనుటకు కాదు. మనిషే అనగా 'నేనుకూడ జయించి, జయించినాడనే పేరు సంపాదించుకొనుట కొరకు ఉపవాసముండవలెను. యేసుప్రభువు ఉపవాసము చేసినప్పుడు పిశాచి ప్రక్కనుండి చూచినాడు గాని దగ్గరకు రాలేదు. ఆయన అంతటి ఉపవాస దీక్షలో ఉన్నారు. అలాగే మీరును ఉపవాస దీక్షలో ఉంటే సైతాను రాడు.

**దీవెన:** *ఆలాగు జయించిన పెండ్లికుమారునివలె మీరునూ, ఈ 40 దినముల ఉపవాస దీక్షలో సాగి, పిశాచిని సంపూర్ణముగా జయించు శక్తి సంపాదించుకొందురు గాక. ఆమేన్.*

## మోషే సుఖోపవాసములలోని ఇరువది తొమ్మిదవ దినము - 29

## యేసుప్రభువు చేసిన ఉపవాసము - 2

**1తిమోతి 4:1-16; యోహాను 5:17.**



**ప్రార్థన:- తండ్రీ! ఈ బలహీన మానవ శరీరమును ధరించుకొని, బలమైన ఉపవాసము చేసిన తండ్రీ! నీ దీక్ష పట్టుదల యెదుట సాష్టాంగపడు-చున్నాము. మామీదున్నా ప్రేమచేతనే నీవు అన్నిటినీ సహించి, జయించినావు గనుక వందనములు. మేమును నీ మాదిరిని అవలంభించి, నీవలె జయించుటకు, మాకు కావల్సిన మనో నిదాన ధ్యానము అనుగ్రహించుము. ఈ సమయమును నీ సమయముగా చేసికొమ్మని యేసు నామమున వందించుచున్నాము ఆమేన్.**

యేసు ప్రభువు చేసిన ఉపవాసములో ఒక ముఖ్యాంశము శోధింపబడుట. ఈ వేళ చెప్పవలసిన అంశములు: 1) మనో నిదానము, 2) ధ్యానము, 3) గానము, 4) స్నానము, 5) లీనము. 1) **మనోనిదానము లేక నిదానము: ఇది అన్నిటికంటె కష్టమైన విద్య.** ఇదిగాని కుదిరితే అన్నీ కుదిరినట్టే. 2) **ధ్యానము:-** ఏ సంగతిని గురించి ఉపవాసముంటిమో, ఆ సంగతి మీదే ధ్యానముంచుట. ఇతర మంచి సంగతులుకూడ రాకుండా చూచుకొనుట. అంటే ఈ వేళ ఏ అంశముమీద ఉపవాసమును గురించి మాట్లడుకొంటే, అది తప్ప వేరొకటి రాకుండా చూచుకొనుట. అలాగు రానిస్తే ఉపవాసముకాదు. అలాగే వేరే మంచి తలంపులు వస్తున్నపుడు చూస్తూ ఉండుట మన ఉపవాసముకాదు.

**3) గానము:** అనగా ప్రభువును గురించి కీర్తనలద్వారా స్తుతించుట. మనకు స్తుతి, కీర్తనలు తక్కువ. ఎందుకంటే మన పూర్వికులు తెలుగు జిల్లాలోని భక్తులు. వారికి స్తుతి కీర్తనలు వ్రాయవలెనను తలంపులేదు. వారు ఎంతసేపు క్రీస్తు చరిత్ర, సిలువ మరణ చరిత్రల తలంపు కలిగిఉండేవారు. గానము అనగా స్తుతిచేయుట. ఒక బ్రాహ్మణమత గురువు అయ్యగార్కి బాల్యములో ఒక సలహా ఇచ్చిరి. ఏమిటది? 'నీవు చిన్నతనములోనే కవిత్వము ఆరంభించితివి. కవిత్వములో ఎన్నో తప్పులుండును. అందుచేత తప్పులు పట్టేవారుంటారు. అప్పుడు కష్టాలుంటాయి. అందుచేత దేవుని స్తుతించే కీర్తనలు కడితే, దేవుడు తప్పులు పట్టడు. గాని దానిలోని సంగతినిబట్టి సంతోషించును అని గనుక అట్టి స్తుతి గొప్పది' అని చెప్పెను.

Bible Mission HQ Guntur

మొదట మనోనిదానము గొప్పది తరువాత స్తుతి గొప్పది. అనగా అన్ని అయిన తర్వాత వందనములు లేక స్తుతి.

**4) స్నానము:** స్నానమనగా ఉపవాస గదిలోనికి వెళ్లకముందు స్నానము. అనగా శరీరస్నానము చేయవలెను, ఇది మొదటి కార్యము. గదిలోనికి వెళ్ళిన తరువాత పాపములు ఒప్పుకొనుట, ఇక ముందుకు మరలా పాపము చేయకుండ విసర్జించుట, రక్తముతో కడుగుకొనుట చేయవలెను. దీనికి ఆత్మస్నానము అని పేరు. ***(1) బాహ్యస్నానమువల్ల శరీరశుద్ధి, (2) ఆత్మస్నానమువలన హృదయ శుద్ధియగును. అది బైటస్నానము. ఇది లోపలిస్నానము.***

**5) లీనము:** అనగా దేవునితో ఏకమై పోవలెను. దేవునితో ఏకమైపోవలెనంటే ఏమిటో తెలిసికొనవలెనంటే 1) యోహాను సువార్త 5వ అధ్యాయమంతయు చదువవలెను. అపుడు లీనమైపోవడము బాగా తెలుస్తుంది. 2) యోహాను 14,16 అధ్యాయములుకూడా అంతే. 'తండ్రి నేను ఏకమైయున్నట్లు మీరును నేనును ఏకమైయుంటాము" అని ప్రభువు చెప్పి; 'ఇప్పుడు మీరు గ్రహించలేరు గాని మీరు అక్కడకు వచ్చిన తరువాత గ్రహిస్తారు" అని చెప్పిరిగదా! 3) యెహాను సువార్త 17వ అధ్యాయములో ప్రభువు ప్రార్థన చేసినారు. ఎ) తండ్రి తనలో (యేసుప్రభువులో), అసలు తానే తండ్రితో ఏకమైయున్నట్లు, అనగా భూమిమీదికి రాకముందే ఏకమైయున్నట్లు ప్రార్థించిరి. బి) ఇక్కడ మనుష్యుడుగా ఉండియు, తండ్రిలో ఏకమై (లీనమై) ఉన్నట్లు; సి) ఇక్కడనుండి వెళ్ళిన తరువాత పరలోకములోను తండ్రితో కలిసి పోయినాడు. డి) ఇక్కడ భూమిమీద ఉన్నప్పుడు మనిషిగా ఉండియు, మనిషి పక్షముగా ఉండియు, దేవునిలోకూడా ప్రభువు లీనమై ఉన్నాడు. ***యేసుప్రభువుయొక్క చరిత్రలోని చిత్రమైన భాగములు.***

1వ కథ:- ***అనాదిలోనే ప్రభువును దేవుడును, అనగా తండ్రిలో కుమారుడు కుమారునిలో తండ్రి ఒకటై యుండుట చిత్రము;***

2వ కథ:- ఆయన భూమిమీద మనిషైయుండియు, దేవునిలో లీనమైయుండుట మరొక కథ. ఇది భయంకరమైన కథ. మరీ భయంకరం. ఎందుకు భయంకరము? ఆయనయొక్క 33 1/2సం॥ల జీవితములో రవ్వంతైనా లేక ఇసుక రేణువంతైనా పాపము లేకుండా ***1) తలంపులోను, 2) మాటలోను, 3) చూపులోను, 4) వినికిడిలోను, 5) ప్రయత్నములోను, 6) క్రియలోను తండ్రిలోనే ఉండిపోయిరి.*** వీటిలో ఆయన ఇసుక రేణువంతకూడ తప్పిపోలేదు, ఇదే భయంకరం. ఇసుక రేణువంత తండ్రిలోనుంచి తప్పితే అంతా సున్నే, ఫలం ఉండదు. గాన ఆయన తండ్రితో ఏకత్వం మిక్కిలి భయంకరమైనది.

యేసుప్రభువుతో ఏకమైయుండుటకు కావల్సిన మనోనిదానము ఎట్లు పొందగలము? 1) సైతాను ప్రభువును శోధించుచుండగా, 2) మరొక దరినుండి లోకము అనగా మనుష్యులు శోధకులుగా ఉండగా, ఆయన తప్పిపోకుండా ఏలాగుండగలడు? అయినను ఆయన తప్పిపోలేదు.

యేసుప్రభువుకు శరీరమున్నది. ఇది ఆదాము హవ్వలదే. అనగా వారిలోనుండి వచ్చిన మరియమ్మదేగదా! ఆదాము హవ్వలు తప్పిపోయినట్లు పాపములో పడినట్లు, మరియమ్మ (క్రీస్తుతల్లి) తప్పిపోయినారు. మరియమ్మ పాపము చేసి ఉండకపోయినను ఆమె ఏదో ఒక రీతిని తప్పిపోయి ఉండును. ఆమె తప్పినట్లు ఋజువులు. 1) ప్రభువు ఆమెతో 'అమ్మా! నాతో నీకేమి పని?' అని అనుటను బట్టి ఆమె తప్పిపోయియున్నారు. 2) 'నీ తల్లి, నీ సహోదరులు వచ్చిరి అన్నప్పుడు, ఆయన నా తల్లి ఎవరు? నా సహోదరులు ఎవరు? పరలోకమందున్న నా తండ్రి చిత్తము చొప్పున జరిగించువాడే నా తల్లి, సహోదరులు అన్నారుగదా! దానినిబట్టి వారు లోపములు గలవారు అనేకదా అర్ధము. ఈలాగు ఆమె తప్పిపోయినారు. ***3) యేసు తల్లి, 120 మందితోకలిసి ఆత్మను పొందుటకు వెళ్లెనుగాని ఆమె పరిపూర్ణురాలుకాదు.***

*షరా:-* ***మానవుడు పరిపూర్ణుడు కావలెనంటే అతనికి ఒక పరిపూర్ణుడు కావలెను.*** *మరియమ్మ పరిపూర్ణురాలైతే ప్రభువు ఎందుకు? ఒకవేళ ఆమె పరిపూర్ణురాలైతే అది ఆమెకొరకే గాని, లోకమంతటికి సరిపోయే రక్షణ ఇవ్వలేదు. అందుచేత యేసుప్రభువు రావలసివచ్చెను.*

**ప్రార్ధన:-** తండ్రీ! హెబ్రీ సంఘమునకు కీర్తనలు కావలసివచ్చినప్పుడు ఒక కవీశ్వరుని పిలిచినావు. *అతడు కవీశ్వరుడు, రాజులలో రాజు, అనుభవములో గొర్రెలకాపరి.* అతనిని నీ ఆత్మతో నింపి కీర్తనలు వ్రాయించినావు. దావీదు ఎప్పటివాడో కాని ఏ కీర్తన చదివినా అది మాకు సంగీతమునకు సరిపోవును. రాబోయే కాలమువరకు అవి సరిపోవును. అట్టి నీ గొప్ప కృప దావీదుకు యున్నది. మాకు వేసవికాలములో మామిడి తోటలో కోయిలలు కూయును. ఇవన్నీ ఇంతకుముందు ఎక్కడున్నవి? అలాగే ఒక్కొక్క యుగములో ఒక్కొక్క కవీశ్వరుని పిలచి, అతనిని నీ ఆత్మతోనింపి, కీర్తనలు వ్రాయించి అచ్చువేయించినావు. వంద సం॥ల క్రిందట క్రైస్తవులకు కీర్తనలు అవసరమని చూచినావు. వెంటనే చౌదరి పురుషోత్తము గారిని పిలిచినావు. ఇప్పుడు అందరికీ ఆయన కీర్తనలు రుచిగానున్నవి. కారణమేమంటే నీవు రమ్మంటే వచ్చినాడు, నీవు కీర్తనలు కట్టమంటే కట్టినాడు. చౌదరి పురుషోత్తముగారి కీర్తనలు దావీదు కీర్తనలు, ఐరోపాలోని భక్తులు

వ్రాసిన కొన్ని కీర్తనలు, లూథరుగారు కట్టిన 'మాకర్త గట్టి దుర్గము' మొదలగు కీర్తనలు దీవించినట్లు ఇప్పుడు మా కీర్తనలనుకూడా దీవించి ప్రజలకు ఉపకారము చేయుమని నిన్ను వేడుకొనుచున్నాము. ఓ తండ్రీ! మా బైబిలుమిషను బోధనుబట్టి కీర్తనలు కట్టుటకు కవీశ్వరులు కావలెను. ఆత్మ పూర్ణులైనవారు, బాగా కవిత్వముగలవారు కావలెను. క్రైస్తవులు ఎంతమంచి కీర్తనలుకట్టినా, హిందువులు ఎగతాళి చేయుదురు గనుక మంచి మాటలతో తప్పులు లేకుండా పాటలు కట్టేవారిని లేవనెత్తుము. ఆకర్షించే శైలితో, ఆకర్షించే మాటలతో, ఆకర్షించే ఆత్మతోను పాటలుకట్టే కవీశ్వరులను నీవు లేవనెత్తుము. లూథరుగారిని పిలిచినట్లు, చౌదరి పురుషోత్తముగారిని పిలిచినట్లు మా బైబిలుమిషనుకు పాటలు కట్టేవారిని పిలువుము. ఓ తండ్రీ! పాటలేకాదు, పత్రికలు ఇచ్చుట, వ్రాయుట, అవి అచ్చుపడేటట్లు చేయుట ఇవన్నీ నీవు చేయగలవు. నీవు లూథర్‌గారిని లేపినావు. మతోద్ధారణ జరిగించినావు. తండ్రీ! నీ రాకడ సమీపమైపోవుచున్నది. ఇక సమయములేదు. గనుక తండ్రీ! పత్రికలు వ్రాసేవారిని, అవి అచ్చుపడుటకు సొమ్ము ఇచ్చేవారిని, తర్జుమాచేసేవారిని లేపుము. ఓ ప్రభువా! నీవు మాకు బూర ఇచ్చినావు. బూర ప్రసంగములు కొన్ని ఇచ్చినావు. కాని బూరలులేవు, చెప్పేవారులేరు. కాని తండ్రీ! మా కూటస్థులందరు బూరలు సంపాదించుకొని, ప్రతివారు ప్రసంగము చేసేటట్లు నీ కృప దయచేయుము. ఆమేన్.

**దీవెన:** *ఆలాగున పరిపూర్ణుడైన క్రీస్తు ప్రభువు నేటి దినమున పరిపూర్ణులనుగా మిమ్ములనుచేసి, తనలో లీనము చేసికొని లోకాకర్షణనుండి తప్పించును గాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని ముప్పదియవ దినము - 30

## యేసు ప్రభువు చేసిన ఉపవాసము - 3

### మార్కు. 1: 9-13



*ప్రార్ధన:- తండ్రీ! మరొకమారు నీ ఉపవాస చరిత్రతట్టు తిరుగుచున్నాము. మా నిమిత్తమై నీవు అన్నిటినుండి ప్రత్యేక పర్చుకొన్నావు. నీ దీక్షతో మమ్ములనే తలంచుకొన్నావు గనుక మేమును నీవలె దీక్షబూని నిన్నే తలంచుకొను కృప చూపించుము. అపుడు పిశాచి మిమ్ములనేమి చేయలేదు. ఆలాగు నీవలె, నీ కొరకు ప్రత్యేకించుకొనుటకు నేటిదిన వర్తమాన మిమ్మని యేసునామమున వందించు చున్నాము ఆమేన్.*

***మిమ్మును అందరిని ఈ చరిత్ర చుట్టు త్రిప్పుట ఎందుకంటే, క్రీస్తు ప్రభువుయొక్క ఉపవాసములోకి తీసికొని వచ్చుటకే.*** అందరు జ్ఞాపకము తెచ్చుకొండి. యెరూషలేముకు ఉత్తరమున గొప్ప అరణ్యమున్నది. 'అక్కడ అడవి మృగములున్నవి' అని మార్కు సువార్తలో ఉన్నది. గనుక ప్రభువు, మృగముల మధ్య అక్కడ ఉపవాసములో ఉన్నారు. ఆ ప్రక్కను దూరముగా పిశాచి పొంచియున్నది. దూరమునుండి చూచుచున్నాడు ఎందుకు? ఉపవాసము ముగించగానే సమీపించి శోధించుటకు. ***ఆయన ఉపవాస దీక్షలో ఉన్నాడు గనుక పిశాచి సమీపించ వీలులేదు.***

అట్లే మనముకూడ ఉపవాస దీక్షలో ఉంటే పిశాచి రాలేదు గాని, మన ఉపవాస కాలములో వాడు రావడములేదా! వస్తున్నాడు. అతడు రాకపోయినా అతని బాణములైనా వస్తున్నవి. ***ఎందుకంటే మనుష్యులమైన మనలో మన జన్మమునుబట్టి, సాతాను. తననైజమును మనలో ఉంచెను. పాపమున్నది, అది పాపనైజము. అది అతని ఆస్తి,*** గనుక మనము ఉపవాసములో ఉన్నను సరే, అతడు వస్తాడు. అదిగాక మనము చేయు ఉపవాసమునుచూచి అతడు నవ్వుతాడు. ఎందుకంటే ఉపవాస ప్రార్ధనలో కూర్చున్నపుడు 'నేను ఇంటికి తాళము వేశానోలేదో' అని వాడే మనకు జ్ఞాపకము చేస్తాడు. అదేగాదు మంచినికూడా జ్ఞాపకము చేయుచూ ఉండును, ***మన ఉపవాసమును చెడగొట్టుటకు సైతాను వద్ద మనచేత పాపము చేయించే బాణములు ఉన్నవి.*** అవి ఏవనగా

1. మంచి జ్ఞాపకము చేయు బాణము
2. చెడుగును జ్ఞాపకము చేయుబాణము.

} అందుచేత అతడు మనలను హేళనచేయును.

అయితే, యేసుప్రభువులో సైతానుయొక్కయు, ఆదాము, హవ్వలయొక్కయు నైజములేదు. గనుక సైతాను దగ్గరకు రాలేక పొంచియుండెను. అయినను యేసుప్రభువు *శోధనలోపడుటకు ఎక్కడైన సందున్నదా! వీలున్నదా! లేకేమి ఉన్నది. ఎందుచేత?*

యేసుప్రభువుకు ఆదాము హవ్వల శరీరమున్నది. గనుక పడిపోవుటకు ఆయన వీలున్నది. అందుచేత ప్రభువు 40 దినములు ఉపవాసముంటే ఆయన 40 దినములు శోధింపబడియు, 40 దినములు శోధనను జయించెను. ఆయనకు జయమే. **సైతాను దూరముగాఉండి శోధకులను పంపెను. గాని అది లోపలకు రాలేదు.** ఉదా:- మన ఇంట్లో ఉపవాస కూటములో ప్రార్థనలో ఉన్నాము. బయట వరండామీద కుక్క యెదురుగానున్నది. అది మనకు తెలియదా! తెలుసు. తెలుస్తున్నదా! తెలుస్తున్నది. ఆటంకముకాదా! అవును ఆటంకము. మన పనికి అడ్డముకాదా! అవును అడ్డమే, ఆటంకమే. అందుచేత ఎవరినైన పంపి కుక్కను తోలివేస్తాము. అయితే కుక్కలోపలికి వచ్చినదా! లేదు. గాని దాని మోత వచ్చినది. ***అలాగే సైతాను తన సర్కీటులోనే ఉంటే దాని శోధన ప్రభువు దగ్గరకు వెళ్లెను. (కుక్క కూత మన చెవిలోకి వెళ్ళినట్లు)*** మనము ఒకరోజు ఉపవాసము చేస్తే మంచి తలంపులు, చెడ్డ తలంపులు రాకమానవు. గాని వాటిని లెక్క చేయకుండ ఉండవలెను. **లెక్కచేయకపోతే అది ఏమియు చేయదు.** ప్రభువు 40 దినములు ఉపవాసము చేసేటప్పుడు, ఆయన మనస్సులో తండ్రి ఉన్నాడు. మరియు ఆయన ఆత్మచేత అరణ్యములోకి శోధింపబడుటకై కొనిపోబడినాడు అని ఉన్నది. గనుక ఆయన మనసులో తండ్రి ఉన్నాడు, పరిశుద్ధాత్మ ఉన్నాడు. తోడుకొని వెళ్ళిన ఆయన చుట్టు సర్కీటులో దూరముగా సైతాను తిరుగుచుండెను. అది ప్రభువుకు తెలియును.

ఉదా:- ఆఫ్రికాలో ఒక అమ్మాయి క్రైస్తవబడికి వెళ్లవలసి వచ్చెను. బడిలో తన తరగతి పాఠములతోపాటు, క్రైస్తవ పాఠములుకూడ నేర్చుకొనుచున్నది. వారే నేర్పుచున్నారు. ఆ అమ్మాయి బడికి వెళ్ళుట, పాఠములు నేర్చుకొనుట తల్లిదండ్రులకు, గ్రామస్తులకు ఇష్టమేగాని మతము నేర్చుకొనుట వారికిష్టములేదు. నీవు మతము నేర్చుకొనుట మానకపోతే నిన్ను చంపుతామని ఆ అమ్మాయినన్నారు. 'మీరు చంపండి గాని నేను మాననని' ఆ అమ్మాయి అనగా గ్రామస్థులందరు ఆమెను అడవికి తీసికొని వెళ్ళి, త్రాటితో ఒక కర్రకుకట్టి ఇంటికి వెళ్ళిరి. ఆ అమ్మాయి ఒంటరిగా అడవిలో ఉండెను. తెల్లవారిన తర్వాత ఆ అమ్మాయిని అడవి మృగములు తినివేసియుండునని వచ్చి చూచిరి. ***ఆ అమ్మాయికి దూరముగా చుట్టు మేరలో గోతులుండుటయు, కాలుదువ్వియున్న మృగముల అడుగులును ఉండెను గాని మృగములు లేవు.*** మృగములామెను తినకుండ ఆయన కాపాడెను, తిననియ్యలేదు. దేవుడేర్పరచిన వలయాకారము దాటి ఆమె సమీపమునకు వాటిని రానియ్యలేదు. అవి ఆయనవేసిన మేర దాటలేదు. గాని అవి మేరకు వచ్చాయా? లేదా!

వచ్చాయి. ఆ అమ్మాయి ఆ మృగములను చూస్తునేయున్నది. ప్రభువు వాటిని రానియ్యడని ఆమెకు తెలుసు. అది ఆమె మనసులో ఉంది. చివరకు అదే జరిగింది.

అలాగే ప్రభువు అరణ్యములో ఉపవాసములో ఉన్నపుడు, దొంగయైన సైతాను వాని సైన్యము, చుట్టు తిరుగుటయేగాని సరిహద్దు దాటి వెళ్ళలేదు. ప్రభువు ఉపవాసములో యున్నపుడు, ఆయనకు మన శరీరమే ఉన్నదిగాని ఆయనకు ఆకలి వేయలేదు, అనగా ఆ తలంపే లేదు. దాహము వేయలేదు, అనగా ఆ తలంపే రాలేదు. అందుచేత ఆహారము, నీళ్ళు అక్కరలేదు. మనలో ఎవరైనా ఉదయం *6*గంటలు మొదలు సాయంకాలము *6గంటలవరకు ఉపవాసముంటే ఆకలి, దాహము జ్ఞాపకం రానిస్తే ఉపవాసముకాదు.* రానియ్యకపోవడం చాలా కష్టము. ఆకలి జ్ఞాపకము వచ్చునుగాని ఓపికతో యుండవచ్చును. ఆకలి వేయకుండ ఉండుట, జ్ఞాపకము రాకుండా ఉండుట చాలా కష్టము. ఓపికతోకూడ ఉండుట మరింత ముఖ్యము. మత్తయి ఏమి వ్రాసినాడంటే ఆయన 40 దినముల ఉపవాసము ముగించిన పిమ్మట, ఆకలిగలిగి యుండుట సైతాను కనిపెట్టెను. "ఆయన ఆకలిగొనెను. దానికర్థమేమంటే అంతకు ముందున్న 40 దినములలో ఆకలిలేదు. అనగా తిన్నట్టేగదా! ఆలాగుండుటకు కారణమేమనగా, అన్నము; ఆకలి, నీళ్ళదాహము, నిద్ర మొదలగువాటి ధ్యానములు ఆయనకులేవు గాని *తండ్రి* ధ్యానము, ఆత్మధ్యానము, సైతాను ధ్యానము; అది మాత్రమేగాక లోకమంతటి రక్షణార్థమై తానుచేయుచున్న ధ్యానము మాత్రమే కలిగియుండెను.

ప్రభువుకు సైతానున్నట్లు తెలియకపోతే శోధనరాదు, జయమురాదు. ***జయము రావలెనంటే వాడున్నట్లు తెలియలెనుగాని, వాడిని లెక్కచేయకుండ ఉండవలెను.*** ఇన్నిటి మధ్యను ప్రభువు ఉన్నప్పుడు మనోనిదానము కుదురుట చాలా కష్టము. అయినను ఆయనకే కుదిరినది. ఇప్పుడు చెప్పినవన్ని విడిచిపెట్టితే, అందులో ఒకటి క్రొత్తది ఉన్నది అది ఏమి? మొట్టమొదటగా ఉపవాసమంటే ***1) ఆకలి, దప్పిక, నిద్ర, కట్టివేయుట. సైతాను కూతలు కూయుట వినబడుచుండగా లెక్కచేయకుండ ఉండుట;*** ఇది కష్టము. 2. ఇట్టి స్థితిలో తండ్రిని, ఆత్మను తలంచుకొనవలెను. ఇది మరీ కష్టము. లోకమంతటిని, ఆదాము మొదలుకొని లోకాంతమువరకు ఆఖరున పుట్టబోయే చివరి మనిషివరకు తలంచుకొనుట కష్టముకాదా! యోహాను ఏమన్నాడు? ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొర్రెపిల్ల. 1) మనుష్యులను, 2) వారి పాపములను, 3) వారి అవస్థలను, 4) వాటి పరిహారమును; యేసుప్రభువు ఈ నాలుగు అంశములను వాటి పరిహారము నిమిత్తము తలంచకపోతే ఎలా? దేవుడైయుండి, తలంచుకొనుట సులువేగాని

మనిషైయుంటే తలంచుకొనుట చాలా కష్టము. దేవుని గొర్రెపిల్ల లోక పాపము మోసికొని పోవుట; ఈ నాలుగు పనులు చేయుటకేగదా! ప్రభువు వచ్చినది. ఈ నాలుగు తలంచుకొనకపోతే రక్షించుట ఎట్లు? చివరిమాట గొర్రెపిల్లకదా భరించుచూ, మోసికొనిపోవలస్సినది! (1) ఇంత పెద్దలోకమును, (2) లోక పాపభారమును, (3) పాపము మోసికొని పోవడము, అను ఈ మూడును చేయడము విషయములో, ఆయన గొర్రెపిల్లవంటివాడు గనుక వినయముగా సహించుకొనవలెను. అది ఆయనకు ఎంతో కష్టము. ఆ పనిమీదే వచ్చినాడు గనుక ఉపవాసము చేసేటప్పుడు, ఆ నాలుగు పై అంశములు జ్ఞాపకం రాకపోతే పరిహరించుట అనేది ఎట్లు జరుగును? ***ఆ పనిమీద వచ్చివాటినే తప్పించుకొనకపోతే చేసిన ఉపవాసమునకు విలువలేదు. అట్లే మీరు చేసేపనిమీద ఉపవాసము చేయునపుడు అట్లే చేయవలెను.***

ఉదా:- ఒక పంతులమ్మ అయ్యగారి దగ్గరకు వచ్చి నాకు ట్రాన్స్‌ఫర్ (బదిలీ) ఇచ్చుటలేదు. ప్రార్థించుమని కోరింది. అయ్యగారామెను ఉపవాస ప్రార్థన చేయమన్నారు. ఆమె అయ్యగారు చెప్పినట్లు చేయగా, ఇంటికి వెళ్ళేసరికి ట్రాన్స్‌ఫర్ ఆర్డర్ వచ్చింది. ఆమె ట్రాన్స్‌ఫర్ మాత్రమేగాని ఇతరాంశములు ఆమె ప్రార్థనలో లేవు. డబ్బు, పిల్లలు, ఇల్లు ఆమె తలంపులో లేవు. ఆ పంతులమ్మకు ట్రాన్స్‌ఫర్ వచ్చింది, అయితే, ట్రాన్స్‌ఫర్‌తో పాటు రోగులను బాగుచేయువరముకూడ ఆమెకు వచ్చింది. అలాగే యేసుప్రభువుయొక్క ఉపవాసములో కొండమీద ఆయనకు 1) సైతాను తలంపులేదు, 2) లోకాలు తలంచుకోలేదు, 3) పాపాన్ని తలంచుకోలేదు, 4) మోసికొని వెళ్ళడమనేది తలంచలేదు, 5) 'తుదకు ఇవన్ని సహించుకొనవలెనుగదా! అదికూడ తలంచుకోలేదు. ఇవి తలంచక; నేను సాధువైన గొర్రెపిల్లవలె వీటన్నిటిని మోసికొనిపోవలెనుగదా!' అని తలంచుకొనకుండ; తండ్రి దగ్గర ఉదహరించకుండ, ఏలాగు ఆయన ఉపవాసము చేయును!! ఆ పంతులమ్మకు ఆమె కోరని ఒక వరముకూడ వచ్చింది. ట్రాన్స్‌ఫర్ వచ్చింది. దాని కదనముగా స్వస్థత వరము వచ్చినది. ***ఆమెవలె మనమును చేసిన మనకును అడిగినదిగాక మరొకటి అదనముగా వచ్చును.*** ఉపవాసము వల్ల ఎటువంటి మొండికేసులైనను నెరవేరునుగాని చేయుట చాలాకష్టము.

***దీవెన:*** *ఆలాగున అన్నిటినీ కట్టివేసి, ఆయన యెదుట దీక్షతోకూర్చుండి ఉపవాసము వలన వచ్చే అదనపు వరములను సంపాదించుకొని గొర్రెపిల్ల రూపమును ధరించుకొందురు గాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని ముప్పది ఒకటవ దినము - 31

## ఉపవాస అవసరత

## మత్తయి. 6:1,16-18



ప్రార్థన:- తండ్రీ! మరియొకమారు నీ ఉపవాసమును ధ్యానించుటకు కూడికొని యున్నాము. నీకొరకు సమయమును ప్రత్యేకించుకొని నీతో సహవాసమునందు గడుపుట, ఈలోక భాగ్యములన్నిటికంటె గొప్ప భాగ్యమైయున్నది. నీవు ఏలాగు దీక్షబూని ఉపవాసముతో ఉద్యోగములో ప్రవేశించినావో, ఆలాగే మేమును నీ సన్నిధిలో నీకొరకు దీక్షబూనుటకు నీ ఉపవాస వర్తమానమిమ్మని యేసు నామమున వందించుచున్నాము. ఆమేన్.

ఉపవాసము:- ఉదయము 6గం॥లకు మొదలుపెట్టి, సాయంకాలము 6 గం॥ల వరకు జరిగిస్తే 1/2గం॥ వరకు ధ్యానము కుదురుతుంది. ఆ తరువాత కనిపెట్టే సమయములో చటుక్కున ఏదైనా చెడ్డతలంపు పుట్టగా, విసుగుకొంటు చతికిలపడెదరు. తమాయించుకొని తిరిగి క్రొత్తగా ఆరంభించవలెను. గాని ఈ మధ్య సమయము పోయింది గనుక సైతానే గెలిచాడు అని అనుకోకూడదు. గాని కష్టపడి తిరిగి ఆరంభించవలెను. యేసుప్రభువుకైతే, మనవలె ధ్యానముచేయుట, తిరిగిలేచుట అనేది లేదు. అంతగొప్ప ఉపవాసము మనము చేయలేము గనుక ***నావలె మీరు 40 దినముల ఉపవాసము చేయండని ప్రభువు చెప్పలేదు, ఆ విధముగా పత్రికలలోనైనను వ్రాయించలేదు.*** వ్రాసి ఉంటే చాలామంది చేసేయుందురు. అలాచేసి పిచ్చివారై, మతి చాంచల్యము గలిగి చనిపోయి యుందురు. సుందర్‌సింగు భక్తుడైనను, త్యాగపురుషుడైనను, ప్రభువువలె 40 దినములు చేయలేకపోయినాడు, పడిపోయినాడు, చిక్కిపోయినాడు. దేవుని సెలవులేకుండా చేసేవారు కొన్నాళ్ళకు కృశించి తరువాత చనిపోవుదురు. ***ఉపవాసమెందుకు? బలము, జయము పొందుటకు.***

*యేసుప్రభువు చరిత్రలోని భాగములు:-*

1. బేత్లెహేములో జన్మించినాడు.
2. ఐగుప్తు వెళ్ళినాడు.
3. నజరేతులో 18సం॥లు పెరిగినాడు.
4. యెరూషలేము పండుగకు వచ్చినాడు.
5. యొర్దాను నదిలో బాప్తిస్మ స్నానమునకు వెళ్ళినాడు.
6. అడవిలోకి శోధింపబడుటకు వెళ్ళినాడు.

**ఉద్యోగములో ప్రవేశించుటకు పూర్వము ఉపవాసము అవసరము. ఉపవాసము తర్వాత ఉద్యోగము.** మత్తయిలో వ్రాయబడినట్లు ఆయన ఆత్మచేతకొనిపోబడెను. (సైతానుచే శోధింపబడుటకు) మనలో ఎవరును ప్రభువు చేసినట్లు, 40 దినములు ఉపవాసము చేయలేము గాన చేయరాదు. గాని అందుకొరకు ప్రార్థన చేయవచ్చును, ఆక్షేపణలేదు. *ఎందుకంటే 'అడగండి, మీకియ్యబడునని' ప్రభువు చెప్పినారు, గనుక ఉపవాసము చేయండి మీకివ్వబడునని ప్రభువు చెప్పలేదు. 'మీరు ఇంటిలోకి వెళ్లండి, తలుపువేసికొండి, ప్రార్థించండి' అన్నారు గాని ఉపవాసము చెప్పలేదు. ఉపవాసము చేయుమని ఇంకొకచోట* చెప్పినారు. ఇంకొక సందర్భములో ప్రార్థనకు స్వంత నడిపింపే, ఎంతకాలమైనను చేయవచ్చును. ఇష్టములేకపోయినను ఇష్టము పుట్టువరకు ప్రార్థింపవచ్చును. దేవుని ప్రార్థింపవలసిన ఇష్టము పుట్టుకొలదీ, అక్కర కొలది, కష్టముకొలది ప్రార్థన చేయమన్నారు *గాని ఉపవాసము చేయమనలేదు.*

ప్రార్థన:- 1) జ్ఞానమునుబట్టి, 2) మనస్సాక్షినిబట్టి, 3) అవసరమునుబట్టి ప్రార్థన వచ్చును. అపుడు ప్రార్థించాలనే ప్రేరేపణవచ్చును. ఆశ, ఆతురత కలుగును. ఇవే మనలను ప్రార్థన గదిలోనికి నడిపించును. అవి నెరవేరితే సరి, అవి జరుగకపోతే దారి, అనగా ప్రార్థనకు దారి త్వరగా రాదు. *ఆశ ప్రార్థించుటకే యుంటుంది.* గాని నెరవేర్పు కొరకు కనిపెట్టువరకు ఉండదు. యేసుప్రభువు నా కొరకు 1) నడుము కట్టుకొని, 2) ఆకలి కట్టుకొని, 3) దాహము కట్టుకొని, 4) నిద్ర కట్టుకొని, 5) పని కట్టుకొని, 6) తల్లిదండ్రులకు సహాయము మాని; అరణ్యములో ఏకాంతముగా మృగములమధ్య, చీకటిలో, ఎండలో సైతానువలన శోధనలో ఉండెను. శోధింపబడెను. ప్రభువునొక ప్రశ్న అడగండి. ప్రభువా! నా నిమిత్తమై నీవు 40 దినములు ఉపవాసములో ఉంటివి గదా! ఆ 40 దినములలో నీవు ఏ పని చేసితివి? ఆ పని దాని నిమిత్తమే గదా! మేము నీ ఎదుట ఉన్నది గనుక మాకు చెప్పుము.

షరా: **స్తుతిలేనిదే ఏ పనియు ఆరంభించరాదు. స్తుతి చేయనిదే ఏ పనియు ముగించరాదు.**

**దీవెన:** *ఆలాగు పెండ్లికుమారుని ముఖబింబమును ఈ 40 దినములు చూచుచూ, భౌతికమైన తలంపులన్నియు కట్టిపెట్టి, పెండ్లికుమారుని దీక్షనే కల్గియుండు భాగ్యము ప్రభువు మీకు దయచేయునుగాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని ముప్పది రెండవ దినము -32

## ఎన్నిక జనాంగము -1

## నిర్గమ. 4:21-23.



ప్రార్థన:- తండ్రీ! నీవు అబ్రాహామును ఏర్పాటు చేసికొని, ఆయన గర్భములో నుండి వచ్చినవారిని నీ ఏర్పాటు జనాంగముగా మార్చుకొన్నందుకు వందనములు. నీ పిల్లలను ఎంత ప్రత్యేకమైన శ్రద్ధతో సిద్ధపర్చినావో, మా మానవ జ్ఞానముతో మేము తలంచలేము, గ్రహించలేము. అట్టి నీ అద్భుత కృప మాకును దయచేయుటకు నీ ఏర్పాటు వర్తమానమిమ్మని ఏర్పాటు నామమున యేసు నామమున వందించుచున్నాము. ఆమేన్.

**ఎన్నిక జనము :-** ఈ పేరునకు యూదులు ఆరంభ జనము. అన్యజనములోవారు వీరిలోనుండి వేరైపోయినందున, వారు ఇశ్రాయేలీయులుగా మిగిలిరి. యూదులనినను, హెబ్రీయులనినను, ఇశ్రాయేలీయులు అనినను, పాతనిబంధన జనమనిననూ, ఎన్నిక జనమనిననూ ఒక్కటే. రక్షకుని జన్మ జనాంగము ఎన్నో తిప్పలు పడితేనేగాని (దేవుడు) రక్షకుడు పుట్టలేదు. ఈ జనమును సిద్ధపరచుటకు దేవుడు అన్యులను వాడుకొనవలెను. 1) పాపుల గుంపు, 2) రక్షణగుంపు, 3) సిద్ధపడిన గుంపు, 4) పెండ్లి గుంపు; ఇశ్రాయేలీయులు ఎంత ఎన్నిక జనమైననూ, ఎంత భక్తులైనను, తప్పుచేసిన యెడల శిక్షింపవలసివచ్చెను. అందుచేత దేవుడు న్యాయమైన దేవుడు కనుక వారిని శిక్షించెను. 1) బానిసత్వములో ఉంచెను, 2) కష్టపడి పనిచేయుటకు నేర్పించెను 3) ఇకముందుకు రాజులై పరిపాలించెదరు గాన బానిసత్వములో బాగా నేర్చుకొని, కూలీలను కనికరించుట నేర్చుకొనవలెను. *బిషప్పు అవ్వవలెనంటే క్రీస్తుకొరకు కూలిపని పని బాగా చేయాలి. అప్పుడు ప్రజల పరిస్థితులు బాగుగా తెలిసియుండును.*

1) శిక్షావిధి, 2) బానిసత్వము, 3) విధేయత, 4) కష్టపడి పనిచేయుట నేర్చుకొనవలెను. ఇవన్ని ముందుకు వారికి అక్కరకు వచ్చును. ముందుకు వారు రాజులగుదురు. మొదటిసారి దావీదు, సొలొమోనుల తరువాత 22మంది రాజులు, అనగా ఫరో రాజును మించిన రాజులుగా వారు కాబోవుచున్నారు. ఇది దేవుని ఉద్దేశము *గాని ఇశ్రాయేలీయులకు ఈ సంగతి తెలియదు. ఇది ఒక రకమైన ట్రైనింగు (శిక్షణ). పైనాలుగు విషయములలో ఆయన వారికి శిక్షణ ఇచ్చును.*

2) బోధనా ట్రైనింగు 5 ఖండములలోని ధ్యాన విధులన్నీ నేర్పించెను. బానిసవారు విద్యార్థులైరి. 10 ఆజ్ఞలు నేర్చుకొనిరి, కనాను వెళ్ళిరి. ఇక్కడితో వారికి రెండు ట్రైనింగులు అయినవి.

3) రాజులు కాబోవు ముందు, ఇశ్రాయేలీయులు పటాలమువారు కావలెను. ఐగుప్తులో రాజుగారియొక్క పటాలమున్నది. అప్పుడు పటాలములోని సిపాయిలవలె వారు తమ శత్రువులతో యుద్ధముచేసి వారిని జయించెదరు. యెహోషువా నాయకత్వములో వారు యుద్ధవిద్యలు నేర్చిరి. మోషే రెండు చేతులు పైకెత్తితే ఇశ్రాయేలీయులు గెలిచిరి. క్రిందికి దింపితే అమాలేకీయులు గెలిచిరి. ఐగుప్తులో యెహోషువ పటాలముయొక్క విద్య నేర్చుకొన్నాడు. ఐగుప్తులో ఎన్నిక జనముయొక్క ఫోటో అనగా రూపము ఏదనగా ఏడ్చుట ఏడ్చేవారిగా ఉండుట; అరణ్యములో వారి ఫోటో విద్యార్థులుగా ఉన్నది. పాలస్తీనాలో వారి రూపము లేదా ఫోటో సిపాయిలుగా ఉన్నది. అప్పుడు వారికి సౌలు రాజైనాడు.

*1. బానిసవారు :*
*2. విద్యార్థులు :*
*3. భటులు :*
*4. రాజులు :*

అరణ్యములోవారు బైబిలు నేర్చుకొని గుడారము వేసి, గుడి సేవచేయుచు పూజారులైరి. బానిసలైన వారు పూజారులైనారు. ఈ ప్రకారము దేవుడు వారిని ఏర్పాటు జనాంగము అంతస్థుకు లాగుకొని వచ్చినారు. అరణ్యములో పూజారులైనవారే, కొండక్రింద భటులయ్యారు, చివరికి వాగ్దానదేశంలో రాజులయ్యారు.

ఈలాగు ఇశ్రాయేలీయులు సౌలుతో రాజులును, అహరోనుతో యాజకులైరి. అలాగే మనమును వెయ్యేండ్లపాలనలో రాజులును, యాజకులును అవుతాము. పేతురు పత్రికలో మనము దేవునియొక్క రాజులమనియున్నది. మనము వెయ్యేండ్ల పరిపాలనలో గుడిలో ఆరాధనయు, బైటకు వస్తే రాజరికము చేయుదుము.

*ప్రశ్న :* వెయ్యేండ్లలో ఎన్నిక జనాంగము ఎందుకు ఉంటారు? ఎన్నిక జనములోనుండి యూదులను, వారిలోనుండి క్రైస్తవులను, వారిలోనుండి పెండ్లికుమార్తెను ప్రభువు బయటకు తీసెను. 1కొరిం. 15వ అధ్యా॥, కొలస్సై. పత్రిక అంతయు చదవండి. పెంతెకొస్తు అయిన తరువాత పౌలు బర్నబాలు వచ్చెను. ప్రభువు పుట్టువరకు ఎన్నిక జనము యూదులు. దేవుని దృష్టిలో ఎన్నిక జనము క్రైస్తవులు. **అసలు ఎన్నిక జనము పెండ్లికుమార్తె సంఘము.** ఇది ఎఫెసిలో ఉన్నది. ఆనాడు మోషేను, అహరోనును ఇశ్రాయేలీయులు హింసించలేదా? అలాగే ఆయనను సిలువ వేయలేదా? కనుక అన్యులలో

నుండి యూదులను వేరుచేసినట్లు, క్రైస్తవులలోనుండి పెండ్లికుమార్తెను శ్రమలద్వారా వేరుచేయును. (ఇది దేవుడే వేరు చేయు కార్యము). తాను నిలుచుచున్నానని తలంచువాడు పడకుండా చూచుకొనవలెను. 'పెండ్లికుమార్తె వరుసలో లేకుండా ఆ వరుసలో ఉన్నాను' అనుకునే వారినిగూర్చి మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు. వెయ్యేండ్ల పాలనలో పెండ్లికుమార్తె వరుసలోనివారు రాజులును, పూజారులునై ఉందురు. అపో.కార్య. 2:16లో ఉన్నట్లు అన్ని దేశముల వారును వెయ్యేండ్లలో ఉంటారు. పెంతెకొస్తు లోకమంతట ఉన్నది. ఆత్మ సంఘమును పెంచినది. ఆ సంఘమే నేటివరకు వచ్చినది.


**దీవెన:** *ఆలాగు బానిసలనుండి రాజులుగా తయారై మేఘమెక్కు ఎన్నిక జనముగా పెండ్లికుమారుడు నేటి ధ్యానాంతమున మిమ్మును స్థిరపర్చునుగాక. ఆమేన్.*

Bible Mission HQ Guntur

# మోషే సుఖోపవాసములలోని ముప్పది మూడవ దినము - 33

## ఎన్నిక జనాంగము - 2

**నిర్గమ. 33: 1-16.**



ప్రార్థన:- తండ్రీ! నీ ఏర్పాటును నీ పిల్లలైన ఇశ్రాయేలీయులతో నీవు స్థిరపర్చినావు. గనుకనే వారిని అన్ని కష్ట స్థితులలోనుండి విడిపించి, కనానుకు చేర్చినావు. మేమును ఆ ఎన్నిక జనుల అంతస్థులోనుండుటకు వారికి కలిగించిన భాగ్యములను మాకును కలిగించి, నూతన యెరూషలేమునకు ఆయత్తపరచుటకు నేటిదిన వాక్య వర్తమానమునందించుమని యేసు నామమున వందించుచున్నాము. ఆమేన్.

యోహాను 14:2లో యేసుప్రభువు మనకు స్థలము సిద్ధపర్చ వెళ్ళుచున్నానని చెప్పెను. 1. ఆదాము మొదలు అబ్రాహామువరకు మిశ్రమ జనాంగము. 2. ఆ తరువాత క్రీస్తు వరకు ఎన్నిక జనాంగము యూదులు. 3. క్రీస్తునుండి కాలాంతమువరకు ఎన్నికజనము క్రైస్తవులు. 4. యేసుప్రభువు తరువాతనుండి ఇప్పటివరకు ఉన్న క్రైస్తవ మతములోని వారందరు మిశ్రమ జనము. 5. ఆ మిశ్రమ జనములో కొందరు, అనగా క్రైస్తవులలో కొందరు, ఎన్నికజనము. అనగా పెండ్లికుమార్తె సంఘముగా ఎన్నిక జనాంగమైనారు. పిలువబడినవారిలో దేవునికి ఇష్టమైనవారు అనగా పెండ్లికుమార్తెగా ఉండుటకు ఇష్టమైనవారు పై జనములో ఉన్నారు. పిలువబడిన వారు అనేకులుగాని ఏర్పరచబడినవారు కొందరే. మొదటివారు కడపటి వారగుదురు. కడపటివారు మొదటివారగదురు. ***ఈ వ్రాతలు జాగ్రత్త, ఇవి మీకు నోటీసుబోర్డులు.*** వారిని రకరకములుగా తయారుచేయుచున్నారు. ఎందుచేతననగా అందరు ఒకే విధముగా లేరు. ఈ మూడు జనములలో మధ్య ఎన్నిక జనమైన యూదులున్నారు. ఈ యూదులను ప్రభువు ఏలాగు సిద్ధపరచునో? వారి కొరకేమి సిద్ధపరచెనో తెలుసుకుంటే, ప్రభువు మన కొరకేమి సిద్ధపరచెనో తెలియగలదు. మనకు క్రైస్తవులు ఏమి చేసెనో తెలియును. మిశ్రమ జనములో ఒకరకమైన ఎన్నిక జనము. ఎన్నిక జనములో ఒకరకమైన జనము, క్రైస్తవులలో ఒకరకమైన జనము తయారైనను; ఈ మూడు జనములో భక్తులు మోక్షమునకు పోవుదురు. మూడు జనములలో నశించినవారును గలరు. మన జాగ్రత్త కొరకు రోడ్డుమీద ఉంచబడిన నోటీసు బల్లను మనము చదవకపోతే, ఎవరిది తప్పు? ఆలాగే నోటీసు

బోర్డువలె ఉన్న బైబిలంతా చదవకపోతే ఎవరిది తప్పు? గనుక బైబిలు అంతా చదువవలెను. పౌలు సీలను జైలరు అయ్యలారా! రక్షింపబడుటకు నేను ఏమి చేయవలెను? అని అడుగగా అప్పుడు పౌలుగారు ప్రభువునందు విశ్వాసముంచుము అని చెప్పెను. ***బైబిలంతా చెప్పుచున్నందున నన్ను (అయ్యగారిని) ఇతరులు నిందించుచున్నారు.*** భక్తులు, 'రక్షణ సంకల్పన అక్కరలేదు. పౌలు అంతయు చెప్పలేదు. ఒక్కమాటే పౌలు చెప్పెను' అప్పుడు రక్షింపబడినవారికి మిశ్రమ జన చరిత్ర. ఎన్నిక జన చరిత్ర గలదు. మనుష్యునికి ఒక్కమాటేగాని బైబిలంతా నేర్చుకొనునా అని అంటున్నారు.

**ఉదా:-** మనము పై మూడు ఏర్పాటులు దేవుడు వ్రాయించిపెట్టినవి అని గమనించవలెను. అవి ఎవరికొరకు? దేవుడు మనకొరకు ఏమి సిద్ధపర్చినాడు? మూడు జనాంగముల చరిత్రను సిద్ధపర్చెను. అవి తెలుసుకొని మనము సిద్ధపడుటకై దేవుడేర్పాటు చేసెను. మన కొరకు సిద్ధపర్చినది మనము నేర్చుకొనకపోతే, ఏమి ప్రయోజనము ఎవరికైన కూడా బాప్తిస్మమునకు ముందు కొంచెము చెప్పి, తర్వాత మిగతా అంతయు చెప్పుతాము. మనకు ఉద్దేశించి వ్రాయబడినది. గనుక మనము సిద్ధపడవలెను. మూడు జనాంగముల వారికి ఏమి తెలుసునో, దీనినిబట్టి వారికి రక్షణ. అందరికన్నా మనకెక్కువగలదు గనుక అందరికంటే మనమే ఎక్కువ నేర్చుకొనవలెను.

మిశ్రమ జనముకొరకు దేవుడు ఏమి సిద్ధపర్చెను? ఆదామునకిచ్చిన వాగ్దానము, షేమునకిచ్చిన వాగ్దానము దీపములవలెనున్నవి. వాటినిబట్టి రక్షణ. అరణ్యములో మోషే ఎత్తిన ఇత్తడి సర్పమును చూచి బ్రతికినట్లు ఆ రెండు వాగ్దానములద్వారా రక్షణ. నోవహు చరిత్ర, నోవహు వాగ్ధానము, షేము వాగ్ధానము. ఇవన్నియు చూచినందున అనగా ఈ దీపస్థంభములనే వాగ్దానములద్వారా వారిని తయారుచేసి పరమునకు తీసుకొనిపోయెను. దీనికి వర్షదర్శిని అనిపేరు. దానిని చూడగానే (ధనస్సు) యేసుప్రభువును స్తుతింపవలెను.

యేసుప్రభువా! ఈ అద్భుతకరమైన దర్శనము కనబర్చితివి, స్తోత్రము. జలప్రళయము మాకు రాదు. ఏడేండ్లలో మరణము, గోగు మాగోగులో మరణము అనగా రక్షణలేని మరణము. పై మరణములు మాకు రానివ్వని నీ కృపగల వాగ్దానమునకు అనేక వందనములు. దానిని చూచిన వారు కృపా వాగ్ధానములను జ్ఞాపకము చేసికొనవలెను. కృపాదానము పొంది కృపానందము పొంది, పోగొట్టుకొనరాదు. నిలుపుకొన్నయెడల కృపావరము అగును. ఈ మూడు పేర్లు, మరియొక పేర్లు తెలియజేయును.

దేవుడు ధనస్సులో తన కృపను బయలుపరచెను. కృప రెండు అక్షరములమాట గనుక రెండు భాగములు. 1) నేను నాశనము చేయను. 2) నేను రక్షించెదను. దేవుడు నోవహుతో నీకు సిద్ధపర్చుచున్నానని చెప్పెను. గనుక కృపకు పై రెండు ఉద్యోగములు. ఆ రెండు కలిపితే నీ కృప. అందుచేత కృప ఇవ్వబడెను. ఈ విధముగా దేవుడు మిశ్రమ జనమును సిద్ధపర్చెను. దేవుడు ఎన్నిక జనమును ఐదు విధములుగా సిద్ధపర్చెను.

1. అబ్రాహాముతో వాగ్ధానము చేసెను. ఇది నోవహు వాగ్ధానమునకన్నా గొప్పది. "నిన్నుబట్టి సమస్త జనమును ఆశీర్వదింతును" అనుమాట, ప్రభువు చెప్పిన "సమస్త జనాంగములకు సువార్త చెప్పుడి." అన్న దానికి సరిపోయినది. మిశ్రమ భక్తులందరికంటె ఎక్కువైన అంతస్థులో దేవుడు తన ఏర్పాటు జనాంగమును స్థిరపర్చెను.

2. నాలుగు వందల ఏండ్లు ఖైదులోవేసి తర్ఫీదు చేసెను. అట్లు చేయునప్పుడు వారికి ఒక్కమాట నేర్పెను. ప్రభువా! మమ్ము ను ఎప్పుడు విడుదల చేయుదువు? అప్పుడు దేవుడు మోషేను పంపించి మీ మొర వినబడినదని చెప్పెను. నాలుగు వందల సం॥లకు కావల్సిన పని, ఆహారము కలదు. జైలుట్రైనింగు అయిన తరువాత అరణ్యములో ట్రైనింగు కావలెను. నోవహు కాలములోని ధనస్సును చూచి స్తోత్రము చేసెను. నాలుగు వందల ఏండ్లు ఐగుప్తు జైలులో మహాప్రభూ అని అనునట్లు సిద్ధపర్చెను. ఈలాగు దేవుడు ఇశ్రాయేలీయులను అన్ని విధములుగాను సిద్ధపర్చెను. ఒక్కొక్కరికి ఒక్కొక్క పద్ధతి. చిన్నపిల్లల పద్ధతివేరు, పెద్ద పిల్లల పద్ధతివేరు. అలాగే మిశ్రమ జనమునకు వేరు. ఎన్నిక జనమునకు వేరు.

ఎన్నిక జనమునకు కఠిన బానిసత్వము అవసరము. వాగ్ధానమున్నవారికి జైలు ఎందుకు? వారి పితామహులు యోసేపును అమ్మిరి గనుక ఎన్నిక జనాంగమంతటికి ఆరు లక్షలమందికి శిక్ష. 10మందిని తర్వాత యోసేపు జైలులో వేయించిన తర్వాత ఆ జైలులో వారు యోసేపు ద్విభాషి అని చెప్పుకొనిరి. వారికేగాదు. అందరిలోను ఆ తమ్మునిమీద అసూయపోలేదు. తండ్రుల దోషము కుమారుల మీదికి రప్పింతును. అన్నది తండ్రుల దోషమును కుమారులు కాపిచేసిరి. అందుచేత అందరికి శిక్ష.

ఆకాను దొంగతనము చేయగా అందరు శిక్షపాలైరి. గనుక "పరుల పాపములో పాలి వారైయుండకుడి" అని వ్రాసెను. జైలులో బుద్ధి వచ్చెనుగాని ఇంకా సిద్ధపవర్చవలెనని 10 అద్భుతములను చేసెను. మన దేవుడు ఎంత గొప్పవాడని గ్రహించుటకు అద్భుతములు చేసి సిద్ధపర్చెను. ఐగుప్తులో 10 అద్భుతములు చేసి, అరణ్యములో 10 ఆజ్ఞలనిచ్చుటకు సీనాయి కొండకు నడిపించెను. ముందే ఆజ్ఞ ఇవ్వలేదు 400 సం॥లు ఖైదులో ఉంచకపోతే

4గురురైన రక్షింపబడరు. వారికి శిక్ష రానిచ్చెను గాని నాశనము రప్పించలేరు. ఈ ప్రకారముగా వారిని సిద్ధపర్చెను.

(1) బుద్ధి తెచ్చుకొనుటకే జైలులో వేసెను.

(2) నమ్ముటకు అద్భుతములు చేసెను.

**సిద్ధపర్చెను:–** అన్నిటికంటె గొప్పదేది? వారిచేత ప్రార్థన చేయించెను. ఎందుకు? జవాబిచ్చుటకును, రక్షించుటకును, వారి పితామహులైన 10మందిని గదిలో సిద్ధపర్చెను. అరణ్యములో 40 సంIIలు వారికి పాఠము చెప్పెను. వారికి మోషే పంతులుగారు. మోషే పంతులుగారి వెనుక దేవుడు ఉండి వారికి చెప్పెను. ఆరు లక్షలమందికి ఒక్కడే ముఖ్యుడైనాడు. ఆయన దేవునియొద్ద నేర్చుకొని పాఠము అందరికి చెప్పెను. వారు వినలేదు. గనుక శిక్ష. అక్కడనుండి కానానుకు నడిపించెను. దీనికి పాలు, తేనెలు ప్రవహించు దేశమనిపేరు.

| | |
|---|---|
| 1. ఐగుప్తులో జైలు<br>2. అరణ్యములో పాఠము<br>3. కానానులో పాలు తేనెలు<br>అను తాయములు | యెహోషువా పంచిపెట్టెను. ఆలాగు దేవుడు అబ్రాహాముతో నీ సంతానమునకు పాలస్తీనా దేశమిస్తానని చెప్పిన వాగ్దానము నెరవేరెను. |

అబ్రాహాము సొంత ఊరు 'ఊరు'. మరలా అబ్రాహాము కనాను దేశము చేరుకొనెను. అప్పటికి దానిని పాలు తేనెలు ప్రవహించే దానిగా సిద్ధపర్చెను. అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, శారా, రిబ్కా, లేయా. వీరు ఎన్నిక జనముయొక్క తల్లిదండ్రులు. మా తండ్రులు దూతలు అని ఎన్నిక జనాంగమనిరి. లేయాను దేవుడు యాకోబుకు ఏర్పరచెను. రాహేలును దేవుడు యాకోబుకు ఏర్పరచెను. రాహేలు వంశములోనుండి ప్రభువురాడు. గాని లేయా వంశములోనుండి రావలెను. యాకోబు సంతోషించవలెను గాని విచారపడెను. దేవుడు ఎన్నిక జనమునకు తల్లులుగా శారా, రిబ్కాలను ఏర్పరచినట్లు, లేయానుకూడా ఎన్నిక జన తల్లిగా చేసెను. ఎన్నిక జనమునకు పైన చెప్పినట్లుగాక ముగ్గురు తండ్రులను, ముగ్గురు తల్లులను ఏర్పరచెను. దేశమునుకూడా సిద్ధపర్చెను.

| | |
|---|---|
| 1. తండ్రులను<br>2. తల్లులను<br>3. అద్భుతములను<br>4. ఆజ్ఞలను | వీటన్నిటిని దేవుడు ఎన్నిక జనమునకు ఏర్పర్చెను, అనగా సిద్ధపరచెను. |

ఏ విధముగా సిద్ధపరచెను?

1) జైలులోవేసి, 2) సముద్రమువద్ద ఏడ్పించి, 3) ఊరిలో చెడితే ఊరికొని పిల్లలవలె ఏడ్పించెను. ఇశ్రాయేలీయులకు పాలుతేనెలు ప్రవహించే తాయము పెట్టుటకు ఇదంతయు చేసెను. ఇదంతయు మొదట అబ్రాహాముకు చెప్పెను. అలాగే మనకొరకు దానికంటె గొప్పదగు పరమ కనాను నూతన యెరూషలేమును ఇవ్వనైయున్నాడు గాన సిద్ధపడండి.

**దీవెన:** ఆలాగు అన్ని స్థితులలో ఆయన మిమ్మును కాపాడి, నడిపించి, మహిమ మేఘమెక్కుటకు ఎన్ని అనుభవములు అవసరమో, అన్ని అనుభవ అంతస్థులు అనుగ్రహించి, ఆయన రాకడకు ఆయత్త పర్చుకొనునుగాక. ఆమేన్.

# మోషే సుఖోపవాసములలోని ముప్పది నాలుగవ దినము - 34

## ఎన్నిక జనాంగము - 3

## నిర్గమ. 19:3-7.



ప్రార్థన:- తండ్రీ! నీ ఏర్పాటు గొప్పది. నీ ఏర్పాటులో మేముండవలెనేగాని మమ్ము్మను ఎట్టివారుగా మార్చుదువో, మేము ఊహించలేము. మాకు నీవిచ్చిన ఆశీర్వాదములు, మేళ్ళు మేము ఎంచలేము. అన్నిటి నిమిత్తమై నిన్ను వందించుచున్నాము. నీ ఆశీర్వాదములతోపాటు, నీ వాక్య వర్తమానమునుకూడ అందించుమని యేసునామమున వందించుచున్నాము. ఆమేన్.

**ఎన్నిక జనము చేసిన తప్పు:-** 1. అన్యులతో కలసిపోయి ఇచ్చి పుచ్చుకొనుట జరిపిరి. 2. ఐగుప్తులో బానిసత్వముచేసి, అక్కడి విగ్రహారాధన చూచి, మోషే కొండ ఎక్కగానే బంగారు దూడను చేసిరి. దేవుడు భటులుగాను, యాజకులుగాను, రాజులుగాను చేసినప్పుడు ఆ తలంపు వారి మనసులో ఉన్నది గాని ఇప్పుడు బైటికివచ్చెను. యూదులు మలాకీముందు ఖైదులో ఉన్నారు.ఆ తర్వాత రోమావారి పాలనలోను ఖైదులో ఉన్నారు. ఈ రెండు ఖైదులు కాగానే వారి దేశములో విగ్రహారాధన చూచినను, వారు విగ్రహారాధన చేయలేదు. ఈ రెండు శిక్షలు వారిని మార్చెను. వారు మారుటకు ఎంత కాలము పట్టినదో చూడండి. ఒక మనిషిలో ఒక చెడుగు ఉండిపోయిన మరలావచ్చును. ఏదో ఒకశిక్షద్వారా అది గుణపడును.

దేవుడు, ఎన్నిక జనమునకు చేసిన మేళ్ళలో మొదటిది:

1) అభివృద్ధి అనగా మగ బిడ్డల సంతానమును వృద్ధిచేయుట. ఈలాగు వారి సంఖ్య, ఆరు లక్షలవరకు పెరిగినది. ఫరో ఆపుచేయగలిగెనా? లేదు. 2) ఆకాశమునుండి మన్నాను కురిపించుట; బండలోనుండి సమృద్ధిగా నీరు రప్పించుట. 3) 40 సం॥లు వారి కాళ్ళు వాయలేదు, బట్టమాయలేదు. 4) మాంసము కొరకు పూరేడు పిట్టలనిచ్చుట 5) దేవుడెప్పుడునూ వారిమధ్య ఉండేవారు. 6) మీ మార్గమునకు ముందు దూతను పంపిస్తాను అని గొడుగుపెట్టి లైటువేసి చూపించెను. 7) అరణ్యములో ఉప్పు, కారము, చింతపండులేదు. అయినను, వారు అన్ని భోజన పదార్థములు అనుభవించిరి. ఆలాగు దేవుడు తన జనమునకు అన్ని ఉపకారములు చేసాడు. ఎన్నిక జనమునకు సదుపాయములు ఎన్నైనా కుమ్మరించి వేస్తాడు. ఎన్నిక జనమునకు ఎన్ని సదుపాయములు చేసెనో అవి అన్నియు సంఘమునకు చేయును. అన్నీ కుమ్మరింపులే కావలసిన వాటికంటే ఎక్కువగా ఇచ్చును. తిన్నగా ఉంటే దావీదు. 23లోని సంగతులు మన అనుభవములోనికి వచ్చును.

**ఎన్నిక జనాంగమునకు దేవుడు చేసిన మేళ్ళు:**

1. దేవుడు వారికి సంతానాభివృద్ధి చేసెను. ఆరు లక్షలవరకు పెరిగిరి. ఫరో తగ్గించ ప్రయత్నించినను దేవుడు వృద్ధిచేసెను. (యూదులు వేటిని పెంచినా మందలు మందలైపోవుట తుదకు వారు మందలు మందలైపోయారు). తప్పులుచేస్తే శిక్షించిరిగాని, జనము వృద్ధిపొందుచూనేయున్నారు. వర్తకము చేస్తే వృద్ధి పొందిరి. రాజులై పోవుచున్నారు. వారేకాదు. వారు పెంచిన జీవరాసులుకూడా అభివృద్ధి పొందినవి. 2. మోషేను ఉపాధ్యాయునిగా ఇవ్వడము. 3. ఇశ్రాయేలీయులు అరణ్యములో ఉన్నంతకాలము దేవుడు మోషేద్వారా మాత్రమే మాట్లాడెను. ఎందుకంటే ఇశ్రాయేలీయులు ఒక పిటిషన్ పెట్టుకొన్నారు. మోషే నీవు మాతో మాట్లాడితే చాలు. దేవుడు మాతో మాట్లాడితే చస్తామనిరి. గనుక ఆలాగు మోషేద్వారా 33 1/2 సం॥లు అందరికి కనబడిపోయిరి. దీని అర్థము ఏమనగా నేను అందరికి కనబడే దేవుడనని ఋజువు పర్చుటకు ఇక్కడనుండి రాకడవరకు దేవుడే మాట్లడుతాడు. 4. ఆకాశమునుండి మన్నా. 5. బండనుండి మంచినీరు కుమ్మరించుట ఇది మహోపకారము. 6. మాంసముకూడా ఇచ్చెను. 7. ఇంకొకటి కాళ్ళు వాయలేదు బట్టమాయలేదు. వారికి చాకలిలేడు. ఇది ఎక్కువ ఆశ్చర్యకరముగానున్నది.

1. సంతానాభివృద్ధి 2. మోషేద్వారా మాట్లాడుట 3. మన్నా 4. బండలోనుండి నీరు, 5. కాళ్ళువాయలేదు. బట్టలుమాయలేదు 6. ముందుగా దూతను పంపుతాను 7. మాంసము. 8. చీకటిలోనుండి అగ్నిస్థంభము. 9. ఎండలేకుండా మేఘపు గొడుగు బాటసారులను సాగనంపేటప్పుడు గొడుగు పడతారు. లైటు పట్టుకొందురు. దేవుడు తన జనమునకు అన్ని సదుపాయములు చేస్తారు. మన కాలములోను అలాగే చేయును. ఎన్నక జనమునకు ఎన్నైనా సదుపాయములు చేయును. సదుపాయములు కుమ్మరించారు. వారికి వచ్చిన కష్టములన్ని తోలిపారవేసినారు. ఇవన్ని మేళ్ళు, కుమ్మరింపులు, అందుకనే యెహోవా "నా కాపరి నాకు లేమికలుగదు, నా గిన్నె నిండి పొర్లుచున్నది" అంటే కావలసినవాటికంటే ఎక్కువ చేయగలడని అర్థము.

**దీవెన:** *ఈలాగు సకల సదుపాయములను ఈ లేమికాలములో పెండ్లికుమారుడు మీకు కల్గించి, తన సమృద్ధితో పోషించి, రాకడకు సిద్ధపర్చుకొనునుగాక. ఆమేన్.*

Bible Mission HQ Guntur

# మోషే సుఖోపవాసములలోని ముప్పది ఐదవ దినము - 35

## నిర్గమకాండము 1-20అధ్యా॥లు.



ప్రార్థన:- తండ్రీ! ఈ నిర్గమ కాండమును, మా నిర్గమము కొరకై ఏర్పాటు చేసినావు వందనములు. మేము నీ పిల్లలవలె ఈ లోకములో యాత్రీకులమై ఉన్నాము. గనుక వారి ప్రయాణమును మా రాకడ ప్రయాణమునకు ముంగుర్తుగా ఉంచినావు. నీకు స్తోత్రములు. మా ప్రయాణమునకు మమ్మును సిద్ధపర్చుటకు నీ పిల్లల ప్రయాణ గ్రంథము వివరించుము. యేసు నామమున వందించుచున్నాము. ఆమేన్.

### 1వ అధ్యాయము

1. యోసేపును అతని అన్నదమ్ములును చనిపోయిరి. క్రొత్త ఫరో వచ్చెను. హెబ్రీయులు విస్తరించుచున్నందున వారికి ఎక్కువ శ్రమలు కలిగెను. షిఫ్రా, పూయా అను హెబ్రీ మంత్రసానులు- హెబ్రీయుల మగపిల్లలను నదిలో పారవేయుటకు ఆజ్ఞాపింపబడెను;

### 2వ అధ్యాయము

2. మోషేజన్మము- రాజకుమార్తె పెంచుట- ఇద్దరు ఇశ్రాయేలీయుల కలహము. మోషే మిద్యాను వచ్చివేయుట. మోషే వివాహము చేసికొనగా కుమారుడు కలుగుట. ఐగుప్తీయులు పెట్టిన శ్రమలను గూర్చి మొరబెట్టగానే దేవుడు వినుట- దేవుడు ఇశ్రాయేలీయులయందు లక్ష్యముంచుట.

### 3వ అధ్యాయము

3. పొదలో మోషేకు, దేవునికి జరిగిన సంభాషణ.

### 4వ అధ్యాయము

4. కర్ర, చేయి, అద్భుతములు చూపించుట. మోషే తనమామయైన యిత్రో యొద్ద సెలవు తీసికొని వెళ్ళుట. దారిలో కుమారునికి సున్నతి చేయుట, అహరోనును కలసికొని అద్భుతములు వినిపించుట, పెద్దలందరితో చెప్పుట. అప్పుడు మోషే, అహరోనులు ప్రజలయొద్దకు వెళ్ళుట; అహరోను పొద చరిత్ర చెప్పెను. అద్భుతములు చేయగా చూచి ప్రజలు నమ్మిరి.

### 5వ అధ్యాయము

5. మోషే అహరోనులు ఫరోనుచూచి, సంగతులు చెప్పి ప్రజలను వెళ్ళనీయుడనెను. అతడు ఒప్పక ప్రజలకు ఎక్కువ పని చెప్పెను. గడ్డి ఇయ్యబడలేదు, గడ్డికిమారుగా కొయ్యకాలు కూర్చుటకు ఐగుప్తు అంతా ప్రజలు చెదరిపోయిరి. గడ్డిలేదనియు, నాయకులు

కొట్టుచున్నారనియు ఫరోకు చెప్పుట. ప్రజలు దారిలో మోషేకు చెప్పుట ప్రజలు మోషేమీద విసుగుకొనిరి కాని మోషే దేవుని ప్రార్థించెను.

**6వ అధ్యాయము**

6. దేవుని బలవంతముచేత అతడు పోనిచ్చును. దాసత్వములోనుండి విడిపింతునని ప్రజలతో దేవుడు చెప్పుట; మోషే మాటవారు వినకపోవుట, ఫరోయొద్దకు వెళ్లుమని మోషేతో దేవుడు చెప్పెను. ప్రభువా! నామాట అతడెట్లు వినునని మోషే అనెను. పితరుల మూల కుటుంబములు వివరించబడుట.

**7వ అధ్యాయము**

7. దేవుడు మోషేతో– నీవు ఫరోకు దేవుడవు; అహరోనుకు ప్రవక్త అని చెప్పుట. ఫరోను కఠినపరతును, సూచక క్రియలు చేతును అని చెప్పుట; అహరోను కర్ర, మాంత్రికుల కర్రలను మ్రింగుట, యేటి నీళ్ళు రక్తమగుట.

**8వ అధ్యాయము**

8. ఏడు రోజులకు కప్పలు వచ్చెను. ఫరో ప్రార్థన కోరెను. కప్పలు చనిపోయినవి గాని ఫరో ప్రజలను పోనీయలేదు. ధూళి పేలగుట, శకునగాండ్రు ఇది దేవుని శక్తి అనుట– జోరీగలు వచ్చుట– జోరీగలు అంతరించుట.

**9వ అధ్యాయము**

9. పశువుల తెగులు కలుగుట– ఫరో హృదయము కఠినమైనందున, ప్రజలను పంపలేదు. ఆవపు బుగ్గితో దద్దురులను పుట్టించుట, ప్రజలను పోనీయకుండుట; వడగండ్లు– పిడుగులబాధతో ఫరో ప్రజలను పోనీయలేదు.

**10వ అధ్యాయము**

10. మిడతల బాధ – ఫరో ప్రజలను పోనీయడాయెను. చీకటి బాధ; ఫరో మోషేతో నా ముఖము చూచు దినమున మరణమౌదువనెను. నేను నీ ముఖము చూడనని మోషే అనెను.

**11వ అధ్యాయము**

11. ప్రథమ పుత్రుని మరణ ప్రవచనము.

**12వ అధ్యాయము**

12. పస్కా స్థాపన– ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి వచ్చివేయుట (430 సం॥లు బానిసత్వమునుండి విడిపించబడుట).

**13వ అధ్యాయము**

13. తొలిచూలువి యెహోవావైయున్నవి. ఇశ్రాయేలీయులు యుద్ధసన్నద్ధులై సుక్కోతు ఏతాము వచ్చిరి. మేఘస్తంభము.

## 14వ అధ్యాయము

14. ఫరో వారిని తరమగా నేను మహిమపరచుకొందునని దేవుడు చెప్పెను. నేను మీ పక్షముగా యుద్ధము చేయుదునని దేవుడు చెప్పెను. సాగిపోవుడని ప్రభువు చెప్పెను. ఐగుప్తీయుల హృదయములను కఠినపరచుదును. ఐగుప్తీయులు నీటిలో నశించిరి. ఇశ్రాయేలీయుల విశ్వాసము వృద్ధియాయెను. మొదటి సణుగు (11వ. వచనములో).

## 15వ అధ్యాయము

15. మోషే కట్టిన జయకీర్తన దానిలో రాయి-సీసము- దేవాలయము గమనింపవలసినవి 14-15 జనములు, ఫిలిష్తీయులు, ఎదోమీయులు, మోయాబీయులు, కనానీయులు భయపడుదురు. అనునది గమనింపవలసినది. ఐగుప్తీయులు సముద్రములో నశించిరి. మిర్యాము మరియు తన స్నేహితులు పాటపాడిరి. షూరు అరణ్యములో మూడు దినములు ప్రయాణము నీళ్ళులేవు అక్కడ రెండవ సణుగు. మారా (చేదునీళ్లు) దైవిక స్వస్థత- వాగ్ధానము, ఏలీము నీటి బుగ్గలు.

## 16వ అధ్యాయము

16. సీను అరణ్యమునకు వచ్చిరి- మూడవ సణుగు (ఆహారములేదని) మన్నా వాగ్ధానము- యెహోవా మహిమ మేఘములో వారికి కనబడెను. 7వ వచనము మన్నా ఉండదు. రాబోవు తరములు చూచుటకు మన్నాను దాచుట.

## 17వ అధ్యాయము

17. రెఫీదీములో నీళ్ళు దొరకలేదు. ప్రజలు సణిగిరి. మస్సా, మెరీబా బండలోని జలము, రెఫీదీములో అమాలేకీయులు ఇశ్రాయేలీయులతో యుద్ధము. కొండమీద మోషే, అహరోను, హూరు- కొండక్రింద యెహోషువా సైన్యము- యెహోవా నిస్సీ (ధ్వజము).

## 18వ అధ్యాయము

18. యిత్రో మోషేయొద్దకు వచ్చుట- మోషే ఇత్రోకు యావత్తు చరిత్ర వినిపించుట, (ఇశ్రాయేలీయుల విషయము) యిత్రో బలులర్పించుట- యిత్రో పెద్దలను ఏర్పాటు చేయించుట- యిత్రో స్వస్థానమునకు వెళ్ళుట.

## 19వ అధ్యాయము

19. సీనాయి అరణ్యములో దిగిరి- భూమియంతయుమీది అనే అద్భుత వాగ్ధానము అందుకొనుట సీనాయి కొండమీద (దైవ) బాహాట ప్రత్యక్షత, ప్రజలు మేర దాటితే హాని.

**దీవెన:** నేటిదిన ధ్యానముద్వారా ఏర్పాటు జనుల దర్శన ప్రత్యక్షతానుభవములు పెండ్లికుమారుడు మీకు కలిగించి ఆయన మహిమ కొరకు ఆయత్తపర్చుకొనునుగాక. ఆమేన్.

# మోషే సుఖోపవాసములలోని ముప్పది ఆరవ దినము - 36

## నిర్గమకాండము 20-40 అధ్యా॥లు.



ప్రార్థన:- తండ్రీ! మరొకమారు నీ ఏర్పాటు ప్రజల ప్రయాణ పుస్తకము దగ్గరకు మేము వచ్చియున్నాము. మాకు నేర్పించవల్సిన సంగతులు నేర్పించుమని యేసు నామములో వందించుచున్నాము. ఆమేన్.

**20వ అధ్యాయము**

20. దశాజ్ఞలు- మెరుపులు బూరధ్వనియు ప్రజలువిని నీవు మాతో మాటలాడుము దేవుడు మాటలాడిన యెడల మేము చనిపోవుదుమనిరి. నా కొరకు మంటి బలిపీటముకట్టి బలుల నర్పించుమని దేవుడు చెప్పెను. రాళ్లతో యజ్ఞవేదిక కట్టుట.

**21వ అధ్యాయము**

21. దాసుని 7సం॥లకు విడిచిపెట్టవచ్చును- పంటికి పన్ను కంటికి కన్ను- యజమానుడు ఎద్దు భద్రము చేయకుంటే పొడచునదని ఎరిగి అతడు మరణశిక్షకు పాత్రుడు. కప్పులేని గోతివలన నష్టముపెట్టుకొనవలెను.

**22వ అధ్యాయము**

22. పశువులను దొంగిలింపరాదు. దానికి బదులియ్యవలెను. కన్నపు దొంగవస్తే కేసులేదు. పరులచేలు మేయనీయకూడదు. చేనికి అగ్గి తగలనీయకూడదు, వ్యాజ్యము దేవునియొద్దకు తేవలెను. పెండ్లి నిబంధనలు శకునముకూడదు. పరదేశస్తులను బాగుగా చూడవలెను. దిక్కు లేనివారిని నిందింపవద్దు. అధికారులను నిందింపకూడదు. జ్యేష్టకుమారుని నాకు అర్పింపవలెను.

**23వ అధ్యాయము**

23. లేనివార్తను పుట్టింపకూడదు. అన్యాయ సాక్ష్యముకూడదు. శత్రువు పశువును అప్పగించుము, లంచముకూడదు, పరదేశిని బాధింపకూడదు. 6 ఏండ్లు పండించి 7వ సం॥ము బీడుగా వదలవలెను. పులియని రొట్టెలపండుగ ఆచరింపవలెను. గుడికి వెళ్ళునపుడు చందా తీసికొనివెళ్లవలెను. 16వ కోతపండుగ ఆచరింపవలెను- 3 సం॥లకు పురుషులు మందిర దర్శనము చేయవలెను. దూతనుగురించి ఈ కాపాడే దూతకు కోపము పుట్టించకు (నానామము ఆయనకున్నది) అన్యుల విగ్రహములను పగులగొట్టి వారిని నిర్మూలము చేయవలెను. దేవుడు నీ అన్నపానాదులను దీవించును. నీ శత్రువులను వెళ్లగొట్టెను బలిమి చేత దేశవిగ్రహారాధికులను వెళ్లగొట్టవలెను (మనము సువార్త చేత వెళ్లగొట్టవలెను).

## 24వ అధ్యాయము

24. దేవునిమాట మోషే, అహరోను, నాదాబు, అబీహును మరియు 70మంది వినుటకు దేవుని సన్నిధికి రావలెను. దేవునిమాట ప్రకారము చేసెదమని ప్రజలు చెప్పిరి. మోషే రక్త బలిచేసి దేవుని గ్రంథమును వివరించెను. నిబంధన రక్తమును ప్రజలమీద చల్లెను. దేవుని చూచిరి. దేవుడు రాతి పలకల శాసనములు ఇచ్చుటకు మోషేను పిలిచెను. సీనాయికొండను మేఘము ఆరురోజులు కమ్మెను. మోషే కొండమీద 40 దినములుండెను.

## 25వ అధ్యాయము

25. దేవుడు (మోషేతో) ప్రజలవద్ద కానుకలు తీసికొనవలెను. మీరు పరిశుద్ధ స్థలమును నిర్మింపవలెను. నేను కనపరచిన రూపమును ఉపకరణ రూపమును నిర్మింపవలెను. మందసము చేయవలెను. కెరూబూలను చేయవలెను. కెరూబులమధ్య నుండి దేవుడు మాట్లాడును. సన్నిధి రొట్టెల బల్ల చేయవలెను. దీప వృక్షమును చేయవలెను.

## 26వ అధ్యాయము

26. దైవాజ్ఞ - తెరల మందిరము కట్టవలెను.

## 27వ అధ్యాయము

27. తుమ్మకర్ర బలిపీఠము చేయవలెను (కొమ్ములుగలది) ఆవరణము ఏర్పరచుట- 20 ఒలీవనూనె. (4. రక్తవర్ణపు రాయి, సులిమానిరాయి, సూర్య కాంతము).

## 28వ అధ్యాయము

28. అహరోను, తన కుమారుల యాజకత్వము వారికి వస్త్రములు కుట్టించవలెను. ఆ పనికి జ్ఞానాత్మపరులు రావలెను- ఏఫోదు మీద దట్టిపాగా - 1) మాణిక్య, గోమేధిక, మరకతము 2) పద్మ రాగము, నీలము, సూర్యకాంతము 3) గారుత్మతము, యిష్మురాయి, ఇంద్రనీలము 4) రక్తవర్ణపురాయి, సులిమాని రాయి, సూర్యకాంతము.

## 29వ అధ్యాయము

29. యాజకులను ఏర్పర్చు పద్ధతులు. దూడ, పొట్టేళ్ళు అప్పడములు తేవలెను. నూనెతో అభిషేకించవలెను. పాపపరిహారార్ధమైనబలి (కోడెలోని గత్తరకాల్చివేయుట) జంతు రక్త ప్రోక్షణ (అహరోను అతని కుమారుల అభిషేకము) నా మహిమవలన పరిశుద్ధపరచబడును.

## 30వ అధ్యాయము

30. ధూపవేదిక - దానికి కొమ్ములు- దానికి మోతకర్రలు చేయుట, అక్కడ నేను నిన్ను కలిసికొందును. ప్రాణ పరిక్రయధనము 1) ప్రొద్దుట, 2) సాయంకాల ధూపములు. ఎ) అన్య ధూపముకూడదు. బి) ద్రవ్య నైవేద్యము లర్పింపరాదు. సి)

పానీయము పోయకూడదు. కొమ్ములకై ప్రాయశ్చిత్తబలి చేయవలెను. గంగాళము పీటము. తైలము- అహరోను కుమారులకు అభిషేకము. దూపద్రవ్యము- అది యెహోవాకు ప్రతిష్టితము. మందసము నెదుట నుంచవలెను.

## 31వ అధ్యాయము

31. బెసలేలు:- ఈయన జ్ఞానాత్మ గలవాడు. చిత్రకార్యములు చేయగలడు. అహోలీయాబు ఆయనకు జత (దాను గోత్రీకుడు) విశ్రాంతి దినము ఆచరించుట నాకును. మీకును గుర్తు. దేవుని వ్రేలితో వ్రాయబడిన రెండు రాతిపలకలు మోషేకిచ్చెను (కొండమీద).

## 32వ అధ్యాయము

32. బంగారపు దూడనుచేయుట- యెహోవాకు పండుగ చేయుట- కొండమీద దేవుడు మోషేతో దిగి వెళ్ళుము- నా ప్రజలు చెడిపోయిరి అని చెప్పెను. దేవుడు- 'నీవు ఊరుకొనుము వారిని నాశనము చేసి నిన్ను గొప్ప జనముగా చేతును' మోషే అందుకు సమ్మతింపడాయెను. మోషే యెహోషువ కొండదిగిరి. పలకలు పగులగొట్టెను. దూడను కాల్చి వారిచే త్రాగించెను. ఏర్పర్చబడిన వారు దుర్మార్గులు- మోషే అహరోనును ఎందుకు ఈలాగుచేసితివనుట- అహరోను జవాబు- లేవీయులు మోషే ఆజ్ఞ చొప్పున 3వేల మందిని చంపిరి. మోషే పాప క్షమాపణ నిమిత్తము ప్రార్ధన వారిని క్షమించకపోతే జీవగ్రంథమునుండి నా పేరు కొట్టివేయుము.

## 33వ అధ్యాయము

33. దేవుడు- 'నేను దూతనంపి అన్యజనులను వెళ్ళగొట్టెదను మీరు పాలెస్తీనాకు వెళ్ళండి' నగలు తీసివేసిరి. ఇశ్రాయేలీయులు తమ డేరాలు ద్వారములయొద్ద నిలువబడగా వెలుపటనున్న గుడారములోనికి దేవుడు వచ్చి మోషేతో మాట్లాడెను. ప్రత్యేకింపబడిన జనము బండసందులలోనుండి దేవుని సన్నిధికి రావలెను. మోషే దైవమహిమ చూచెను.

## 34వ అధ్యాయము

34. రెండు రాతిపలకలు- సీనాయి శిఖరము మీద మోషేతో మాటలు- దేవుని నిబంధన- ఇశ్రాయేలీయుల యెదుట ఎవ్వరు నిలువరు. అన్యుల విగ్రహముల యెడల జాగ్రత్త పరజనులతో నిబంధన చేసికొనవద్దు. పొంగని వాటి పండుగ. ఏడు దినములు పొంగని వాటినే తినవలెను. పశువులలో మొదటిది నాది. దేవుని సన్నిధి వట్టి చేతులతో రాకూడదు. విశ్రాంతి దినము ఆచరింపవలెను. సంవత్సరమునకు ముమ్మారు పురుషులు దేవుని సన్నిధిని కనబడవలెను. ప్రధమఫలము తేవలెను. కొండ దిగునప్పుడు మోషే ముఖచర్మము ప్రకాశించెను.

### 35వ అధ్యాయము

35. విశ్రాంతి దినము కట్టడలు- అర్పణములు అన్ని విధములైనవి తీసికొని రండి. వివేక హృదయుల పని. గుడారమునకు కావలసినవన్నియు ప్రోగుచేయవలెను. హృదయ ప్రేరేపణనుబట్టి ప్రజలు అర్పించిరి. స్త్రీలు తాము వడికిన నూలు తెచ్చిరి. బెసలేలు చిత్రమైన పనికి దైవాత్మ పూర్ణుడాయెను.

### 36వ అధ్యాయము

36. నానావిధములైన గుడారపు పని చేయుటకై బెసలేలు వంటివారిని మోషే పిలిచెను. కానుకలు అత్యధికమైనవి గనుక మానిరి. తెరలు, కొలుకులు, గుండీలుచేసెను. (తెర= 112 మూరలు). కప్పు తెర 120 మూరలు (మేక వెంట్రుకలతో)- పలకలు చేయుట (20)- అడ్డుతెరలు.

### 37వ అధ్యాయము

37. మందసము చేసెను- కరుణాపీఠము- బల్లను చేయుట - దీపవృక్షము - ధూపవేదిక.

### 38వ అధ్యాయము

38 అ. దహనబలిపీఠ నిర్మాణము- ఇత్తడి జల్లెడ- ఇత్తడి గంగాళము ఆవరణ నిర్మాణము- యవనికలు- స్థంభములు.

### 39వ అధ్యాయము

39. ప్రతిష్టిత వస్త్రములు కుట్టుట- ఏఫోదు చేయుట, భుజఖండములను చేయుట- లేతపచ్చలు చేయుట- ఇశ్రాయేలీయుల పేర్లు వాటిమీద చెక్కబడెను. పతకములోని నాలుగు పంక్తులు

| | | |
|---|---|---|
| 1. మాణిక్యము | గోమేధికము | మరకతము |
| 2. పద్మరాగము | నీలము | సూర్యకాంతము |
| 3. గారుత్మతము | యష్మ | ఇంద్రనీలము |
| 4. రక్తవర్ణము | సులిమాని | సూర్యకాంతము |

దానిమ్మపండ్లను చేయుట- గంటలను చేయుట- అహరోను వాని కుమారులకు దుస్తులు- కిరీటము- దానిమీద యెహోవా పరిశుద్ధుడు - గుడారపు పని పూర్తియాయెను. దైవాజ్ఞ ప్రకారము ఇశ్రాయేలీయులు చేసినందున దీవించబడిరి.

## 40వ అధ్యాయము

40. ప్రత్యక్షపు గుడారము నిలువబెట్టుట (మొదటి నెల మొదటి దినము).

**గుడారములోని వస్తువులు :** 1. సాక్ష్యపు మందసము 2. బంగారు ధూపవేదిక 3. అడ్డు తెరదానిని కప్పియుండుట 4. బల్ల (దానిమీద వస్తువులు) 5) దీపవృక్షము 6) మందిర ద్వారము 7) గంగాళము, దహన బలిపీఠము. 8) ఆవరణము.

అభిషేక తైలముతో మందిరమును వాటిలోని సమస్తమును ప్రతిష్ఠించి అభిషేకించవలెను. దహనబలిపీఠమునుకూడ ప్రతిష్ఠింపవలెను. గంగాళమును కూడ అహరోను ప్రతిష్ఠించవలెను. ఆయన కుమారులకును అభిషేకము- రెండవ సం॥ము మొదటి నెలలో మందిరము నిలువబెట్టవలెను. మందసములో శాసనపు పలకలనుంచెను. దానిమీద కరుణాపీఠము, మందసము కప్పెను. లోపటిబల్లమీద సన్నిధి రొట్టెలుంచెను. బంగారు ధూపవేదికమీద పరిమళ ద్రవ్యధూపము- దహనబలిపీఠము మీద నైవేద్య సమర్పణ చేసెను. గంగాళములో నీళ్ళు పోసెను.

షరా: ఆవరణద్వారపు తెరవేసెను. మోషే తన పని సంపూర్తిచేసెను. మేఘము గుడారమును కమ్మెను. అప్పుడు దైవమహిమ మందిరములో వ్యాపించెను. యెహోవా ఉన్నందున మోషే ప్రత్యక్షపు గుడారములోనికి వెళ్ళలేకుండెను. మేఘముపైకి వెళ్ళునప్పుడు ఇశ్రాయేలీయులు ప్రయాణమై వెళ్ళిరి. పగలు మేఘము, రాత్రి అగ్ని ఆ గుడారముమీద ఉండెను.

**దీవెన:** *ఆలాగు దైవ ప్రసన్నత, సన్నిధి మీలో నిత్యము ఉండి, ఈ 40 దినములు ఆయన సన్నిధి కాంతిలో మిమ్మును సంచరింపచేయునుగాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని ముప్పది ఏడవ దినము - 37

## ఇశ్రాయేలీయుల విమోచన కీర్తన

## నిర్గమ. 15:1-18.



ప్రార్థన:- తండ్రీ! నీ పిల్లలను అన్ని గండములనుండి గట్టెక్కించినావు. మమ్మునుకూడ ఈ లోకములోని అన్ని ఆపదలనుండి రాకడ మేఘమనే గట్టెక్కించుటకు నేటిదిన వర్తమానమిమ్ము ఆమేన్.

**ప్రసంగము:-** ధవళేశ్వరములో ఒక పేటపేరు గట్టు. ఇప్పుడు చివరి వాక్యములో గట్టున్నది. ఇశ్రాయేలీయులు ఎర్ర సముద్రముదాటి అవతల గట్టు ఎక్కిరి. సముద్రములో నడచివెళ్ళిరి. గట్టు ఎక్కిరి. గట్టెక్కినారని ఒప్పుకొని ఆనందించుటకు పాత సం॥ము చివరి గట్టు మొదలు క్రొత్త సం॥ము ఆరంభము గట్టు ఎక్కవలెను. గట్టు ప్రసంగమున్నదా? అంటే వెంటనే గ్రహింపురావలెను. అవతలగట్టు ఎక్కునప్పుడు వెనుకకు తిరిగి చూస్తే ఏమి కనబడును? వారు ఎక్కడనుండి ప్రయాణముచేసిరో అక్కడనుండి ఇక్కడవరకు కనబడును. ఐగుప్తులోనుండి బయలుదేరి, అరణ్యముదాటి, సముద్రముదాటి, ఇవతల గట్టు ఎక్కగా ఐగుప్తు అరణ్యము, సముద్రము, పాయ గట్టు కనబడును. నీలగిరి కొండ క్రింద మెట్టు కొండలలో ట్రైన్ వంకరొంకరగా తిరిగి తిరిగి చాలా దూరమునుండి వెళ్ళి కొండమీదనున్న పట్టణము చేరగలదు. అచ్చటనుండి వెనుకకు తిరిగిచూస్తే చాలా భయంకరముగా ఉన్నది. కొడైకెనాల్ అనే స్థలమున్నది. కొండక్రింద ఒక ఊరు ఉన్నది. అక్కడనుండిచూస్తే ఎంత భయంకరము. అలాగే ఐగుప్తునుండి ఈ గట్టు వరకు చూస్తే ఎంత భయంకరము. పోయిన జనవరి నుండి డిసెంబర్ 31వరకు 12 రాళ్ళు దాటివచ్చినాము. అన్ని సం॥లు దాటి వచ్చినాము. తుదకు నూతన సం॥లో ప్రవేశపెట్టెను. గనుక వెనుకకు తిరిగిచూస్తే చాలా భయంకరము. అట్లే ఇశ్రాయేలీయులు గట్టు ఎక్కిరి. వారు పాట పాడిరి. స్తుతి అంటే మాటలు. కీర్తన అంటే ఆ మాటకే కీర్తన కట్టుకొని పాడుదురు. ఆ కీర్తన కట్టినవారు మోషే. పాడినవారు ఇశ్రాయేలీయులు. మోషే అక్క మరియు చెలికత్తెలు స్తుతికీర్తన పాడిరి. ఐగుప్తులో 1వ గండం, 2వ గండం, 3వ గండం తరువాత సముద్రము దగ్గర ఒక గండం. ఇవన్నీ దాటుతూ వచ్చిరి. గనుక దేవుని స్తుతించారు.

1వ గండము:- ఐగుప్తులో 400సం॥లు ఇశ్రాయేలీయుల బానిసత్వములో ఉండిరి. స్వదేశము రాలేదు. గనుక ఫరోచేతిలోయున్నారు. ఆ గండము తప్పించిరి. గనుక దేవునికి దండంపెట్టిరి.

2వ గండము :- మోషే, అహరోనులు మిద్యానునుండి మోషే వచ్చినప్పుడు రాజుతో మాట్లాడిరి. మా దేవుని సెలవు తీసికొని వచ్చుటకు ఫరో దర్బారులోకి వెళ్ళి అడుగగా ఫరోకు కోపము వచ్చి మీరు వచ్చినందున ప్రజలు బద్ధకస్తులై పనులు చేయము అనుచున్నారు. గనుక పనులు రెట్టింపు చేసిరి. గనుక మోషే అహరోనులవలన ఈ గండము వచ్చినది. వీరంతా వారిద్దరిని తిట్టిరి. గాని వారికి సమాధానము చెప్పిరి. అయినను వారి కష్టములు ఎక్కువాయెను.

3వ గండము:- ఇశ్రాయేలీయుల పిల్లలందరిని చంపవలెనని మంత్రసానులకు ఆజ్ఞయాయెను. తరువాత పిల్లలను గొంతు పిసికి చంపి నైలునదిలో పడవేసిరి. రామాలోని అంగలార్పువలె, ప్రభువు జన్మించిన కాలములోని అంగలార్పువలె జరిగెను. రేపు వీరు ఎదిగి మా మీదకు యుద్ధమునకు వస్తారని ఈలాగున చేసిరి. చంపడానికి బదులు ఇంకా 400సం॥లు దాసత్వమైనా చేయించవచ్చు. ఎంత గండం. మగపిల్లలను చంపి ఆడపిల్లలను ఐగుప్తీయులకు ఇచ్చుటవలన ఇశ్రాయేలీయుల సంతతి నశించి పోవును. గనుక ఇప్పుడు ఎన్ని కీర్తనలైనా పాడగలరు.

4వ గండము:- ఐగుప్తు దాటుచుండగా ఫరోవద్దనుండి సైన్యము వస్తున్నది. వారిని పట్టుకొని తీసికొని రండి అని పంపిరి. 6 లక్షల జనమును కొద్దిమంది తేగలరా? ఆయుధములున్నవి. ముందు సముద్రమున్నది. గనుక ఈ గండము గొప్పది. ఆడవారు, మగవారు, ఆస్తి తుదకు పిండి పిసికే తొట్లను సహా ఎత్తుకొనివెళ్ళారు. అప్పుడు ఇశ్రాయేలీయులు మోషేమీద మూల్గుకొనిరి. మొదట గోషేనులో, తరువాత అరణ్యములో మూల్గుకొనిరి. శత్రువులు వస్తున్నారు. రథ సేనలు ఊడిపోతున్నవి. ఇది సర్దుకొనేటప్పటికి వీరు దాటిపోతారు. కాబట్టి ఇశ్రాయేలీయులు సముద్రము దాటిరి. కొండల గండము, సముద్ర గండము దాటిపోయిరి. ఐగుప్తీయులకు విశ్వాసము కలిగినది. ఇశ్రాయేలీయులకు కాదు. గొప్ప విశ్వాసము. వారు వెళ్ళారు. మనమెందుకు వెళ్ళలేము. మనము తప్పకుండా వెళ్ళతామని చెప్పుకొనిరి. ఒక రథము దిగినది. తరువాత మరియొకటి దిగినది. వారు గట్టు దిగిరి. వీరు దేనినిబట్టి విశ్వాసముంచిరి. పాయనుబట్టి విశ్వాసముంచిరి. విశ్వాసులు నడచిపోగలరా? అరణ్యములోని పాయలోనికి పటాలము వచ్చినది. మోషే నీ కర్ర

మరియొక పర్యాయము చాపుమనగా సీసపు గుండు నీటిలో వేసితే ఎంత త్వరగా తేలునో అంత త్వరగా మునిగిపోయిరి. వీరు వట్టి పాయమీద విశ్వాసముంచిరి. గాని ఇశ్రాయేలీయులు దేవునిమీద, మోషే మీద విశ్వాసముంచిరి. గనుక వీరికి రక్షణ. ఈ కాలములోకూడ మంచి క్రైస్తవులున్నారు. లోకసంబంధమైన వాటిమీద విశ్వాసముంచిరి. కాని దేవునిమీద, దైవభక్తులమీద విశ్వాసముండదు. *ప్రకటన 6 చివరిలో కొండ బండలమీద అనుచరణము.*

ఆ ప్రార్థన కొండలకు వినబడినదా? విశ్వాసముతో చేసిరి. గొప్ప విశ్వాసము. అటువంటి విశ్వాసము ఐగుప్తీయులకున్నది. నిజమేకాని రక్షణలేదు. దేవునియందు విశ్వాసముంచితే రక్షణ. వీరు పాయమీద, సృష్టిమీద విశ్వాసముంచిరి. గనుక నశించారు.

| | |
|---|---|
| 1) బానిసత్వ గండము<br>2) ఫరో కోప గండము<br>3) శిశుహత్య గండము<br>4) అరణ్య గండము<br>5) సముద్ర గండము | } ఈ 5 గండములు తప్పించుకొని కీర్తన కట్టుకొని పాడిరి. |

ఐగుప్తీయులు ఏ ప్రకారముగా మునిగిరంటే సీసపుగుండు మునిగితేలునంత సులువుగా మునిగిరి. ఇశ్రాయేలీయులు గడచి గట్టెక్కిరి. గనుక పాట పాడిరి. ఐగుప్తు దేశమునుండి వచ్చిన గండముల జాబితా.

ఈ కీర్తనకు విమోచన కీర్తన అని ఉన్నది. ప్రకటనలో పరలోకములో చేరిన విశ్వాసులు మోషే కీర్తన పాడిరి అని ఉన్నది. ఈ కీర్తన కాదు. ఇట్టిది 1) గండముల వరుస, 2) ఉపకారముల వరుస. (1) మిద్యాను దేశమునుండి మోషేను తీసికొని వచ్చిరి. (2) ఉపకారము ఏదంటే ఇశ్రాయేలీయుల దగ్గరకు వెళ్ళిరి. వారితో మాట్లాడి వారిని సంతోషపెట్టిరి. (3) పస్కాను ఆచరింపవలెనని చెప్పిరి. పాపి విమోచన భోజన సంస్కారము ఇదివరకు ఎక్కడాలేదు. ఎందుకంటే ఇంకెవ్వరు మమ్మును ఏమి చేయరు. ఎందుకంటే మేము పస్కా బలి కలిగియున్నాము. గొర్రెపిల్ల రక్తము పూసినాము. ఏ కీడు రాదు అని పస్కాయొక్క ఉద్దేశ్యము. అపరిమితమైన సంతోషము. (4) ఉపకారము:- ఎరువుతెచ్చుకొన్న నగలు స్త్రీలు ఏదైనా ధర్మము చేస్తారు. కాని నగలు ఇవ్వరు. అన్నీ ఇచ్చివేసిరి. పెండ్లి కుమార్తెను అలంకరించినట్లు అది ఎంత గొప్ప ఉపకారము. (5)

చీలలు వదులై ఊడడం. (6) మోషేద్వారా చెప్పించడము. అందరును చెప్పిరి. ఊరక నిలుచుండి చూడండి. మరేమి ఫరవాలేదు. పాయకావడము ప్రజలు దాటటము ఈ రెండు ఉపకారములు అంతకుముందు మోషేమీద సణుగుకొని రాగాలు తీసిరి (సణుగుకొనుట). గట్టు ఎక్కిన తరువాత క్రొత్త కీర్తన పాడిరి. అదే క్రొత్త సం॥ము. అదే దాటుతూ వచ్చిరి. గనుక క్రొత్త కీర్తన పాడిరి. ఈ క్రొత్త సం॥లో దేవుని స్తుతించిరి. అప్పుడు వారంతా పాడగలిగిరి. పాడితే ఐగుప్తీయులు పారిపోవుదురు. పాయదాటితేగాని పాటరాదు. పాయదాటాలంటే మాయ దాటాలి. వారి సంతోషము వివరించలేము. అందరును పాడిరి. అవతలకు వెళ్ళిన తరువాత ఐగుప్తీయుల శవములు ఒడ్డుకు వచ్చెను. యోనావలె సముద్రనైజముఅది మనలను హింసించిన ఐగుప్తీయుల గతి అని పాడిరి. మోషే పాడినరాగము మానవులకున్నదా? ఎంతమందికి దర్శనవరమున్నదో వారు ప్రార్థించితే అది వినబడును.

**దీవెన:** *మీరును మీ నూతన యెరూషలేము ప్రయాణములో వచ్చిన సకల గండములను దాటుకొని, రాకడ మేఘమెక్కి ఆనందగానములు చేయు ధన్యత పెండ్లి కుమారుడు మీకు దయచేయునుగాక. ఆమేన్.*

## మోషే సుఖోపవాసములలోని ముప్పది ఎనిమిదవ దినము - 38

### పది ఆజ్ఞలు - ప్రభు భోజనము

**నిర్గమ. 20:1-26.**



ప్రార్థన:- మా తండ్రియైన యేసుప్రభువా! నీవు మమ్ములను నీ బల్లయొద్దకు రమ్మని కోరుచున్నావు. అక్కడ నీ శరీర రక్తములు ఆహారముగా నీవుంచినావు. మేము సిద్ధపడుటకు ఈ దినము సిద్ధపడు వర్తమానము దయచేయుము. ఆమేన్.

**ప్రసంగము:-** పోయిన ఆదివారము ప్రభువు యెరూషలేము వెళ్ళిన అంశము మీద మాట్లాడుకొన్నాము. అప్పుడు ఆయన యెరూషలేముకు వెళ్ళేటందుకు సిద్ధపడినారు. గార్ధభమును తీసికొనివచ్చి దానిమీద బట్టలు వేసి ఆయన కూర్చుండి ప్రయాణము చేసెను. ఆయన సిద్ధపడకుండా యెరూషలేము వెళ్ళలేదు. ఆదికాలమునుండి చివరికాలము వరకు ప్రభువు సిద్ధపడకుండా ఏ పని చేయలేదు. సమస్తము సిద్ధపరచెను. నేలమీద బట్టలుపరచబడిన కొమ్మలు వేయబడినవి. జన సమూహము స్తుతిచేయుట అది పోయినవారము చెప్పిన పాఠము. ఈ వేళ నేను సిద్ధపడే ఆరాధనకొరకు ఏదైనా వాక్యము వ్రాయమంటే హోసన్నా అని వ్రాయును. రేపు ప్రభు భోజనము తీసికొనేటప్పుడు వ్రాయదలచిన పాఠము హల్లెలూయ. ఈ సాయంకాలము మాత్రము హోసన్నా, రేపు సాయంకాలము మాత్రము హల్లెలూయా. ఈ రెండు బైబిలునందున్నవి. తెలుగు భాష బైబిలునందుకూడా ఉన్నది. హోసన్నా = రక్షించు. ప్రభువా! రక్షించుము అని బల్ల దగ్గరకు వచ్చువారు ప్రార్థించవలెను. బైబిలులోని పది ఆజ్ఞలు మనము చదివితే మనలో ఏమి తప్పిదములున్నవో తెలిసికొనగలము. ఆ పది చదివితే వాటిద్వారా మన హృదయములోనున్న లోటులు తెలిసికొందుము. ఆ పది ఆజ్ఞలకు విరోధముగానున్న పది సంగతులు మన హృదయములోనున్నట్లు తెలియును. అప్పుడు హోసన్నా అనవలెను. ప్రభువా! రక్షించుము. వేటినుండి- నీవు చెప్పిన పది ఆజ్ఞలలోని విషయములనుబట్టి నేను నడచుటలేదు. ఆ పాపములు నాలో నున్నవి. తలంపు, మాట, క్రియలోనున్నవి. గనుక 'హోసన్నా' ప్రభువా రక్షించు అని అనకపోతే ఈ సిద్ధపాటు ఆరాధన చేయకపోతే రేపు బల్లదగ్గరకు వెళ్ళలేము. ఒకవేళ ఈ పది ఆజ్ఞలలో అన్నిటికి విరోధము కాకపోయినా కొన్నిటికైనా విరోధముగానుంటే హోసన్నా అనవలెను. వీటిలో మొదటి ఆజ్ఞకు విరోధమైన

సంగతి మనలో ఉంటే అపుడు హోసన్నా అనవలెను. ప్రభువా! ఈ పాపమునుండి రక్షించు. రెండవ ఆజ్ఞకు విరోధముగా నుంటే అప్పుడు హోసన్నా అనవలెను. ఆలాగు ఈ పది ఆజ్ఞల ప్రకారము ఇంటిదగ్గర పరీక్షించుకొనవలెను. ఒక్కొక్క దాని దగ్గర హోసన్నా అనవలెను. మూడవ ఆజ్ఞకు విరోధముగా పాపములేకపోతే హోసన్నా అననక్కరలేదు. ఒక శిష్యుడు నీటిమీద నడిచినడిచి మునిగిపోవుచున్నాను రక్షించు ప్రభువా! అనెను. అప్పుడు రక్షించెను. ఆలాగు ఈ పది ఆజ్ఞలలో ఏ ఆజ్ఞకు విరోధముగా ఉన్నామో ఆ పాపమును ఒప్పుకొన్న తరువాత హోసన్నా అనవలెను. నేటి సాయంకాల వర్తమానము ఏమనగా ఈ పది ఆజ్ఞలనుబట్టి పరీక్షించుకొనుట. మొదటి వర్తమానము పరీక్షించుకొనుట. పరీక్షించుకొన్న పిమ్మట ఒప్పుకొనవలెను గనుక అది రెండవ వర్తమానము. మూడవది రక్షించుము అని అనుట. ఈ మూడు వర్తమానముల ప్రకారముచేస్తే మీరు సిద్ధపడి ఆరాధనకు వచ్చినట్లు గనుక ఫలితముండును. ఆలాగు సిద్ధపడకపోతే రేపు బల్లయొద్దకు వెళ్ళిననూ ప్రయోజనములేదు. ఒక బోధకుడు ఈ మాట చెప్పెను. ఒక చిన్నపిల్లవాడు బూడిద ఉన్న బూడిదకుప్పమీద కూర్చున్నాడు. దగ్గరకు వచ్చి అబ్బాయీ! నీ బుగ్గకు బూడిద రాసుకొన్నావేమి అన్నాడు. వెంటనే తన చేతితో బుగ్గమీది బూడిదను తుడుచుకొన్నాడు. ఇంకా ఎక్కువైనది. చేతికి బూడిద ఉన్నది. గనుక ఎక్కువైనది. ఆలాగే పది ఆజ్ఞల ప్రకారము పరీక్షించుకొనకుండా తప్పు ఒప్పుకొనకుండా బల్లయొద్దకు వెళ్ళితే మరింత బూడిద వ్రాసికొన్న పిల్లవాని పోలియుండును. పాపము ఎక్కువగును. అందుకే కొందరు ప్రభు భోజనమైన తరువాత ఇంకా ఎక్కువ పాపములోకి వెళ్ళతారు. ఈ రాత్రి ఆ చిన్న వానికథ ఆలోచించండి. ఉదయమునకై నా హృదయము పూర్తిగా శుభ్రము కావలెను. సంస్కారమునకు ముందు ఏమని రావలెను. హోసన్నాకాదు. హల్లెలూయా అని రావలెను. ఎందుకు? నిన్న శనివారము గుడిలో వర్తమానము విన్నప్పటినుండి హృదయము శుద్ధిచేసికొన్నాను. ఇప్పుడు హోసన్నా అనను. హల్లెలూయా అంటాను. అనగా స్తోత్రము అంటాను. స్తోత్రము. స్తోత్రించుచు, స్తుతించుచు రక్షించినందుకు, క్షమించినందుకు, పాప వివరము తెలిపినందుకు, ఒప్పుకొనేటట్లు చేసినందుకు, రక్షించుమని పలికినందుకు హల్లెలూయాయని బెంచి దగ్గరనుండి చెప్పుచు బల్ల దగ్గరకు రావలెను. ఈ వర్తమానము ప్రకారము మీరు చేయకపోతే మీ బెంచిదగ్గర మీరుంటేనే మంచిది. హల్లెలూయా అంటూ రావలెను. ఇప్పటినుండి రేపటివరకు హోసన్నా అంటూ రావలెను. రేపు బల్లదగ్గరకు మాత్రము హోసన్నాయంటూ రావలెను. మీ ఇష్టము.

మీరెన్నిసార్లు చెప్పినా మంచిదే మరలా పాపములు ఒప్పుకొననక్కరలేదు. మీరు ఇంటివద్దే పాపక్షమాపణ పొందియుందురు. కృప మీకు తోడైయుండునుగాక! ఈ వర్తమానము ప్రకారము జరుపుకొనే కృప, రేపు హల్లెలూయాతో రాగలిగే కృప, దేవుడు మీకు దయచేయును గాక!

పోయిన ఆదివారము గొప్ప పండుగ. జయముతో యెరూషలేము వెళ్ళుట. దారి పొడుగున సంతోషమే. విచారమేలేదు. వారు స్తుతించుచున్నారు. హోసన్నా అనికూడా అన్నారు. రెండూ అవసరమే. సిద్ధపడుటకు హోసన్నా, బల్లదగ్గరకు వచ్చుటకు హల్లెలూయా భూమిమీద జీవించినంతకాలము హోసన్నా అనవలెను. పరలోకము వెళ్ళిన తరువాత అక్కడ హల్లెలూయా. హోసన్నా ఉండదు. భూమిమీద మాత్రము రెండూ ఉండును. అనగా రక్షించు అనేది మరియు స్తోత్రము. మనము పరలోకమునకు వెళ్ళునప్పుడు ఇది ఇక్కడ విడిచిపెట్టుదుము. ఆజ్ఞకు విరోధమైన పాపములు విడుచుదుము. ఒప్పుకొనుట తీర్మానము, హోసన్నా విడిచిపెట్టి ఒక్క హల్లెలూయ అనుమాట మాత్రము పైకి వెళ్ళును. ఈ హల్లెలూయా మన జీవాంతమందు పైకివెళ్ళకముందు ఇక్కడనున్నప్పుడే పైకి వెళ్ళుట అవసరము. యేసుప్రభువు గార్ధభముమీద ఇప్పుడులేడు. గార్ధభాసీనుడుగా లేడు. విజ్ఞాపన సింహాసనముమీదనున్నారు. గనుక మనము భూమిమీదనుండి హోసన్నా అనే మనము హోసన్నా అని అంటూ పాపాత్మురాలైన స్త్రీ కన్నీటి ధారతో ప్రభువు పాదములమీద పడెను. అలాగే హోసన్నా అనే మనము ఈ సిద్ధపాటు శనివార సాయంకాలమున ఆయన పాదములమీద పడవలెను. ఆమెవలె కన్నీటిధార కలిగియుండవలెను. అద్దైనతరువాత హల్లెలూయా అని స్తుతి చేయవలెను. దానివలె ఇదికూడా జరుపవలెను. ఎంతో ఎక్కువగా జరుపవలెను. పాదములమీద సాష్టాంగముగా పడిపోయినంతగా హల్లెలూయా. పాదములమీద కాదుగాని పైనున్న విజ్ఞాపన సింహాసనము వరకు, త్రియేక దేవుని సింహాసనము వరకు వెళ్ళవలెను. రేపు ఎట్లయిన ప్రభువునందు నిద్రించినపుడు హల్లెలూయా అని ఏలాగైనా వెళ్ళును గనుక ఇప్పుడే ఆలాగు వెళ్ళవలెను. అట్టిదికాదు. ఇట్టివారు బల్లయొద్దకు రావలెను. మనకు రెండు రకములైన బలము అవసరము. 1) ఇట్టి బలము, 2) అట్టి బలము అవసరము. (1) రక్షించు అని అనగల బలము, (2) రక్షించినావు ప్రభువా హల్లెలూయా అని అనగల బలము. ఈ రెండు బలములు కావలెను. మనము ఆ బలము పొందిన అనగా పాపములు తెలిసికొనే బలము (జ్ఞానబలము) ఒప్పుకొనే బలము (పశ్చాత్తాప బలము) తీర్మానము చేయు బలము అనగా (హృదయములో). హృదయ విశ్వాసము రక్షించు అనేది ఆశ్రయ బలము. మనము

మన పాపములనుబట్టి, విచారమునుబట్టి ప్రభువును ఆశ్రయించుట జరుగును. లేనియెడల రక్షణలేదు. గనుక అది ఆశ్రయబలము. ఇది ఉంటేనేగాని అది ఉండదు. కాబట్టి ఈ రెండింటినిగురించి ఈ శనివారము గుడిలోమాత్రముగాక రేపుకూడా సిద్ధపడి సిద్ధముగా నున్న సంస్కార భోజనము హల్లెలూయాతో భుజించుటకు మీరందరు రండి. నిరాశపడవద్దు. రక్షించేవాడు హోసన్నా దగ్గరున్నాడు. హల్లెలూయ అనేవాడు పరలోక సింహాసనముమీద ఉన్నాడు. గనుక అధైర్యపడవద్దు. రక్షించగలడు. తిండిపెట్టగలడు. స్తుతి చెప్పుటకు స్తుతిపాట నేర్పగలడు. ప్రకటనలో, పాత నిబంధనలో, సువార్తలలోనున్నది హల్లెలూయా. గనుక ఇది క్రొత్తకాదు. కొంతమంది క్రైస్తవులు తమ కుమార్తెలకు హల్లెలూయమ్మ అని పేరు పెట్టుచున్నారు. హోసన్నా అని పెట్టుటలేదు. ఇది ఉంటేనేగాని అది ఉండదు. వట్టి హల్లెలూయా ఉంటే వట్టి హోసన్నే దేవునిని మెచ్చుకొనందే హల్లెలూయా అంటే, సంస్కారమాచరించుటకు ఆకలిలేకుండా. హల్లెలూయా అంటే సంస్కార భోజనమునకు సిద్ధపడక హల్లెలూయా అంటే మనము వట్టివారమౌదుము అని తెలిసికొన్నారు గనుక సిద్ధపడండి. ఈ ఆరాధన ఉన్నదని ఇదివరకు తెలియదా? పోయిన సం॥ము ఈలాగు లేదా? ఈ వేళయితే హోసన్నా, హల్లెలూయా. ఈ ఒప్పుదల, ఈయొక్క వివరము విన్నారుగాని ఇదివరకే సిద్ధపడినారు. అది ఇది, ఇది, అది, జ్ఞాపకము తెచ్చుకొని సిద్ధపడండి.

ఒక జమీందారు సిద్ధపర్చి (విందు) ఒక మాటన్నాడు. ప్రభువు బల్లమీద రొట్టె ద్రాక్షరసమున్నది. ప్రభువు బోధకుడున్నాడు. రొట్టె ఇస్తాడు. బోధకునితోపాటు ప్రభువు ఇస్తారు. ఇంత ఘనమైన భోజనమునకు రమ్మని ప్రభువు పిలచుచున్నారు. ఈ కథలో రాజు విందుకు రమ్మని చెప్పినాడు. మంచివారిని పిలిచినాడు. గొప్పవారిని, బీదవారిని, పొదలలో, రాజబాటలలో, వీధులలోనున్న వారినందరిని పిలిచెను. వచ్చినా రాకపోయినా పిలుపు అందరికి. "రండి సమస్తము సిద్ధమైయున్నది. గార్ధభ సింహాసనముమీద కూర్చున్న మన రాజుకూడా ఈ మాటే అంటున్నాడు. 'రండి' సమస్తము సిద్ధమైనది సిద్ధపడిరండి. ఇది ఇంతకుమునుపే ఎక్కువమార్లు చెప్పుకొన్న వర్తమానములు కలుపుకొని ముస్తాబైరండి. మీరేలాగైనా స్నానముచేసి, నూతన వస్త్రములు వేసికొని వస్తారని తెలుసు. నేను చెప్పిన ప్రకారము సిద్ధపడిరండి.

**దీవెన:** *ఈలాగు 40 దినములలో మీరు ఆయన సన్నిధిలో, మీ కొరకు సిద్ధపర్చిన మహిమ అనుభవములను, అంతరంగ సంస్కారమును అందుకొని ఆయన రూపమును సంపూర్ణముగా ధరించుకొందురుగాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని ముప్పది తొమ్మిదవ దినము - 39

## నిర్గమకాండ సారము - దిగివచ్చుట, నడిపించుట

### నిర్గమ. 19:1-25.



ప్రార్థన:- తండ్రీ! నీవు ఏ సమయమందును మాకు వేరుగాలేవు గనుక నీకు వందనములు. నీ పిల్లలమధ్యకు నీవు దిగివచ్చిన రీతినే, మా మధ్యకు దిగివచ్చి, మమ్మును నీతో ఏకముచేసికొనుటకు నీ వాక్య వర్తమానము ఇమ్మని యేసు నామమున వందించుచున్నాము. ఆమేన్.

నిర్గమ 19:5. ఇశ్రాయేలీయులు ఆయన స్వకీయ జనాంగము. వారే ఆయనకు యాజక రూపమైన రాజ్యము.

**1వ భాగము:-** ఇందు రెండు భాగములు కలవు. 1) విమోచన. 2) దిగివచ్చుట; నిర్గమ 15వ అధ్యాయమునుండి, పై రెండు అంశములలో ముఖ్యముగా దేవుడు దిగివచ్చుట అనేది చూస్తున్నాము. నిర్గమకాండములో తన ప్రజలు కష్టములో ఉన్నప్పుడు వారిని విడిపించుటకు ఆయన దిగివచ్చెను. ఏదేను తోటలో వారు దిగంబరులుగా ఉన్నప్పుడు వారికి వస్త్రములు ఇచ్చుటకు దిగివచ్చియున్నారు. కాలము సంపూర్ణమైనప్పుడు బేత్లెహేము తొట్టెలోనికి దిగివచ్చెను. 120మంది మేడగదిలో ఉన్నప్పుడు ఆయన మరియొక మారు దిగివచ్చెను. రేపు రెండవ రాకడలో మరియొకసారి దిగివచ్చును. 1.

1) ఏదెను - దిగివచ్చుట

2) ఇశ్రాయేలు - దిగివచ్చుట

3) బేత్లెహేము - పుట్టుట

4) 120మంది - దిగివచ్చుట.

5) రెండవ రాకడ - దిగివచ్చును.

6) ఏడేండ్ల చివర హర్మెగిద్దోను యుద్ధము దిగివచ్చును.

7) చివర గోగు మాగోగు యుద్ధము. అప్పుడు ఆయన ఏడవసారి దిగివచ్చును.

2. రక్తములేనిదే విమోచన లేనేలేదు. గనుక క్రీస్తుయొక్క (గొర్రెపిల్ల) రక్తమును వారు గుమ్మపు ద్వార బంధములకు పూసికొన్నట్లు మనము మన హృదయములకు విశ్వాసమును రాసికొనవలెను. హెబ్రీ 10:26-29. ఈ రక్తము తొక్కించుట అని అర్థము. హెబ్రీ. 6:5-6.

**2వ భాగము:-** 1) మోషేయొక్క పిలుపు, 2) మోషే ఐగుప్తుకు వచ్చుట, 3) ఫరోతో కలహమాడుట 4) ఇశ్రాయేలీయులు బయటకు వచ్చుట.

1. దేవుడు కనబడినది పొద
2. మోషే హృదయములో వధ
3. మోషే దేవునితో చెప్పిన సొద
4. దేవుడు మోషేతో చెప్పినది పద
5. ఇది అంతా నిజమేగదా!

అహరోను కర్ర జీవమునకు ముంగుర్తు. అది మాంత్రికుల కర్రలను మ్రింగివేసెను. ఇది పునరుత్థానమునకు సూచన. ప్రభువు తన జీవముతో తన మరణమును మ్రింగివేసెను అనునది అహరోను కర్రలో చూడగలము. నిర్గమ. 7వ అధ్యాయము. మోషేను దేవుడు పిలిచి పనిచేయుటకు శక్తిని అనుగ్రహించి వాడుకొనెను. సేవకులుకూడా తాము మంటి వారమని భావించి సంపూర్ణముగా దేవునిపై ఆధారపడిన యెడల ఆయన బలముగా వాడుకొనును. మోషే అంతగొప్ప నాయకునిగా గతకాలములోగాని, రాబోవుకాలములోగాని మోషే వంటి ఆయనను చూడలేము. 9 అద్భుతములుచేసి, ఫరోతో కలహపడి 10 అద్భుతముల ద్వారా వారిని విడిపించెను.

**3వ భాగము:-** నిర్గమ. 15:22. 19వ అధ్యాయము అంతా. దేవుడు వారికి ప్రత్యక్షమై ఆత్మ విద్యను నేర్పు మొదలుపెట్టెను. ఇది 40సం11ల యాత్ర పాఠశాల. ఈ యాత్రలో జరిగిన విషయములన్నిటిద్వారా వారు సంపూర్ణముగా ప్రభువుపై ఆధారపడుట నేర్పించుకొనవలయును. విధేయులైనవారియెడల ఆయన ఎట్టి కార్యమైన చేయగలడు. కాని ఇన్నీ మేళ్ళు చేసిన దేవుని జ్ఞాపకము చేసికొనాలి. ఐగుప్తులోనే తిండిని జ్ఞాపకము చేసికొనిరి. విశ్వాసులుకూడ ఇట్టి కృతార్థులైయుందురా?

మారానుండి ఏలీమువరకు ప్రయాణము మారాలో చేదు అనుభవించుట. తరువాత తీయని ఖర్జూరపుపండ్లు ఎలీమువరకు చేరుకొన్నారు. అలాగే విశ్వాసియొక్క జీవితములో కష్టములు వచ్చును. తరువాత ఏలీము మధురమువంటి సమయము వచ్చును. తరువాత సీను అరణ్యము చేరుకొన్నారు. ఇక్కడ మన్నా కురియుట ప్రారంభమాయెను. రెఫీదీము చేరిరి. ఇక్కడ అమాలేకీయులతో యుద్ధముచేసిరి.

అమాలేకీయులు = ఆది 36:12. శరీర రీతిగా జన్మించినవారు గనుక శరీరమునకు = ఆత్మకును ఎప్పుడు యుద్ధము జరుగుచున్నట్లు అమాలేకీయులకు ఇశ్రాయేలీయులకు ఎప్పుడు యుద్ధమే.

**4వ భాగము:-** అర్పింపబడుట. నిర్గమ. 20-23వ అధ్యాయము. మన విమోచకునియొక్క చిత్తము నెరవేర్చుకొనుటకు సమర్పణ చేసికొనవలయును. ఆయన సేవకొరకు ప్రతిష్ఠించుకొనవలయును. ఇశ్రాయేలీయుల నాయకుడు మరియు విమోచకుడైన యెహోషువా దేవుని చిత్తమునకు లోబడి ఆయన సేవ చేయవలయును గనుక వారి నడతలకు విశ్వాసమునకు కావలసిన ఆజ్ఞలు ఇవ్వబడెను.

**5వ భాగము:-** ఆరాధన. నిర్గమ. 24వ అధ్యా॥నుండి 40వ అధ్యాయము వరకు. ప్రత్యక్ష గుడారము ఇవ్వబడెను. దైవసన్నిధి స్థాపించబడెను. దేవుడే మానవులమధ్య నివసించుటకు ఏర్పాటు చేసికొనెను. వారి పరిశుద్ధతకు కావలసిన విధులు ఇయ్యబడెను. దేవాలయమునందు ప్రతిభాగమును ప్రార్థనాపూర్వకముగా నేర్చుకొనవలెను. ప్రభువు మనమధ్య నివసించును. రేపు పరలోకములో ఆయన, మనము కలసియుందుము అనుటకు సూచనయైయున్నది.

**దీవెన:** *ఆలాగు నేటిదిన ధ్యానముద్వారా పెండ్లికుమారునితో ఐక్యపరచబడి, నిత్య సహవాసములో ఉండుటకు ఇక్కడే ఆయన మిమ్మును సిద్ధపర్చునుగాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాసములలోని నలుబదియవ దినము - 40

## మోషే జీవితము - దేవుని జీవము

**నిర్గమ. 40: 17-38; ద్వితీ. 34:1-12.**



ప్రార్థన:- తండ్రీ! నీ ఏర్పాటులోనున్న మోషేను నీవు అన్ని స్థితులలో **కాపాడినావు. నీ జీవమును ఆయన జీవితములో ధారపోసినావు. ఆలాగున మేమును నీతో నిత్యముండుటకు నేడు నీ వాక్యసారము మాలో పోయుటకు మాతో మాట్లాడుమని యేసు నామమున వందించుచున్నాము. ఆమేన్.**

యోసేపు ఐగుప్తుకు ఇశ్రాయేలీయులను తీసికొని పోవుట.

నిర్గమ 2:1. మోషే ఇశ్రాయేలీయులను ఐగుప్తునుండి తీసికొనివెళ్ళుట:

లేవీవంశమువాడు ఒకడు వెళ్ళి లేవీవంశములో స్త్రీని వివాహము చేసికొనెను. జెకర్యా లేవీ కుటుంబము .యాజక కుటుంబము. అహరోను కుటుంబములోని ఎలీసబెత్తు యాజక కుటుంబము. వారి కుటుంబములో పుట్టిన యోహానువంటి గొప్పవాడు ఎవడునులేడు. మోషేకూడా లేవీకుటుంబములో పుట్టినాడు గనుక మోషేవంటివారు ఎవడులేడు. వానిలో దేవుని ముఖముచూచి వానిలో మూడు నెలలు దాచినారు. చిన్నబిడ్డను మూడు నెలలు దాయుట అద్భుతముగా ఉన్నది. మోషే చరిత్రలో ఆయన జీవితము ఎంత అద్భుతముగా కనుబడుచున్నది. పక్షులు కొన్ని రోజులు ఎగురును. జంతువులు కొన్ని దినములలో నడచిపోవును. మనిషి ఎంత కాలము బ్రతికినా తనకుతాను నడువలేడు. మనము క్రీస్తువలన పుట్టినవారముకాము. అయినను నైలునదిలో విడచి దేవుని కాపుదలకు అప్పగించినారు. ఇప్పుడే కాపాడు. మనలను అన్ని పాపములు చుట్టియున్నవి. ఎంత అద్భుతముగా కాపాడుచున్నాడో మనకు ఈయన చరిత్రవలన తెలుసును. అయినను శత్రువుల చేతులలో పెంచుచున్నాడు. కూలికి వచ్చిన తల్లి సొంత తల్లి. (జీతమువిూద వచ్చినది). విద్య చెప్పిన తల్లి రాణి. మిర్యాము తన అక్క. రాజుగారియొక్క కూతురు చేతులలో తాను పెరుగగా కత్తిచేతిలోనుంచి తప్పించుకొనుచున్నాడు. దేవుని విద్య మనము నేర్చుకొనకపోతే పిశాచి విద్యకు అప్పగించుట జరుగును. 1. పెంపుడు తల్లి విద్య 2. సొంత తల్లి విద్య, 3. ఐగుప్తు విద్య 4. స్వంత పాలిస్తుంది. ఈ స్వంత తల్లివిద్య పైకి

Bible Mission HQ Guntur

తీసికొనివచ్చును. మహిమలోనికి వచ్చును. తల్లి ఒకటి. పిల్ల ఒకటి. తల్లిపాలవలన శరీరములో యూదా వంశములో పెరిగినవాడు. ఐగుప్తు పాలు దొరికిన పాడైపోవును. తల్లిపాలుగల విద్య దేవుని గ్రంథమైన బైబిలు. ఇతర పుస్తకములు జ్ఞానము, ఉపాయము ఇవ్వవచ్చును. గాని విశ్వాసము, ప్రేమ ఇవ్వలేదు. చెరలోనుంచి స్వంతంత్రతలోనికి నడిపించాడు. ఈయన రాజుగారి కొడుకుగా చూపించుకొనాలని వెళ్ళాడు. అప్పుడప్పుడు మనము పొరపాటులు చేస్తాము. మన స్వంత శక్తితో ఏమి చేయలేము. ఈయన 120సం။లు బ్రతికాడు. 40 సం။లు ఐగుప్తులో, 40 సం။లు గొర్రెలు కాయుట, 40 సం။లు ఇశ్రాయేలీయులను నడిపించుట. మన బ్రతుకులో మనము తెలుసుకున్నవి, అంత ఎక్కువ సహాయము చేయలేవు కాని యేసుప్రభువే ఎక్కువ సహాయము చేయును. ప్రభువు భక్తి ఎక్కువ ఉన్నందున కీడుచేస్తాం. అది నేరమే. ఈయన ఒకని చంపినందున ఇతనికి శిక్ష రావలసినది. పొద కాలిపోతున్నట్లున్నది. కాని కాలిపోలేదు. దేవుని బిడ్డలకు కష్టములు వచ్చినాగాని వారు నశించరు. కష్టములు విస్తరించుకొలది వారు ఫలిస్తారు. కష్టములు ఉండుటవలన తన స్థితియంత మనిషి తెలుసుకొంటారు. ఇక్కడ సిద్ధము చేసిన తరువాత దేవుడు ఐగుప్తు పంపుతున్నాడు. మనము చేసిన పాపములు ఒక్క సం။లోపోవు. 10సం။లలో పోవు. మనకు జ్ఞాపకము వచ్చును. దేవుడు క్షమించిన పాపములు మోషే జ్ఞాపకము తెచ్చుకొన్న యెడల అది మరచి పొమ్మన్ననూ మరువనట్లే. దేవుడు చేయడు. మనిషికి ఎంత సహాయం చేస్తాడు. ఎంత ప్రేమిస్తాడు. ఎంత చెడ్డవాడైన లోబడితే ఎంత పనియైన దేవుడు చేయించును. మనిషి కర్రవలె ఉండి దేవుడు పట్టుకోపోతే పాములాగగును. మనిషి పట్టుకోపోతే మనసును వంకరగా తిరుగును. మనము కర్రవలే లేవాలి. కర్రలో జీవములేదు. గాని పట్టుకొనువానిలో జీవములేదు. షునేమీయురాలు ఎలీషా కర్ర పెట్టగా బ్రతుకలేదు. ఎందువలన పట్టుకొనేవానిలో జీవములేదు. మనము స్వతంత్రత కావాలని కోరము. ఫరో దాసత్వము చేయించుకొనుటకు ఉంచుకొంటాడు. 10 అద్భుతములకు లొంగలేదు. మనము లొంగకపోతే మనకు కష్టము వస్తుంది. విడుదల పస్కాపండుగ చేయుటవలన క్రీస్తుయొక్క రక్తము మనలను సకల పాపములనుండి విడిపించును. రక్తమువలన పాప పరిహారము, రక్తమువలన జయము కలుగును. పగలు మేఘస్థంభము, రాత్రులు అగ్నిస్థంభములో నుండి మోషే ద్వారా దేవుడు నడిపించాడు.

ఈ 40 సం॥లు దైవసంబంధమైన చరిత్ర వాక్యభోజనము పెట్టాడు. ఐగుప్తులో శరీర సంభంధమైన కట్టడ, ధర్మశాస్త్రము మోషేద్వారా కలిగెను. కృపయు, సత్యమును క్రీస్తుద్వారా కలిగెను. ఆయన దేవుని దగ్గరకు వెళ్ళి దేవునిపని చేస్తుంటే సైతాను క్రింద తన పని చేయును. మోషే దేవునిదగ్గర ఉన్నాడు అతడు దేవుని రూపము వచ్చింది గనుక చావలేదు. దేవుడు జీవముగలవాడు గనుక దేవుని ఆత్మ అగ్ని. ఆ అగ్నితో మన పాపములు కాల్చివేయును. యేసుప్రభువు పరిశుద్ధాత్మపొందాడు. అగ్ని అతనికి అవసరములేదు. అగ్ని బాప్తిస్మము మనకు అవసరము. వారు తినటానికి ఏమియు తీసికొని వెళ్ళలేదు. వెండి, బంగారము తీసికొని వెళ్ళారు. యోసేపు ప్రార్ధనవలన వారు బాగుపడ్డారు. వారు నగులు తెచ్చుకొనుట వారి భాగ్యము. వారు కష్టపడి పనిచేసారు. వారి బట్టలు మాయలేదు. చెప్పువారుకూడా అరిగిపోలేదు.

అగ్నితో మోషే ఆ బొమ్మను కాల్చి పొడిచేసి నీళ్ళపైచల్లి ఇశ్రాయేలీయులచేత త్రాగనిచ్చెను. మోషే దగ్గర యెహోషువ ఆయన సేవకుడున్నాడు. ఆయనను మోషే దీవించాడు. యెహోషువా = రక్షకుడు. యేసు, యెహోషువా, కాలేబు వారి సంతానము మాత్రము వాగ్దాన దేశమునకు వచ్చారు. ఈ మనిషి నూతన చెంది పునరుత్థానము పర్చబడి ఆరోహణమగుదురు. పునరుత్థానములేనిదే ఎత్తబడుటలేదు. యేసు– మృతులు తమ మృతులను పాతిపెట్టనిమ్ము. కాని మోషేను జీవముగలవాడైన దేవుడే పాతిపెట్టెను (జీవముగలదానిని). గొర్రెపిల్ల వలన విడుదల, యెహోషువా వలన నడిపింపు, మన్నావలన పోషణ. కర్రవలన గొప్ప పనులు. యెహోషువా = యేసు అనే ఆయనవలన వాగ్ధాన దేశమునకు వెళ్ళుట. మోషే, ఏలీయాలు రూపాంతరము పొందినపుడు మోషే గొప్ప కానానును పరమ కానాను ముందే చూపించాడు. తరువాత ఈ కానాను.

**దీవెన:** *పెండ్లికుమారుని జీవమును ఈ 40 దినముల ధ్యానములద్వారా మీరు నిండుగా సంపాదించుకొని; మోషేవంటి ప్రత్యేక అనుభవములు పొందుట మాత్రమేగాక, రాకడ వధువుకు కావల్సిన కళలన్నియు ధరించుకొనుటకు పెండ్లికుమారుడైన క్రీస్తు ప్రభువు మిమ్ములను తన ఆత్మతో సంపూర్ణముగా అభిషేకించునుగాక. ఆమేన్.*

# మోషే సుఖోపవాస 40 దినముల క్లుప్త చరిత్ర

మోషే ఉపవాస దినములకు రాకడ ఉపవాసములనియు, వరముల కొరకైన ఉపవాసములనియు, అద్భుత శక్తికొరకు ప్రార్థించు దినములనియు పేర్లు వాడుకలగలవు, ఈ ఉపవాస దినములు ఏర్పడుటకుగల ముఖ్యకారణము: గుంటూరు సన్నిధి కూటములో ఒకరికి సన్నిధిలో ఉండగా ఒక దర్శనము కలిగెను. ఆ దర్శనము తరచుగా వస్తున్నందువలన దైవజనుడైన శ్రీ. యం. దేవదాసు అయ్యగారికి తెలియచేసిరి. ఆ దర్శనమేమనగా ఒక చక్కని కఱ్ఱ దానికి ఇరుప్రక్కల గజ్జలు గలిగి సన్నిధిలో కనబడెను. దానినిచూచి విశ్వాసులందరు అందుకొన ప్రయత్నించగా అది పైకి వెళ్ళుచున్నది. మరలా ప్రజలు వెనుకకు వెళ్ళినపుడు అది క్రిందికి వస్తున్నది. అందుచేత ఆ కఱ్ఱను ఎవరూ అందుకొనలేకపోయిరి. అట్లు చాలాసేపు జరిగిన తర్వాత చాల పర్యాయములు జరిగిన తరువాత దైవజనుని వద్దకు వెళ్ళి చెప్పగా దైవజనులైన యం. దేవదాసు అయ్యగారు ఈలాగున చెప్పిరి. “ఇది మోషే కఱ్ఱ, వరముల కఱ్ఱ. దేవుడు మోషేకు ఇచ్చినట్లు మీ సన్నిధి కూటస్తులకు ఇచ్చుటకు ఇష్టపడుచున్నాడు. గనుక మోషేవలె 40 దినములు ఉపవాసముండి ప్రార్థించగలిగితే అది తప్పక మీకు అనుగ్రహించును” అని చెప్పిరి. మోషే చేసినది కఠినోపవాసము. మీరైతే సుఖోపవాసము చేయవచ్చునని సలహా ఇచ్చిరి. అప్పుడు తక్కిన సంఘములకును తెలియపరచిరి. ఈలాగున వ్రాసిరి. మీకు ఈ కరపత్రము అందినప్పటి నుండియైనా ఈ ఉపవాసము ప్రారంభించి చేయవచ్చునని దైవజనుడు వ్రాయించెను. ఇట్లు జూలై ఒకటినుండి ఆగస్టు తొమ్మిదివరకు 40 దినములైనవి. ప్రతి దినము సన్నిధికూటములోను, సన్నిధికి వెళ్ళలేనివారు ఇండ్లలోను ఉపవాసము చేసిరి. ఆదివారము మాత్రము సంఘమంతాకూడి రాత్రి 7 గం॥ల నుండి 10 గం॥ల వరకు మహా ఉత్సాహముతో విసుగుదలలేని ఉపవాసములు జరిగించిరి. ఇంకా చివరి దినములలో దైవజనుడు ఒక ప్రోగ్రాము (కార్యక్రమము) ఇచ్చిరి. నిత్యజీవ సన్నిధివారు వారితోపాటు క్రీస్తుమూర్తిగారును కలసి, 40 దినములు ఉపవాసము చేసిన వారిని తెలిసికొని, వారి గృహములను దర్శించవలెనని చెప్పిరి. దానితో ఒక చక్కని పద్ధతి ఏర్పాటు చెప్పిరి. ఏదనగా మీరు ఇండ్లకు వెళ్ళినపుడు బోధచేయవద్దు, ఇతర మాటలు మాట్లాడవద్దు. మీరు వెళ్ళి ఆ ఉపవాసపరుల పేరు మీ నోటుబుక్‌మీద ఎఱ్ఱసిరాతో వ్రాయండి. తరువాత వారి గుమ్మములో ఎఱ్ఱపెన్సిల్‌తో సిలువగుర్తు వేయండి. ఆ తరువాత వారిని దీవించండి. దీవించునపుడు ఈ మాటలు మాత్రము చెప్పండి అని చెప్పిరి. ఆ మాటలేవనగా “త్రియేక దేవుడు ఏ ఉద్దేశముతో ఏ దీవెనలిచ్చుటకు మమ్మును మీ ఇంటికి పంపిరో ఆ దీవెనలన్నియు, మీకనుగ్రహించునుగాక. ఆమేన్.” అని చెప్పి వచ్చివేయండి. ఎన్ని సంగతులున్నా ఇంకొక దినము మాట్లాడి ప్రార్థించవచ్చును గాని ఇప్పుడు మాత్రము

ఏమి మాట్లాడవద్దని చెప్పిరి. గుంటూరు సంఘమంతా చేసియుంటిమి చాల గంభీరమైన శక్తితో, భక్తితో ఈ పని చేసినందున గొప్ప సంతోషము ఆత్మలకునూ, గొప్ప మేలులు శరీరమునకునూ కలిగినవి. తండ్రికే స్తోత్రము. ప్రియులారా ఇది ఆగస్టు 9 వరకు జరిగిన ప్రోగ్రాము (లేక) కార్యక్రమము అయితే దైవజనుడు ఒకమాట చెప్పారు. ఈ 40 దినములు ముగించిన తరువాత మరుదినము అనగా ఆగస్టు 10వ తేదీ పండుగ జరిగించుకొందాము అని చెప్పిరి. మమ్ముస సన్నిధిలో కార్యక్రమము ఏమైయున్నదో అడుగుమని చెప్పగా ఆ ప్రశ్న సన్నిధిలో పెట్టగా ప్రభువు ఈలాగు చెప్పిరి. "మీకు దైవజనుడు ఇన్ని ఘనమైన సంగతులును, గంభీరమైన ఉపదేశము నిచ్చినందున మిమ్మును ఇంతగా తయారుచేసినందుకు ఆయనను ఘనపరచుడి" అని చెప్పిరి. తండ్రీ ఎట్లా ఘనపరచవలెనని మరలా ప్రశ్నించగా ఆయనను తైలముపోసి అభిషేకించండని చెప్పిరి. ఎవరెవరు అభిషేకించాలి అని అడిగినప్పుడు ముగ్గురు వ్యక్తులపేర్లు చెప్పిరి. ఆ ముగ్గురు ఏమి చెప్పి తలమీద తైలము పోయాలి అని దైవజనుని అడుగగా అదికూడ మీరు ప్రభువునడిగి తెలిసికొండని చెప్పిరి. ఈ ప్రకారము సిద్ధపడి పండుగను ఆచరించితిమి. దైవజనుడైతే 11 గంటలకు భోంచేసి అప్పటినుండి రాత్రి 12 గంటలవరకు ఏమి పుచ్చుకొనలేదు. ఒకరు ఈలాగు చెప్పిరి. 4 గంటలకు ఒక గుక్క హార్లిక్సుకూడ త్రాగలేదు. వారు వృద్ధులు టైమ్ ప్రకారము భోంచేసేవారు అయిననూ ప్రభువుకు లోబడి అట్లు ఉపవాసముండిరి. తల స్నానంచేసి క్రొత్త వస్త్రములు ధరించి జరుగనైయున్న కార్యక్రమము కొరకు సిద్ధపడిరి తర్వాత సాయంత్రము 6 గం॥ల నుండి 12 గం॥ల వరకు ఈ కార్యక్రమము జరిగించిరి. సంఘమంతా మైనపు వత్తులు పట్టుకొని ఒకటి వెలిగించి తర్వాత అందరూ ఒకదానికొకటి వెలిగించి పట్టుకొనిరి. ఈ వాడుక ఇతర మిషనులలోను, గృహపండుగలలోను కూడ ఉన్నది. అనగా క్యాండిల్ లైట్ (Candle light service) సర్వీసు.

తరువాత కార్యక్రమము ఆరంభించిరి. తైలాభిషేక కార్యక్రమము వచ్చినప్పుడు దేవాలయమంతా నిశబ్దముగా ఉన్నది. ముగ్గురు వ్యక్తులు ఒకరితరువాత ఒకరు దైవజనుని స్థానము వద్దకు వెళ్ళి మొదట వ్యక్తి ఈలాగు చెప్పిరి. "సన్నిధిముందు 5 నిమిషములు మాట్లాడి తరువాత సన్నిధి నేర్పిన తండ్రికి సన్నిధి ఇచ్చిన తండ్రికి నా కృతజ్ఞత తెలియబుచ్చుటకు ఈలాగున తైలముపోసి అభిషేకించుచున్నానని" చెప్పి తైలముపోసి అభిషేకించిరి. రెండవవ్యక్తి అట్లే కొన్ని నిమిషములు మాట్లాడి "జ్ఞానము నేర్పిన తండ్రికి, జ్ఞానవరమిచ్చిన తండ్రికి నా హృదయ కృతజ్ఞతను చూపించుటకు ఈలాగు తైలముపోసి అభిషేకించుచున్నాను" అని అభిషేకించిరి. మూడవ వ్యక్తియు అట్లే "స్వరమిచ్చిన తండ్రికి నా హృదయ కృతజ్ఞతను చూపించుటకు ఈలాగు తైలముపోసి అభిషేకించుచున్నానని"

సీసాలో ఉన్న తైలమంతాపోసి అభిషేకించిరి. ప్రభువుకు స్తోత్రములు! ప్రియాలారా! ఇది గంభీర చరిత్ర. ఇది అప్పుడు మాకు కొంచెమే అర్ధమైనది గాన ఇకకాలము జరుగుచున్న కొలది ఇంకా ఈ తైలాభిషేకము యొక్క ప్రత్యేకత్వం పరిశుద్దత దాని అవసరము ఇప్పుడు ఎక్కువగా గ్రహించగలుగుచున్నాము దేవునికే స్తోత్రములు. విశ్వాసజన సంఘమా! ఈ మాటలు పాటించి చేసి చూడండి. ఆ మహిమ మీకే తెలియనగును. ఎప్పుడైనా చేసి దీనివలన పొందగల శక్తి పొందండి. వరములు పొందండి. వెలిగించబడగోరండని నా సలహా. మరియొక సంగతి ఏమంటే దైవజనుని ఉపదేశమైన తరువాత అయ్యగారు కొంతసేపు అందరిచే స్తుతిచేయించి సన్నిధిలో ఉంచిరి. అప్పుడు ముగ్గురు వ్యక్తులకు దేవోక్తి వచ్చినందున ఒకరితరువాత ఒకరు మాట్లాడిరి. మొదటివారు యెహోవా దేవుని స్వరముతో మాట్లాడిరి. అనగా యెహోవా తండ్రి తన గంభీర స్వరముతో ఆమెలోఉండి మాట్లాడిరి. నిజముగా విన్న వారందరి హృదయములు కంపించినవి. తరువాత ప్రజలు అందోళన అణచుటకు మరియొక వ్యక్తిలో యేసుప్రభువు నిలచి, "పిల్లలారా! మీయొద్ద ఏమైన ఆహారమున్నదా అని గలిలయ సముద్రతీరమున నిలచి అడిగిన నజరేయుడైన యేసు అను నేను ఈమెలో ఉండి మాట్లాడుచున్నానని" ప్రారంభించి ప్రేమ హెచ్చరికలు దేవోక్తిద్వారా చెప్పిరి. తరువాత మూడవవ్యక్తిలో పరిశుద్ధాత్మ తండ్రి నిలచి చాల మంచి హెచ్చరికలిచ్చిరి. ప్రభువుకు స్తోత్రములు! తర్వాత ప్రభువు వాక్కు ద్వారా ఈ క్రింది విషయములను నొక్కిచెప్పిరి. ఏమంటే ఎస్తేరును జ్ఞాపకము చేసికొంటు యూదులు పురీము పండుగను ఎట్లు ఆచరించిరో; యెప్తాకుమార్తెను ప్రసిద్ధి చేయుటకు 4 దినములు యూదులెట్లు నియమించుకొనిరో; అట్లే క్రొత్తనిబంధనలో మగ్దలేనే మరియ క్రీస్తు ప్రభువును తైలముతో అభిషేకించిన చరిత్ర మరువని చరిత్రగా ఎట్లు జ్ఞాపకము చేసికొనుచున్నారో; అట్లే బైబిలుమిషను వారలారా ఈ తైలాభిషేకమును మీ పండుగలలో ఒక పండుగగా ఆచరించవలెననియు దీనిని మరచి పోకూడదనియు ప్రభువు చెప్పినందున గుంటూరు సంఘమున్ను మరికొన్ని సంఘములున్నూ ఏటేట ఈ 40 దినముల ఉపవాస కార్యక్రమమును, ఆగస్టు 10వ తేదీన తేలాభిషేక పండుగయు జరిగించుచున్నాము. అయితే మనమంతా ఈ కార్యక్రమము చేయగలిగితే ఎంతో గొప్ప అనుభవము కలుగకమానదు.

ఈ మోషే 40 దినముల వరాల ఉపవాస ధ్యానములకై దైవజనులైన యం. దేవదాసు అయ్యగారి సందేశములతో కూడిన **"మోషే సుఖోపవాస ధ్యానదీపిక"** అను పుస్తకమునందలి ధ్యానములు పటించి ధ్యానించి, అనుసరించిన మీకెన్నియో మేళ్ళు కలుగును. ప్రభువు మీకిట్టి ప్రేరేపణ కలుగచేసి తన దీవెనలు కుమ్మరించునుగాక! ఆమేన్.

# మోషే సుఖోపవాసములలోని నలుబదియవ దినము - 40

## మోషే జీవితము - దేవుని జీవము

**నిర్గమ. 40: 17-38; ద్వితీ. 34:1-12.**

**ప్రార్థన:- తండ్రీ! నీ ఏర్పాటులోనున్న మోషేను నీవు అన్ని స్థితులలో కాపాడినావు. నీ జీవమును ఆయన జీవితములో ధారపోసినావు. ఆలాగున మేమును నీతో నిత్యముండుటకు నేడు నీ వాక్యసారము మాలో పోయుటకు మాతో మాట్లాడుమని యేసు నామమున వందించు-చున్నాము. ఆమేన్.**

యోసేపు ఐగుప్తుకు ఇశ్రాయేలీయులను తీసికొని పోవుట.

నిర్గమ 2:1. మోషే ఇశ్రాయేలీయులను ఐగుప్తునుండి తీసికొనివెళ్ళుట:

లేవీవంశమువాడు ఒకడు వెళ్ళి లేవీవంశములో స్త్రీని వివాహము చేసికొనెను. జెకర్యా లేవీ కుటుంబము .యాజక కుటుంబము. అహరోను కుటుంబములోని ఎలీసబెత్తు యాజక కుటుంబము. వారి కుటుంబములో పుట్టిన యోహానువంటి గొప్పవాడు ఎవడునులేడు. మోషేకూడా లేవీకుటుంబములో పుట్టినాడు గనుక మోషేవంటివారు ఎవడులేడు. వానిలో దేవుని ముఖముచూచి వానిలో మూడు నెలలు దాచినారు. చిన్నబిడ్డను మూడు నెలలు దాయుట అద్భుతముగా ఉన్నది. మోషే చరిత్రలో ఆయన జీవితము ఎంత అద్భుతముగా కనుబడుచున్నది. పక్షులు కొన్ని రోజులు ఎగురును. జంతువులు కొన్ని దినములలో నడచిపోవును. మనిషి ఎంత కాలము బ్రతికినా తనకుతాను నడువలేడు. మనము క్రీస్తువలన పుట్టినవారముకాము. అయినను నైలునదిలో విడచి దేవుని కాపుదలకు అప్పగించినారు. ఇప్పుడే కాపాడు. మనలను అన్ని పాపములు చుట్టియున్నవి. ఎంత అద్భుతముగా కాపాడుచున్నాడో మనకు ఈయన చరిత్రవలన తెలుసును. అయినను శత్రువుల చేతులలో పెంచుచున్నాడు. కూలికి వచ్చిన తల్లి సొంత తల్లి. (జీతముమీద వచ్చినది). విద్య చెప్పిన తల్లి రాణి. మిర్యాము తన అక్క. రాజుగారియొక్క కూతురు చేతులలో తాను పెరుగగా కత్తిచేతిలోనుంచి తప్పించుకొనుచున్నాడు. దేవుని విద్య మనము నేర్చుకొనకపోతే పిశాచి విద్యకు అప్పగించుట జరుగును. 1. పెంపుడు తల్లి విద్య 2. సొంత తల్లి విద్య, 3. ఐగుప్తు విద్య 4. స్వంత పాలిస్తుంది. ఈ స్వంత తల్లివిద్య పైకి

Bible Mission HQ Guntur

# మోషే 40 దినముల వరముల కొరకైన ఉపవాసకాల క్లుప్త చరిత్ర

మోషే ఉపవాస దినములకు రాకడ ఉపవాసములనియు, వరముల కొర్కైన ఉపవాసములనియు, అద్భుత శక్తికొరకు ప్రార్థించు దినములనియు పేర్లు వాడుకలగలవు, ఈ ఉపవాస దినములు ఏర్పడుటకుగల ముఖ్యకారణము: గుంటూరు సన్నిధి కూటములో ఒకరికి సన్నిధిలో ఉండగా ఒక దర్శనము కలిగెను. ఆ దర్శనము తరచుగా వస్తున్నందువలన దైవజనుడైన శ్రీ. యం. దేవదాసు అయ్యగారికి తెలియచేసిరి. ఆ దర్శనమేమనగా ఒక చక్కని కఱ్ఱ దానికి ఇరుప్రక్కల గజ్జలు గలిగి సన్నిధిలో కనబడెను. దానినిచూచి విశ్వాసులందరు అందుకొన ప్రయత్నించగా అది పైకి వెళ్ళుచున్నది. మరలా ప్రజలు వెనుకకు వెళ్ళినపుడు అది క్రిందికి వస్తున్నది. అందుచేత ఆ కఱ్ఱను ఎవరూ అందుకొనలేకపోయిరి. అట్లు చాలాసేపు జరిగిన తర్వాత చాల పర్యాయములు జరిగిన తరువాత దైవజనుని వద్దకు వెళ్ళి చెప్పగా దైవజనులైన యం. దేవదాసు అయ్యగారు ఈలాగున చెప్పిరి. “ఇది మోషే కఱ్ఱ, వరముల కఱ్ఱ. దేవుడు మోషేకు ఇచ్చినట్లు మీ సన్నిధి కూటస్తులకు ఇచ్చుటకు ఇష్టపడుచున్నాడు. గనుక మోషేవలె 40 దినములు ఉపవాసముండి ప్రార్థించగలిగితే అది తప్పక మీకు అనుగ్రహించును” అని చెప్పిరి. మోషే చేసినది కఠినోపవాసము. మీరైతే సుఖోపవాసము చేయవచ్చునని సలహా ఇచ్చిరి. అప్పుడు తక్కిన సంఘములకును తెలియపరచిరి. ఈలాగున వ్రాసిరి. మీకు ఈ కరపత్రము అందినప్పటి నుండియైనా ఈ ఉపవాసము ప్రారంభించి చేయవచ్చునని దైవజనుడు వ్రాయించెను. ఇట్లు జూలై ఒకటినుండి ఆగస్టు తొమ్మిదివరకు 40 దినములైనవి. ప్రతి దినము సన్నిధికూటములోను, సన్నిధికి వెళ్ళలేనివారు ఇండ్లలోను ఉపవాసము చేసిరి. ఆదివారము మాత్రము సంఘమంతాకూడి రాత్రి 7 గం॥ల నుండి 10 గం॥ల వరకు మహా ఉత్సాహముతో విసుగుదలలేని ఉపవాసములు జరిగించిరి. ఇంకా చివరి దినములలో దైవజనుడు ఒక ప్రోగ్రాము (కార్యక్రమము) ఇచ్చిరి. నిత్యజీవ సన్నిధివారు వారితోపాటు క్రీస్తుమూర్తిగారును కలసి, 40 దినములు ఉపవాసము చేసిన వారిని తెలిసికొని, వారి గృహములను దర్శించవలెనని చెప్పిరి. దానితో ఒక చక్కని పద్ధతి ఏర్పాటు చెప్పిరి. ఏదనగా మీరు ఇండ్లకు వెళ్ళినపుడు బోధచేయవద్దు, ఇతర మాటలు మాట్లాడవద్దు. మీరు వెళ్ళి ఆ ఉపవాసపరుల

పేరు మీ నోటుబుక్‌మీద ఎర్రసిరాతో వ్రాయండి. తరువాత వారి గుమ్మములో ఎర్రపెన్సిల్‌తో సిలువగుర్తు వేయండి. ఆ తరువాత వారిని దీవించండి. దీవించునపుడు ఈ మాటలు మాత్రము చెప్పండి అని చెప్పిరి. ఆ మాటలేవనగా "త్రియేక దేవుడు ఏ ఉద్దేశముతో ఏ దీవెనలిచ్చుటకు మమ్మును మీ ఇంటికి పంపిరో ఆ దీవెనలన్నియు, మీకనుగ్రహించునుగాక. ఆమేన్." అని చెప్పి వచ్చివేయండి. ఎన్ని సంగతులున్నా ఇంకొక దినము మాట్లాడి ప్రార్థించవచ్చును గాని ఇప్పుడు మాత్రము ఏమి మాట్లాడవద్దని చెప్పిరి. గుంటూరు సంఘమంతా చేసియుంటిమి చాల గంభీరమైన శక్తితో, భక్తితో ఈ పని చేసినందున గొప్ప సంతోషము ఆత్మలకునూ, గొప్ప మేలులు శరీరమునకునూ కలిగినవి. తండ్రికే స్తోత్రము. ప్రియులారా ఇది ఆగస్టు 9 వరకు జరిగిన ప్రోగ్రాము (లేక) కార్యక్రమము అయితే దైవజనుడు ఒకమాట చెప్పారు. ఈ 40 దినములు ముగించిన తరువాత మరుదినము అనగా ఆగస్టు 10వ తేదీ పండుగ జరిగించుకొందాము అని చెప్పిరి. మమ్మును సన్నిధిలో కార్యక్రమము ఏమైయున్నదో అడుగుమని చెప్పగా ఆ ప్రశ్న సన్నిధిలో పెట్టగా ప్రభువు ఈలాగు చెప్పిరి. "మీకు దైవజనుడు ఇన్ని ఘనమైన సంగతులును, గంభీరమైన ఉపదేశము నిచ్చినందున మిమ్మును ఇంతగా తయారుచేసినందుకు ఆయనను ఘనపరచుడి" అని చెప్పిరి. తండ్రీ ఎట్లా ఘనపరచవలెనని మరలా ప్రశ్నించగా ఆయనను తైలముపోసి అభిషేకించండని చెప్పిరి. ఎవరెవరు అభిషేకించాలి అని అడిగినప్పుడు ముగ్గురు వ్యక్తులపేర్లు చెప్పిరి. ఆ ముగ్గురు ఏమి చెప్పి తలమీద తైలము పోయాలి అని దైవజనుని అడుగగా అదికూడ మీరు ప్రభువునడిగి తెలిసికొండని చెప్పిరి. ఈ ప్రకారము సిద్ధపడి పండుగను ఆచరించితిమి. దైవజనుడైతే 11 గంటలకు భోంచేసి అప్పటినుండి రాత్రి 12 గంటలవరకు ఏమి పుచ్చుకొనలేదు. ఒకరు ఈలాగు చెప్పిరి. 4 గంటలకు ఒక గుక్క హార్లిక్సుకూడ త్రాగలేదు. వారు వృద్ధులు టైమ్ ప్రకారము భోంచేసేవారు అయిననూ ప్రభువుకు లోబడి అట్లు ఉపవాసముండిరి. తల స్నానంచేసి క్రొత్త వస్త్రములు ధరించి జరుగనైయున్న కార్యక్రమము కొరకు సిద్ధపడిరి తర్వాత సాయంత్రము 6 గం॥ల నుండి 12 గం॥ల వరకు ఈ కార్యక్రమము జరిగించిరి. సంఘమంతా మైనపు వత్తులు పట్టుకొని ఒకటి వెలిగించి తర్వాత అందరూ ఒకదానికొకటి వెలిగించి పట్టుకొనిరి. ఈ వాడుక ఇతర మిషనులలోను, గృహపండుగలలోను కూడ ఉన్నది. అనగా క్యాండిల్ లైట్ (Candle light service) సర్వీసు.

తరువాత కార్యక్రమము ఆరంభించిరి. తైలాభిషేక కార్యక్రమము వచ్చినప్పుడు దేవాలయమంతా నిశబ్దముగా ఉన్నది. ముగ్గురు వ్యక్తులు ఒకరితరువాత ఒకరు దైవజనుని స్థానము వద్దకు వెళ్ళి మొదట వ్యక్తి ఈలాగు చెప్పిరి. "సన్నిధిముందు 5 నిమిషములు మాట్లాడి తరువాత సన్నిధి నేర్పిన తండ్రికి సన్నిధి ఇచ్చిన తండ్రికి నా కృతజ్ఞత తెలియబుచ్చుటకు ఈలాగున తైలముపోసి అభిషేకించుచున్నానని" చెప్పి తైలముపోసి అభిషేకించిరి. రెండవవ్యక్తి అట్లే కొన్ని నిమిషములు మాట్లాడి "జ్ఞానము నేర్పిన తండ్రికి, జ్ఞానవరమిచ్చిన తండ్రికి నా హృదయ కృతజ్ఞతను చూపించుటకు ఈలాగు తైలముపోసి అభిషేకించుచున్నాను" అని అభిషేకించిరి. మూడవ వ్యక్తియు అట్లే "స్వరమిచ్చిన తండ్రికి నా హృదయ కృతజ్ఞతను చూపించుటకు ఈలాగు తైలముపోసి అభిషేకించుచున్నానని" సీసాలో ఉన్న తైలమంతాపోసి అభిషేకించిరి. ప్రభువుకు స్తోత్రములు! ప్రియాలారా! ఇది గంభీర చరిత్ర. ఇది అప్పుడు మాకు కొంచెమే అర్ధమైనది గాన ఇకకాలము జరుగుచున్న కొలది ఇంకా ఈ తైలాభిషేకము యొక్క ప్రత్యేకత్వం పరిశుద్ధత దాని అవసరము ఇప్పుడు ఎక్కువగా గ్రహించగలుగుచున్నాము దేవునికే స్తోత్రములు. విశ్వాసజన సంఘమా! ఈ మాటలు పాటించి చేసి చూడండి. ఆ మహిమ మీకే తెలియనగును. ఎప్పుడైనా చేసి దీనివలన పొందగల శక్తి పొందండి. వరములు పొందండి. వెలిగించబడగోరండని నా సలహా. మరియొక సంగతి ఏమంటే దైవజనుని ఉపదేశమైన తరువాత అయ్యగారు కొంతసేపు అందరిచే స్తుతిచేయించి సన్నిధిలో ఉంచిరి. అప్పుడు ముగ్గురు వ్యక్తులకు దేవోక్తి వచ్చినందున ఒకరితరువాత ఒకరు మాట్లాడిరి. మొదటివారు యెహోవా దేవుని స్వరముతో మాట్లాడిరి. అనగా యెహోవా తండ్రి తన గంభీర స్వరముతో ఆమెలోఉండి మాట్లాడిరి. నిజముగా విన్న వారందరి హృదయములు కంపించినవి. తరువాత ప్రజలు అందోళన అణచుటకు మరియొక వ్యక్తిలో యేసుప్రభువు నిలచి, "పిల్లలారా! మీయొద్ద ఏమైన ఆహారమున్నదా అని గలిలయ సముద్రతీరమున నిలచి అడిగిన నజరేయుడైన యేసు అను నేను ఈమెలో ఉండి మాట్లాడుచున్నానని" ప్రారంభించి ప్రేమ హెచ్చరికలు దేవోక్తిద్వారా చెప్పిరి. తరువాత మూడవవ్యక్తిలో పరిశుద్ధాత్మ తండ్రి నిలచి చాల మంచి హెచ్చరికలిచ్చిరి. ప్రభువుకు స్తోత్రములు! తర్వాత ప్రభువు వాక్కు ద్వారా ఈ క్రింది విషయములను నొక్కిచెప్పిరి. ఏమంటే ఎస్తేరును జ్ఞాపకము చేసికొంటు యూదులు పూరీము పండుగను ఎట్లు ఆచరించిరో; యెప్తాకుమార్తెను

ప్రసిద్ధి చేయుటకు 4 దినములు యూదులెట్లు నియమించుకొనిరో; అట్లే క్రొత్తనిబంధనలో మగ్దలేనే మరియ క్రీస్తు ప్రభువును తైలముతో అభిషేకించిన చరిత్ర మరువని చరిత్రగా ఎట్లు జ్ఞాపకము చేసికొనుచున్నారో; అట్లే బైబిలుమిషను వారలారా ఈ తైలాభిషేకమును మీ పండుగలలో ఒక పండుగగా ఆచరించవలెననియు దీనిని మరచి పోకూడదనియు ప్రభువు చెప్పినందున గుంటూరు సంఘమున్ను మరికొన్ని సంఘములున్నూ ఏటేట ఈ 40 దినముల ఉపవాస కార్యక్రమమును, ఆగస్టు 10వ తేదీన తేలాభిషేక పండుగయు జరిగించుచున్నాము. అయితే మనమంతా ఈ కార్యక్రమము చేయగలిగితే ఎంతో గొప్ప అనుభవము కలుగకమానదు.

ఈ మోషే 40 దినముల వరాల ఉపవాస ధ్యానములకై దైవజనులైన యం. దేవదాసు అయ్యగారి సందేశములతో కూడిన **"మోషే సుఖోపవాస ధ్యానదీపిక"** అను పుస్తకమునందలి ధ్యానములు పటించి ధ్యానించి, అనుసరించిన మీకెన్నియో మేళ్ళు కలుగును. ప్రభువు మీకిట్టి ప్రేరేపణ కలుగచేసి తన దీవెనలు కుమ్మరించునుగాక! ఆమేన్.

# నిర్గమకాండ ప్రతి అధ్యాయ విభజన

| | | | |
|---|---|---|---|
| **1.** | 1. ఐగుప్తులో ఇశ్రాయేలీయులు వృద్ధి చెందుట | - | 1:1-7 |
| | 2. హెబ్రీయుల బాధలు | - | 1:8-22 |
| **2.** | 3. మోషే బాల్యము | - | 2:1-10 |
| | 4. మోషే మిద్యానుకు పారిపోవుట | - | 2:11-22 |
| | 5. మోషేకు పిలుపు. దేవుడు ఇశ్రాయేలీయులను స్మరించుట | - | 2:23-25 |
| **3.** | 6. మండుచున్న పొద | - | 3:1-6 |
| | 7. మోషే దైవ ప్రేరేపణ పొందుట | - | 3:7-15 |
| | 8. మోషే దేవుని కార్యమునకు ఉపదేశము పొందుట | - | 3:16-20 |
| | 9. ఐగుప్తీయులను దోచుకొనుట | - | 3:21-22 |
| **4.** | 10. మోషే అద్భుత శక్తులను పొందుట | - | 4:1-9 |
| | 11. మోషే అన్న అయిన 'అహరోను' | - | 4:10-17 |
| | 12. మోషే మిద్యాను విడచి ఐగుప్తు వచ్చుట | - | 4:18-26 |
| | 13. మోషే అహరోనును కలుసుకొనుట | - | 4:27-31 |
| **5.** | 14. మోషే మొదటిసారి ఫరోను దర్శించుట | - | 5:1-5 |
| | 15. ఫరో తన దాసులను ఆదేశించుట | - | 5:6-14 |
| | 16. హెబ్రీయులమీద నేరము తెచ్చుట | - | 5:15-18 |
| | 17. హెబ్రీయులు మోషేను, అహరోనును సేవించుట | - | 5:19; 6:1 |
| **6.** | 18. మోషేను దేవుడు మరియొకసారి సంప్రదించుట | - | 6:12-13 |
| | 19. మోషే, అహరోనుల వంశ వృక్షము | - | 6:14-27 |
| | 20. మోషేకు దేవుని పిలుపు | - | 6:28-30; 7:1-7 |
| **7.** | 21. కర్ర పాముగా మారుట | - | 7:8-13 |
| | 22. నీరు రక్తముగా మారుట | - | 7:14-25 |
| **8.** | 23. 3వ అద్భుతము- కప్పలు | - | 8:1-19 |
| | 24. 4వ అధ్భుతము- ఈగలు | - | 8:20-32 |
| **9.** | 25. 5వ అద్భుతము పశువు నాశనము | - | 9:1-7 |

| | | | |
|---|---|---|---|
| | 26. 6వ అద్భుతము బొబ్బలు వచ్చుట | - | 9:8-12 |
| | 27. 7వ అద్భుతము వడగండ్లు కురియుట | - | 9:13-35 |
| 10. | 28. 8వ అద్భుతము మిడుతలు వచ్చుట | - | 10:1-20 |
| | 29. 9వ అద్భుతము అంధకారము | - | 10:21-29 |
| 11. | 30. మొదటి బిడ్డల చావు | - | 11:1-10 |
| 12. | 31. పస్కా నియమములు | - | 12:1-14 |
| | 32. పొంగని రొట్టెల పండుగ | - | 12:15-20 |
| | 33. పస్కా విందులు | - | 12:21-28 |
| | 34. 10వ అద్భుతము | - | 12:29-34 |
| | 35. ఐగుప్తు ప్రజలను దోచుకొనుట | - | 12:35-36 |
| | 36. ఇశ్రాయేలీయుల నియమములు | - | 12:37-51 |
| 13. | 37. తొలి కాన్పు పిల్లలు | - | 13:1-2 |
| | 38. పొంగని రొట్టెల పండుగ | - | 13:3-10 |
| | 39. తొలి చూలు పిల్లలు | - | 13:11-16 |
| | 40. సముద్రము దాటుట | - | 13:17-22 |
| | 41. ఏతాము నుండి సముద్రము | - | 14:1-4 |
| 14. | 42. ఐగుప్తీయులు ఇశ్రాయేలీయులను వెంటాడుట | - | 14-5-31 |
| | 43. విజయగీతము | - | 15:1-21 |
| 15. | 44. ఎడారిలో ఇశ్రాయేలీయులు (మారా) | - | 15:22-27 |
| 16. | 45. మన్నా, పూరేడు పిట్టలు | - | 16:1-36 |
| 17. | 46. రాతినుండి నీరు వచ్చుట | - | 17:1-7 |
| | 47. అమాలేకీయులతో యుద్ధము | - | 17:8-16 |
| 18. | 48. యిత్రో, మోషే కలసికొనుట | - | 18:1-12 |
| | 49. పెద్దలను నిర్ణయించుట | - | 18:13-27 |
| 19. | 50. ఇశ్రాయేలీయులు సీనాయివద్దకు వచ్చుట | - | 19:1-2 |
| | 51. నిబంధననుగూర్చి మాట ఇచ్చుట | - | 19:3-8 |

Bible Mission HQ Guntur

| | | | |
|---|---|---|---|
| | 52. నిబంధనకు సిద్ధమగుట | - | 19:9-15 |
| | 53. సీనాయి కొండమీద దైవప్రత్యక్షత | - | 19:16-24 |
| **20.** | 54. పది ఆజ్ఞలు | - | 20:1-21 |
| **21.** | 55. నిబంధన గ్రంథము నియమములు | - | 20:22-26 |
| | 56. బానిసలకు సంబంధించి విజయములు | - | 21:1-11 |
| | 57. మనిషిని చంపినవానికి | - | 21:12-17 |
| | 58. దెబ్బలు, గాయము | - | 21:18-27 |
| | 59. యజమానుల విధులు | - | 21:28-36 |
| **22.** | 60. జంతువులను దొంగిలించుట | - | 22:1-4 |
| | 61. నష్టపరిహారములు చెల్లించవలసిన నేరములు | - | 22:5-15 |
| | 62. మానభంగము | - | 22:16-17 |
| | 63. నైతిక మతసూత్రములు | - | 22:18-28 |
| | 64. తొలిపంట తొలిచూలు పిల్లలు | - | 22:29-31 |
| **23..** | 65. పాటించవలసిన విధులు | - | 23:1-9 |
| | 66. విశ్రాంతి సం॥ము, విశ్రాంతి దినము | - | 23:10-14 |
| | 67. కానానులో ప్రవేశించుటకు నియమములు | - | 23:20-33 |
| **24.** | 68. నిబంధనను స్థిరపరచుట | - | 24:1-11 |
| | 69. పర్వతముమీద మోషే | - | 24:12-18 |
| **25.** | 70. గుడారము కొరకు విరాళములు | - | 25:1-0 |
| | 71. గుడారము దాని ఉపకరణములు, మందసము | - | 25:10-30 |
| | 72. దీపస్థంభము | - | 25:31-40 |
| **26.** | 73. గుడారపు కప్పులు బట్టలు | - | 26:1-14 |
| | 74. గుడారపు చట్రము | - | 26:15-37 |
| **27.** | 75. బలిపీఠము | - | 27:1-8 |
| | 76. గుడారపు ఆవరణము | - | 27:9-21 |
| **28.** | 77. ప్రధాన యాజకుని దుస్తులు | - | 28:1-5 |

| | | | |
|---|---|---|---|
| | 78. పరిశుద్ధ వస్త్రము | - | 28:6-14 |
| | 79. పరికరములు | - | 28:15-36 |
| | 80. పతకము | - | 28:37-44 |
| **29.** | 81. అహరోనును తన కుమారులను దేవునికి సమర్పించుట | - | 29:1-3 |
| | 82. యాజక వస్త్రము, అభిషేకము | - | 29:4-9 |
| | 83. సమర్పింపులు | - | 29:10-30 |
| | 84. పరిశుద్ధ భోజనము | - | 24:31-35 |
| | 85. బలిపీఠము ప్రతిష్ఠించుట | - | 29:36-37 |
| | 86. ప్రతి దినము బలి | - | 29:38-46 |
| **30.** | 87. దూప పీఠము | - | 30:1-10 |
| | 88. దేవాలయపు పన్ను | - | 30:11-21 |
| | 89. సుగంధ తైలము | - | 30:22-23 |
| | 90. సాంబ్రాణి | - | 30:34-38 |
| **31.** | 91. గుడారపు పనిచేయువారు | - | 31:1-11 |
| | 92. విశ్రాంతి దినము | - | 31:12-18 |
| **32.** | 93. ఇశ్రాయేలీయులు నిబంధనను మీరి దూడను చేసికొనుట | - | 32:1-6 |
| | 94. కొండమీద మోషేను హెచ్చరించుట | - | 32:7-10 |
| | 95. మోషే మనవి | - | 32:11-14 |
| | 96. మోషే నిబంధన పలకలను పగులగొట్టుట | - | 32:15-24 |
| | 97. లేవీయుల రౌద్రము | - | 32:25-29 |
| | 98. మోషే మరలా దేవునికి మనవి చేయుట | - | 32:30-35 |
| **33.** | 99. ఇశ్రాయేలీయులను సాగిపొమ్మనుట | - | 33:1-11. |
| | 100. మోషే మనవి చేయుట | - | 33:12-17. |
| | 101. కొండమీద మోషే | - | 33:18-23. |
| **34.** | 102. కొండమీదకు నీవు ఒక్కడవే (పలకలతో) రమ్ము | - | 34:1-9 |
| | 103. నిబంధన | - | 34:10-28 |

| | | | |
|---|---|---|---|
| | 104. మోషే కొండ దిగివచ్చుట | – | 34:29-35 |
| **35.** | 105. విశ్రాంతి దినము | – | 35:1-3 |
| | 106. గుడార పరికరములను స్వీకరించుట | – | 35:4-29 |
| | 107. గుడారమును కట్టు పనివారు | – | 35:30-35; 36:1 |
| **36.** | 108. కానుకలను నిలిపియుట | – | 36:2-7 |
| | 109. గుడారము | – | 36:8-19 |
| | 110. గుడారపు చట్రము | – | 36:20-34 |
| | 111. గుడారపు తెర | – | 36:35-38 |
| **37.** | 112. మందసము | – | 37:1-19 |
| | 113. రొట్టెల బల్ల | – | 37:10-24 |
| | 114. దూపపీఠము, అభిషేక తైలము, సాంబ్రాణి | – | 37:25-29 |
| **38.** | 115. బలిపీఠము | – | 38:-1-7 |
| | 116. గంగాళము | – | 38:8 |
| | 117. గుడారపు ఆవరణము | – | 38:9-20 |
| | 118. గుడారమునకు వాడు లోహము | – | 38:21-30 |
| **39.** | 119. యాజక వస్త్రములు | – | 39:1 |
| | 120. పరిశుద్ధ వస్త్రము | – | 39:2-7 |
| | 121. పతకము | – | 39:8-21 |
| | 122. నిలువుటంగీ | – | 39:22-26 |
| | 123. యాజకుల వస్త్రము | – | 39:27-43 |
| **40.** | 124. గుడారము కట్టి | – | 40:1-15 |
| | 125. మోషే ఆజ్ఞలను పాటించుట | – | 40:16-33 |
| | 126. గుడారము మీద మేఘము వచ్చుట | – | 40:34-35 |
| | 127. మేఘము ఇశ్రాయేలీయులను నడిపించుట | – | 40:36-38 |


Bible Mission HQ Guntur

# విషయ సూచిక


| సుఖోపవాస దినములు | అంశము | | పేజి నం |
|---|---|---|---|
| 1. | నిర్గమకాండములోని భాగములు | – | 1 |
| 2. | నిర్గమకాండ ఉపోద్ఘాతము | – | 5 |
| 3. | నిర్గమకాండ పరిచయము | – | 8 |
| 4. | దేవుని గట్టిగా పట్టుకొనుట | – | 11 |
| 5. | ఇశ్రాయేలీయుల సిద్ధపాటు | – | 14 |
| 6. | అగ్నివంటి శ్రమ – మెరుపువంటి మహిమ | – | 17 |
| 7. | మోషే సుఖోపవాసములలోని ఒప్పుదల క్రమము | – | 20 |
| 8. | మోషేలోని క్రీస్తుపోలిక | – | 25 |
| 9. | దేవుని కర్ర – మోషే కర్ర | – | 27 |
| 10. | న్యాయముతీర్చిన దేవుడు | – | 30 |
| 11. | ఫరో కఠినత్వము – దేవుని కృప | – | 33 |
| 12. | ఐగుప్తులో దైవప్రణాళిక; వేర్పాటు – ఏర్పాటు | – | 36 |
| 13. | ఐగుప్తు శ్రమలు – దేవుని కృపాసాధనములు | – | 39 |
| 14. | అంతరంగ ఆభరణములు | – | 42 |
| 15. | ఐగుప్తు శక్తిపూజలు – విశ్వాసి భక్తి పునాదులు | – | 44 |
| 16. | జలము–బలము–ఫలము –1 | – | 47 |
| 17. | జలము–బలము–ఫలము –2 | – | 50 |
| 18. | జలము–బలము–ఫలము –3 | – | 53 |
| 19. | సీనాయిపర్వత శిఖరానుభవము | – | 56 |
| 20. | నిర్గమకాండములోని సన్నిధి | – | 60 |


Bible Mission HQ Guntur

| | | | |
|---|---|---|---|
| 21. | సన్నిధి అనుభవములు | - | 62 |
| 22. | సాక్ష్యపు మందసము | - | 65 |
| 23. | దేవుని గుడారము - ప్రభువుతో సహవాసము | - | 69 |
| 24. | పవర్‌హౌస్ - మోషే ప్రార్థనాశక్తి | - | 72 |
| 25. | శత్రువులపై, హింసలపై జయము | - | 75 |
| 26. | మోషేయొక్క సన్నిధిపట్టు | - | 79 |
| 27. | మోషేచేసిన ఉపవాసము | - | 82 |
| 28. | యేసుప్రభువు చేసిన ఉపవాసము -1 | - | 85 |
| 29. | యేసుప్రభువు చేసిన ఉపవాసము -2 | - | 90 |
| 30. | యేసుప్రభువు చేసిన ఉపవాసము -3 | - | 94 |
| 31. | ఉపవాస అవసరత | - | 98 |
| 32. | ఎన్నిక జనాంగము -1 | - | 100 |
| 33. | ఎన్నిక జనాంగము -2 | - | 103. |
| 34. | ఎన్నిక జనాంగము -3 | - | 108 |
| 35. | నిర్గమకాండము 1-19అధ్యా॥లు. | - | 110 |
| 36. | నిర్గమకాండము 20-40అధ్యా॥లు. | - | 113 |
| 37. | ఇశ్రాయేలీయుల విమోచన కీర్తన | - | 118 |
| 38. | పది ఆజ్ఞలు - ప్రభు భోజనము | - | 122 |
| 39. | నిర్గమకాండ సారము - దిగివచ్చుట, నడిపించుట | - | 126 |
| 40. | మోషే జీవితము - దేవుని జీవము | - | 129. |

**గుంటూరునందు**

| | | | | |
|---|---|---|---|---|
| ప్రథమ | ముద్రణ | 2005 | ప్రతులు | 5000 |
| రెండవ | ముద్రణ | 2009 | ప్రతులు | 5000 |

ఇది దేవుడు, యం. దేవదాసు అయ్యగారికి బైలుపరచిన

# బైబిలుమిషను ప్రచురణ

బైబిలుమిషను ప్రెస్, పెదకాకాని, గుంటూరు – 522 509.

ఫోన్ : 0863: 2556149, 9949121777.